ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-8-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 203, పేజీలు : 10+6 వెల : 6.50

**నిర్ణీత షెడ్యూల్ ప్రకారమే కాంగ్రెస్ చీఫ్ ఎన్నిక**

**హిమాచల్ కాంగ్రెస్ కమిటీకి ఆనంద్ శర్మ గుడ్‌బై**

5లో

# ప్రజారోగ్య వ్యవస్థ పటిష్టం

**•గ్రామాల్లో మంచినీటి పంపిణీ వ్యవస్థ సక్రమంగా ఉండాలి •గ్రామీణ పారిశుధ్య వ్యవస్థపై పూర్తి దృష్టి పెట్టాలి •జలకళ కింద రెండు లక్షల బోర్లు ఏర్పాటు కార్యక్రమం ముమ్మరం •పల్లెవెలుగు కార్యక్రమం కింద నాలుగు లక్షల ఎల్ఇడి బల్బులు గ్రామాల్లో ఏర్పాటు: సిఎం జగన్**



**విజయవాడ,ఆగస్టు21ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామాల్లో విద్య, వైద్యవ్యవస్థల్లో పరిపూర్ణ సంస్కరణలతో పాటుగా నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రజల ముంగిటకే ప్రభుత్వాన్ని తీసుకుని వచ్చే దిశలో ఈ కార్యచరణను అమలు చేస్తోంది. గ్రామాల్లో సచివాలయ కేంద్రాల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు ఇప్పటికే అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం అడుగులు వేసింది. ఈ క్రమంలో అమలు ఉన్న రైతుభరోసా, బహుళ ప్రయోజన కేంద్రాలతో పాటుగా, వివిధ ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వస్తోంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు అనుసంధానంచేస్తూ విలేజీ క్లినిక్‌లను ఏర్పాటు చేస్తూ, కుటుంబ వైద్య వ్యవస్థకు శ్రీకారం చుట్టనున్నది. సమాచార పౌరసంబంధాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి అధికారులకు గ్రామీణాభివృద్ధిపై సిఎం జగన్ అధికారులకు అనేక కీలకాదేశాలు జారీ చేసారు. గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలులో పూర్తి పారదర్శకత ఉండాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పల్లెలు పట్టణాలకు దీటుగా ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో మనం రూపొందించిన ప్రతి కార్యక్రమం ఒక నిర్దిష్టప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. గ్రామాలకు ఆధునీక వైద్యం, విద్య, సాంకేతిక పరిజ్ఞానంతోపాటు వృతివిద్యలను నమ్ముకున్నవారికి అండగా నిలుస్తున్నామన్నారు. మన పల్లెల్లో నిత్యనూతనత్వాన్ని నింపుతున్నామన్నారు. వ్యవసాయం, ఉద్యాన పంటలు, ఆక్వాసాగు, పాడి పరిశ్రమను అభివృద్ధి చేద్దామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలోను అధికారుల సమర్ధత, దక్షత కన్పించే దిశలో పనులు జరగాలన్నారు. ప్రతి గ్రామంలోను రైతులకు అత్యంత దగ్గరగా ఉండే వ్యవస్థగా రైతు భరోసా కేంద్రాలు ఉంటాయన్నారు. ఈ రోజులు ఆర్బీకెల ఘట్టంలో ఒక అడుగు ముందుకు వేసామన్నారు.

ప్రతి గ్రామంలోను రైతులకు దగ్గరగా ఈ వ్యవస్థ ఉంటూ విత్తనం వేసే దగ్గర నుంచి పంటను అమ్ముకునేంత వరకు ప్రతి అడుగులోను రైతులకు తోడుగా ఉండే విధంగా ఆర్బీకెలు తీర్చిదిద్దబడ్డాయన్నారు. ప్రస్తుతం అన్ని గ్రామాల్లోను రైతు భరోసా కేంద్రాలన్ని పని చేస్తున్నాయన్నారు. రైతులందరికి శాశ్వతంగా ఆర్డీకెల ద్వారా ప్రయోజనం కలిగే ఈ విధంగా వాటి నిర్వహణ కోసం సొంత భవనాల నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ నిర్మాణాలు నిర్దిష్టవ్యవధిలో పూర్తయ్యే విధంగా ఒక ప్రణాళికను అనుసరించి చేపడుతున్నట్లు వివరించారు. రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు, సూచనలు ఇస్తునే ఆర్డీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు. విత్తనాల దగ్గర నుంచి పురుగు మందులు, ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు. నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు. అందుకు అనుగుణంగా రైతుభరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. విత్తనంగాని, ఎరువుగాని, పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి, గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి, వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ≫2



ఆదివారం తెలంగాణలోని మునుగోడులో జరిగిన సమరభేరి సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## తెలంగాణలో బిజెపి సర్కార్ ఖాయం

**మునుగోడు సమరభేరి సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా**

**కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంలా మారిన కాళేశ్వరం**

**తెలంగాణ ప్రజల్లో విశ్వాసం నింపడమే లక్ష్యం**

**నల్లగొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఏటిఎంగా మారిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షా అన్నారు. ఆదివారం మునుగోడులో నిర్వహించిన సమరభేరి సభలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంను కెసిఆర్ ఎంఐఎంకు భయపడి ఉత్సవాలు నిర్వహించడం లేదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి తీరుతామన్నారు. తెలంగాణలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.3వేలు అందుతుందా అని సభలో నిరుద్యోగులను అడిగారు. తెలంగాణలో జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తానన్నారు. నల్లగొండజిల్లాకు అయిందా అనిప్రశ్నించారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకుండా బడుగు, బలహీన వర్గాలను మోసం చేస్తున్న కెసిఆర్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే బాత్‌రూంల స్కీం కూడా అందించడం లేదన్నారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తాం, కెసిఆర్ వాగ్దానాలను తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. కెసిఆర్ మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. తెలంగాణ ఏర్పడితే దళిత ≫2

## అవినీతిలో పోటీపడుతున్న తెలంగాణ, ఎపి రాష్ట్రాలు

**యువతను సిఎం జగన్ అన్ని విధాలుగా మోసం చేసారు**

**చంద్రబాబుకు, జగన్‌కు తేడా లేదు: కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్**



**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** యువతకు ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్ని విధాలుగా మోసం చేసారని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. జాతీయ స్థాయిలో అత్యంత అవినీతి రాష్ట్రాల్లో తెలంగాణ రెండవ స్థానంలో, ఆంధ్రా నాలుగవ స్థానంలో ఉన్నాయన్నారు. జగన్, కెసిఆర్‌లు అవినీతిలో నెంబర్‌వన్ స్థానం కోసం పోటీ పడుతున్నారన్నారు. జగన్‌కు గట్టిగా బుద్ది చెప్పడానికి ఎపి యువత సిద్దంగా ఉందని ఆరోపించారు. విజయవాడ నగరంలో ఆదివారం ఠాకూర్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో అత్యంత అవినీతి రాష్ట్రాల్లో తెలంగాణా రెండవ స్థానంలో, ఆంధ్రా నాలుగవ స్థానంలో ఉన్నాయన్నారు. జగన్, కెసిఆర్‌లు అవినీతిలో నెంబర్‌వన్ స్థానం కోసం పోటీ పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఉద్యోగాలు ఇస్తానని చంద్రబాబు యువతను మోసగించారన్నారు. ఆయన చేసిన ద్రోహంతో జగన్‌ను నమ్మి యువత ఓట్లు వేసారన్నారు. అయితే జగన్‌కుడా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసారన్నారు, మా జాబు ఏదీ అంటూ గతంలో చంద్రబాబును నిలదీసిన యువత, ఇప్పుడు సిఎంజగన్‌ను కుడా అదే విషయంపై ప్రశ్నిస్తోందన్నారు. చంద్రబాబుకు, జగన్‌కు తేడా లేదని యువత గుర్తించిందన్నారు. యువత ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ మాత్రమే న్యాయం చేస్తోందని నమ్ముతుందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు విసిగి పారిశ్రామిక వేత్తలు ఎవ్వరు ఎపిలో పరిశ్రమలు పెట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కుడా తరలిపోయేలా జగన్ పాలన కొనసాగుతొందని ఆరోపించారు. మూడేళ్ల అధికార వైకాంగ్రెస్ పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ముఖ్యమంత్రి జగన్ చెప్పాలన్నారు. ఎపిలో మద్యం, ఇసుక, ల్యాండ్ మాఫియాలు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాయన్నారు. ఎపిలో అధికారంలోకి రాబోయేది భారతీయ జనతాపార్టీ ప్రభుత్వమేనన్నారు. అధికారంలోకి వచ్చిన ≫2

## ప్రధానితో నేడు సిఎం జగన్ భేటీ

**పెండింగ్ అంశాలపై చర్చలు**

**విజయవాడ,ఆగస్టు21,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెల 22వ తేది ఉదయం ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో భేటీ కానున్నారు. ఆ మేరకు సిఎంవో కార్యాలయ వర్గాలు సమాచారాన్ని వెల్లడించాయి. ఇందుకోసం సీఎం జగన్ ఆది వారం సాయంత్రం 7గంటల ప్రాంతంలో విజయవాడ విమానాశ్రయంనుంచి ఢిల్లీ వెళ్తారు. అక్కకి ఆయన రాత్రి 9.15గంటల ప్రాంతానికి చేరుకుంటారు. అటు నుంచి రాత్రికి ఢిల్లీలోని జనపథ్‌లోని నివాసంలో బస చేస్తారు. ఆదివారం ఉదయం 10.15గంటలకు ప్రధాని మోడీతో సిఎం జగన్మోహనరెడ్డి సమావేశమవుతారు. రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారంపై ఆయన ప్రధాని మోడీతో చర్చించనున్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు చెల్లించాల్సిన రీఎంబర్సుమెంట్ నిధులు, ఆర్అండ్ఆర్ ప్యాకేజీపై ప్రధానిమోడీతో సిఎం జగన్ చర్చించే అవకాశం ఉంది. ఈ సమావేశంలో విభజన చట్టంలోని పెండింగ్ అంశాలు, దిశ చట్టానికి చట్టబద్ధత. పాలనా వికేంద్రీకరణలో భాగంగా హైకోర్టు కర్నూలుకు తరలింపు అంశాన్ని ప్రధాని మోడీతో ప్రస్తావిస్తారంటున్నారు. ప్రధాని మోడీతో బేటీఅనంతరం ఉపరాష్ట్రపతులను కలుసుకునే అవకాశం ఉందంటున్నారు.

## మూడు రాజధానులపై ముందుకు!

**విజయసాయి ప్రైవేటు బిల్లుకు కేంద్రం సానుకూలం!**



**ప్రభాతవార్త, న్యూఢిల్లీ:** రాజధానుల ఏర్పాటుపై ఆయా రాష్ట్రాలకే అధికారం ఉండాలన్న వైయస్సార్సీ విధానానికి కేంద్రం మద్దతు తెలపనున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆదిశగా బిజెపి అధిష్టానం ఆలోచనలు చేస్తున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర పరిధిలో రాజధానుల ఏర్పాటుపై ఆ రాష్ట్ర అసెంబ్లీకి స్పష్టమైన అధికారం ఉండేలా రాజ్యాంగ సవరణ కోరుతూ మొన్నటి పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో వైయస్సార్సీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజ్యసభలో ప్రైవేటు మెంబరు బిల్లును ప్రవేశపెట్టారు. రాజధానుల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చట్టబద్ధంగా తిరుగులేని అధికారం ఉందన్న పార్టీ విధానాన్ని విజయసాయిరెడ్డి పెద్దల సభలో స్పష్టం చేశారు. ఈ మేరకు ఆర్టికల్ 3కు రాజ్యాంగ సవరణ చేసి 3ఏను చేర్చాలని ఆ బిల్లులో ఆయన డిమాండ్ చేశారు.

ఈ బిల్లుపై పార్లమెంటు వచ్చే శీతాకాల సమావేశంలో చర్చలకు రానున్నట్టు తెలిసింది. దీనిపై కేంద్రం కూడా పూర్తి సానుకూలంగా ఉందంటూ జాతీయ మీడియా పేర్కొంది. ప్రైవేట్ బిల్లుకు బదులుగా అధికార పార్టీనే ఆర్టికల్ 3వ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని యోచి ≫2

**బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్**

2లో

## దేశం, రాష్ట్రంలో మరో ప్రత్యామ్నాయం అవసరం

**సీమ ప్రజల్లో చైతన్యం రావాలి**

**ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలనివ్వం: పవన్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 21 ప్రభాతవార్త:** దేశంలో అలాగే మన రాష్ట్రంలో మూడవ ప్రత్యామ్నాయ పార్టీ రావాల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందని జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక 150 బైపాస్ రోడ్డులోని ఓ ప్రైవేట్ కన్వెన్షన్ సెంటర్‌లో జనసేన ఆధ్వర్యంలో ప్రజలకు భరోసా కల్పించడానికి ప్రారంభించిన 'జనవాణి' 4వవిడత కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు జిల్లా నుండి అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి, తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో జనసేనాని పవన్‌కు అందచేశారు.



అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక బాధ్యత గల ప్రతిపక్ష పార్టీగా సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల వద్దకు వెళ్లి ఆ సమస్యలను పరిష్కరించడానికే తాము 'జనవాణి' కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. పబ్లిక్ పాలసీలను ఎలా డిసైడ్ చేయాలి, సమస్యలకు పరిష్కార ≫2

## ఆరోగ్యశ్రీ పరిధిలో 'మిస్-సి'


**విజయవాడ, ఆగస్టు21, ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్న పిల్లల్లో ఎదురవుతున్న మిస్-సి (మల్టీ సిస్టం ఇన్‌ప్లమేటరీ సింగ్రోమ్ ఇన్ చిల్డ్రన్) జబ్బును కూడా ఆరోగ్యశ్రీ పరిధిలో వైద్య చికిత్సలు అందిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్ప త్రులన్నింటికి ఇప్పటికే సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సదుపాయాన్ని గురించి అన్ని స్థాయిల ఆరోగ్య సిబ్బంది. వైద్యాధికారులు ప్రజలు అవగాహన కలిగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వైద్యాధికారులు తెలిపిన సమాచారాన్ని అనుసరించి పీడియాట్రిక్ కోవిడ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ సూచనల మేరకు పేదలు, మధ్యతరగతి వర్గాలపై భారం పడకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. మిస్-సిలో నాలుగు రకాల జబ్బు లక్షణాలు కల్పిస్తాయన్నారు. ఈ రకమైన లక్షణాలతో వచ్చే మిస్-సి వ్యాధిగ్రస్తులందరిని ఆరోగ్యశ్రీ పరిధిలో చేర్చినట్లు వివరించారు. కోవిడ్ సమయంలో వచ్చే వ్యాధి. ఇది 18 ఏళ్ల లోపు వారికి ఎక్కువగా వస్తుందన్నారు.

దీని లక్షణాలు ఇలా ఉంటాయని చెప్పారు. 24 గంటల పాటు, అంతకంటే ఎక్కువ సమయం బాగా జ్వరం రావడం చిన్నారుల్లో వాంతుల లక్షణాలు ఎక్కువగా ఉండటం. వాంతులతో పాటు కొంతమందిలో విరేచనాలు రావడం విపరీతమైన కడుపునొప్పి చర్మం మీద దద్దుర్లు వంటివి రావడంతో పాటు అలసట ఉండడం సాధారణంగా కంటే శ్వాస ఎక్కువగా తీసుకోవడం.. లేదా ఒక్కోసారి అందుకు తీవ్ర ఇబ్బందులు తలెత్తడం కళ్లు ఎర్రగా మారి, తలనొప్పి ఉంటుంది. పెదాలతో పాటు నాలుక కూడా ఎర్రగా మారి, కొద్దిగా వాపు

**పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తున్న రుగ్మత**

వస్తుంది. శరీరం, పెదాలు, గోళ్లు నీలి రంగులోకి మారవచ్చు. మిస్-సిలో నాలుగు రకాల జబ్బులుంటాయి. వీటన్నింటిని ఇందులో చేర్చారు. మిస్-సి విత్ షాక్, లేదా వితవుట్ రెస్పరేటరి (సినియర్) రూ.77,533తో పాటు ఎన్ఐవి/వెంటిలేటర్‌కు అదనంగా రూ.25వేలు, దీంతోపాటు ఇమ్యునోగ్లోబులిన్ మందులకు అదనంగా ఉంటుంది.

ఐదు రోజులు ఐసియు, ఐదు రోజులు నాన్ ఐసియులో ఉండాలి. మిస్-సి వితవుట్ సాక్ (మోడరేట్) దీనికి రూ.42,233లు (మందులతో కలిపి). ఐదు రోజులు ఐసియు, ఐదు రోజులు నాన్ ఐసియులో ఉండాలి. మిస్-సి కవాసాకి లేదా సీనియర్ రూ.62,533లు (మందులతో కలిపి). ఐదు రోజులు ఐసియు, ఐదు రోజులు నాన్ క్రిటికల్ వార్డులో ఉండాలి. ఫిబ్రిల్ ఇన్‌ప్లమేటరీ సింగ్రోమ్ (మైల్డ్) దీనికి రూ.42183గా నిర్ణయించారు. ఒక రోజు ఐసియులో ఏడు రోజులు నాన్ ఐసియులో ఉండాలి. అదనంగా ఐవి-ఐజి డ్రగ్స్ అవసరమైతే ప్రతి ఐదు గ్రాముల వయెల్‌కు రూ.8వేలు, 10 గ్రాముల వయెల్‌కు రూ.13,500 చెల్లిస్తారు ఇది చిన్నారి శరీర బరువును బట్టి ఇవ్వాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన వయెల్ ఫొటోలు, బిల్లులు, బ్యాచ్ నెంబర్లు ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే కేస్‌షీట్‌ను చూపించాల్సి ఉంటుంది. అలా గరిష్టంగా 5రోజులకు రూ.25వేల వరకు చెల్లిస్తారు.



**కరోనా సమాచారం**

| | |
|---|---|
| ప్రపంచంలో | |
| మొత్తం బాధితులు | 60.67 కోట్లు |
| మరణాలు | 64.71 లక్షలు |
| దేశంలో | |
| తాజా కేసులు | 11,539 |
| మరణాలు | 43 |
| తెలంగాణలో | |
| తాజా కేసులు | 252 |
| మృతులు | 0 |

## క్రమంగా తగ్గుతున్న కరోనా కేసులు

2లో



ఆదివారం మునుగోడులో అమిత్‌షా సభకు హాజరైన అసంఖ్యాక జనం

# బిజెపి సర్కార్ ఖాయం

≫ముఖ్యమంత్రిని చేస్తానన్న కెసిఆర్ చేయకుండా తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారని, మళ్లీ ఎన్నికలు జరిగితే కెసిఆర్ స్థానంలో కెటిఆర్ వస్తారు కాని తెలంగాణలో దళిత సిఎం కాలేదని పేర్కొన్నారు. హుజూరాబాద్ ఎన్నికల్లో ఈటెల రాజేందర్ ఓడించేందుకు దళితబంధు పేరుతో ప్రతి ఇంటికి 10లక్షలు ఇస్తానన్ని చెప్పారు. ప్రజలకు అందుతున్నాయా అని అడిగారు. సిఎం మాటలను తెలంగాణ ప్రజలు నమ్మవద్దు అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్ని చెప్పి దళితులను మోసం చేశారన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తానని 8సంవత్సరాలు గడిచిన ఇంత వరకు యువతకు ఉపాధి కల్పించలేదు కాని కెసిఆర్ కుటుంబానికి ఉపాధి కలిగిందని గుర్తు చేశారు. తెలంగాణలో రైతులను దగా చేస్తూ మోసం, మాయమాటలతో మోడిపై నిందలు వేయడం సబబు కాదన్నారు. మోడీ రైతులకు అమలు చేస్తున్న విధానాలను తెలంగాణలో అమలు పర్చకుండా, రైతులను దగా చేస్తున్నారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కేంద్రంపై నెట్టుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వీరికి మళ్లీ అధికారం ఇస్తే ప్రజలు నష్టపోతారు, బిజెపిని ఆదరించండి అభివృద్ధి చేస్తామన్నారు. దేశంలోనే తెలంగాణ పెట్రోల్ ధరలు అధికంగా ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వాని కి పెట్రోల్ తగ్గించమని రెండుసార్లు చెప్పిన కూడా తగ్గించలేదన్నారు. తెలంగాణలో అభివృద్ధి అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మోడీజీ ప్రజలు మరవద్దు, మరల అధికారంలోకి తీసుకవద్దాం. మీరందరూ రాజగోపాల్‌రెడ్డిని గెలిపించి నహకరించాలన్నారు. తెలంగాణలో బిజెపిని బలోపేత చేయాలన్నారు. తెలంగాణలో కమలం వికసించడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాతో పిడికిలి బిగించి నాతో కలిసి రాండి అన్నారు.

# ముందుకు!

≫ స్తున్నట్టు రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోందని జాతీయ మీడియా పేర్కొంది. అంతేకాదు ప్రైవేటు బిల్లును ఉపసంహరించుకోవాలని విజయసాయిరెడ్డికి బిజెపి అధిష్టానం సూచించనున్నట్టు తెలిసింది. ఈ మధ్యకాలంలో జనతాదళ్ యునైటెడ్ లాంటి పార్టీ ఎన్డీయే కూటమి నుంచి బయటకు వెళ్లడంతో బిజెపి బలం రాజ్యసభలో 108కి తగ్గింది. పెద్దల సభలో ప్రతిపక్షాలకు 129 మంది సభ్యులున్నారు. రాజ్యసభలో బిల్లులు ఆమోదం పొందాలంటే అధికారపార్టీకి మరో 79 మంది సభ్యుల మద్దతు అవసరం ఉంటుంది.

# ప్రజారోగ్య వ్యవస్థ పటిష్టం

≫ ఇద్దే పరిస్థితి కన్పిస్తుందన్నారు. తద్వారా కల్తీలేని విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు. ఇదే ఆర్బీకేల్లోనే వ్యవసాయ సహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు. గ్రామీణ పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపర్చడం ద్వారా ప్రజారోగ్యం బాగుంటుందని సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత కూడిన పరిసరాలుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి వ్యవస్థను పటిష్టం చేస్తామన్నారు. జలశక్తి కింద రెండు లక్షల బోర్లు, పల్లెవెలుగు కార్యక్రమం కింద నాలుగు లక్షల ఎల్‌ఈడీ బల్బులు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జగనన్న స్వచ్ఛ సంకల్పం, క్లీన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ మంచినీటి సరఫరా వ్యవస్థలో జలజీవన్ మిషన్ (జెజెఎం) ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. జగనన్న కాలనీల్లో కూడా మంచినీటి వసతి ముఖ్యం కావాలన్నారు. నీటి వనరు(సోర్స్), సరఫరా రెండు ముఖ్యమన్నారు. అందుబాటులో నీటి వనరు, నిల్వ సరఫరా మూడింటిపైనా దృష్టిపెట్టి పనిచేయాలన్నారు. జగనన్న కాలనీల్లో జలజీవన్‌మిషన్‌కు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రతి గ్రామంలో ట్యాంకులను ఎప్పటికప్పుడు పీరియాడికల్‌గా శుభ్రం చేయాలన్నారు. ఏటా వేసవికి ముందు అన్ని పక్కాగా ప్లాన్ చేసుకోవాలన్నారు. వీధిదీపాలుగా ఎల్‌ఈడీ బల్బులను వాడటం వలన ఏటా దాదాపు రూ.160కోట్లు మేర ఆర్థిక ప్రయోజనం కలుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి వ్యవస్థ గతంలో అధ్వాన్నంగా ఉందన్నారు. ఈ వ్యవస్థను మెరుగు పర్చుకోవాలన్నారు. 30 ఏళ్లగా 30వేల కిలో మీటర్లు మాత్రమే బీటీ రోడ్లు మాత్రమే ఉండేవన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో ఏపి రూరల్ రోడ్ కనెక్టివిటీ (ఏపీఆర్‌ఆర్‌పీ) కింద 10వేల కిలో మీటర్ల రహదారుల నిర్మాణం జరుగుతుందన్నారు. 44119 అంగన్‌వాడీల్లో నాడు, నేడు కింద అభివృద్ధి నిర్మాణాలను చేపట్టాలన్నారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణం పనులు ఏకకాలంలో ప్రారంభించాలన్నారు. పీపీ-1 పిల్లలకు 4,17,508 పుస్తకాలు, అదే విధంగా పీపీ-2 పిల్లలకు 4.17.508 పుస్తకాలు ప్రభుత్వం అందిస్తోందన్నారు. వైఎస్సార్ జలకళ పథకం భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల బోర్లు వేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చిన్న,మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

# బిజెపిలో చేరిన రాజగోపాల్

**నల్లగొండ, ఆగస్టు 21. ప్రభాతవార్త:** ఆదివారం మునుగోడులో నిర్వహించిన సమరభేరి సభలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి అధ్యక్షుడు అమిత్‌షా ఆధ్వర్యంలో చేరారు. అమిత్‌షా బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ నన్ను కొనే శక్తి ఇంకా పుట్టలేదని, నేను అమ్ముడుపోయే వ్యక్తిని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నేను ఏ తప్పు చేయలేదు. మునుగోడు ప్రజల ఆత్మగౌరవం కోసం రాజీనామా చేశాను తప్పా అమ్ముడు పోలేదన్నారు. నా ప్రాణం పోయిన మునుగోడు ప్రజల తలదించుకునే పని చేయను అన్నారు. అవినీతిపరుల తెలంగాణను రక్షిస్తానన్నారు. కెసిఆర్ కుటుంబపాలనకు వ్యతిరేకంగా మున్ముందు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తెలంగాణ ఆత్మగౌరవం కోసమే పోటీ చేస్తున్నారు. తెలంగాణలో కెసిఆర్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అంతమొందించాలన్నారు. మునుగోడు అభివృద్ధి నిధుల కొరకు ఎన్నోసార్లు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కొరకు వెళ్లితే ఏనాడు కలువలేదన్నారు. తనను నమ్ముకున్న ప్రజల కోసం రాజీనామా చేశాను. తన రాజీనామాతో ఫాంహౌస్‌లో పడుకున్న కెసిఆర్ మునుగోడుకు కదిలివచ్చాడన్నారు. మునుగోడు ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో జరిగే మలిదశ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ ధర్మయుద్ధంలో గెలుద్దాం, ఈ నియంత పాలనకు బుద్ధి చెప్పాలని కొనియాడారు. తెలంగాణలో అభివృద్ధి పేరు ప్రకటించే దమ్ము కెసిఆర్‌కు లేదన్నారు. మునుగోడు నుండే కెసిఆర్ పతనానికి బీజం పడిందని పేర్కొన్నారు.



ఆదివారం మంగళగిరిలో నిర్మించిన శివుని విగ్రహాన్ని ప్రారంభిస్తున్న బండారు దత్తాత్రేయ

## మహిళలపై అత్యాచారాలు చేసేవారిని
# కఠినంగా శిక్షించాలి
## హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**మంగళగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** మహిళలపై అత్యాచారాలు చేసేవారిని కఠినాతి కఠినంగా శిక్షించాలని తాను ప్రభుత్వాలను కోరుకుంటున్నట్లు హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. నగరంలోని శివాలయం వద్ద నిర్మించిన భారీ శివుని విగ్రహాన్ని ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలను చిన్నచూపు చూస్తున్నారని మహిళలను గౌరవిస్తే ఆ దేశ కీర్తి పెరుగుతుందని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జేతకు మెయిన్స్ పరీక్షల్లో మహిళలు సత్తా చాటడం సంతోషించదగ్గ విషయం అన్నారు. మహిళలపై దాడులు అత్యాచారాలు నియంత్రించేందుకు ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు అవలంభించాలన్నారు. ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించి కలెక్టర్ ఎస్పీలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఇల్లు, బడి, గుడి పవిత్రంగా ఉంటే జీవితాలు బాగుంటాయని పేర్కొన్నారు. మంగళగిరి చేనేత వస్త్రాలకు దేశంలోనే ఎంతో ప్రఖ్యాతి ఉందని బండారు దత్తాత్రేయ అన్నారు. తాను చేనేత వస్త్రాలను కొనుగోలు చేశానని వాటినే ఎక్కువగా వినియోగిస్తానని అన్నారు. చేనేత రంగం ఎల్లప్పుడు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. మంగళగిరిలోని చేనేత రంగాభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి హర్యానా రాష్ట్రం తరుపున నిధులు కేటాయించేలా చొరవ తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.

# క్రమంగా తగ్గుతున్న కరోనా కేసులు
## తాజాగా 11,539 కేసులు మాత్రమే
## 24 గంటల్లో వైరస్‌తో 43 మంది మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** దేశంలో కరోనా కొత్తకేసులు రోజురోజుకూ తగ్గుతున్నాయి. మరోపక్క రికవరీలుపెరుగుతుండటం ఊరటనిచ్చే అంశం. గడచిన 24 గంటల్లో 11,539 మందికి కరోనాసోకి 43 మంది చనిపోయారు. రికవరీలు అయితే కొత్తకేసులకంటే ఎక్కువ నమోదయ్యాయి. గత 24 గంటల్లో 12,783 మంది రికవరీ అయినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. క్రియాశీల కేసుల్లో కూడా 1287 మంది వరకూ తగ్గారు. దీనితో ప్రస్తుతం దేశవ్యాప్తంగా 4,43,39,429 మందికి కరోనాసోకి 5,27,332 మంది చనిపోయారు. క్రియాశీలకేసులు మొత్తం కేసుల్లో 0.23శాతం మాత్రమే ఉన్నాయి. జాతీయ స్థాయిలో కరోనా రికవరీ రేటు 98.59శాతంగా ఉంటే మరణాల రేటు 1.19శాతంగా ఉంది. రోజువారి పాజిటివిటీరేటు 3.75శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన చూస్తే 3.88 శాతంగా ఉంది. ఇక దేశంలో మహారాష్ట్రలో 1855 మందికికరోనాసోకి ఇద్దరుచని పోగా కేరళలో 1057 మందికిసోకి తొమ్మిది మంది చనిపోయారు .కర్ణాటకలో 1713 మందికిసోకి నలుగురు మృతిచెందినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖలు వెల్లడించాయి. ఢిల్లీలో 1109మందికి సోకి తొమ్మిది మంది చనిపోయారు. రాజస్థాన్‌లో 561 మందికిసోకి ముగ్గురుచనిపోగా హర్యానాలో 719 మందికిసోకింది. మిగిలిన అన్ని రాష్ట్రాల్లోను కరోనా కొత్తకేసులు వందనుంచి ఐదు వందలలోపే నమోదయ్యాయి. ఇక దేశవ్యాప్తంగా 209.70 కోట్లకరోనా టీకాలు వేసినట్లు తేలింది. దేశం మొత్తంగా 88.25 కోట్లమందికిపరీక్షలునిర్వహిం చారు. దేశంలో మొత్తంగాచూస్తే దేశరాజధాని ఢిల్లీతోపాటు మహారాష్ట్ర, కేరళ, కర్ణాటక రాష్ట్రాలపైనే ఇపుడు కేంద్ర ఆరోగ్యశాఖ ఎక్కువ ఫోకస్‌పెట్టింది.

## తెలంగాణలో కొత్తగా 252 కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు21:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 252కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,31,874పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:21/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 932567
2nd Prize Rs.7000/- 52093
3rd Prize Rs.3500/-
09462 15956 18127 19223 35420
37491 52909 75791 85245 85697
4th Prize Rs.200/-
0881 0979 1553 2768 2804 5176 6224
8117 8126 9344
5th Prize Rs.100/-
0059 0229 0543 0660 0862 2525 2813
4075 6084 9705
6th Prize Rs.50/-
0136 1695 3171 4648 5819 7703 9040
0240 1771 3487 4735 6002 7776 9046
0267 2066 3544 4926 6314 7806 9130
0611 2271 3600 4976 6575 7963 9185
0624 2292 3861 4998 6581 8078 9260
0629 2543 3863 5264 6614 8147 9266
0664 2652 4029 5306 6916 8185 9435
0844 2669 4077 5316 6979 8196 9475
1106 2704 4102 5327 6986 8436 9556
1340 2731 4240 5434 7038 8674 9854
1399 2760 4256 5466 7097 8740
1501 3084 4414 5615 7134 8779
1609 3089 4439 5706 7272 8947
1649 3111 4485 5731 7446 8958
1674 3115 4510 5793 7487 9027

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 349409
2nd Prize Rs.7000/- 55557
3rd Prize Rs.3500/-
00446 13467 14438 21131 32878
44549 59996 67043 69933 71537
4th Prize Rs.200/-
0752 1844 2242 2449 3752 3793 3967
5030 8624 9549
5th Prize Rs.100/-
0160 1586 2139 2205 2734 3693 4280
6233 8721 9858
6th Prize Rs.50/-
0150 1770 2912 4071 5242 6737 8745
0709 1774 2953 4092 5360 6788 9181
0800 1817 2960 4120 5392 7114 9396
0955 1897 2993 4182 5414 7127 9408
1064 1934 3022 4390 5453 7198 9478
1106 1968 3068 4535 5480 7313 9610
1141 2215 3084 4543 5498 7486 9660
1147 2244 3118 4552 5595 7497 9705
1296 2341 3349 4636 5935 7563 9792
1322 2408 3444 4739 6040 7632 9935
1476 2639 3516 4766 6248 7742
1546 2657 3599 4988 6351 7750
1665 2745 3781 5053 6527 7959
1740 2804 3973 5077 6643 8010
1768 2859 4020 5123 6729 8324

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:21/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 292632
2nd Prize Rs.7000/- 75388
3rd Prize Rs.3500/-
04290 19819 27750 35665 51048
53382 68457 69605 76918 99042
4th Prize Rs.200/-
0697 2316 2526 3130 3938 4035 5557
6953 8378 8889
5th Prize Rs.100/-
0469 0592 1680 2472 3957 5175 6500
8051 8107 8757
6th Prize Rs.50/-
0102 1710 3108 5051 6443 7830 9025
0119 1779 3609 5151 6665 7858 9157
0168 1840 3769 5227 6699 8046 9306
0200 1876 3881 5280 6787 8114 9356
0372 1938 4006 5382 6811 8243 9486
0661 1945 4101 5450 6819 8393 9518
0792 2109 4269 5513 6841 8560 9770
0836 2309 4374 5791 6929 8614 9880
0925 2340 4380 5855 6947 8719 9936
1161 2360 4424 5903 7103 8776 9975
1264 2436 4463 5925 7105 8814
1343 2707 4515 5957 7176 8819
1366 2845 4552 6067 7238 8972
1512 2956 4629 6197 7637 8989
1538 2973 4793 6257 7699 9009

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 434143
2nd Prize Rs.7000/- 19051
3rd Prize Rs.3500/-
01213 03193 08954 23844 27868
58732 60752 78597 78690 88165
4th Prize Rs.200/-
3027 5913 6781 6996 7163 7325 8437
8805 9530 9970
5th Prize Rs.100/-
0419 3077 3167 4464 4527 6459 6820
7066 7944 8835
6th Prize Rs.50/-
0081 1452 2668 3634 5331 7017 8267
0357 1533 2679 3747 5440 7049 8518
0445 1638 2687 4024 5744 7050 8619
0560 1783 2815 4042 5779 7067 9009
0562 1845 2946 4346 6022 7123 9198
0609 2207 2987 4635 6137 7187 9596
0639 2209 3060 4684 6156 7449 9716
0704 2305 3083 4718 6259 7641 9767
0716 2329 3182 4956 6382 7643 9943
0999 2358 3270 5036 6402 7653 9981
1270 2375 3293 5051 6615 7831
1284 2425 3346 5130 6729 7908
1398 2527 3367 5241 6846 7977
1410 2537 3526 5245 6883 8044
1429 2642 3617 5302 6949 8263

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:21/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 872394
2nd Prize Rs.7000/- 51185
3rd Prize Rs.3500/-
15000 16274 22317 24882 33344
84312 84322 89807 90711 94476
4th Prize Rs.200/-
1126 1294 1628 3447 3504 5097 5497
6015 6074 7147
5th Prize Rs.100/-
1377 2252 4619 5063 6161 6300 6373
6713 8553 9392
6th Prize Rs.50/-
0063 2300 3496 5107 6497 7277 9220
0238 2306 3503 5442 6586 7309 9309
0357 2497 3564 5461 6703 7626 9346
0823 2535 3566 5477 6831 7790 9404
0889 2543 3636 5524 6845 8210 9439
1221 2562 3875 5547 6889 8228 9509
1268 2932 3915 5586 6904 8236 9595
1443 2961 4301 5630 6929 8445 9699
1559 3020 4627 5659 7012 8473 9707
1584 3047 4657 5825 7014 8616 9774
1683 3104 4720 6135 7024 8859
2019 3139 4874 6357 7059 8862
2168 3330 4948 6392 7155 8923
2209 3346 4966 6477 7232 9092
2236 3449 5083 6487 7270 9140

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 296978
2nd Prize Rs.7000/- 47864
3rd Prize Rs.3500/-
04442 09937 10116 18031 20704
50138 82115 85254 87528 88203
4th Prize Rs.200/-
0200 0972 2226 4031 4506 5446 7018
7995 8724 9535
5th Prize Rs.100/-
2404 2681 5016 5035 5739 6827 8704
8807 9456 9987
6th Prize Rs.50/-
0066 2022 2847 4355 6234 7658 9011
0205 2025 2851 4429 6273 7738 9049
0448 2056 3154 4686 6414 7991 9208
0473 2228 3171 4970 6582 8008 9305
0717 2245 3295 5008 6618 8079 9493
0731 2278 3355 5186 6688 8088 9494
0903 2367 3362 5219 6701 8158 9668
0905 2413 3431 5224 6785 8361 9757
1027 2432 3433 5378 6791 8432 9794
1071 2456 3450 5441 6807 8477 9914
1088 2505 3817 5565 6829 8616
1202 2682 3989 5645 7169 8733
1212 2687 4217 5683 7412 8788
1626 2775 4295 5726 7451 8789
1889 2799 4349 6047 7476 8943

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:21/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 244990
2nd Prize Rs.7000/- 15208
3rd Prize Rs.3500/-
08882 19248 21914 30716 33724
54524 66030 73364 79135 87176
4th Prize Rs.200/-
0567 1049 3540 3972 6208 6689 6756
7264 7685 9309
5th Prize Rs.100/-
0316 1324 2210 3099 5573 6573 7122
7534 9477 9587
6th Prize Rs.50/-
0084 1219 2601 4117 5554 7211 8959
0132 1384 2684 4215 5659 7342 9026
0154 1400 2723 4341 5694 7472 9138
0374 1441 2726 4425 5738 7482 9185
0469 1519 2762 4448 5940 7599 9346
0555 1526 2770 4535 6047 7636 9364
0645 1707 2859 4627 6472 7711 9536
0657 1809 3027 4671 6482 7712 9564
0914 1899 3058 4804 6789 8079 9796
0948 1942 3100 4906 6792 8187 9857
0953 2232 3115 4962 6916 8242
0963 2416 3716 5297 7020 8277
0979 2421 3746 5298 7107 8409
0995 2518 3816 5327 7117 8651
1117 2541 4036 5419 7206 8707

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 543937
2nd Prize Rs.7000/- 35259
3rd Prize Rs.3500/-
01551 09513 30436 37931 50537
51533 61044 71611 84028 84798
4th Prize Rs.200/-
0410 1512 2388 4372 5138 5248 5336
7136 7641 9345
5th Prize Rs.100/-
0272 0527 0565 1747 2398 2655 3144
6891 7768 8689
6th Prize Rs.50/-
0102 1600 2613 4933 6261 7843 9191
0273 1768 2921 4957 6310 7854 9463
0374 1854 3016 5024 6391 7924 9464
0428 1975 3038 5156 6399 7943 9481
0650 2015 3064 5348 6526 7944 9522
0833 2132 3226 5396 6540 7986 9678
0842 2267 3322 5463 6659 8128 9794
0996 2299 3601 5471 6763 8167 9830
1066 2380 3870 5517 6791 8331 9942
1215 2384 4136 5691 6843 8459 9968
1298 2387 4233 6000 7311 8528
1356 2390 4784 6033 7312 8661
1462 2442 4813 6048 7527 8748
1509 2473 4816 6183 7655 8759
1529 2567 4922 6223 7737 8843

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:21/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 875850
2nd Prize Rs.7000/- 66892
3rd Prize Rs.3500/-
12087 17429 25797 28807 33380
34586 35803 37154 72975 91696
4th Prize Rs.200/-
1214 2604 3292 4697 5330 5497 8045
8244 8682 8952
5th Prize Rs.100/-
0288 0537 2482 2924 3799 4363 4957
5976 7041 8381
6th Prize Rs.50/-
0006 1561 3038 4349 6509 8032 9136
0122 1594 3147 4470 6577 8176 9275
0174 1676 3193 4519 6644 8344 9403
0206 1702 3286 4800 6843 8372 9477
0270 1855 3353 4882 6945 8375 9489
0377 1862 3534 4955 7071 8388 9546
0424 2040 3664 5020 7112 8401 9565
0440 2219 3701 5164 7304 8414 9590
0473 2233 3761 5219 7501 8550 9879
0529 2479 3830 5272 7520 8602 9981
0739 2511 3865 5581 7617 8798
0816 2570 3939 5801 7890 8833
0946 2646 3977 5856 7919 8845
1237 2681 4012 6235 7959 8881
1544 2765 4135 6300 8022 8986

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 364217
2nd Prize Rs.7000/- 83956
3rd Prize Rs.3500/-
00059 08264 17572 35656 39351
61696 83039 88494 89745 98503
4th Prize Rs.200/-
0200 0452 1038 1328 2877 7157 7447
8582 8988 9829
5th Prize Rs.100/-
0380 0539 1251 2013 2850 4691 6869
8040 8689 9572
6th Prize Rs.50/-
0051 0990 3238 4051 5460 7507 9173
0076 1318 3248 4193 5470 7684 9186
0077 1620 3517 4208 5546 7897 9313
0176 1674 3545 4293 5715 8031 9379
0183 1733 3642 4417 6018 8227 9515
0242 1871 3693 4468 6059 8470 9547
0355 1926 3770 4735 6131 8502 9603
0451 1948 3824 5061 6187 8580 9770
0523 1999 3850 5127 6257 8625 9861
0615 2103 3867 5257 6373 8645 9979
0766 2520 3906 5322 6442 8647
0777 2524 3914 5340 6552 8767
0830 2924 3939 5346 6632 8966
0850 2930 3961 5373 7128 8972
0978 3004 4013 5423 7188 8990

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:21/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 824575
2nd Prize Rs.7000/- 35626
3rd Prize Rs.3500/-
13978 24340 35394 46668 57832
68409 68729 79914 81211 92540
4th Prize Rs.200/-
0351 2859 3004 3359 4141 4683 5717
6670 8563 9853
5th Prize Rs.100/-
0444 3010 4888 5076 5333 5517 6982
7810 8221 9619
6th Prize Rs.50/-
0131 1346 3250 4926 6244 7878 9086
0227 1380 3526 4950 6378 7928 9154
0360 1475 3581 5008 6427 7994 9234
0394 1493 3632 5036 6435 8042 9259
0419 1556 3651 5166 6684 8071 9304
0431 1678 3659 5176 6690 8109 9337
0533 1743 3748 5232 6874 8157 9439
0808 1830 3923 5254 6946 8292 9684
0836 2095 4016 5498 6990 8327 9961
0847 2097 4382 5499 7088 8459 9982
0912 2241 4419 5667 7138 8636
0987 2245 4458 5694 7254 8877
1022 2793 4520 5963 7287 9005
1270 3048 4545 6161 7317 9037
1327 3166 4679 6186 7566 9054

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 434331
2nd Prize Rs.7000/- 56917
3rd Prize Rs.3500/-
12416 23547 23726 34943 45697
56152 67890 78833 89561 91464
4th Prize Rs.200/-
3900 4300 4745 5100 5445 5840 6587
7562 9140 9452
5th Prize Rs.100/-
2041 2359 2530 2846 4230 5283 6342
9136 9816 9865
6th Prize Rs.50/-
0151 1701 3122 4290 5802 7489 8710
0309 2002 3146 4351 5805 7511 8764
0528 2008 3298 4380 5969 7621 9084
0545 2011 3483 4438 6527 7668 9178
0572 2060 3513 4514 6555 7705 9268
0593 2193 3548 4617 6567 7775 9290
0747 2298 3636 4651 6576 7859 9292
0816 2491 3711 4658 6602 7954 9410
0853 2499 3885 4774 6886 7995 9599
0871 2642 3980 4872 6971 8149 9992
1051 2711 4007 4886 7118 8265
1073 2779 4014 5122 7151 8312
1258 2810 4040 5135 7295 8505
1363 2941 4042 5737 7441 8669
1646 3109 4240 5769 7478 8700

# అవసరం

≫ మెలా చేయాలి, అసలు ఏ సమస్యలు ఉన్నాయి అన్న విషయంపై అధ్యయనం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా రోడ్లు, టిడ్కో ఇళ్ల సమస్యలు, ఫీజు రియంబర్స్‌మెంట్ సమస్యలు, వైసిపి దౌర్జన్యాలు, కబ్జాలు, మైనింగ్ దోపిడీ, శేషాచల అడవుల నిలువు దోపిడీ, దేవాలయాల నిధులను పక్కదారి మళ్లించడం లాంటి సమస్యలు ఈ వైఎస్సార్సీ పాలనలో కనిపించాయన్నారు. రాయలసీమ ప్రజల్లో మార్పు, చైతన్యం రావాలన్నారు. కోస్తా జిల్లాల్లో దళితులకు ఏదైనా సమస్య వస్తే ధైర్యంగా బయటకు వచ్చి చెప్పుకుంటారు. కానీ రాయలసీమలో దళితుల గొంతు నొక్కేస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది మంది యువతకు ఎందుకు ఉపాధి అవకాశాలు లేవన్నారు. ఇక్కడికి ఎందుకు ఈ ప్రభుత్వం పరిశ్రమలను తీసుకు రావడం లేదని ప్రశ్నించారు. రాయలసీమ వెనుకబాటుకు కారణం..రాయలసీమ నుండి ప్రాతినిధ్యం వహించిన నేతలే అని దుయ్యబట్టారు. రైతులు భారీగా నష్ట పోతున్నారని, కనీసం చెరువులు పూడిక తీయడంకూడా చేయలేదని, రైతులకు పొలాలకు నీరందివ్వని ఈ ప్రభుత్వానిది చేతగానితనం కాదా అని నిలదీ శారు. నెల్లూరు జిల్లాలోని ఓ రైతు గ్రామ పంచాయితీ నిధులు స్వాహా చేశారని అడిగిన పాపానికి అతని తోటలోని 95 మామిడి చెట్లను తెగనకడంతో పాటు 9 బోర్లను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు. దళితులకు వైఎస్సార్సీ నేతల ద్వారా అన్యాయం జరిగి వారు ఎదురు తిరిగితే..వారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. తాను కులాల మధ్య చిచ్చు పెట్టడానికి రాలేదన్నారు. పదవీ వ్యామోహంతో, అధికార దాహంతో కొందరు నేతలు కులాలను వాడుకోవడం సిగ్గుచేటన్నారు. కులాల వైషమ్యం, మనుషుల్లో ఆలోచనా ధోరణి రెండూ మారాలన్నారు. ఈ ప్రభుత్వంలో ముస్లింల మసీదులను, స్మశాన స్థలాలను సైతం కబ్జా చేయడం చూస్తుంటే బాధేస్తుందన్నారు. తనకు తెలిసి రాయలసీమఅంటే చదువుల తల్లికి నిలయమని, అత్యధిక శాతం గ్రంథాలయాలు రాయలసీమలోనే ఉన్నాయన్నారు. పద్యం పాడాల్సిన సీమలో మద్యాన్ని ఏరులైపారిస్తున్నారని ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. అన్నమయ్య, కృష్ణశాస్త్రి, కట్టమంచి రామలింగారెడ్డి, తరిమెల నాగిరెడ్డి లాంటి మహానుభావులు పుట్టిన గడ్డ రాయలసీమ అని అన్నారు. భయపడితే మార్పు రాదన్నారు. తాము టిడిపికి తమ పార్టీని గంపగుత్తగా అమ్మేశామని వైఎస్సార్సీ ఆరోపిస్తోంది. తాము టిడిపి, వైఎస్సార్సీలకు కొమ్ము కాయమని వైఎస్సార్సీ నేతల వ్యాఖ్యలను ఖండించారు. తమ జనసైనికులను గౌరవించే పార్టీతో తాను కలిసి ముందుకు వెళ్లడానికి ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఆధిపత్య ధోరణి వైఎస్సార్సీ విడనాడాలని సూచించారు. ఒక్కసారి అధికారమిచ్చిన పాపానికి నరకం అనుభవిస్తున్నామని రాష్ట్ర ప్రజలకు హితవు పలికారు.

# తెలంగాణ, ఎపి రాష్ట్రాలు

≫తరువాత తమ పార్టీ ప్రభుత్వం ఈ మాఫియా ఆటలు కట్టిస్తోందన్నారు. లిక్కర్ మాఫియాతో ఎపి ప్రభుత్వానికి లింక్ ఉందన్నారు. అన్ని విషయాలు త్వరలో బయట పెడతామన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా దొరుకుతున్నాయన్నారు .దీని వలన యువత ఆరోగ్యం పాడవుతొందన్నారు. గంజాయి ముఠాలను అరెస్ట్ చేయాలన్నారు. ఎపిలో నీటి కుళాయిల కోసం కేంద్రం రూ.4500లు కోట్లు ఇస్తే, జగన్ ఆ నిధులను మళ్లించారన్నారు. కేవలం రూ.4కోట్లు మాత్రమే వ్యయం చేసారన్నారు. చంద్రబాబు, జగన్ ఇద్దరు రాయలసీమ ప్రాంతానికే చెందినవారే అయినప్పటికి, ఆ ప్రాంతం నుంచి ఇప్పటికి ప్రజలు ఉపాధి కోసం వలస పోతున్నారన్నారు. ఎపికి మూడు ఇండస్ట్రియల్ కారిడార్‌లను ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని భారతీయ జనతపార్టీ నేతలు, కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. ఏపీకి ప్రధాని నరేంద్రమోడీ 21లక్షల ఇళ్లను కేటాయించారన్నారు. సిఎం జగన్ ఇంత వరకు వాటిని పేదలకు అప్పగించలేదన్నారు. కడపలోనే ప్రజల సమస్యలను జగన్ పట్టించుకోవడం లేదన్నారు. అటువంటప్పుడు ఇతర ప్రాంతాల సమస్యలను ఎలా పట్టించుకుంటారన్నారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసారన్నారు. ఒక్క రాజధాని అమరావతి అభివృద్ధికే డబ్బు లేనప్పుడు మూడు రాజధానులను ఎలా అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. పెట్రోల్‌పై పన్నుల భారాన్ని కుడా జగన్ తగ్గించలేదన్నారు. జగన్‌కు జీఎస్టీ కంటే జెఎస్టీ (జగన్‌ట్యాక్స్)పైనే ఎక్కువ ఆసక్తి ఉందన్నారు. మోడీ పథకాలకు జగన్ ఆయన స్టిక్కరు వేయించుకుని రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్నారన్నారు. ఎపి బిజెపి అధ్యక్షుడు సోము వీర్రాజు మాట్లాడుతూ ఎపిలో జగన్‌ను గద్దె దించే దమ్ము బిజెపికి ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఎపి అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిపై ప్రభుత్వంతో చర్చకు బిజెపి సిద్ధమన్నారు. కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ తన పర్యటనల్లో భాగంగా ఇంద్రకిలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మవారిని దర్శించి. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వారం - వర్జ్యం

**22-8-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ
ఏకాదశి తె.5-21; మృగశిర తె.5-40
వర్జ్యం సా.5-57 ల 7-43
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. సంతానాభివృద్ధి బాగుంటుంది.

**వృషభం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. బ్యాంకు రుణాలు మంజూరు.

**మిథునం:** దంపతుల మధ్య మనస్పర్థలు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**కర్కాటకం:** ఉత్సాహంగా గడుస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు బాగుంటుంది.

**సింహం:** అనుకోని సంఘటనలు జరిగినా ఆత్మస్థైర్యంతో ఎదుర్కొంటారు.

**కన్య:** వృధా ఖర్చులను నియంత్రిస్తారు. వ్యాపారులకు సామాన్యం ఉంటుంది.

**తుల:** దేవాలయాలు సందర్శిస్తారు. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

**వృశ్చికం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. నూతన వాహన యోగం.

**ధనుస్సు:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**మకరం:** స్వగృహ రుణాలు తీరుస్తారు. అనాథశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు.

**కుంభం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. స్థిరాస్తి లభిస్తుంది.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. ధర్మ రక్షణకై పాటుపడతారు. చర్చలు వాయిదా.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 'కల్యాణమస్తు' కొండెక్కినట్లేనా?



## శుభముహూర్తాలకు మరో నాలుగునెలలు!

**తిరుమల, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** పేద,మధ్యతరగతి వర్గాల హిందూ కుటుంబాల్లో పెళ్ళి జరిపించడం ఖర్చులు తలకుమించిన భారంగా మారడంతో, యువతీయువకులకు ఉచితంగా 'కల్యాణమస్తు' నిర్వహించాలని ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం సదుద్దేశ్యం ఆచరణలో విఫలమవుతూనే ఉంది. ఆగస్టు 7వతేదీ శుభమూహూర్తంగా నిర్ణయించిన టిటిడి అర్చక స్వాములు ఆ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టాత్మకంగా "కల్యాణమస్తు"కార్యక్రమం జరిపించాలని మూడునెలల ముందే తీర్మానించారు. అయితే ఆ తేదీన ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల్లో వాయిదాపడింది. మళ్లీ ఈ శుభ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నా మరో నాలుగు నెలలు ఎదురుచూడాలని పండితులు చెబుతున్నారు. ఆగస్టునెలలో పెళ్లిళ్ళ జరిపించేందుకు శుభ ఘడియలు ఉండటంతో దేశవ్యాప్తంగా పెళ్లీడుకు వచ్చిన యువతీయువకులు తమతమ స్థోమతలో జరిపించేశారు. అయితే టిటిడి ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లా కేంద్రాల్లో వైభవంగా నిర్వహించేందుకు సిద్ధమై చివరినిమిషంలో వాయిదావేసింది. కల్యాణమస్తును ఎందుకు వాయిదా వేశారనేది కూడా కనీసం సమాచారం ఇవ్వలేకపోయింది.

గత ఏడాది కల్యాణమస్తుకు నాలుగు ముహూర్తాలు ఖరారుచేసిన టిటిడి చివరకు పూర్తిగా కరోనాతో రద్దుచేశారు. ఈ ఏడాది ఆగస్టు 7న దివ్య ముహూర్తంగా నిర్ణయించి కల్యాణమస్తు జరిపిస్తారని అందరూ భావించినా చివరకు ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోవడంతో వాయిదా వేశామని టిటిడి వర్గాల సమాచారం. ఆగస్టులో శుభ ముహూర్తాల ఘడియలు తారాబలం ఆదివారంతో ముగియడంతో మరో నాలుగు నెలలవరకు ముహూర్తాలు లేవనేది పండితుల సమాచారం.

నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న శ్రీవేంటకేశ్వరస్వామి ఆశీస్సులతో పెళ్లీడుకొచ్చిన యువతీయువకులను స్వామివారి దివ్యముహూర్తంలో నూతన దంపతులు చేస్తే వారి జీవితంలో అన్నీ శుభాలే కలుగుతాయనే విశ్వాసం కూడా ఒకటి. అంతేగాక టిటిడి జరిపించే కల్యాణమస్తు కార్యక్రమంలో ఒక్కటైన జంటలకు టిటిడి తరపున 2గ్రాముల బంగారుతాళిబొట్టు, జత నూతన వస్త్రాలు, అక్షింతలు, వివాహసామాగ్రి, వారిబంధువులకు 50మందికి ఉచిత భోజనం సౌకర్యం సదుపాయం కల్పిస్తారు. ఇదీ కూడా పేద,మధ్యతరగతి వర్గాల్లో ఒకింత ఊరటకలిగించే విషయమే. తొలుత టిటిడిలో 2007లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలోని అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నేతృత్వంలో ఈ కల్యాణమస్తును స్వామివారి ఆశీస్సులతో నాలుగుసంవత్సరాలు విజయవంతంగా కొనసాగించారు. ఆ తరువాత కొన్ని కారణాలతో నిలిపివేశారు. మళ్లీ గత రెండేళ్లుగా పునరుద్దరణ చేసి కల్యాణమస్తును జరిపించాలని ప్రయత్నాలు చేస్తున్నా ఫలించడంలేదు. రానున్న రోజుల్లోనైనా టిటిడి కల్యాణమస్తు జరిపిస్తుందా?లేక స్వస్తిపలుకుతుందా !అనేది మాత్రం వేచిచూడాల్సిందే.



# ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తారా?

## నగదు రహిత వైద్యానికి రూ.5లక్షలకు పెంపేదీ!

**తిరుమల,ఆగస్టు 21, ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకితభావంతో, సేవాభావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా పాలకమండలి, అధికారులు చొరవచూపాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ఈ విషయంగా పలు దఫాలుగా టిటిడి పాలకమండలిని, అధికారులను కలసి విన్నవించినా ఇప్పటికీ సరైన సమాధానం లేదనేది ఉద్యోగవర్గాల ఆవేదన. ప్రపంచవ్యాప్తంగా గత రెండేళ్లలో పట్టిపీడించిన కరోనా వైరస్ మహమ్మారి సమయంలోనూ తిరుమలకు భక్తులను అనుమతించి స్వామివారి దర్శనాలు చేయించడంలో అధికారులకు అన్ని విధాలా ఉద్యోగులు, సిబ్బంది సహకరించారనే వాదన లేకపోలేదు. గత కరోనా సమయంలో వెయ్యిమంది వరకు ఉద్యోగులు, సిబ్బంది, అర్చకులు వైరస్ బారిన పడినపుడు వైద్యఖర్చులు ఉద్యోగులు తమ సొంత నిధుల నుంచి వెచ్చించారని పేర్కొన్నారు. అప్పట్లో కొంతవరకు టిటిడి సహకరించినా వైద్యంకోసం ఉద్యోగులు తొలుత తమ జేబుల్లోంచి ఖర్చుపెట్టుకున్నారనేది కొంత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు ఉద్యోగులు కూడా ప్రాణాలు కోల్పోయారు. సుమారు 10వేల మంది వరకు శాశ్వత ఉద్యోగులు టిటిడిలో వివిధ విభాగాల్లో, వివిధ హోదాల్లో సేవలందిస్తున్నారు. ఎవరైనా అనారోగ్యంబారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్యచికిత్సలకు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా గుర్తించారన్నారు.

ఇలా గుర్తించిన ఆస్పత్రుల్లో ఉద్యోగుల నగదు రహిత వైద్యంకోసం స్లాబ్‌ను 3లక్షల రూపాయలు నుంచి ఐదులక్షల రూపాయలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు. ప్రస్తుత పాలకమండలి, టిటిడి అధికారులు ఆ దిశగా అన్ని విధాలా సహకారం అందించాలని ఉద్యోగసంఘాలు విజ్ఞప్తి. ఇవన్నీ రానున్న పాలకమండలి సమావేశంలో ఆమోదించేలా చూడాలని కోరుతున్నారు.



## 30న వరాహస్వామి జయంతి

**తిరుమల, ఆగస్టు 21ప్రభాతవార్త ప్రతినిధి:** ఆదివరాహక్షేత్రం తిరుమలలో కొలువైన వరాహస్వామి జయంతి ఈనెల 30వతేదీ జరగనుంది. ఇందులో భాగంగా ఉదయం కళశస్థాపన, కలశ పూజ, పుణ్యాహవచనం చేస్తారు. ఆ తరువాత పాలు, పెరుగు, తేనె,చందనం, కొబ్బరినీళ్లు, వివిధ రకాల పండ్లతో తయారుచేసిన పంచామృతంతో వేదోక్తంగా మూలవర్లకు ఏకాంతంగా అభిషేకం నిర్వహిస్తారు. కలియుగవైకుంఠంగా విరాజిల్లుతున్న తిరుమలలో ఆగమశాస్త్రం ప్రకారం ప్రతి సంవత్సరం శ్రీవరాహస్వామిజయంతిని టిటిడి ఘనంగా జరుపుకుంటుంది. స్థలమహత్యం ప్రకారం తిరుమలలో తోలిపూజ, తొలి నివేదన వరాహస్వామివారికే చేస్తారు. భక్తులు కూడా ముందుగా శ్రీవరాహస్వామివారినే దర్శించుకోవడం ఆచారం.

# లోకేష్ అక్రమ అరెస్టు దుర్మార్గం

## ప్రతిపక్ష నేతలకు రాష్ట్రంలో తిరిగే హక్కులేదా?: యనమల రామకృష్ణుడు

**మంగళగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ప్రజాసమస్యలపై పోరాటం చేసేవారి పట్ల,ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేవారి పట్ల వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుంది.నారా లోకేష్ అరెస్టుని తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు ఆగ్రహం వ్యక్తంచేశారు.లోకేష్ ఏం తప్పుచేశారని పోలీసులు అరెస్టు చేశారో చెప్పాలి.ఈ రాష్ట్రం ఏమైనా జగన్‌రెడ్డి తాత జాగీరా? లేక రాష్ట్రంలో రోడ్లు జగన్‌రెడ్డి తన దోపుడు సొమ్ముతో వేయించారా? అని గట్టిగా వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రతిపక్ష నేతలకు రాష్ట్రంలో తిరిగే హక్కులేదా? జగన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో ఎప్పుడూ పబ్జి ఆడటమే కాకుండా అప్పుడప్పుడు నియంతల చరిత్ర చదివితే తత్వం బోధపడుతుందని అన్నారు. లోకేష్‌ని టిడిపి నేతల్ని వెంటనే విడుదల చేయాలని యనమల రామకృష్ణుడు డిమాండ్ చేశారు.

**శ్రీకాకుళంలో పార్టీ నేతల అరెస్టులను ఖండిస్తున్నాం: చంద్రబాబు**

మా పార్టీ లీడర్ల పరామర్శలకు మా నేతలు వెళ్తుంటే కూడా సీఎం ఎందుకు ఇంత తీవ్రంగా భయపడుతున్నాడు? శ్రీకాకుళంలో టిడిపి నేతల అరెస్టులు ఎందుకో,ఆంక్షలు ఎవరికోసమే ఈ ప్రభుత్వం చెప్పాలి? టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అర్థరాత్రి కూల్చివేతలు,అక్రమ కేసులపై ప్రజల ప్రశ్నలను మీ ఈ అరెస్టులు అడ్డుకోలేవు అన్నారు. పరామర్శకు వెళ్ళకూడదు అని ఏ చట్టం చెబుతుందని ప్రశ్నించారు.వైసీపీ ప్రభుత్వం పలాసలో రాజకీయ కక్షలతో తప్పుచేశారు కాబట్టే ప్రభుత్వం



ఈ స్థాయిలో వణికి పోతుందని ఎద్దేవ చేశారు.మీరు వైస్సార్సీ పోలీస్‌కాదు...ఆంధ్రప్రదేశ్ పోలీస్ అని గుర్తు పెట్టుకుంటేనే గౌరవం అని పోలీసులకు హితవు పలికారు.


# రాష్ట్రం నుంచి భారీగా పెరిగిన ఎగుమతులు

## ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త:** సిఎం జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, చేపట్టిన సంస్కరణల ఫలితంగా 2021-22 సంవత్సరంలో రాష్ట్రం నుంచి ఎగుమతులు భారీగా పెరిగాయని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు విషయాలను ప్రజలకు వివరించారు. 2020-21లో రూ.1.24 లక్షల కోట్లుగా నమోదైన రాష్ట్ర ఎగుమతులు, 2021-22లో 15.31శాతం వృద్ధితో రూ.1.43 లక్షల కోట్లకు పెరిగిందనిఅన్నారు. ఎగుమతులు పెరగడం ద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రజల సంపాదన పెరుగుతుందని అన్నారు.

**దేశానికి రోల్ మోడల్ ఎపి**

పిల్లలకు ఇవ్వగలిగిన నిజమైన ఆస్తి చదువు మాత్రమే అని నిమ్మిన వారిలో సిఎం జగన్ దేశంలో ముందుంటారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధికి విప్లవాత్మక విధానాలను ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన విద్యా విధానాలు, సంస్కరణలు, దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్యాభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎపి దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. ఏపీ విద్యా విధానాలను అనేక ఇతర రాష్ట్రాలు ప్రశంసించడంతో పాటు ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నాయని అన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 21 ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 27న శనివారం హైదరాబాద్ నుంచి నాగర్‌సోల్‌కు బయల్దేరే నెంబర్ 07050 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు హైదరాబాద్ నుంచి సాయంత్రం 7:00 గంటలకు బయల్దేరి ఆదివారం ఉదయం 9:25 గంటలకు నాగర్‌సోల్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 28న నాగర్‌సోల్ నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07051 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఆదివారం రాత్రి 10:00 గంటలకు నాగర్ సోల్ నుంచి బయల్దేరి సోమవారం మధ్యాహ్నం 1:00 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. మార్గమధ్యంలో ఈ రైళ్లు లింగంపల్లి, వికారాబాద్, జహీరాబాద్, బీదర్, బల్కీ, ఉద్గీర్, లాతూర్ రోడ్, పర్లి వైద్యనాథ్, గంగాఖేర్, పర్బనీ, సేలు షార్టూర్, జాల్నా, ఔరంగాబాద్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈనెల 24న బుధవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07489 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రాత్రి 9:25 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి గురువారం 10:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఈ నెల 25న గురువారం తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07490 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సాయంత్రం 5:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి శుక్రవారం ఉదయం 7:10 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈరైలు మార్గమధ్యంలో నల్గొండ, మిర్యాలగూడ, గుంటూరు, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. ఈ నెల 27న శనివారం సికింద్రాబాద్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07439 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ నుంచి రాత్రి 10:35 గంటలకు బయల్దేరి ఆదివారం ఉదయం 10:00 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది.

మార్గ మధ్యంలో ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, మిజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, పాలకొల్లు రైల్వే స్టేషన్‌లో నిలుస్తాయి. అలాగే ఈ నెల 28న ఆదివారం నర్సాపూర్ నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్ 07440 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లు రాత్రి 8:00 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి సోమవారం ఉదయం 10:00 గంటలకు వికారాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైలు పాలకొల్లు, బీమవరంటౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, లింగంపల్లి రైల్వే స్టేషన్లలో నిలుస్తుంది.



## అందరూ బాగుండాలి

### శ్రీవారి సేవలో నటుడు బ్రహ్మానందం

**తిరుమల,ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలు అందరూ ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఆరోగ్యంగా ఉండాలని సినీహాస్యనటుడు బ్రహ్మానందం ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనం సమయంలో ఆయన తన అనుచరులతో కలసి వైకుంఠం-1 క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయంలోనికి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన ఆయన ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన బ్రహ్మానందంను చూసేందుకు అభిమానులు, భక్తులు ఎగబడ్డారు. ఆలయం ముందు కొద్దిసేపు భక్తులతో సందడి సందడిగా మారింది. కొందరు సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు.

# సూక్ష్మసేద్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం

**సచివాలయం. ఆగస్టు 21. ప్రభాతవార్త:** సూక్ష్మసేద్యంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని అధికారులు తెలిపారు. ఏపీలో 12లక్షలమంది రైతులు 34 లక్షల ఎకరాల్లో బిందు సేద్యం, 12 లక్షల ఎకరాల్లో తుంపర సేద్యం చేస్తున్నారని, మరో 28 లక్షల ఎకరాలు కూడా సూక్ష్మసేద్యానికి అనువైనవిగా ప్రభుత్వం గుర్తించిందని, వీటిని కూడా దశల వారిగా విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందన్నారు. 2022-23 సంవత్సరంలో తొలి విడతలో రూ.1395 కోట్లతో 3.70 లక్షల ఎకరాల్లో సూక్ష్మ సేద్యాన్ని విస్తరించడం వలన 1.70 లక్షల మంది రైతులకు లబ్దిచేకురే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సన్న, చిన్నకారు రైతులకు రాయితీతో బిందు, తుంపర సేద్య పరికరాలను ప్రభుత్వం అందిస్తుంది. రైతు భరోసా కేంద్రాల్లో బిందు పరికరాల కోసం దాదాపు 1.13లక్షలమంది రైతులు, తుంపరపరికరాల కోసం దాదాపు 20 వేలమంది రైతులు రికార్డు స్థాయిలో రిజిస్ట్రేషన్లు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆర్బీకేల్లో అత్యధికంగా అనంతపురం జిల్లాలో 28వేల మందికిపైగా రైతులు, శ్రీసత్య సాయి జిల్లాలో 22 వేలకు పైగా రైతులు, ప్రకాశం జిల్లాలో 12 వేలకు పైగా రైతులు, వైఎస్సార్ జిల్లాలో 11 వేలకు పైగా రైతులు పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ నెల చివరికి పరికరాల అమరిక ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో టెక్నికల్ కమిటీలతోక్షేత్రస్థాయి పరిశీలనలో అర్హుల గుర్తింపు, అంచనాల తయారీని పూర్తి చేయటానికి అధికారులు ప్రణాళికలను సిద్దం చేసుకున్నారన్నారు.

# వైభవంగా కాణిపాకం ఆలయ మహాకుంభాభిషేకం

**కాణిపాకం, ఆగస్టు 21 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో ఆదివారం ప్రధాన ఆలయ చతుర్వేద హవన సహిత మహాకుంభాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. దాతలు ప్రవాస భారతీయులైన ఐకా రవి, గుత్తికొండ శ్రీనివాస్‌ల సహకారంతో సుమారు 10 కోట్లు రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రధాన ఆలయంను పునర్నిర్మాణ పనులు పూర్తికావడంతో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబుల ఆధ్వర్యంలో ఆదివారం చతుర్వేద హవన సహిత మహా కుంభాభిషేకంను నిర్వహించారు. ఈమేరకు ఈనెల 15 నుండి ఆలయంలో కుంభాభిషేకం పూజలు ప్రారంభం కాగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి 9 గంటల మధ్య శుభ కన్యాలగ్న మందు విమాన గోపురం , ధ్వజస్థంభం, తూరు ్ప పశ్చిమ రాజగోపురాలకు మహా కుంభాభిషేకంలను నిర్వహించారు. తమిళనాడు వేలూరు శ్రీపురం స్వర్ణ దేవాలయం వ్యవస్థాపకులు శక్తి నారాయణి అమ్మన్ చేతుల మీదుగా కుంభాభిషేకం మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయంలో స్వామివారి మూల విరాట్‌కు యాగశాలలోని కలశాల పవిత్రజలంతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకపూజలు చేసి దూపదీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తులకు దర్శనం కల్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం నారాయణస్వామి, భూగర్భ గనులు, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి ఆర్‌కె.రోజా, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, దేవాదాయశాఖ కమీషనర్ హరి జవహర్‌లాల్, టీటీడీ ఈఓ ధర్మారెడ్డి, జడ్పీ ఛైర్మన్ జి.శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఎస్పీ రిషాంత్‌రెడ్డి, విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్రరెడ్డి, పూతలపట్టు, చిత్తూరు ఎమ్మెల్యేలు ఎంఎస్.బాబు, ఆరణి శ్రీనివాసులు, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ విజయానందరెడ్డి, ఆలయ పునర్నిర్మాణ దాతలు గాయత్రీదేవి, ఐకా రవి, జానకి, గుత్తికొండ శ్రీనివాస్, పద్మజ, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ దంపతులు, బంగారు ధ్వజస్థంభం నిర్మాణ దాత హైదరాబాద్‌కు చెందిన మణి, ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఈఈ వెంకట నారాయణ, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్కవరంలో సిసి కెమెరా దుస్థితి ఇంతేనా?

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** మండలంలోని లక్కవరం మేజర్ పంచాయతీలోని ఆటో స్టాండ్ వద్ద పోలీసు శాఖ వారు ఏర్పాటు చేసిన సీసీ కెమెరా వేలాడుతుండటంతో ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఈ సీసీ కెమెరా ఉన్న ప్రాంతం ఇటు దేవులపల్లి, అటు రాజవరం, మరోవైపు దూబచర్ల వైపు వెళ్లే మూడు రోడ్లకు జంక్షన్‌గా ఉంది. లక్కవరంలో పోలీసు స్టేషన్ కూడా ఉండటంతో ఏనాడో పోలీసు శాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈ ప్రాంతంలో సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు. ఒక పక్క కోర్టులు, అన్ని పోలీస్ స్టేషన్లతో సహా ఆ స్టేషన్లు ఉన్న ప్రధాన కూడళ్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా ప్రమాదాలను గుర్తించడం అపరిచితులను గుర్తించడం తదితర కార్యక్రమాలకు పోలీసు శాఖ వారు చర్యలు చేపట్టారు.

## ఎమ్మెల్సీ అనంతబాబుపై దాఖలు చేసిన చార్జిషీట్ తిరస్కరణ

### అసంపూర్తిగా ఉందనే కారణంతో వెనక్కి

**కాకినాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త బ్యూరో:** మాజీ డ్రైవర్ హత్య కేసులో ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ (అనంతబాబు)పై కాకినాడ పోలీసులు చార్జిషీట్‌ను కాకినాడ పోలీసులు దాఖలు చేశారు. అయితే ఈ చార్జిషీట్‌ను రాజమహేంద్రవరం ఎస్సీ, ఎస్టీ న్యాయస్థానం తిరస్కరించింది. చార్జిషీట్ అసంపూర్తిగా ఉందనే కారణంతో వెనక్కి పంపింది. ఈ ఏడాది మే 19న దళితయువకుడు, ఎమ్మెల్సీ మాజీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య ఉదంతం జరిగింది. ఆ కేసులో ఎమ్మెల్సీ అనంతబాబును మే 23న పోలీసులు అరెస్టు చేశారు. 90 రోజుల్లోగా పోలీసులు చార్జిషీట్ దాఖలు చెయ్యకుంటే నిందితుడికి బెయిల్ వచ్చే అవకాశం ఉందన్న వాదనల నేపథ్యంలో తాజా పరిణామం చర్చనీయాంశంగా మారింది. ఆయనకు రిమాండ్ విధించి శనివారం నాటికి 90 రోజులు పూర్తయ్యింది. బెయిల్ ఇవ్వాలని కోరుతూ అనంతబాబు మూడోసారి కోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పైఈనెల 22న విచారణ జరగనుంది.

# జగన్ పతనం ప్రారంభమైంది



## టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి శేషు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** జగన్ పతనం ప్రారంభమైందని, పలాసకెళ్లకుండా టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ బాబును అడ్డుకోవడం ద్వారా జగన్ ప్రభుత్వం పతనం మొదలైందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్రశేషు ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రజాస్వామ్య రాజ్యంలో ఉన్నామా లేక జగన్మోహన్‌రెడ్డి నియంతృత్వపాలనలో ఉన్నామా? రాజారెడ్డి రాజ్యాంగంలో బతుకుతున్నామా? అని ఆరోపించారు. మొదటి నుంచి లోకేష్ అంటే జగన్ భయపడుతూనే ఉన్నారని, ఆ సంగతి రాష్ట్ర ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోందని తెలిపారు. స్టాన్‌ఫోర్డులో చదువుకున్న లోకేష్‌ను చూసి తెలుగు సరిగా చదవటం రాని జగన్ భయపడటంలో ఆశ్చర్యం లేదన్నారు. పలాసలోనే కాదు మొత్తం రాష్ట్రం మొత్తమ్మీద భూఆక్రమణలకు పాల్పడుతున్న ఏకైక పార్టీ వైఎస్సార్సీ అని తెలిపారు. పలాసలో పశువుల మంత్రి పశువు కన్నా హీనంగా ప్రవర్తిస్తున్న సంగతి ప్రజలు గమనిస్తున్నారన్నారు. గౌతు కుటుంబంపై కక్ష కట్టిన శీదిరి అప్పలరాజును ప్రజలు చీదరించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. గౌతు కుటుంబం నిజాయితీ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు.

శిరీషమ్మను అవమానించడంఅంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసి మహిళలను అవమానించడమేనని అప్పలరాజు తెలుసుకోవాలని శేషు హితవు పలికారు. పలాస తెలుగుదేశం పార్టీ నేతలపై శీదిరి అప్పలరాజు ప్రయోగిస్తున్న రాజకీయ వేధింపులను ప్రశ్నించడానికి లోకేశ్ పలాస వస్తున్నారని, ఆయనను అడ్డుకోవడం జగన్, అప్పలరాజుల అసమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి భూకబ్జాలను, ఇసుక మాఫియను ప్రశ్నించినందుకు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ ఇంటిని కూల్చివేత దారుణమన్నారు. ప్రశ్నిస్తే ఈ రకంగా అడ్డుకుంటారా? ఆఖరికి విశాఖలో విలేఖర్ల సమావేశం పెట్టకుండా అడ్డుకున్నారంటే ఎంత ఉన్మాదంతో ఉన్నారో అర్థమవుతుందన్నారు. లోకేష్‌ను అక్రమంగా అడ్డుకున్న ప్రతీ పోలీస్ అధికారి ఒకటి గుర్తు పెట్టుకోండి రాబోయేది టిడిపి ప్రభుత్వమని తెలిపారు.

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోగా అప్పుడు మీరు ఏ అప్పలరాజు ఆదేశాలతో లోకేష్‌ను అడ్డుకున్నారో అదే అప్పలరాజు అక్రమాలను విచారించి మీ చేతులతోనే అరెస్టు చేయిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నా మని రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్యామ్ చంద్రశేషు తెలిపారు.

# కుమారుడిని కడతేర్చిన తండ్రి



**నరసన్నపేట (శ్రీకాకుళం జిల్లా), ఆగస్టు 21 ప్రభాతవార్త:** తల్లిపై రోజు లేనిపోని దుర్భాషలాడుతూ దాడులు చేస్తుండడంతో తండ్రి మనసు విసిగిపోయింది. తన తనయుడు తనకు వద్దని నిర్ణయించుకున్న తండ్రి ఇనుపరాడ్‌తో కొట్టి చంపేసాడు. వివరాల్లోకి వెళితే నరసన్నపేట మండలం కిల్లం గ్రామానికి చెందిన గొలివి సూర్యనారాయణ పోలమ్మ దంపతులు కుమారుడు గొలివి రాము ఆర్మీలో విధులు నిర్వహించేవాడు. అయితే ఆయన పోకడలను ఆర్మీ అధికారులు 9 సార్లు సస్పెండ్ చేశారు. దీంతో గ్రామానికి చేరుకుని ఒక సైకోలా మారిపోయాడని స్థానికులు తెలిపారు. కుమారుడు రాము బాధలు పడలేక కట్టుకున్న భార్య దివ్య సైతం ఇల్లు వదిలి కన్నవారి ఇంటికి చేరుకుంది. అయితే ఆదివారం ఉదయం 5 గంటల ప్రాంతంలో సైకోలా మారి తల్లిపై దాడి చేస్తూ తీవ్రంగా గాయపరిచాడు. ఇది చూసిన తండ్రి సూర్యనారాయణ ఆవేశం తట్టుకోలేక అతన్ని ఒక విద్యుత్‌స్తంభానికి కట్టి ఇనుప రాడ్‌తో కొట్టి చంపేసాడు. సంఘటన జరిగిన తర్వాత తన భార్య పోలమ్మను 108 వాహనంలో శ్రీకాకుళం తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉందని అక్కడ తెలియజేశారు. నేరుగా తండ్రి సూర్యనారాయణ స్థానిక నరసన్నపేట పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సింహాచలం తెలిపారు.

22-8Pg4 :Layout 1 8/22/22 12:17 AM Page 1



వార్త

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.

–శ్రీ రమణ మహర్షి

# 'హిందూ' జలాల్లోకి చైనా చొరబాట్లు!

హిందూ మహాసముద్రంలో చైనా తన మిలిటరీ స్థావరాలను పెంచుకుంటూ పోతోంది. భారత్‌పైనే కక్షకట్టిన చైనా ఇప్పటికీ భారత్‌ను తన చెప్పుచేతల్లోకి తెచ్చుకోవాలని శతవిధాలా ప్రయత్నిస్తోంది. మరోపక్క అమెరికాను అధిగమించి ప్రపంచదేశాలపై పట్టుసాధించే తపనతో అడ్డగోలు కార్యక్రమాలకు సైతం ఒడిగడుతున్నదనడానికి ఇటీవలి కాలంలో చైనా అనుసరించిన వ్యూహాలే నిదర్శనం. అటు ఐక్యరాజ్యసమితిలోనూ పాక్,రష్యాలకు మద్దతిస్తూ భారత్ ప్రతిపాదనలను వీగిపోయేలా చేయడంలో చైనాయే కీలకంగా వ్యవహరిస్తోంది. భద్రతా మండలికి అధ్యక్ష స్థానంలో ఉన్న చైనా తాను చెప్పిందే వేదంగా అమలు చేసేందుకు ఎన్ని దారులనైనా అన్వేషిస్తోంది. ఇపుడు హిందూమహాసముద్ర జలాలపై పెత్తనంకోసం అహరహం శ్రమిస్తోంది. దక్షిణ చైనా సముద్రజలాలపై తమకే హక్కులున్నాయని వాదిస్తున్న చైనా ఇప్పటికీ అక్కడ తాను తనవంతుగా ఇప్పటికీ అక్కడ విన్యాసాలు చేపట్టింది. డ్రాగన్ ఆగడాలను అడ్డుకునేందుకు వీలుగానే జపాన్, ఆస్ట్రేలియా, భారత్,అమెరికాలతో కూటమిని ఏర్పాటు చేసాయి. సంయుక్త విన్యాసాలకుసైతం తెరలేపాయి. దీనితో చైనా తీవ్ర ఆగ్రహంతో కుతకుతలాడుతూ ఇపుడు పొరుగుననే ఉన్న ఆగ్నేయాసియా దేశాలపై ఫోకస్ పెట్టింది. అటు శ్రీలంకకు ఆర్థికసాయం చేసి ఫలితంగా 99ఏళ్లకు హంబన్‌తొట్టె ఓడరేవును లీజుకు రాయించుకుంది. ఇక అక్కడ అత్యంత శక్తివంతమైన నౌకకు లంగరువేసి ఇతరదేశాల సమాచారవ్యవస్థలు మొత్తం సంగ్రహిస్తోంది. అలాగే భారత్‌కు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌కు నిరంతరం మద్దతు పలుకుతూనే ఉంది. ఇక నేపాల్ సరిహద్దుల్లో సరేసరి. ఇప్పటికీ భారత్‌లోని తూర్పు లడఖ్‌ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. సరిహద్దుకు సమీపంలోనే పెద్ద గ్రామంకూడా నిర్మించి సైనిక మిలిటరీ రవాణా స్థావరాలు ఏర్పాటు చేస్తోంది. ఇపుడు కొత్తగా ఆఫ్రికా ఖండానికి కీలకంగా ఉన్న డిజిబౌటిలో 570 మిలియన్ డాలర్ల ఖర్చుతో భారీ మిలిటరీస్థావరాన్ని నిర్మించింది. 2016 నుంచే ఇక్కడ మిలిటరీ స్థావరం నిర్మాణాలు చేపట్టి పూర్తిచేసింది. బాబ్ఎల్ మాండెబ్ జలసంధివద్ద ఈ స్థావరాన్ని నిర్మించింది. అందులో కూడా వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఈ జలసంధి గల్ఫ్ ఆఫ్ ఏడెన్, రెడ్‌సీ, స్యూయెజ్ కాలువకు వెళ్లే మార్గాలకు కీలకంగా ఉంటుంది. ఈ మూడింటిని వేరుచేసే కీలక ప్రాంతంలోచైనా స్థావరం నిర్మించడం ద్వారా ఇపుడు అంతర్జాతీయ వాణిజ్యంపై కూడా పెత్తనం చెలాయించేందుకు పావులు కదుపుతోంది. సూయెజ్‌కాలువ అంటేనే అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్ర బిందువుగా మారిన సంగతి తెలిసిందే. చైనాకు చెందిన యుఝావో క్లాస్ లాండింగ్ ఓడను అక్కడ మోహరించింది. ఈ ఓడ320 మీటర్ల పొడవు బెర్తింగ్ ప్రాంతంలో నిలిచింది. హెలికాప్టర్‌లను కూడా పంపించేందుకు వీలుగా ఈ ఓడను నిర్మించింది. బ్రేక్‌వాటర్‌కు రెండువైపులా ఓడలను నిలిపేవిధంగా మిలిటరీస్థావరాన్ని నావికాదళ స్థావరాన్ని నిర్మించింది. జెట్టీ వెడల్పు చిన్నదిగానే ఉన్నా చైనా హెలికాప్టర్ క్యారియర్లకు అనువైనదిగా ఉంటుందని సైనిక నిపుణులు చెపుతున్నారు. 25వేల టన్నుల బరువైన ఛాంగ్‌భాయ్‌షాన్ అనే పేరున్న ఈ నౌకద్వారా 800మంది సైనికులు, ఇతర మిలిటరీ వాహనాలు, యుద్ధవిమానాలు, హెలికాప్టర్లను కూడా రవాణా చేసేందుకు వీలుంటుంది. అలాగే ఇలాంటి నౌకల్లో అనేక ట్యాంకులు, ట్రక్కులు, హోవర్‌క్రాఫ్ట్‌లను కూడా తీసుకెళ్లే వీలుంటుందని మిలిటరీ నిపుణులు చెపుతున్నారు. హిందూ మహాసముద్రజలాల్లో మిలిటరీ స్థావరాలను ఏర్పాటు చేయడంద్వారా చైనా ఇతర దేశాల అంతరిక్ష ప్రయోగాలు, అంతరిక్ష సమాచారం మొత్తం సంగ్రహించేందుకు వీలుంటుంది. ఇప్పటికే శ్రీలంకలోని హంబన్‌తొట్టె ఓడరేవులో చైనా ఒక భారీనౌకను నిలిపిన సంగతి తెలిసిందే.అలాగే పాకిస్థాన్‌లోని గ్వదర్ ఓడరేవులో కూడా తన నౌకను నిలిపి విదేశాల మొత్తం సమాచారాన్ని సంగ్రహించేవిధంగా స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్నది. శ్రీలంకలో మోహరించిన నౌక సాయంతో విదేశీ ఉపగ్రహాలు, గగనతలంలో విహరిస్తున్న ఉపగ్రహాలు, క్షిపణి వ్యవస్థలు మొత్తం పసిగడుతుంది. దీనివల్ల చైనా మిలిటరీ కార్యకలాపాలు విదేశాలపై మరింత వేగం చేసేందుకు దోహదంచేస్తుంది. ఎక్కడో విదేశాల్లోని మొత్తం సమాచారం సుదూరంగా ఉన్న చైనా మెయిన్‌ల్యాండ్‌కు సైతం చేరవేస్తుంది. ఇపుడు డిజిబౌటిలో ఏర్పాటుచేసిన స్థావరం వల్ల కూడా కీలకమైన జలసంధుల్లో అంతర్జాతీయ జలరవాణా మొత్తం వ్యవస్థను తన గుప్పెట్లోకి తీసుకునే ప్రమాదం లేకపోలేదు. భారత్ చైనా సరిహద్దు వివాదాలు ముదురుతున్న నేపథ్యంలో శ్రీలంకలో మోహరించిన నౌకద్వారా భారత్‌కు సంబంధించిన మొత్తం అంతరిక్ష సమాచారం సేకరించే ప్రమాదం ఉందని అంచనా. భారత మిలిటరీ రక్షణరంగ వ్యవస్థ సమాచారం, నిఘా వ్యవస్థలు, ఉగ్రవాదుల చొరబాట్లు, భారత్ చేపట్టే ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలు మొత్తం సేకరించే ప్రమాదం పొంచి ఉందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. డిజిబౌటికి చైనా భారీ ఎత్తున రుణపరపతిని కల్పించింది. డిజిబౌటి జిడిపిలో 70శాతం బీజింగ్ రుణ భారమే ఉంటుంది. ఇలా అందిన చోటల్లా పెట్టుబడులతో ముందుకుపోతూ చిన్నదేశాలు, ద్వీపకల్ప దేశాలను వశపరుచుకుని ఆపై సమీపంలోనే ఉన్న అగ్రరాజ్యాలు, పెద్ద దేశాలను నిస్తేజపరిచి వ్యవస్థలను స్తంభింపచేయడం ద్వారా చైనా తనపట్టును పెంచుకునే చర్యల్లో భాగంగానే ఈ మిలిటరీ స్థావరాల నిర్మాణాలని చెప్పకతప్పదు. ప్రపంచదేశాలు మేలుకోని పక్షంలో చైనా దూకుడుకు ఇప్పట్లో కళ్లెం వేయలేరన్నది నిస్సందేహంగా చెప్పవచ్చు.

పనిచేయడానికి లంచం అడగడమే అవినీతి కాదు. జీతం తీసుకొని సక్రమంగా పనిచేయకపోవడం కూడా అవినీతే.



హెన్రీఫోర్డ్

సమర్థులైనవారే ఎప్పుడూ నాయకత్వం వహిస్తారు. అందరికీ మార్గదర్శకులవుతారు. తక్కినవారు వారిని అనుసరిస్తూ ఉంటారు.



రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న అవినీతి

ఇటీవలకాలంలో తెలంగాణ రాష్ట్రంలో లంచావతారుల ఉద్యోగుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లిన వారికి అక్కడ ఉన్న సిబ్బంది పనిచేసి పెడదామంటూ బహిరంగంగానే లంచాలను డిమాండ్‌చేస్తూ కోట్లరూపాయలకు పడగలెత్తుతున్నారు. తాజా గారాష్ట్రంలో ఒకరోజుఅవినీతి నిరోధకశాఖకు నలుగురు లంచా వతారులు పట్టుబడడం సంచలనం సృష్టిస్తుంది.ఒకవైపు ప్రభు త్వం, మరోవైపు అవినీతి నిరోధకశాఖ లంచావతార్ల భరతం పడుతూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యో గుల్లో ఎలాంటి మార్పులేదు. ఇకనైనా అవినీతి ఉద్యోగులు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని ప్రజలకు లంచాలు లేకుండా పనులు చేయాలి.

**-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా**

### ఖాళీలు భర్తీ చేయాలి

ఎపిలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతిమండలంలోనూ ఉపాధ్యాయుల కొరత ఉంది. సంవత్సరాల తరబడి ఖాళీ పోస్టులు భర్తీ చేయకపోవడం, ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్కువగా ఉండడం, బోధనేతర కార్యక్రమాల వల్ల బోధనకు ఆటంకం కలుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం నాడు-నేడు, విద్యా కానుక వంటి అనేక మంచి కార్యక్రమాలు అమలుపరుస్తున్నా ఉపాధ్యాయుల కొరతతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. వేలాది మంది విద్యార్థులు ఉపాధ్యాయ శిక్షణపూర్తి చేసుకుని నోటిఫికేషన్ కొరకు ఎదురుచూస్తున్నారు. కెజిబివి, మోడల్ స్కూళ్లలో ఖాళీలను భర్తీ చేస్తున్న ప్రభుత్వం స్థానిక సంస్థల పాఠశాలల్లో ఎందుకు చేయడం లేదు.

**-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా**

### స్కావెంజర్లను ఆదుకోవాలి

చెత్త మలమూత్రాలను ఎత్తిపోసే మాన్యువల్ స్కావెంజర్ల వ్యవస్థను 2001లోనే కేంద్ర ప్రభుత్వ రద్దు చేసినా, అవి ఇంకా కొనసాగుతుండడం వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనం. గత ఐదు సంవత్సరాలలో సుమారుగా పన్నెండువేల మంది మాన్యువల్ స్కావెంజర్లు వివిధ ఆరోగ్య సమస్యలతో మరణించారన్న ఎన్‌హెచ్.ఆర్సీ నివేదికపై కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి వ్యవస్థపూర్తిగా రద్దయ్యేలా చర్యలుచేపట్టాలి. తెలంగాణ, బీహార్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఈ తరహా మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నందున ఈ రాష్ట్ర ప్రభుత్వాలతో మెరుగైన సమన్వయం సాధించాలి.

### రహదారి ప్రమాదాలను అరికట్టాలి

రహదారి ప్రమాదాల్లో మనదేశం ప్రపంచవ్యాప్తంగా 13వ స్థానంలో నిలిచి బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకుంటోంది. ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ, రోజూ కొత్త వాహనాలు కూడా అదనంగా రోడ్లపైకిచేరి ట్రాఫిక్ కిక్కిరిసి పోతున్నా రోడ్ల నిర్మాణం, నిర్వహణలో మాత్రం ఏం మార్పు ఉండటం లేదు.రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకుఅభివృద్ధి చెందిన దేశాలైన అమెరికా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలుఎన్నో విస్తృతపరిశోధనలను చేపట్టిరహదారుల నిర్మాణంలో కొత్త పోకడలను అనుసరిస్తుంటే మనదేశంలో మాత్రం పాత చింతకాయపచ్చడి పద్ధతులనే పట్టుకొని వేళ్లాడుతున్నాం. ప్రస్తుత ట్రాఫిక్ అవసరాలతోపాటు వచ్చే 20 సంవత్సరాలకు కావలిసిన వసతులకు అనుగుణంగా నిర్మాణాలను చేపట్టాల్సి ఉండగా, మనదేశంలో రహదారుల నిర్మాణం ప్రస్తుతం అవసరాలకు కూడా సరిపోకపోవడం దురదృష్టకరం. ప్రమాదాల్లో తీవ్రంగాగాయపడిన వారికికూడా అత్యవసర వైద్యం అందించడంలో ప్రభుత్వాల వైఫల్యం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది.

**-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం**

### నత్తనడకలో ఫ్లైఓవర్ పనులు

చాలా చోట్ల ఫ్లైఓవర్ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ఈ ఫ్లైఓవర్ పనులు ప్రారంభం అయ్యి చాలా సంవత్సరాలు అయినప్పటికీ, పనులలో మాత్రంపురోగతి అసలు కనబడకపోవడం శోచనీయం.ఫ్లైఓవర్ పనులు నడుస్తున్న కారణంగా దారి మళ్లించడం వల్ల ప్రజలు తమ వాహనాలతో ఇబ్బంది పడుతూ ప్రయాణం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం సైతం ఎక్కడెక్కడ ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయో క్షేత్రస్థాయిలో వాటి పరిస్థితి ఏంటో సంబంధిత అధికారుల నుంచి నివేదికలు తీసుకోవాలి. ఫ్లై ఓవర్‌ల మిలిగిన పనులు పూర్తి కావడానికి నిధులు కూడా విడుదల చేసి, నిర్మాణాలను పూర్తి చేయాలి.

**-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్**

### మంత్రులకు తగని పని!

రాష్ట్రమంత్రులు పలువురు తిరుమలలో సామాన్య భక్తులకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించడం సబబు కాదు. లెక్కకు మించి అనుచరులను వెంటబెట్టుకొని స్వామి దర్శనం కోసం అక్కడ వీరంగం సృష్టించడం మం త్రులకు తగదు. మంత్రుల తీరు చూస్తుంటే మంత్రులుగా మళ్లీ అవకాశం వస్తుందో రాదో, ఇదే సువర్ణావకాశం అన్నట్లు తిరుమలపై దండెత్తుతున్నారు. ప్రజలు అసహ్యించుకుంటున్నా మాకేంటి అన్న భావనలో ఉన్నారు. ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది.

**-కంభంపాటి కోటేశ్వరరావు,విశాఖపట్నం**

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆదివాసీలకు స్వయం పాలన సుదూర స్వప్నం!

***షెడ్యూల్ ప్రాంతా ల్లో ఏదైనా అభివృద్ధి ప్రాజెక్టుకోసం భూసేకరణకు ముందు గ్రామ సభలను సంప్రదించాలి. ఆ ప్రాజెక్టు వల్ల భూమి నష్టపోయేవారికి పరిహారం, పునరావాసం కల్పించాలని చట్టం చెబుతోంది. ఆ నిబంధనలను అనేక రాష్ట్రాలు ఇష్టానుసారం అన్వయించుకుని గ్రామసభల తీర్మానాలను లెక్క చేయడం లేదు. గనుల లీజులు, నీటిపారుదల నిర్వహణ, అటవీ ఉత్పత్తుల యాజమాన్యం, ఇలా అనేక అంశాల్లో పీసా స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాలు శాసనాల్లో మార్పులు చేసుకుంటున్నాయి. దేశంలో అత్యంత వెనుకబడిన ఆదివాసీ ప్రాంతాల్లోనే ఆధిపత్య భావజాలం, తీవ్రవాదంఅధికంగా ఉంది. స్థానిక వనరులపై ఆదివాసీలకు హక్కులు కల్పించి, గ్రామ సభల తీర్మానాలతో పరిపాలన సామర్థ్యం పెంచి, పారదర్శకంగా నిధుల వినియోగం, సంక్షేమ ఫలాల పంపిణీసరిగా జరిగినప్పుడే గిరిజన ప్రాంతాల్లో వెలుగురేఖలు విచ్చుకుంటాయి.***

**గుమ్మడి లక్ష్మీనారాయణ**

భారత స్వాతంత్య్ర వజ్రోత్సవ వేడుకల సందర్భంలో గిరి ప్రగతిని పరిశీలిస్తే అభివృద్ధిలో ఆశించినంత మార్పు రాలేదు. గిరిజనుల అభ్యున్నతికి ఇంతవరకు పాలకులు చేపట్టిన బృహత్తర ప్రణాళిక అమలులో అలసత్వమే గిరిజన సంక్షేమానికి పెద్ద సంక్షోభం. అందుకే దేశంలోనే అత్యంత వెనుకబడినదీ గిరి జన సమాజం. అక్కడ కన్పించేవన్నీ సమస్యల తోరణాలే. మన్యం లో మలేరియా మరణాలు, పిల్లల పౌష్టికాహార లోపాలు, గర్భి ణీల్లో రక్తహీనత, అవిద్య, అంధకారం, భూమి విస్తాపనం, సామాజిక వివక్ష, అంతర్గతంగా రిజర్వేషన్ల అసమతుల్యత వంటివి ప్రత్యక్ష ఉదాహరణలు. అడవి, భూమి, సహజ వనరులు, ఆచార సంస్కృతులు వంటివి ఆదివాసీల సంప్రదాయ హక్కులు. వీటిని పునరుద్ధరించడానికి ప్రపంచ దేశాలన్నీ నడుంకట్టి, గిరిజనుల సం రక్షణకు కృషి చేయాలన్నదే ఆదివాసీల హక్కులపై ఐక్యరాజ్య సమితి ఆమోదించిన తీర్మాన సారాంశం. ప్రపంచ వేదికల నుండి ప్రాంతీయ స్థాయి వరకు దేశంలో చూసినా, ఆదివాసీల సంప్రదా య హక్కులను పరిరక్షిస్తామని పాలకులు చెబుతున్నా వాస్తవ పరి స్థితి భిన్నంగా ఉంది. అటవీ హక్కుల చట్టాలు యేటేటా సవరణ లకే పరిమితమవుతున్నాయి. ప్రపంచంలోనే ఆదివాసీ సమాజాలు అత్యంత నిరాదరణకు గురవుతున్నాయి. అపారమైన అటవీ వనరులు, ఖనిజాలు, ఔషధాలు, జంతుజాలం, జీవన వైవిధ్యాలకు ఆలవాలమైన ఆదివాసీ ప్రాంతాలలో అభివృద్ధి పేరుతో సాగిస్తున్న పారిశ్రామికీకరణ వల్ల అడవి బిడ్డల మనుగడకే ముప్పువాటిల్లే ప్రమాదం ఏర్పడింది. పరోక్షంగా ఇది పర్యావరణ సమతుల్యానికి, ప్రకృతి వైపరీత్యాలకు ప్రత్యేకించి సగటు మానవాళికే పెను సవాలు. ఐక్యరాజ్య సమితి అంచనాల ప్రకారం ప్రపంచంలో 70 దేశాల్లో ఐదువేల తెగలకు చెందిన 37 కోట్ల వరకు ఆదివాసీ జనాభా ఉంది. 6,700 భాషలను ఆదివాసీలు మాట్లాడుతున్నారు. వీటిలో చాలా భాషలు అంతరించిపోతున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం మనదేశంలో 5,6వ షెడ్యూల్లో పేర్కొన్న రాష్ట్రాల్లో ఉన్న 705 తెగలకు చెందిన ఆదివాసీలు దేశ జనాభాలో 8.9శాతం మంది ఉన్నారు. వీరిలో అధిక శాతం వ్యవసాయం (పోడు), అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో 30 తెగల ఆదివాసీలు, మరో ఐదు తెగల మైదానులు కలిపి జనాభాలో 7.9 శాతం మంది భిన్నమైన సంస్కృతులు, జీవనశైలిని కలిగి ఉన్నారు. మనదేశంలోని ఉద్యమాల చరిత్రలో ఆదివాసీల భూపోరాటాలు కీలకమైనవి. 73వ రాజ్యాంగ సవరణతో 1992 నుండి అమలవుతున్న పంచాయతీరాజ్ చట్టాన్ని అందరికీ ఒకేరీతిన అమలు చేయడంతో గిరిజనుల్లో తీవ్రవ్యతిరేకత మొదలైంది. ఎక్కడ ఆనకట్టలు కట్టినా మునిగిపోయేది ఆదివాసీల గ్రామాలే. అడవుల పెంపకానికి, బొగ్గు, లోహనిక్షేపాల వెలికితీతకు వారి భూములే కావాలి. పులుల్ని రక్షించడానికి ఆదివాసులు అభయారణ్యాల నుంచి



బయటికి రావాలి. ఇక గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం ఏజెన్సీలలో ఏర్పడేది ఎన్నడు? అందుకే వారు ఉద్యమబాట పట్టారు. దీంతో కేంద్రప్రభుత్వం దిలీప్‌సింగ్ భూరియా నేతృత్వంలోని కమిటీ వేసి ఆ కమిటీ సిఫార్సుల ఆధారంగా 1996 డిసెంబర్ 24న పంచాయతీరాజ్ షెడ్యూల్డ్ ప్రాంతాల విస్తరణాధికారాల చట్టం రూపొందించింది. రెండున్నర దశాబ్దాల పాటు జరిగిన గిరిజనుల పోరాట ఫలితమే ఈ పీసా చట్టం. కొండ, కోనల్లోని ఆదివాసుల సంప్రదాయ గ్రామసభలకు సముచిత గౌరవం కల్పించినదీ చట్టం. దీని ప్రకారం ఆదివాసీ ప్రాంతాల్లో గ్రామపంచాయతీకి బదులు గ్రామసభను కేంద్రబిందువు చేసి విశేషాధికారాలను కల్పించారు. ఒక ప్రాంతంలో నివసించే గిరిజనులందరూ గ్రామసభ పరిధిలోకి వస్తారు. నివాసిత ప్రాంతాల చుట్టూరాగల సహజ వనరులు, అటవీ సంపదపై యాజమాన్య హక్కులు వారివే. ఆ వనరులను గిరిజనులు తమ అవసరాల కోసం వినియోగించుకుంటూ, సంప్రదాయ పరిరక్షణకు కట్టుబడతారు. ఆ ప్రాంతాల్లోని పాఠశాలలు, వైద్యకేంద్రాల పర్యవేక్షణ బాధ్యత ఆ సభలకే ఉంటుంది. అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, నష్టపరిహారం పంపిణీ, గనుల తవ్వకాలకు సంబంధించిన లీజులు, సామాజిక, ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల కొరకు వివిధ ప్రణాళికల రూపకల్పన,ఉపప్రణాళిక నిధుల ఖర్చుకు సైతం గ్రామసభల అనుమతి తీసుకోవాలి. అంతేకాదు ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో లబ్ధిదారుల గుర్తింపు, చిన్నతరహా అటవీ ఉత్పత్తులపై యాజమాన్య హక్కులు, మద్యం అమ్మకాలు, వడ్డీవ్యాపారులపై నియంత్రణ, నీటి వనరుల నిర్వహణ తదితర విషయాల్లో గ్రామసభలకే సర్వాధికారాలు ఉన్నాయి. రాజ్యాంగంలోని అయిదో షెడ్యూలు జాబితాలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, బీహార్‌లోని షెడ్యూల్ ప్రాంతాలకు ఈ చట్టం వర్తిస్తుంది. దాని ప్రకారం నోటిఫై చేసిన గ్రామసభలకు ఆ ప్రాంత సహ వనరులపై పూర్తి యాజమాన్యహక్కులు ఉంటాయి. జల, అటవీ వనరులను తమ అవసరాలకు వాడుకుని సంరక్షించుకునే విధంగా గ్రామసభలను సుశిక్షితం చేయాలి. గిరిజన ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనుల కోసం విడుదలయ్యే జమా ఖర్చుల ధృవపత్రాలను అధికారులు గ్రామసభల నుంచి తీసుకోవాలి. నిర్దేశిత లక్ష్యాలుగల పీసా చట్టం ప్రభుత్వాల అలక్ష్యం వల్ల ఆలస్యంగా 2011లో నియమ నిబంధనలు రూపొందించబడ్డాయి.ఆ తరువాత 2013లో గిరిజనసంక్షేమ శాఖ జిల్లా,మండల, పంచాయతీల వారీగా గ్రామసభలనుగుర్తించి, జాబితాను నోటిఫై చేసింది. రాష్ట్ర విభజన జరిగాక ఇప్పటివరకు క్షేత్రస్థాయిలో పీసా ప్రకారం గిరిజన గ్రామసభలకు హక్కులు వర్తింపచేసే ప్రయత్నమే జరగలేదు. చట్టానికి పాతికేళ్లయినా ఒక్క గుజరాత్ తప్ప ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశారాష్ట్రాలు ఇప్పటికీ నిబంధనలను రూపొందించుకోలేదు. షెడ్యూల్ ప్రాంతాల్లో ఏదైనా అభివృద్ధి ప్రాజెక్టుకోసం భూసేకరణకు ముందు గ్రామ సభలను సంప్రదించాలి. ఆ ప్రాజెక్టు వల్ల భూమి నష్టపోయేవారికి పరిహారం, పునరావాసం కల్పించాలని చట్టం చెబుతోంది. ఆ నిబంధనలను అనేక రాష్ట్రాలు ఇష్టానుసారం అన్వయించుకుని గ్రామసభల తీర్మానాలను లెక్క చేయడం లేదు. గనుల లీజులు, నీటిపారుదల నిర్వహణ, అటవీ ఉత్పత్తుల యాజమాన్యం, ఇలా అనేక అంశాల్లో పీసా స్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాలు శాసనాల్లో మార్పులు చేసుకుంటున్నాయి. దేశంలో అత్యంత వెనుకబడిన ఆదివాసీ ప్రాంతాల్లోనే ఆధిపత్య భావజాలం, తీవ్రవాదంఅధికంగా ఉంది. స్థానిక వనరులపై ఆదివాసీలకు హక్కులు కల్పించి, గ్రామ సభల తీర్మానాలతో పరిపాలన సామర్థ్యం పెంచి, పారదర్శకంగా నిధుల వినియోగం, సంక్షేమ ఫలాల పంపిణీసరిగా జరిగినప్పుడే గిరిజన ప్రాంతాల్లో వెలుగురేఖలు విచ్చుకుంటాయి. ●

# 'రీయింబర్స్‌మెంట్'లో జాప్యాన్ని నివారించాలి

**గడ్డం శ్యామ్**

ఆగస్టు 12న తెలంగాణ ఎంసెట్ ఫలితాలను ఉన్నత విద్యామండలి విడుదల చేసింది. దాదాపు 2,37,535 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అగ్రికల్చర్‌లో 88శాతం, ఇంజినీరింగ్‌లో 80శాతం క్వాలిఫై అయినట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.అంటే దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి ఆశగా ఉన్నారు. వీరందరూ కౌన్సిలింగ్ ద్వారా తమ ర్యాంకు ఆధారంగా సీట్లను పొందనున్నారు. కౌన్సిలింగ్‌లో 70శాతం, కన్వీనర్ కోటా 30 శాతం మేనేజ్మెంట్ కోటా ద్వారా ప్రైవేట్ యూనివర్సిటీలు, ప్రైవేట్ కాలేజీలు తమ సీట్లను నింపుకోనున్నాయి. కన్వీనర్ కోటా ద్వారా భర్తీ అయిన సీట్లను వారి రిజర్వేషన్, ర్యాంకు ఆధారంగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ఆయా కాలేజీలకు ఫీజులను చెల్లిస్తుంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది మొదటి తరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పరిస్థితి నేడు నెలకొని ఉంది. విద్యార్థి త్యాగ ఫలాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కెసిఆర్‌ప్రభుత్వం పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యపై దృష్టిసారించడం లేదు. అందులో భాగంగానే గత రెండు సంవత్సరాలుగా దాదాపు 15 లక్షల మంది ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ విద్యార్థులకు చెల్లించాల్సిన 3,350 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయలేదు. ఈ విద్యాసంవత్సరం కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తి అయి సీట్లు భర్తీ అయితే అది మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ చెల్లించకపో





వడంతో వాటిపైనే ఆధారపడి విద్యను అభ్యసించే పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో ఆ ఫీజులను విద్యార్థులు చెల్లించాలంటూ ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నాయి. ఫీజు క్లియర్ అయితేనే సర్టిఫికెట్లు ఇస్తామని హుకుం జారీ చేస్తున్నాయి. దీంతో కోర్సు కంప్లీట్ అయ్యి, ఉద్యోగ అన్వేషణ చేసి, కుటుంబానికి ఆసరాగా నిలుద్దామనుకున్న విద్యార్థులకు తమ సర్టిఫికెట్లు లేకపోవడంతో మనోవేదనకు, నిరాశకు గురవుతున్నారు. కరోనా కాటు నుంచి ఉపాధి కరవై తల్లిదండ్రులు ఇంకా పూర్తిగా కోలుకోలేదు. అంతలోనే ఫీజులు చెల్లించాలంటూ కాలేజీ యాజమాన్యాలు పట్టుబడుతున్నాయి. దీంతో మూలిగే నక్కపై తాటి కాయపడ్డ చందంగా పేద, మధ్యతరగతి విద్యార్థుల పరిస్థితి మారింది.ఇంజినీరింగ్ విద్యార్థులతోపాటు డిగ్రీవిద్యార్థుల పరిస్థితి కూడా అంతేఉంది. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ విడుదలలో తీవ్రజాప్యం జరగడంతో చిన్నాచితక కాలేజీలు మూతపడ్డాయి.విద్యార్థుల సంఖ్య కూడా తగ్గుతుంది. మరోవైపు ఫీజులు చెల్లించాలంటూ యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. సీట్లసంఖ్య తగ్గడం,సీట్లు పొందిన విద్యార్థులు ఫీజులు చెల్లించకపోవడంతో అటు,ఇటు పేద, మధ్యతరగతి వర్గాల పిల్లలే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొంచెం ఆర్థికంగా స్తోమత ఉన్న తల్లిదండ్రులు సైతం డొనేషన్ల దోపిడీ భరించలేని స్థితిలోకి నెట్టబడుతున్నారు. కావున ప్రభుత్వం తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ చెల్లించాలి. ●

# హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు



**వై.వి కృష్ణయ్య**

తెలుగు రాష్ట్రాల్లో హరికథ అనే పేరు వింటే శ్రీ నారాయణదాసుగారు, శ్రీ నారాయణదాసుగారు అనే పేరు వింటే హరికథ అని స్ఫురిస్తుంది. హరికథా రచన వల్ల,హరికథా ప్రయోగం వల్ల శ్రీ దాసుగారివలే అఖండ ప్రఖ్యాతిని పొందినవారు గానరారు. దాసుగారు 1864 ఆగస్టు 31న ఆంధ్రప్రదేశ్‌లోని ఇప్పటి విజయనగరం జిల్లా అజ్జాడ గ్రామంలో భారద్వాజస గోత్రమున వెంకటచయన, లక్ష్మీ నరసమాంబలకు జన్మించిచారు. దాసుగారు వేదశాస్త్ర పురాణేతిహాసాదులలోని సర్వసారజ్ఞుడు. సంగీత, సాహిత్య, కవితా నృత్యవాద్యములలో అసమాన ప్రజ్ఞా ధురీణుడు. కళాప్రపూర్ణుడు, సర్వజ్ఞుడు, సర్వస్వతంత్రుడు. రూపురేఖలలో సుందరమూర్తి, శ్యామలగాత్రుడు, సరస్వతీ అంశ సంభవుడు, ఆంధ్రావనియందు అవతరించిన గంధర్వుడు. నారాయణరావు పుంభావ సరస్వతి. హరికథా వాఙ్మయానికి ఆదిభట్టు, కథావధానికి మూలవిరాట్టు, భక్తిపారవశ్యానికి పెన్నిధి, నవరసాలకు కళానిధి, సంగీత సాహిత్యాలకు సరస్వతి, బహుభాషా పాండిత్యానికి పట్టుకొమ్మ, లయబ్రహ్మ, నృత్య సంగీతాది కళలలోనేకాక సంస్కృతం, ఆంధ్రం,ఆంగ్లం, ఇంకా పర్షియన్, ఉర్దూ మొదలైన భాషలను ఆపోసనముగా గ్రహించి పుక్కిటనుంచుకొన్న అగస్త్యుడు, విద్వత్కవి. తారకం, హరికథామృతం అనే సంస్కృత కావ్యాలను రచించి జర్మన్ పండితుల మెప్పు పొందినవారు.ఆంగ్లభాష నుండి వివిధ కవుల రచనలు కొన్ని. కొన్నిటిని విశ్లేషించి షేక్స్పియర్ నాటక రంగములోని ఘట్టాలను హృద్యంగా మన భాషలోకి అనువదించారు. దాసుగారు బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రాచీన వాగ్గేయకారుల కోవకు చెందినవారు. హరికథా పితామహులుగా, కథా వాగ్గేయకారులుగా వారు ప్రఖ్యాతి చెందారు. మన దేశంలో హరికథా రచనకు,ప్రచారానికి మార్గదర్శకులు.పంచముఖి, షణ్ముఖి వంటి అసాధ్యములైన తాళములలో రచనలుచేసి, గానం చేసి విద్వాంసుల మన్ననలు పొందిన ఘనవిద్వాంసుడు.దాసుగారు 'ఆట పాట మాట మీటలమేటి'గా ప్రసిద్ధి నొందారు.దాసు గారి నృత్యనాట్య గానములు అద్వితీయములు. నారాయణదాసు ప్రఖ్యాత వైణికుడు.గీత,వాద్య,నృత్య, త్రయ సమ్మేళనమే సంగీత ప్రదర్శనము అనే సంగీత లక్షణమును ప్రమాణీకరించి సత్యమైన సంగీతము నారాధించారు. మైసూరు మహారాజు సంస్థానంలో తన వీణావాద్య కౌశల్యంచే మహారాజు మెప్పు పొంది సన్మానాలు అందుకొన్నారు. తర్వాత విద్యలకు నిలయమైన విజయనగరంలో ఆనందగజపతి మహారాజుని విద్యాపరీక్షణ వేళలో మెప్పించి తదుపరి విజయరామ గాన కళాశాల ప్రథమ ప్రధానాచార్య (1919లో) పదవినలంకరించి సుమారు 18 సంవత్సరాలు తమ సంగీత పాండితీ విధానమును పలువురు శిష్యులకు పంచిపెట్టిన మహానుభావులు.అనేక మహారాజుల, జమీందారుల, సరోజినీదేవి, రవీంద్రనాథ్ ఠాకూర్ వంటి మహనీయుల ప్రశంసలనందుకొన్న భాగ్యశాలి. దాసుగారు తెలుగున రచించిన హరికథలు పెక్కుగలవు. దాసుగారు నిలబడి హరికథ చెపుతుంటే సర్వశాస్త్రాలు, కళలు నవరస సమ్మేళనం పొంది ఆకాశగంగా, ప్రవాహాన్ని పోలిన గాన రసంతో పెల్లుబుకుతూ సాక్షాత్తు పరమాత్ముని విశ్వరూపం తలపుకు తెచ్చేదట.వీరి శిష్యులుగా చరితార్థులై పేరు గడించినవారిలో వాజపేయాజుల సుబ్బయ్యదాసు, నేతి లక్ష్మీనారాయణ భాగవతులు (విజయవాడ). నేమాని వరహాలుదాసు, వడ్లమాని నరసింహదాసు మొదలైనవారు. దాసుగారి అపూర్వ నృత్యకళా కౌశలము కొంచెము సుష్టుగా



నారాయణదాసుగారి జయంతి మహోత్సవాలు

పట్టుబడినది కొందరికే. దాసుగారి శిష్యవర్గంలో శ్రీ నేతి లక్ష్మీనారాయణ గారిది ఒకవిశిష్ట స్థానం.దాసుగారికి వీరి మీద పుత్రవాత్సల్యం. ఇంటి నుండి సంగీత కళాశాలకు దాసుగారి వెంట రామాయణ కథాగా నము చేస్తూ వీరు,సుబ్బయ్యగారు వెళూత మార్గమధ్యంలోనే గురుశుశ్రూష చేయటం పరిపాటి. ఒకరు గొడుకు, ఇంకొకరు పుస్తకం పట్టుకొని వెళుతూవుంటే దాసుగారు ముందు నడిచేవా రట. ఆ సన్నివేశాన్ని తిలకించిన పురజనులు వాల్మీకి వెంట కుశ లవులను చూసిన స్ఫురణగలిగి పులకించిపోయేవారు.శిష్య వాత్సల్యంలో ఈయనకు సాటి ఎవరూ ఉండరనికూడా ప్రఖ్యాతి ఉంది. కొత్తగా తన కడకు విద్యార్థియై వచ్చిన నేతివారిని శిక్షణ పూర్తికాలం సహపంక్తిని భోజనం పెట్టి సత్కరించారు. అలాగే అభిన వాగతులైన శిష్యులందరికీ సర్వసదుపాయములను దాసుగారే సమకూర్చేవారు. శిష్యులకు బిడియం పోగొట్టటానికి హరికథకింత ప్రచారము కల్గించివారికి, ఉపాధి చూపించడానికి నడివీధిలో తాను గజ్జెకట్టి నాట్యముచేస్తూ, వారిని పాడమనుచు, తాను తాళంవేయుచు వారిని ఆడుమనుచు అక్కడికక్కడ శిష్యులకు విద్య నూరిపోసేడివారు.దాసుగారి ఇతర ప్రజ్ఞలన్నీ ఒక ఎత్తు. హరికథా కథన కాలక్షేప సంవిధానం రూపొందించి ప్రచారం చేయడం ఒకఎత్తు. అంత్యతాకర్షణీయమై, రమణీయమై, కళాత్మ కమైన ఈ సాధనం సంగీతాన్ని, సాహిత్యాన్ని, నృత్యాన్ని రంగ రించుకొని నారాయణదాసు కృషి ఫలితంగా రూపుదిద్దుకొంది.అందుచేతనే ఆయన 'హరికథా పితామహుడైనాడు'. కవిగా, పండితుడిగా, వైణికుడిగా హిమాలయ శృంగసదృశమైనప్పటికీ ఈయన 'శంభో' అన్న నాదంతో హరిదాసుగా అందుకొన్న కీర్తి కైలాస శిఖరిలా ఉత్తుంగమైంది. అసంఖ్యాకులైన హరిదాసులకు మార్గదర్శియై వారి భుక్తికి ముక్తికి దారి చూపించిన ఉపదేష్టను చేసింది.తిరుపతి వేంకట కవులు 'దాసు నారాయణునకు నీతండు, వీని దాసులెల్ల రొక్క హరిదాసులేగాదు, నిక్కమితని యెడల నాద్రుతి లేనివాడెవడు బుడమి'. అని ప్రసంగవశంగా, స్వభావోక్తిగా ప్రశంసించారు. మదరాసు హైకోర్టు న్యాయవాది శిరోమణి రాయ్ బహాదూర్ శ్రీ పనప్పాకం ఆనందాచార్యులవారి నివాసంలో (జూన్ 1894లో) దాసుగారు 'అంబరీష చరిత్ర' హరికథా గానం చేసారు.విజయనగర ప్రభువులు 'మా దర్బారులోనీవేమైనా సర్వీసు జేయగోరెదవా?అన్న రాజావారి ప్రశ్నకు 'మార్త్యులను గొల్వనొల్లను' అని దాసుగారు సమాధానమిచ్చారట.1923లో కాకినాడ కాంగ్రెసు సమావేశ సందర్భంలో దాసుగారు రుక్మిణీ కళ్యాణము హరికథ చెప్పినప్పుడు ఆ హరికథ విన్న సరోజినీదేవి 'మీనృత్యం అత్యద్భుతంగా ఉంది' అని శ్లాఘించారట. శ్రీ దాసుగారి 'ఉమర్ ఖయాం' విజయనగర మహారాణి ప్రోత్సాహమున రాసినందువల్ల రాణిగారు ఆగ్రంథం అచ్చువేసి డాక్టర్ ఎస్.రాధాకృష్ణగారికి పంపి వారిచే తొలిపలుకు రాయించారట. శ్రీ నారాయణదాసుగారి భక్తిని, శక్తిని శ్రీ చెళ్లపిళ్ల వేంకట శాస్త్రిగారు ఇలా ప్రసంశించారు.ప్రహ్లాద నారద పరాశర పుండరీక.. అన్న పరమ భక్తులలో పరిగణింప తగ్గవాడు. అంతరంగము బహునిర్మలమైంది. ప్రపేదిరే ప్రాక్తనజన్మ విద్యాః అను కాళిదాసోక్తి ఈతనియందు సమన్వయించినట్లు మరియొకరియందుసమన్వయించదు. దాసుగారు హరికథా బ్రహ్మ. హరికథకుడు అనుమహాబిరుదానికి ఆయన మకుటహారి.'హరికథా' ప్రక్రియ ద్వారా ఆనందం కల్పిస్తూ పురుషార్థ సాధనకవసరమైన విజ్ఞానాన్ని తెలుగు రాష్ట్రాల్లో నాలుగు చెరగులా పండిత పామరులందరికి సుమారు ఆరు దశాబ్దాలకు పైగా పంచి పెట్టి సహస్రచంద్ర దర్శనముచే చరితార్థుడై సిద్ధినొందిన నారా యణ దాసుగారు మనకు చిరస్మరణీయుడు, సదాస్మరణీయుడు. ఇలాంటి సకల కళావిశారదునకు, వరప్రసాదునకు, పుంభావ సరస్వతికి 158వ జయంతి సందర్భంగా తెలుగు జాతి జోహార్లు అర్పించడం ఎంతో సమంజసం.త్యాగరాజుతో నేస్తం కట్టడానికో, లేక విద్యావివాదానికో అన్నట్లు సరిగ్గాత్యాగరాజా స్తమయ తిథియైన పుష్యబహుళ పంచమినాడే నారాయణదాసు గారు స్వర్గలోక గతులైనారు. ఇలాంటి పుంభావ సరస్వతి 'న భూతో న భవిష్యతి'. ●

22-8Pg5:Layout 1 8/22/22 12:16 AM Page 1



# నిర్ణీత షెడ్యూలు ప్రకారమే కాంగ్రెస్ చీఫ్ ఎన్నిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎన్నిక ప్రక్రియ కొనసాగుతోంది. పార్టీ ఎన్నికల అథారిటీ ప్రతినిధులు మాట్లాడుతూ షెడ్యూలు ప్రకారమే కొత్త చీఫ్‌ను సెప్టెంబరు 20 నాటికి ఎన్నుకుంటామని వెల్లడించారు. కేంద్ర ఎన్నికల అథారిటీ ఛైర్మన్ మధుసూధన్ మిస్త్రీ మాట్లాడుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఒక్కటే కాంగ్రెస్ చీఫ్‌ను ఎన్నుకునేందుకు చివరి తేదీని ప్రకటించాల్సి ఉంటుందని, ఎన్నికల తేదీని కూడా వాయిదా వేయాలంటే వర్కింగ్ కమిటీ మాత్రమే ప్రకటిస్తుందని చెప్పారు. సెప్టెంబరు 20వ తేదీలోపు ఏ తేదీనయినా చీఫ్ ఎన్నిక జరుగుతుందన్నారు. కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ బ్లాక్ కమిటీల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే నిర్ణయించింది. బ్లాక్ కమిటీలు, జిల్లా కమిటీలు, పిసిసి చీఫ్‌లు, ఎఐసిసి సభ్యుల ఎంపిక పూర్తి అయినందున ఇక కేవలం చీఫ్ ఎన్నికొక్కటే మిగిలి ఉంది. షెడ్యూలుప్రకారమే ముందుకు వెళతామని, ఇప్పటికే ఎన్నికల షెడ్యూలను పార్టీ నాయకత్వానికి పంపించామని, వర్కింగ్‌కమిటీ అభిప్రాయంకోసం వేచిచూస్తున్నామని, ఆమోదం పొందినతర్వాత ప్రకటన జారీ అవుతుందన్నారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాతోపాటు పార్టీ ఉన్నతస్థాయి నాయకులు కూడా కొత్త అధ్యక్షుడిని సెప్టెంబరు 20వ తేదీలోపు ఎన్నుకుంటామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే జి.23 గ్రూప్ మాత్రం అద్యక్ష ఎన్నిక పారదర్శకంగా జరగాలని పట్టుబడుతోంది. ఎన్నికలప్రక్రియను నిశితంగాపరిశీలిస్తోంది. జి23 గ్రూపులో రాజ్యసభ మాజీ నేత గులామ్‌నబీ ఆజాద్, డిప్యూటి ఆనంద్‌శర్మ, భూపీందర్‌సింగ్ హూడా, మనీష్ తివారిలు బ్లాక్‌నుంచి వర్కింగ్ కమిటీ స్థాయి వరకూ ఎన్నికలు సహేతుక ప్రక్రియతో నిర్వహించాలని డిమాండ్‌చేస్తున్నారు. ఇప్పటికిప్పుడుచూస్తే పార్టీ అధ్యక్షుడుగా రాహుల్ గాంధీ కొనసాగేందుకు సమ్మతి తెలియజేయలేదు. ఇప్పటికీ సందిగ్ధంలోనే ఉంది. అయితే 2019 మేనెలలో సోనియా గాంధీ పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలిగా కొనసాగేందుకు అంగీకరించారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం పార్టీ అధ్యక్షపదవినుంచి రాహుల్ గాంధీ తప్పుకుంటున్నట్లుప్రకటించి రాజీనామాచేసారు. ఆసమయంలో కూడా రాహుల్ గాంధీయే కొనసాగాలని వర్కింగ్‌కమిటీనుంచి అన్ని స్థాయిల్లోని నాయకులు పట్టుబట్టినా రాహుల్ మాత్రం తన నిర్ణయానికే కట్టుబడి ఉన్నారు. సీనియర్‌నాయకులు సోనియా వెంటనే జోక్యం చేసుకోవాలని కూడా కోరారు. గాంధీయేతర నేతలే పార్టీ చీఫ్‌గా నియమితులు కావాలన్న ఒక వర్గం డిమాండ్ ఎంతమేర సఫలీకృతం అవుతుందన్నది చెప్పలేనిపరిస్థితి ఉంది. గాంధీ కుటుంబేతరుల్లో సీనియర్ పార్టీ నాయకులుగా చూస్తే ఒక్క రాజస్థాన్ సిఎం అశోక్‌గెహ్లోత్‌మాత్రమే కనిపిస్తున్నారు.



## చర్మ వైద్యుడిపై మిజోరం సిఎం కుమార్తె దాడి

### బహిరంగ క్షమాపణ చెప్పిన ముఖ్యమంత్రి జోరామ్‌తంగా

**గువాహతి, ఆగస్టు 21:** మిజోరమ్ ముఖ్యమంత్రి కుమార్తె మిలారి ఛాంగ్తే వైద్యుడిపై చేయి చేసుకోవడంపై వైద్యుల నుంచి వెల్లువెత్తిన నిరసన మేరకు మిజోరమ్ ముఖ్యమంత్రి జోరామ్‌తంగా బహిరంగ క్షమాపణ చెప్పారు. ముఖ్యమంత్రి కుమార్తె మిజో రాజధాని ఐజ్వాల్‌లో ఒక చర్యవ్యాధుల వైద్యునిపై దౌర్జన్యానికి పాల్పడిన విడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. ముందస్తు అపాయింట్‌మెంట్ లేకుండా చికిత్స చేయలేమని వైద్యుడు చెప్పడంతో అసహనానికి గురైన సిఎం కుమార్తె మిలారీ ఆయనపై చేయిచేసుకున్నట్లు విడియోలో కనిపిస్తోంది. క్లినిక్‌లో చికిత్సకు సంప్రదించేందుకు ముందు అపాయింట్‌మెంట్ తీసుకోవాలని కోరడంతో సిఎం కుమార్తె ఆగ్రహం వ్యక్తంచేసింది. ముఖ్యమంత్రి కుమార్తె వైద్యునివద్దకువెళ్లి ఆతడి మొహంపై కొడుతున్నట్లు కనిపిస్తోంది. ఇతరులు ఆమెను వెనక్కితీసుకువచ్చే ప్రయత్నంకూడా చేస్తున్నారు. రెండురోజులక్రితం ఈ విడియో వైరల్ కావడంతోముఖ్యమంత్రి, ఆయన కుటుంబంపై సోషల్‌మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. భారతీయ వైద్యులసంఘం మిజోరమ్ యూనిట్ నిరసన ప్రదర్శనను నిర్వహించింది. ముందురోజే నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఈసంఘటనలు తెలుసుకున్న ముఖ్యమంత్రిజోరామ్‌తంగా బహిరంగక్షమాపణ చెప్పారు. తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌పై జరిగిన సంఘటన పట్ల ఎంతో విచారం వ్యక్తంచేస్తున్నటు ప్రకటించారు. తన కుమార్తె అయినా సరే ఇటువంటి వైఖరిని సహించబోనని స్పష్టంచేసారు.

### కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీకి

# ఆనంద్‌శర్మ గుడ్‌బై



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఆనంద్‌శర్మ హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్‌పదవికి రాజీనామాచేసారు. ఆయన ఆపదవినుంచి వైదొలుగుతున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీకి లేఖరాసారు. అంతేకాకుండా తనకు పదవులకంటే ఆత్మగౌరవం ముఖ్యమని అందులో రాజీపడలేనని ఆయన స్పష్టంచేసారు. తనను ఇప్పటివరకూ సీనియర్ నేతగానే గుర్తించలేదని, అలాగే పార్టీపరంగా కీలకమైన, అత్యంతప్రాధాన్యత కలిగిన సమావేశాలకు కూడా తనను పిలవలేదని, సంప్రదించలేదని ఆయన పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలోని అభ్యర్థులకోసం తాను ప్రచారంచేస్తానని వెల్లడించారు కేంద్ర మాజీ మంత్రి కాంగ్రెస్ రాజ్యసభ డిప్యూటీ నేత కూడా అయిన ఆనంద్‌శర్మను హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్‌గానియమించారు.

జమ్ముకాశ్మీర్ నేత గులాంనబీ ఆజాద్, ఆనంద్‌శర్మ ఇద్దరూ కూడా జి23 గ్రూపు అసమ్మతి నేతల్లో కీలకమైనవారుగా నిలిచిన సంగతి తెలిసిందే. పార్టీ నాయకత్వం, హైకమాండ్ తీసుకుంటున్న నిర్ణయాలపై వారు తరచూ విమర్శలుచేసిన సంగతి తెలిసిందే. ఈగ్రూపులో దాదాపుగా వృద్ధనేతలే ఉన్నారు. భూపిందర్‌సింగ్ హూడా, మనీష్ తివారిలలు కూడా బ్లాక్‌నుంచి హైకమాండ్‌వదరకూ ఎన్నికలునిర్వహించాలని కోరుతూ వచ్చారు. కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీకిసైతం ఎన్నికలు నిర్వహించాలనిసూచించారు. హిమాచల్‌ప్రదేశ్‌లో అత్యున్నత స్థాయి నాయకునిగా ఎదిగిన ఆనంద్‌శర్మ తనకు ఆత్మగౌరవం ముఖ్యమని అందులో రాజీపడలేనని తేల్చిచెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హిమాచల్‌ప్రదేశ్‌లో బిజెపినుంచి ఎలాగైనా అధికారం చేపట్టాలని కసరత్తులుచేస్తోంది. 1982లో తొలిసారి శర్మ అసెంబ్లీ ఎన్నికల్లోపోటీచేసారు. ఆ తర్వాత రాజ్యసభ టికెట్ పొందారు. అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1984లో ఆయనకు రాజ్యసభ స్థానం కల్పించారు. అప్పటినుంచి ఆయన రాజ్యసభకు నామినేట్ అవుతూనే వచ్చారు. అంతేకాకుండా పార్టీలో అనేక కీలకపదవులు కూడా నిర్వహించారు. ఇపుడు ఏకంగా హైకమాండ్‌పైనే తన నిరసన గళం వినిపించారు.

## గోధుమ దిగుమతుల ప్రతిపాదన ఏదీ లేదు

### అంతర్జాతీయ మీడియా కథనంపై కేంద్రం స్పందన

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** విదేశాలనుంచి భారత్ గోధుమలు దిగుమతిచేసుకునే ప్రతిపాదన ఏదీ లేదని కేంద్రం ఆదివారం స్పష్టం చేసింది. ఉత్పత్తిలో కోత విధించడం వల్ల ధరలు పెరగడం, ఆపై వేసవి వడగాడ్పుల కారణంగా దిగుమతుల్లేక విదేశాలనుంచి గోధుమలు దిగుమతి చేసుకునేందుకు భారత్ నిర్ణయించిందన్న ఒక అంతర్జాతీయ ఆంగ్లపత్రిక కథనాన్ని ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. గోధుమలు దిగుమతిచేసుకునే ప్రణాళిక ఏదీలేదని దేశీయ అవసరాలకు సరిపడా గోధుమ నిల్వలున్నాయని ఎఫ్‌సిఐ లో సరిపడే నిల్వలున్నట్లు కేంద్ర ప్రజా పంపిణీ మంత్రిత్వశాఖ తన ట్విట్టర్ పోస్టులో ప్రకటించింది. 2022లో భారత్ 106.84మిలియన్ టన్నుల గోధుమలు దిగుబడి సాధించిందని, అంతకుముందు



సంవత్సరం 106.41 మిలియన్ టన్నుల కంటే కొంత పెరిగిందని వెల్లడించింది. అమెరికా వ్యవసాయం విదేశీ వ్యవసాయ సేవల విభాగం కూడా భారత్ 99 మిలియన్ టన్నులు దిగుబడి సాధిస్తుందని అంచనావేసింది. అయితే వేసవి వడ గాడ్పుల కారణంగా 95 మిలియన్ టన్ను లకు తగ్గుతుందని కూడా వెల్లడించింది. దేశీయంగా గోధుమ ధరలు రికార్డుస్థాయిలో ఉన్నాయి. టన్నుకు 24,309 రూపాయలుగా వెల్లడించారు. గత మే 14న గోధుమల ఎగుమతులపై నిషేధం ప్రకటించిన నాటిదరలకంటే 15 శాతం పెరిగాయి. గోధుమల కొనుగోళ్లను ప్రభుత్వం తగ్గించడం, స్థానికంగా ధరలు పెరగడం వంటివాటివల్ల ఉత్పత్తి తగ్గిందని అంతర్జాతీయ సంస్థలు అంచనావేసాయి. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా దిగుబడిలేదని, 95 మిలియన్ టన్నులు మాత్రమ ఉంటుందని ట్రేడర్లు కూడా చెపుతున్నారు. ఏడాదిక్రితం ఉన్న 18.8 మిలియన్ టన్నులనుంచి చూస్తే 57శాతం తగ్గిందని రైతు సంఘాలు చెపుతున్నాయి. గోధుమల దిగుమతులపై 40శాతం విధించే సుంకాన్ని రద్దుచేసింది. అలాగే ట్రేడర్లు తమ వద్ద ఉంచుకునే గోధుమనిల్వలపై కూడా పరిమితులు విధించింది. దీనితో ఒక్కసారిగా ధరలు పెరిగాయి. ఈ చర్యలతో గోధుమ ధరలు దిగివస్తాయని భావించింది. 2022 పంటసీజన్‌కుగాను ధాన్యం కూడా 130.29 మిలియన్ టన్నులు ఉంటుందని కేంద్రం అంచనా వేసింది. గత ఏడాది 129.66 మిలియన్ టన్నులనుంచి మరింత దిగుబడి పెరుగుతుందని అంచనావేసింది.

## యజమానిని హత్యచేసి మృతదేహంతో సెల్ఫీ

### బీహార్ యువకుడు ఢిల్లీలో ఘాతుకం



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఒక ఇంట్లో అద్దెకుంటున్న లీజుదారుడు ఇంటి యజమానిని హత్యచేసి పైగా మృతదేహంతో సెల్ఫీ తీసుకుని మరీ వెళ్లిపోయాడు. బీహార్‌కు చెందిన పంకజ్‌కుమార్ అనే వ్యక్తి ఈనెల ఐదవ తేదీ సురేష్ ఇంట్లో అద్దెకు దిగాడు. ఆతడు రోజూ మద్యంసేవించి ఇంటికి రావడంపై యజమాని సురేష్ ఆగ్రహం వ్యక్తం చేసి తిట్టేవాడు. ఈనెల 9న కూడ ఆ పంకజ్ కుమార్‌మద్యం తాగి ఇంటికి రాగా సురేష్ నిలదీశాడు. దాంతో వారిద్దరి మధ్య గొడవ జరిగింది. ఈనేపథ్యంలో పంకజ్‌కుమార్ సురేష్ తలపై సుత్తితో కొట్టి హత్యచేసాడు. అనంతరం మృతదేహంలో సెల్ఫీతీసుకున్నాడు. మృతుడివద్ద ఉన్న మొబైల్‌ఫోన్; ఐడి కార్డు తీసుకుని అక్కడినుంచి పరారయ్యాడు. తర్వాతరోజు పంకజ్‌కుమార్ సురేష్‌కుమారుడు జగదీష్‌కు ఫోన్‌చేసాడు. ఆతడి తండ్రితో రాత్రి గొడవజరిగిందని, ఆయన తనను బూతులు తిట్టడంతో తాను మనస్తాపం చెంది ఇంటిని ఖాళీచేసినట్లు చెప్పాడు. అయితేనాలుగురోజుల్లోనే ఇంటిని ఖాళీచేయడంపై అనుమానించిన జగదీష్ ఇంటి మొదటి అంతస్తులోని అద్దెగదిలోకి వెళ్లిచూస్తే తండ్రిసురేష్ మరణించి ఉండటంచూసి షాక్ అయ్యాడు. వెంటనే పోలీసులకు ఫిర్యాదుచేసాడు. దాంతోనిందితుడు పంకజ్‌ను పోలీసులు 24 గంటల్లోనే అరెస్టుచేసి కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# లోన్‌యాప్‌లతో రూ.500 కోట్లు చైనాకు తరలింపు

## 22 మంది నిందితులను అరెస్టు చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** లోన్‌యాప్‌ల సాయంతో 500 కోట్లరూపాయలమేర దోపిడీ రాకెట్ దర్యాప్తులో పోలీసులు ఇప్పటివరకూ 22 మందిని అరెస్టుచేసారు. ఈ రాకెట్‌ను చైనీయులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. సుమారు 100కుపైగా అప్లికేషన్లను వినియోగించి కస్టమర్ల కీలక సమాచారాన్ని సైతం సంగ్రహించి ఇతరులకు విక్రయిస్తున్నట్లు తేలింది. చైనా, హాంకాంగ్‌ల్లోని సర్వర్లకు అప్‌లోడ్‌చేస్తున్నట్లు ఒక సీనియర్‌పోలీస్ అధికారి వెల్లడించారు. ఢిల్లీపోలీసులు ఈ ముఠాకు సంబంధించి కొందరుకీలక వ్యక్తులను అరెస్టుచేసారు. ఈ రాకెట్ నెట్‌వర్క్ ఢిల్లీ, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు సైతం విస్తరించింది. లక్నోకేంద్రంగా ఏర్పాటుచేసుకున్న కాల్ సెంటర్‌ద్వారా ఈ కొత్త సాఫ్ట్‌వేర్ అప్లికేషన్ల సాయంతో చిన్నచిన్న మొత్తాలను రుణాలుగా ఇవ్వడం ప్రనారంభించింది.

ఒకసారి కస్టమరు ఈ అప్లికేషన్లను డౌన్‌లోడ్‌చేసుకున్న వెంటనే యాప్‌నుంచి అనుమతులు సాధించిన వెంటనే నిమిషాల్లోనే వారి ఖాతాకు రుణమొత్తం జమ అవుతుందని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత ఈ గ్యాంగ్ కస్టమర్లను వేరువేరు నంబర్లనుంచి ఫోన్లుచేసి రుణాలను బోగస్ ఐడిలసాయంతో పొందారని బెదిరిస్తూ వారినుంచి సొమ్ములు గుంజుతున్నట్లు తేలింది. అంతేకాకుండా మార్ఫింగ్‌చేసిన వారి నగ్నచిత్రాలను బైటపెడతామని, ఇంటర్నెట్‌లో అప్‌లోడ్‌చేస్తామని బెదిరిస్తూ వారినుంచి భారీ మొత్తంలోసొమ్ములు గుంజుతున్నారు. సమాజంలో తలెత్తుకు తిరగలేమన్న భయంతో కస్టమర్లు వారు కోరిన సొమ్మును ఇస్తున్నారని ఆసొమ్మును హవాలా మార్గంలో చైనాకు పంపిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. లేదా క్రిప్టోకరెన్సీ రూపంలో తరలిస్తున్నట్లు గుర్తించామని పోలీస్ అధికారులు తెలిపారు. ఈ గ్యాంగ్ లెక్కకుమించిన ఖాతాలనునిర్వహిస్తూ ఒక్కొక్క ఖాతాకు రోజుకు ఒక కోటి రూపాయలయినా రాబట్టిందని తేలింది. ఈ యాప్‌లు క్యాష్ పోర్ట్, రూపీవే, లోన్ క్యూబ్, వావ్‌రూపీ, స్మార్ట్ వ్యాలెట్, గైంట్ వ్యాలెట్, హిరూపీ, స్విఫ్ట్‌రూపీ, వాలెట్‌విన్, ఫిష్‌క్లబ్, యీకాష్, ఐయామ్‌లోన్; గ్రోట్రీ, మ్యాజిక్ బ్యాలెన్స్, యోక్యాష్; ఫార్చ్యూన్ ట్రీ, సూపర్‌కాయిన్; రెడ్‌మ్యాజిక్ వంటి యాప్‌లున్నాయి. సుమారు 51 మొబైల్‌ఫోన్లు, 25 హార్డ్ డిస్క్‌లు, తొమ్మిది ల్యాప్‌టాప్‌లు, 19 డెబిట్, క్రెడిట్‌కార్డులు, మూడుకార్లు, నాలుగు లక్షల నగదును పోలీసులు రికవరీచేసారు.

చైనీయుల తరపున ఈ రాకెట్‌ను నిర్వహించినట్లు నిందితులు వెల్లడించారు. ఇందుకు సంబంధించి కొందరు చైనీయులను కూడా పోలీసులు గుర్తించి వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరంచేసారు. పోలీసులు దాడులతో ఈ మాఫికా తమ రికవరీ కాల్‌సెంటర్లను పాకిస్థాన్, నేపాల్, బంగ్లాదేశ్‌లకు తరలించాయి. ఇప్పటివరకూ 500 కోట్ల వరకూ ఈ విధంగా చైనాకు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

## జార్ఖండ్ బ్యారేజి నీటివిడుదలతో రెండు ఒడిశా జిల్లాల్లో వరద బీభత్సం

**భువనేశ్వర్, ఆగస్టు 21:** ఒడిశాప్రభుత్వం ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా ప్రజలకు హెచ్చరికలు జారీచేసింది. సువర్ణరేఖ నదిబేసిన్‌లో భారీ ఎత్తున వరదలు సంభవిస్తుండటంతో బాలాసోర్, మయూర్‌బంజ్ జిల్లాల్లో వరదనష్టం భారీ ఎత్తున ఉంటుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



హెచ్చరించింది. అకాల వర్షాలు వరదల కారణంగా ప్రజలు ఈ రెండుజిల్లాల్లోను ఎక్కువ మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటివరకూ వరదలకు పది మంది చనిపోయారు. వీరిలో ఒక గోడకూలిన కారణంగా ఐదుగురు చిన్నారులు కూడా చనిపోయారు. అలాగే జార్ఖండ్ రాష్ట్రంలోకూడా ఆరులక్షల క్యూసెక్కుల నదీజలాలను గాలుదిహి బ్యారేజ్‌లో 16 గేట్లను ఎత్తివేసి బయటకు వదిలారు. జార్ఖండ్, ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలు భారీ వర్షాలను చవిచూసాయి. ఈ కారణంగా జార్ఖండ్ బ్యారేజి గేట్లను ఎత్తివేసి నీటిని దిగువకు వదిలివేసింది.దీనికితోడు బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో భారీ వర్షాలు సంభవించాయి. 2008లో బాలాసోర్‌జిల్లాలో భారీ వరదలు సంభవించాయి. నాలుగు లక్షల క్యూసెక్కుల నీటిని జార్ఖండ్ వదిలివేయడంతో ఈ జిల్లాలో అపారనష్టం సంభవించింది. ఆదివారం మధ్యాహ్నంనుంచి మరింత ఉపద్రవంగా మారింది. ఈ రెండుజిల్లాల్లోని లోతట్టుప్రాంతాలప్రజలను సమీపంలోని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ ఆదేశాలతో పునరావాస కమిషనర్ జిల్లా కలెక్టర్లను బాలసోర్‌లోనే ఉండి అత్యవసరపరిస్థితిని సమీక్షించాలని సువర్ణరేఖ నది వరదలనుంచి ప్రజలను సురక్షితప్రాంతాలకు యుద్ధప్రాతిపదికన తరలించాలనికోరారు. విద్యుత్‌మంత్రి ప్రతాప్ కేసరిదేవ్‌ను బాలసోర్‌జిల్లాలోనే ఉండి పరిస్థితిని సమీక్షించాలని సిఎం ఆదేశించారు. జమ్‌సోలా ఘాట్‌లో నీటిమట్టం పెరుగుతోంది. 53.18 మీటర్లకు చేరుకున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తున్నదని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని వైతరణినదిపరంగాకూడా ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తోంది. 18.95 మీటర్ల ఎత్తున ఉన్నట్లు అధికారులు తెలిపారు. అఖుపాదా ప్రాంతాల్లో మరింత ఉధృతంగా వరదలున్నట్లు తేలింది. భద్రక్, జైపూర్‌జిల్లాలను కూడా అప్రమత్తంచేసారు. మహానంది నది వ్యవస్థకు సంబంధించి వరదపరిస్థితి అంత ఉధృతంగా లేకపోయినాప్రజలను అప్రమత్తం చేసారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 11,539, మృతులు 43

### దేశవ్యాప్తంగా బాధితుల సంఖ్య 4,43,39,429

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్ ఆగస్టు 21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 11,539కేసులు నమోదయ్యాయి. 43మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,39,429కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,12,218మంది కోలుకోగా 99,879మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,332కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.59 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,82,551కి చేరగా,79,22,492మంది వరకు కోలుకున్నారు. 1,48,193మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో పాజిటీవ్ కేసుల సంఖ్య 67,43,298కి చేరగా 66,64,821 మంది కోలుకున్నారు. 70,703మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,40,111కి చేరింది. అందులో 39,89,451మంది కోలుకున్నారు. 40,208మంది మరణించారు. తమిళనాడులో బాధితుల సంఖ్య35,62,719కి చేరగా 35,18,599 మంది కోలుకున్నారు. 38,033 మంది మరణించారు.

# ఒకేరోజు 4.50 లక్షల మందికి కొవిడ్

## ప్రపంచంలో 60.07 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 64.71 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, ఆగస్టు 21:** ప్రపంచ దేశాల్లో కరోనా వ్యాప్తి మరింత తీవ్రతరం అవుతోంది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు వెలుగులోకి వస్తున్నాయి. గడచిన 24 గంటల్లో 4.50లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పది లక్షల జనాభాలో 77,062 మందికి కరోనాసోకి 830 మంది మృతిచెందారు. ఆదివారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 60.07కోట్లమందికికరోనాసోకి వారిలో 64.71 లక్షలమంది మృతిచెందారు. మరో 43,933 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 57.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.94 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో



సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.98 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 18.95 లక్షలమంది చనిపోయారు. మరో 9400 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.27 కోట్లకు పైగా నమోదుకాగా మరో 51.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.32కోట్లమందికిపైగా కరోనా బాధితులున్నారు. వారిలో 15.17 లక్షలమంది మృతిచెందారు. మరో 9659 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.34 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 17.98 కోట్లకుపైగా ఉన్నారు. వారిలో 17.09 లక్షలమంది చనిపోయారు. మరో 74.17 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.

దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.32కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.22 లక్షలమంది చనిపోయారు. మరో 10,559 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 6.11కోట్లవరకూ ఉన్నాయి. మరో 8.68 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 2,57,285 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,02,499 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.19 కోట్లకుపైగా కేసులుంటే వారిలో 18,729 మంది చనిపోయారు. రికవరీలు 1.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,89,410 మంది ఇప్పటికీ ఆందోళనకరంగానే ఉన్నారు.

## ఘాజీపూర్ సరిహద్దులో రైతు నేత తికాయిత్ అడ్డగింత

### ఢిల్లీలోని మధువిహార్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** రైతు నాయకుడు రాకేష్ తికాయిత్‌ను ఢిల్లీపోలీసులు ఘాజిపూర్ సరిహద్దులోనే అదుపులోనికితీసుకున్నారు. నిరుద్యోగ ర్యాలీలో




పాల్గొనేందుకు ఆయన దేశరాజధానికి వస్తుండటంతో జంతర్‌మంతర్ ర్యాలీలో ఆయన పాల్గొనకుండా పోలీసులుఆంక్షలుప్రకటించారు. భారతీయ కిసాన్‌యూనియన్ ప్రతినిధి సంయుక్త కిసాన్‌మోర్చానేతను ఘాజిపూర్ సరిహద్దుల్లోనే అదుపులోనికి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మధువిహార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్కడినుంచి వెంటనే వెనక్కి వెళ్లిపోవాలంటూ ప్రత్యేక పోలీస్ కమిషనర్ దీపేంద్ర పాథక్ ఆయనకు సూచించారు. డిసిపి అదుపులో ఉన్న తికాయిత్ పోలీసుల విజ్ఞప్తిని అంగీకరించి పూర్తిస్థాయి ఎస్కార్టుతో వెనక్కివెళ్లిపోయారని తెలిపారు. అనుమతులు లేకుండా సమూహాలు రావడంపై ఆంక్షలుప్రకటించిన ఢిల్లీపోలీసులు ఇతర రాష్ట్రాలనుంచి వస్తున్న నేతలను అడ్డగించారు. తికాయిత్ ఈసందర్భంగా మాట్లాడుతూ కేంద్రం ఆదేశాలను అనుసరించి పోలీసులు కొనసాగుతున్నారని విమర్శించారు. రైతుల వాణిని ప్రభుత్వం అణిచివేయలేదని తన అరెస్టుతో కొత్త విప్లవం వస్తుందన్నారు. తుదిశ్వాసవరకూ పోరాటం కొనసాగిస్తానని అన్నారు. తలొగ్గనని, ఉద్యమం ఆపేది లేదని, అలిసిపోయేది లేదని తికాయత్ హిందీలో ట్వీట్‌చేసారు.

తికాయిత్‌ను అదుపులోనికి తీసుకోవడం ప్రజాస్వామ్య వ్యతిరేకమని ఆప్ నేత గోపాల్‌రాయ్ విమర్శించారు. సోమవారం సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో రైతు సంఘాలు మహాపంచాయత్‌ను జంతర్‌మంతర్‌లోనే నిర్వహిస్తున్నాయి. ఢిల్లీకి టిక్రీ సరిహద్దుల్లోను, ఘాజిపూర్ సరిహద్దుల్లోను భద్రతనిమిత్తం స్థానిక ఇతర రాష్ట్రాల పోలీసులతో బందోబస్తు ఏర్పాటుచేస్తున్నట్లు తేలింది.

# కెకె లైన్లో ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన పెనుప్రమాదం

## తైడా-చిమిడిపల్లి రైల్వేస్టేషన్ల మధ్య విద్యుత్ లైన్‌పై పడిన భారీ వృక్షం

### చీకట్లో పరుగులు తీసిన ప్రయాణికులు



**ప్రభాతవార్త, అరకు :** కొత్తవలస-కిరండోల్ (కెకె) లైన్‌లో విశాఖపట్నం నుంచి కిరండోల్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలుకు పెనుప్రమాదం తప్పింది. అర్ధరాత్రి సమయంలో రైలులో భారీ వృక్షం ఒకటి కూలడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు భయంతో రైతు దిగి కటిక చీకట్లోనే పరుగులు పెట్టారు. కిరండోల్ ఎక్స్‌ప్రెస్ రైలు శుక్రవారం రాత్రి విశాఖ నుంచి బయలుదేరింది. అర్ధరాత్రి అనంతగిరి మండలం తైడా-చిమిడిపల్లి స్టేషన్ల మధ్యలో ప్రయాణిస్తుండగా ఆకస్మికంగా పెద్ద వృక్షం ఒకటి రైలు విద్యుత్ లైన్‌పై కూలిపోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో రైల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు భయాందోళనతో చీకటిలో పరుగులు తీశారు. ఓ వైపు చిమ్మచీకటి, చుట్టూ అడవి కావడంతో ప్రయాణికులు భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కిందకి దిగారు. విషయం తెలుసుకున్న రైల్వేశాఖ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, రైలు విద్యుత్‌లైన్‌పై పడిన భారీ చెట్టును తొలగించి విద్యుత్ లైనును పునరుద్ధరించారు. దీంతో మూడు గంటల తరువాత రైలు ముందుకు కదలడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# దుర్గమ్మ సేవలో కేంద్ర మంత్రి ఠాకూర్

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 21, ప్రభాతవార్త :** అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మను కేంద్ర క్రీడలు, యువజన, సమాచార శాఖ మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ ఆదివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు, ప్రసాదాలు, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి జ్ఞాపికలను అందజేశారు.

**నిత్యాన్నదాన పథకానికి విరాళం**

దుర్గమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఆదివారం ఆగిరిపల్లికి పువ్వాడ నాగ వెంకట సత్యసాయిబాబా, రమాదేవి కుటుంబ సభ్యులు రు.1,00,116లను విరాళంగా అందజేశారు. వారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేసిన అధికారులు అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందజేయగా వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**మనోహరంగా ధర్మపథం**

దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే ధర్మపథంలో భాగంగా దుర్గమ్మను పలు దేవతలను కీర్తిస్తూ సాగిన గానామృతానికి అనుగుణంగా నృత్యకళాకారులు మనోహరంగా నర్తించి ఆహూతులను అలరించారు.



కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్‌కు శ్రీ అమ్మవారి జ్ఞాపిక అందస్తున్న అధికారులు, అర్చకస్వాములు

## తిరుపతిలో బాలికపై అత్యాచారం

### ఫోక్సో కేసులో ఇద్దరు అరెస్టు

**తిరుపతి, ఆగస్టు 21ప్రభాతవార్తప్రతినిధి:** సమాజంలో రోజురోజుకూ అమ్మాయిలు, యువతులపై కామాంధులు వికృత చేష్టలకు పాల్పడుతూ, మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారు. తిరుపతి నగరంలో బాలిక (14)పై ఇద్దరు యువకులు మద్యం మత్తులో లైంగికంగా వేధించి అత్యాచారం చేశారు. దీంతో ఆ బాలిక ఏడు నెలల గర్భవతి అయింది. ఈ సంఘటనపై తిరుపతి జిల్లా పడమర డిఎస్‌పి కె.నరసప్ప, ఎంఆర్‌పల్లి సిఐ సురేంద్రరెడ్డి కేసు నమోదు చేశారు. బాధిత బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదుతో ఫోక్సో కేసు నమోదుచేసి నిందితులు కె.మధుసూదనరావు, ఎస్.వెంకటేశ్‌లను ఆదివారం సాయంత్రం అరెస్టు చేశారు. ఫోక్సో కేసు నమోదు, నిందితులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మహిళ కమిషన్ సభ్యురాలు గజ్జల లక్ష్మి డిఎస్‌పి నరసప్పను కోరారు. ప్రసూతి ఆస్పత్రిలో చికిత్స పొందుతన్న బాలికను పరామర్శించి వివరాలు సేకరించనున్నారు. ఎంఆర్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.

## స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణకు ప్రత్యేక హారితహారం



**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణకు ప్రత్యేక హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్ర మాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి హైదరాబాద్‌లోని కొత్తగూడ బొటాని కల్ గార్డెన్‌లో మొక్కలు నాటి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధి, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, అటవీ శాఖ స్పెషల్ శాంతికుమారి, పీసీసీఎఫ్ ఆర్ఎం డోబ్రియల్, అటవీ అభివృద్ధి సంస్థ వీసీ, ఎండి చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారత దినోత్స వాలను దేశంలోనే ఇంత ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే నని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక తెలంగాణకు హరితహారం నిర్వహిస్తు న్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వాళ్ల ఒక్కరోజే 75 లక్షలు మొక్కలు నాటుతున్నామని చెప్పారు. హరితహారంలో భాగంగా అన్ని పట్టణ ప్రాం తాలలో అర్బన్ ఫారెస్ట్ పార్కులలో మొక్కలు నాటడం జరుగుతుం దన్నారు. గతంలో న్యాయ వివాదంలో ఉన్న బొటానికల్ గార్డెన్ సమస్యను సీఎం కేసీఆర్ చొరవతో పరిష్కరించుకుని ఇప్పుడు దేశంలోనే అద్భుతమైన అర్బన్ ఫారెస్ట్ పార్కుగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. బొటానికల్ గార్డెన్ దగ్గర విజిటర్స్ కోసం ప్రత్యేకంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి వాకింగ్ సిగ్నల్ ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు.

# జగన్ సర్కార్‌కు విఆర్వో అధికారుల కృతజ్ఞతలు

- రాష్ట్రవ్యాప్తంగా వారి సమస్యల పరిష్కారానికి వినతి

**విజయవాడ, ఆగస్టు 21, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విఆర్ఓలకు సంబంధించి 154 జిఒ అమలుకు నిర్ణయించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ విఆర్ఒ ఆఫీసర్స్ అసోసియేషన్ కృతజ్ఞతలు తెలిపింది. విజయవాడలో రాష్ట్రవ్యాప్తంగా విఆర్ఓల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పలు సమస్యలను ప్రస్తావించగా సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రమోషన్ జిఒ 154 ప్రకారం అన్ని జిల్లాల్లో విఆర్ఓల నుండి సీనియర్ సహాయకులుగా సుమారు 400 పొందడం, అమెండ్‌మెంట్ జిఒ 64 అమలు తాము చేసిన కృషిని వివరించారు. అలాగే తక్కిన తమసమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతించారు. గ్రేడ్-2 విఆర్ఓలకు ట్రైనింగ్‌తో సంబంధం లేకుండా వెంటనే ప్రొహిబిషన్ డిక్లేర్ చేసి పేస్కేల్ అమలు చేసి బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. మృతి చెందిన విఆర్ఓల కుటుంబ సభ్యులకు వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో జిల్లాలు పెరిగి 26 జిల్లాలయిన తరువాత ఖాళీగా వున్న సీనియర్ సహాయకుల పోస్టులను విఆర్ఓలతో భర్తీ చేయాలన్నారు. విఆర్ఓలకు బయోమెట్రిక్ విధానం తొలగించి అదర్స్‌లో గ్రామ/వార్డు సచివాలయాల్లో మెట్రిక్ విధానం అమలు చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీంను అమలు చేయాలని, ఇంకా పూర్తి చేయని జిల్లా కమిటీ నియామకాలు త్వరగా పూర్తి చేయాలని, పార్ట్‌టైం విఆర్ఓలుగా పదవీ విరమణ చేసిన వారికి రైస్‌కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా వున్న 15వేల మంది విఆర్ఓలకు గ్రేడ్-1, 2 భేదం లేకుండా గ్రేడ్ విధానం తొలగించి అందరిని విఆర్ఓలుగా పరిగణించాలని, విఆర్ఎలుగా పనిచేస్తున్న అర్హులైన వారిని విఆర్ఓలుగా నియమించాలని, విఆర్ఎలకు డిఎ రు.300లను రికవరి లేకుండా ఇవ్వాలని కోరారు. అలాగే బియాండ్ ఎస్ఎల్ఎ లో సర్టిఫికెట్స్ మరియు మ్యుటేషన్స్ ఫైల్స్ వస్తే కనీసం సంజాయషీ అడగకుండా కొంతమంది అధికారులు విఆర్ఓలను సస్పెండ్ చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అన్ని జిల్లాల అధ్యక్షులు,, పలు జిల్లాలకు చెందిన గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న బిహెచ్ రవీంద్రరాజు

## హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయకు గుంటూరులో ఘనస్వాగతం



ఆదివారం విశ్వయోగి విశ్వంజీని కలిసిన హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**గుంటూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు నగరానికి విచ్చేసిన హర్యానా గవ ర్నర్ బండారు దత్తాత్రేయకు ఆదివారం ఇక్కడ ఘన స్వాగతం పలికారు.. జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి ప్రభా కర్‌రెడ్డి మర్యాద పూర్వ కంగా కలిసి పుష్ప గుచ్ఛా లు అందించి స్వాగతం పలి కారు.. అనంతరం హర్యా నా గవర్నర్ బం డారు దత్తాత్రేయ కృష్ణనగర్‌లోని విశ్వమంది రంలో శ్రీ విశ్వయోగి విశ్వంజీ మహరాజ్‌ను దర్శించుకుని ఆశీర్వా దం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ నారాయణ, గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# షాక్ ఇచ్చిన నిషేధం

**విద్యుత్ బకాయిల్లో 80 శాతం వసూళ్లు**
**రూ.5,100 కోట్ల నుండి రూ.1,037 కోట్లకు తగ్గుదల**
**బకాయిలు చెల్లింపు, వివాద పరిష్కారంలో డిస్కంలు**
**ఇంకా 5 రాష్ట్రాలపై కొనసాగుతున్న బ్యాన్**

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** విద్యుత్ కొనుగోళ్లపై నేషనల్ గ్రిడ్‌ను నడుపుతున్న పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (పిఒఎస్ఒసిఒ (పోసోకో)) ఇచ్చిన షాక్‌తో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాం తాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) నుండి 80 శాతం మేర బకాయిలు వసూలు అయ్యాయి. కొన్ని రాష్ట్రాల పంపిణీ సంస్థలు బకాయిల సొమ్మును చెల్లించగా, మరికొన్ని రాష్ట్రాలు వివాద పరిష్కార మార్గాన్ని ఎంచుకోవడంతో పవర్ ఎక్స్ఛేంజీలో కొనుగోలు చేసిన విద్యుత్‌కు సంబంధించిన బకాయిలు తగ్గిపోయాయి.

గురువారం నాటికి దేశంలోని 13 రాష్ట్రా లకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల నుండి 5,100 కోట్ల రూపాయల మేర బకాయిలు రావాల్సి ఉండగా, పవర్ ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ లావాదేవీలు నిర్వహించ కుండా వాటిపై బ్యాన్ విధించడంతో ఆదివారం నాటికి 4,063 కోట్ల రూపాయలు వసూలు అయ్యాయి. ఇంకా 5 రాష్ట్రాల నుండి 1,037 కోట్ల రూపాయల చొప్పున వసూలు కావాల్సి ఉన్నట్లు పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్‌కు చెందిన అధికారులు వెల్లడించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మధ్యప్రదేశ్, మిజోరం, జార్ఖండ్, బీహార్, రాజస్థాన్, మహా రాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, జమ్ము కశ్మీర్, మణిపూర్ రాష్ట్ర డిస్కంలు కొన్నేళ్లుగా బకాయిలు చెల్లించకపోవడంతో పవర్ ఎక్స్ఛేంజీల్లో స్వల్ప కాలానికి విద్యుత్ కొనుగోలు చేయకుండా పిఒఎస్ఒసిఒ నిషేధం విధించింది. ఫలితంగా ఆయా రాష్ట్రాల్లో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉంటాయని డిస్కంలు భావించాయి. అంతేకాకుండా ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుందని భయపడ్డ డిస్కంలు వెంటనే బకాయిలను చెల్లించగా, మరికొన్ని వివాదాలను పరిష్కరించుకున్నాయి. ఈ నేపథ్యంలో బీహార్, మణిపూర్, జార్ఖండ్, కర్ణాటక వంటి రాష్ట్రాలు బకాయిలను చెల్లించాయి. అలాగే రెగ్యులేటరీ కమిషన్ ఆదేశాల మేరకు బకాయిలను తీర్చేసినట్లు మహారాష్ట్ర డిస్కంలు తెలిపాయి. అలాగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థలు బకాయిలు చెల్లించినా, ప్రాప్తి పోర్టల్‌లో అప్‌డేట్ కాకపోవడంతో జనరేటర్లకు బకాయిలు ఉన్నట్లు చూపడంతో ఆయా రాష్ట్రాలు అభ్యంతరాన్ని వ్యక్తం చేశాయి.

చివరకు పిఒఎస్ఒసిఒ అధికారులు పోర్టల్‌ను అప్‌డేట్ చేయించి లెక్కలను సరిచూసుకోగా వాటి మధ్య ఏర్పడిన వివాదం పరిష్కా రం అయింది. అయితే మధ్యప్రదేశ్, జమ్ము కశ్మీర్, రాజస్థాన్, మిజోరాం, తమిళనాడు రాష్ట్రాల డిస్కంలు విద్యుత్ బకాయిలను చెల్లించాల్సి ఉండంతో వాటిపై నిషేధం కొనసాగుతోంది. కాగా తాజాగా బకాయిలు పడ్డ వాటికి సంబంధించి వివిధ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ సంస్థల నుండి దాదాపు లక్ష కోట్ల రూపాయల వరకూ బకాయిలు చెల్లించాల్సి ఉందని పిఒఎస్ఒసిఒ అధికా రులు వెల్లడించాయి. మరోపక్క 8 రాష్ట్రాల డిస్కంల బకాయి సమస్య పరిష్కారం కావడంతో మూడు పవర్ ఎక్స్ఛేంజీలైనఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజీలో (ఐఈఎక్స్), పవర్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (పిఎక్స్ఐఎల్), హిందూస్తాన్ పవర్ ఎక్స్ఛేంజ్ (హెచ్‌పిఎక్స్)లకు సంబంధించి రియల్ టైమ్ మార్కెట్ (ఆర్‌టిఎం)లో విద్యుత్ యూనిట్ ధరలు గరిష్టానికి చేరుకున్నాయి. గురువారం రాత్రి యూనిట్ ధర 7 రూపాయలు ఉం డగా, అది ప్రస్తుతం 12 రూపాయలకు చేరుకుంది. ఈ సెగ్మెంట్లో సగటు యూనిట్ ధర 4.16 రూపాయల నుండి 5.46 రూపాయలకు పెరగడం విశేషం.

# దళితనేత నివాసంలో అమిత్‌షా ఆతిథ్యం

**హైదరాబాద్ (సంజీవరెడ్డి నగర్), ఆగస్టు 21, ప్రభాతవార్త :** తెలంగాణలో అధికారంలోకి రావాలనే ఆలోచనతో బిజెపి అగ్రనాయకత్వం పకడ్బందీగా అడుగులు వేస్తుంది. ఉప ఎన్నికల్లో వరుస విజయాలతో దూకుడు మీదున్న బిజెపి నేతలు మునుగోడు బైపోల్‌ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం మునుగోడులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తుండటంతో పార్టీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా మరోసారి తెలంగాణాలో విచ్చేవారు. ఈ సందర్భంగా మును గోడుతో పాటు పార్టీ శ్రేణుల్ని ఉత్తేజపరిచేందుకు ఆయన ముందుగా సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం మోండా డివిజన్‌లోని శ్యామూర్తి నగర్‌లో నివాసం ఉం టున్న బిజెపి దళిత కార్యకర్త గత 30 సంవత్సరాలుగా బిజెపిలో కొనసాగుతున్న టువంటి సత్యనారాయణ నివాసానికి అమిత్‌షా వెళ్ళి ఆతిథ్యాన్ని స్వీకరించారు. భోజనం చేసిన అమిత్‌షా అనంతరం బ్లాక్ టీ తాగుతూ 20 నిముషాల పాటు సత్యనా రాయణ కుటుంబం గురించి, వారి బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు.



**తెలంగాణలో కెసిఆర్ అబద్ధాలతో పబ్బం గడుపుతున్నాడు : సత్యనారాయణ:** తెలంగాణ సాధించడానికి సబ్బండ వర్గాలు కృషి చేశాయని, తెలంగాణ సాధించిన తరువాత దళితుల్ని ముఖ్యమంత్రి చేస్తానని మాట ఇచ్చి మాట తప్పారని అన్నారు. తెలంగాణాలో కెసిఆర్ అబద్ధాలతో పబ్బ గడుపుతున్నాడని అన్నారు. అలాగే దళితులకు మూడు ఎకరాల భూమిని ఇస్తానని చెప్పి మాట తప్పారని ప్రస్తుతం కూడా దళితబంధు అనే పథకాన్ని ఆశ చూపుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి,రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, మహంకాళి జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యామ్ సుందర్‌గౌడ్, మొండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికా తదితరులు పాల్గొన్నారు.

## నోబెల్ గ్రహీత కైలాష్ సత్యార్థికి ఘనస్వాగతం

**మంగళగిరి, ఆగస్టు 21, ప్రభాతవార్త:** నోబెల్ బహుమతి గ్రహీత, సామాజిక ఉద్యమ కారుడు కైలాష్ సత్యార్థికి ఆదివారం సాయంత్రం గన్నవరం విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది.. నీరుకొండలోని ఎపి





ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమకుమార్, మీడియా కమ్యూనికేషన్స్ విభాగం డైరెక్టర్ నందకుమార్, సిఎల్పీ రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో సుమారు 40 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రొఫెసర్లు ఎయిర్‌పోర్టుకు చేరుకుని పుష్పగుచ్ఛాలు అందించి సత్యార్థికి సాదర స్వాగతం పలికారు. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం 11 గంటలకు యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో 'భవిష్యత్ తరాలకు యువ నాయకత్వం' అంశంపై సత్యార్థి ప్రసంగించనున్నారు.

# ఈ యేడాది రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాలు

**దేశవ్యాప్తంగా 315.72 మిలియన్ టన్నుల ఉత్పత్తి**
**130.29 మిలియన్ టన్నులకు చేరుకోనున్న వరి**
**పత్తి 31.20 మిలియన్ బేళ్ల దిగుబడి**
**వ్యవసాయ పంటల ఉత్పత్తి అంచనాల విడుదల**

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ప్రస్తుత సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో ఉత్పత్తి అవుతుందని కేంద్రం అంచనా వేసింది. మొత్తం 315.72 మిలియన్ టన్నుల మేర దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి జరుగుతుందని లెక్క కట్టింది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ వ్యవసాయ పంటల ఉత్పత్తికి సంబంధించి ముందస్తు అంచనా నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికలో పేర్కొన్న వివరాల ప్రకారం ఇది అంతకుముందు ఏడాది కంటే 4.98 మిలియన్ టన్నులు ఎక్కువ కావడం విశేషం. 2021-22లో ఆహార ధాన్యాల సగటు ఉత్పత్తి గత ఐదేళ్లుగా అంటే 2016-17 సంవత్సరం నుండి 2020-21 సంవత్సరం కంటే 25 మిలియన్ టన్నులు ఎక్కువ. ప్రధానంగా వరి, మొక్కజొన్న, మినుము, పప్పు ధాన్యాలు, రాప్ సీడ్, ఆవాలు, నూనె గింజలు, చెరకు ఉత్పత్తిలో కొత్త రికార్డు నెలకొల్పాలని భావిస్తోంది. దేశం మొత్తం మీద ఆహార ధాన్యాలు 315.72 మిలియన్ టన్నులు ఉత్పత్తి అవుతుందని అంచనా వేయగా, ధాన్యం 130.29 మిలియన్ టన్నులు, గోధుమలు 106.84 మిలియన్ టన్నులు, ముతక తృణ ధాన్యాలు 50.6 మిలియన్ టన్నులు, పప్పు ధాన్యాలు 27.69 మిలియన్ టన్నులు, నూనె గింజలు 37.70 మిలియన్ టన్నులు, వేరుశనగ 10.11 మిలియన్ టన్నులు, సోయాబీన్ 12.99 మిలియన్ టన్నులు, చెరకు 431.81 మిలియన్ టన్నులు, పత్తి ఒక్కొక్కటి 170 కిలోల చొప్పున 31.20 మిలియన్ బేళ్లు, జూట్ ఒక్కొక్కటి 180 కిలోల చొప్పున 10.32 మిలియన్ బేళ్ల ఉత్పత్తి అవుతాయని పేర్కొంది. కాగా వరి ఉత్పత్తి రికార్డు స్థాయిలో 130.29 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని అంచనా. ఇది ఐదేళ్ల సగటు ఉత్పత్తి 116.44 మిలియన్ టన్నుల కంటే 13.85 మిలియన్ టన్నులు ఎక్కువ. అలాగే గోధుమ ఉత్పత్తి 106.84 మిలియన్ టన్నులుగా ఉంటుందని అంచనా. ఇది ఐదేళ్ల సగటు గోధుమ ఉత్పత్తి అయిన 103.88 మిలియన్ టన్నుల కంటే 2.96 మిలియన్ టన్నులు అధికం. ఇక ముతక తృణ ధ్యాన్యాల ఉత్పత్తి 50.90 మిలియన్ టన్నులుగా అంచనా వేయబడింది. ఇది మునుపటి ఐదేళ్ల సగటు 46.57 మిలియన్ టన్నుల నుండి 4.32 మిలియన్ టన్నులు అధికం.

ఈ నేపథ్యంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్ మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమర్థవంతమైన నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు అనుకూల విధానాలు సత్ ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. అలాగే రైతులు అలుపెరుగని కృషి, శాస్త్రవేత్తల నిర్విరామ అన్వేషణ ఫలితమే ఇన్ని పంటలు రికార్డు స్థాయిలో ఉత్పత్తి అవుతున్నాయని వెల్లడించారు.

## సెప్టిక్ ట్యాంకు శుభ్రం చేయటానికి దిగి ఊపిరాడక ముగ్గురు మృతి

**గుంటూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త:** సత్తెనపల్లిలో ఆదివారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది.. సెప్టిక్ ట్యాంకును క్లీన్ చేయటానికి అందులోని దిగిన ముగ్గురు మృత్యువాతపడ్డారు.. వివరాలిలా ఉన్నాయి.. పట్టణంలోని బస్టాండ్ వద్ద ఉన్న ఓ రెస్టారెంట్‌కు సంబంధించిన సెప్టిక్ ట్యాంకులో క్లీన్ చేస్తూ ఊపిరి ఆడక అక్కడికక్కడే మృతిచెందారు.. మృతుల్లో కూలీలు అనిల్ (20), పల్లపు బ్రహ్మం (18), హోటల్ నిర్వాహకుడు కందకుంట్ల కొండలరావు (65) మృతిచెందారు. మృతదేహాలను బయటకు తీసి సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించినట్టు పోలీసులు ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్టు పేర్కొన్నారు.







# ఎంపీ విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాయల

అల్లిపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు వైసీపీ అన్ని అనుబంధ విభాగాల ఇంచార్జి, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వేణుంబాకం విజయసాయిరెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి కలిశారు. అనంతరం ఆయన విశాఖపట్నం ప్రభుత్వ ఆదేశాల మేరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు ప్రజలకు ఏవిధంగా చేరుతున్నాయో విజయసాయిరెడ్డికి వివరించారు.

# రాష్ట్రం నుంచి భారీగా పెరిగిన ఎగుమతులు

## ఎంపి విజయసాయిరెడ్డి



ప్రభాతవార్త, విశాఖపట్నం

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, చేపట్టిన సంస్కరణల ఫలితంగా 2021-22 సంవత్సరంలో రాష్ట్రం నుంచి ఎగుమతులు భారీగా పెరిగాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా ఆదివారం పలు విషయాలను ప్రజలకు వివరించారు. 2020-21లో రూ.1.24 లక్షల కోట్లుగా నమోదైన రాష్ట్ర ఎగుమతులు, 2021-22లో 15.31శాతం వృద్ధితో రూ.1.43 లక్షల కోట్లకు పెరిగిందని అన్నారు. ఎగుమతులు పెరగడం ద్వారా మరింత మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రజల సంపాదన పెరుగుతుందని అన్నారు.

### దేశానికి రోల్ మోడల్ ఏపీ...

పిల్లలకు ఇవ్వగలిగిన నిజమైన ఆస్తి చదువు మాత్రమే అని నమ్మిన వారిలో సీఎం జగన్ దేశంలో ముందుంటారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధికి విల్లవాత్మక విధానాలను ప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన విద్యా విధానాలు, సంస్కరణలు, దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, విద్యాభివృద్ధి కార్యక్రమాల అమలులో ఏపీ దేశానికి రోల్ మోడల్ అని అన్నారు. ఏపీ విద్యా విధానాలను అనేక ఇతర రాష్ట్రాలు ప్రశంసించడంతో పాటు ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నాయని అన్నారు.

# 'గ్రేటర్'లో సంతకానికో రేటు..!

**అవినీతికి కేరాఫ్‌గా మారిన జోనల్ కార్యాలయాలు -సంతకాలకొచ్చే ఫైల్స్‌కోసం ఓ డైరీ-పర్సంటేజీలిస్తేనే సంతకాలు-ఇవ్వకుంటే ఆ ఫైల్ నత్తనడకే.. నెలలు గడవల్సిందే..-'గ్రేటర్' సభ్యుల సహకారంతో కాసులు కురిపిస్తున్న టౌన్ ప్లానింగ్, రెవెన్యూ ఫైల్స్-జోనల్ అధికారులు చూపంతా అక్రమ నిర్మాణాలపైనే..**



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

'మహా' జోనల్ కార్యాలయాల్లో 'అవినీతి' విలయతాండవవ వాడుతోంది. నియంత్రించాల్సిన ఉన్నతాధికారులే... ఆ అవినీతిలో భాగస్వాములవుతున్నట్టు తెలుస్తోంది. ముఖ్య అధికారులే అలా వుంటే... కింద స్థాయి అధికారులు ఎలా వుంటారనేది ఇక చెప్పనవసరం లేదు. 'గ్రేటర్' సభ్యులు వత్తిడి, వారి సహకారంతో జోనల్ కార్యాలయాలు అవినీతికి కెరాఫ్‌గా మారినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. జివిఎంసి పరిధిలో ప్రతి జోనల్ కార్యాలయాల్లోనూ ఫైల్‌కోరేటు వున్నట్టు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఆ అవినీతి రేటు చెల్లిస్తేనే తప్ప.. ఏ ఫైల్ కూడా ముందుకు కదలడం లేదనే ప్రచారం జరుగుతోంది. నిత్యం వందలాది ఫైల్స్‌పై సంతకాలు చేయాల్సిన అవసరముంటోంది. ఉద్యోగస్తుల సర్వీసు ఫైల్స్‌తో పాటు అవుట్ సోర్సింగ్ కార్మికుల జీతాలు, రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, యుసిడి తదితర విభాగాలకు చెందిన ఫైల్స్ అధికంగానే వుంటాయి. ఇటువంటి ఫైల్స్ జోనల్ కార్యాలయాలకు రోజుకు వందలాదిగా వస్తుంటాయి. ప్రతి ఫైల్ కూడా జోనల్ అధికారి సంతకం చేయాల్సిన అవసరముంది. ఈ నేపథ్యంలో.. కొంతమంది జోనల్ అధికారులు సంతకానికో రేటు నిర్ణయించినట్టు తెలుస్తోంది. అయితే... ఎన్ని ఫైల్స్ తమకు వద్దకు వచ్చాయి... ఎన్నింటిపై సంతకాలు చేశామనే వివరాలను సైతం వ్యక్తిగత డైరీలో నోట్ చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. అనుకోకుండా సొమ్ములు చేతికందకుండా ఏదైనా ఫైల్‌పై సంతకం చేస్తే.. ఆ ఫైల్‌కు సంబంధించిన పర్సంటేజీ సొమ్ములొచ్చే వరకూ పీడిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### చేయి తడిపితేనే..!

జోనల్ కార్యాలయాల్లో చేయి తడిపితేనే రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్ ఫైల్స్‌పై సంతకాలు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోటీన్‌గా వచ్చే ఫైల్స్‌పై కూడా సంతకాలు పెట్టాలంటే.. పర్సంటేజీలు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే... ఆ పర్సంటేజీలు కూడా కక్కుర్తిగానే వుంటున్నట్టు వివరిస్తున్నారు. ఉద్యోగస్తులకు చెందిన సర్వీసు ఫైల్స్ అయితే.. రెండేసి వేలు, రెవెన్యూ విభాగనికి చెందిన కొత్తభవనాలకు, ఖాళీ స్థలాలకు తదితర వాటికి పన్ను వేయాల్సి వస్తే... రెండు నుంచి మూడేసి వేలు రూపాయలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన భవన నిర్మాణ అనుమతులకు సంబంధించిన వాటితో వివిధ రకాల ఫైల్స్‌పై సంతకాలు చేయాలంటే భారీగానే సొమ్ములు చెల్లించాల్సి వస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు.

'గ్రేటర్' సభ్యుల సహకారంతో.. చూపంతా అక్రమ నిర్మాణాలపైనే...

'మహా' విశాఖ నగరంలో జోనల్ అధికారులు చూపంతా అక్రమ నిర్మాణాలపైనే వుంటుందనే వాదన వినిపిస్తోంది. జివిఎంసి ప్రధాన కార్యాలయానికి ఆమడదూరంలో వున్న జోనల్ కార్యాలయం ఉన్నతాధికారులు తీరు మరింత దారుణంగా వుందనే వాదన వినిపిస్తోంది. ఆ ఉన్నతాధికారి ఎక్కడికి వెళ్లినా సరే... 'గ్రేటర్' సభ్యుల సహకారంతో ఆ అధికారి చూపంతా అక్రమ నిర్మాణాలపై వుంటుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శివారు ప్రాంతాల్లోని జోనల్ కార్యాలయాల ఉన్నతాధికారులు చూపు కూడా అక్రమ నిర్మాణాలపైనే వుంటాయని పలువురు వివరిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలు జోనల్ అధికారులకు కాసులు కురిపిస్తున్నట్టు తెలుస్తోంది. ఇంజనీరింగ్ పనులకు సంబంధించి టెండర్లు దక్కించుకున్నా.. దక్కించుకున్న వారిపై కూడా కొన్ని జోనల్ కార్యాలయాల్లో 'మిగతా 11లో

# కెకె లైన్లో ఎక్స్‌ప్రెస్ రైలుకు తప్పిన పెను ప్రమాదం

**తైడా-చిమిడిపల్లి రైల్వేస్టేషన్ల మధ్య రైలు విద్యుత్ లైన్‌పై పడిన భారీ వృక్షం**

**చీకట్లో పరుగులు తీసిన ప్రయాణికులు**

(ప్రభాతవార్త, అరకు)

కొత్తవలస-కిరండోల్ (కె కె) లైన్‌లో విశాఖపట్నం నుంచి కిరండోల్ వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తప్పింది. అర్ధరాత్రి సమయంలో రైలులో భారీ వృక్షం ఒకటి కూలడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో ప్రయాణికులు భయంతో రైతు దిగి కటిక చీకట్లోనే పరుగులు పెట్టారు. కిరండోల్ ఎక్స్‌ప్రెస్ రైలు శుక్రవారం రాత్రి విశాఖ నుంచి బయలుదేరింది. అర్ధరాత్రి అనంతగిరి మండలం తైడా- చిమిడిపల్లి స్టేషన్ల మధ్యలో ప్రయాణిస్తుండగా ఆకస్మికంగా పెద్ద వృక్షం ఒకటి రైలు విద్యుత్ లైన్‌పై కూలిపోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో





రైల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు భయాందోళనతో చీకటిలో పరుగులు తీశారు. ఓ వైపు చిమ్మచీకటి, చుట్టూ అడవి కావడంతో ప్రయాణికులు భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కిందకి దిగారు. విషయం తెలుసుకున్న రైల్వేశాఖ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, రైలు విద్యుత్‌లైన్‌పై పడిన భారీ చెట్టును తొలగించి విద్యుత్ లైనును పునరుద్ధరించారు. దీంతో మూడు గంటల తరువాత రైలు ముందుకు కదలడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రాణం పోతే... హు ఈజ్ రెస్పాన్సిబుల్

గోపాలపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త



ఒకరి ప్రచార ఆర్భాటం మరొకరి ప్రాణ సంకటంగా మారుతోంది. ఇబ్బడి ముబ్బడిగా రోడ్లకు ఇరుపక్కల దర్శనమిస్తున్న ఫెక్సీలు ప్రయాణీకుల ప్రాణాలకు యమపాశాలు విసురుతున్నాయి. జీవన ప్రమాయణాన్ని మధ్యలోనే ఫెక్సీ ఫ్రేంల రూపంలో చిదిమేసేం దుకు పొంచి వున్న చిన్నపాటి నిర్లక్ష్యం, వీటిని నియంత్రించడంలో అలక్ష్యం వహిస్తున్న అధికార యంత్రాంగం నిర్వాకంపై 'ప్రభాతవార్త' అందిస్తున్న ప్రత్యేక కథనమిది...రాజకీయ పార్టీల కార్యక్రమాలు, రాజకీయ నేతల ఆగమన, నిష్క్రమణ సమయాల్లో ప్రధాన రహదారుల వెంబడి ఇరు పక్కల ఫెక్సీలను ఏర్పాటు చేస్తుండడం సాధారణ విషయం. ఇటీవల కాలంలో పుట్టిన రోజుల శుభాకాంక్షలతో పాటు చనిపోయిన సందర్భాలలో కూడా 'వుయ్ మిస్ యూ' అన్న స్లోగన్స్‌తో ఫ్లెక్సీల ప్రదర్శన ఎక్కువయిపోయింది. వీటితో పాటు పండుగ పబ్బాలలో కూడా పెద్ద పెద్ద ఫ్లెక్సీలు రోడ్లపై దర్శనమిస్తున్నాయి. చివరకు ఆధ్యాత్మిక భావనతో కొంతకాలం గడిపేందుకు గాను వేసుకునే భక్తిమాలల చిత్రాలతో కూడిన ఫెక్సీలు వెలుస్తుండడం గమనార్హం. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న ఫ్లెక్సీల ఏర్పాటు సమయంలో నిర్లక్ష్యం వహిస్తుండడం ఇప్పుడు ప్రయాణీకులకు ప్రాణసంకటంగా మారుతున్నాయి. రోడ్లపై ఏర్పాటు చేస్తున్న ఫ్లెకీ ఫ్రేంలు సరైన రీతిన బిగించకపోవడంతో తరచూ ఒరిగిపోతున్నాయి. వాటిని ఏర్పాటు చేసేందుకు వాడిన ఇనుప తీగలు తెగిపోవడం కారణంగా మిగతా11లో

# నల్లపసుపు పేరుతో విశాఖ ఏజెన్సీలో మాదకద్రవ్యం రవాణా

**దాని విలువ అక్షరాలా కేజీ రూ.కోటి**

**ఎక్సైజ్‌కు తలనొప్పులుగా మారుతున్న గంజాయి, నల్లపసుపు**

**మన్యం స్మగ్లింగ్‌లో మరో కోణం**



ప్రభాతవార్త, విశాఖపట్నం

విశాఖ ఏజెన్సీలో నల్లపసుపు పేరుతో మరో రకం మాదకద్రవ్యం జోరుగా రవాణా అవుతున్నట్టు తెలుస్తోంది. మత్తు కలిగించే లక్షణాలు ఈ నల్లపసుపులో ఏమీ లేనప్పటికీ స్మగ్లర్లు దీని పేరును ఉపయోగిస్తూ ఘాటైన మాదకద్రవ్యాన్ని జోరుగా స్మగ్లింగ్ చేసేస్తున్నారు. ఇంతవరకూ గంజాయికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఉమ్మడివిశాఖ జిల్లా ఏజెన్సీ ఇప్పుడు ఈ కొత్త రకం మాదకద్రవ్యానికి ప్రధాన కేంద్రంగా మారుతుండటంతో ఎక్సైజ్ వర్గాలకు తలనొప్పిగా మారుతోంది. దీని అమీ తుమీ తేల్చుకోడానికి వీరు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. అక్షరాలా కేజీ కోటి రూపాయలు పలుకుతుండటంతో ఆయావర్గాలు మరింత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. విశాఖ ఏజెన్సీ అనగానే దేశవ్యాప్తంగా గంజాయి గుర్తుకు వచ్చేస్తుంది. ఇందులో శీలావతి రకానికి అంతర్జాతీయంగా మిగతా11లో

# ఆర్కే బీచ్‌లో వ్యాపారుల దందా !

**రోజువారీ వసూళ్ళు-ఇవ్వనివారిపై దాడులు-రెండు కుటుంబాలదే ఇష్టారాజ్యం-కోస్టల్ బ్యాటరీ నుంచి ఉడాపార్కు జంక్షన్ వరకూ అక్రమ వసూళ్ళు**

ప్రభాతవార్త, విశాఖపట్నం



విశాఖ సాగర తీరంలో నయా దందా నడుస్తోంది. రెండు కుటుంబాల వారు ఇష్టానురీతిన దౌర్జన్యాలకు పాల్పడుతూ అక్రమ వసూళ్ళకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పొట్టకూటికోసం ఎవరైనా బీచ్ ప్రాంతంలో చిన్నపాటి మిక్చర్ బండి పెట్టుకోవాలన్నా ముందుగా వీరి అనుమతి తీసుకోవాల్సిందే. వీరు అనుగ్రహిస్తే ముందుగావీరికి లక్షలాది రూపాయలు ముడుపులు అందించాలి. అంతేగాకుండా రోజు వారీ మిగతా11లో

# 216 కేజీలు గంజాయి, అక్రమ రవాణాచేస్తున్న కారు సీజ్

**- మహారాష్ట్రానికి చెందిన ముగ్గురుతో పాటు ముంచంగిపుట్టుకు చెందిన ఒక యువకుడు అరెస్టు**

**- ఒక బైక్ .. నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం**

పాడేరు, ఆగస్టు 21,ప్రభాతవార్త



ఏజెన్సీ నుంచి మైదాన ప్రాంతానికి స్కోడా కారులో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న మహారాష్ట్రానికి చెందిన ముగ్గురు స్మగ్లర్లను ఈ రవాణాకు పైలెట్‌గా వ్యవహారించిన ముంచంగిపుట్టుకు చెందిన ఒక యువకుడిని అరెస్టు చేసినట్టు పాడేరు పోలీస్ సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో సిఐ మాట్లాడుతూ ఆదివారం పాడేరు ఘాట్ 12వ మైలు రాయి వద్ద పాడేరు ఎస్ఐలు లక్ష్మణరావు, రంజిత్, సిబ్బందితో వాహనాలు తనిఖీలు చేస్తుండగా స్కోడా కారును ఆపి తనిఖీ చేయగా అందులో 216 రేజీలు గంజాయి లభ్యంఅయిందన్నారు. దీంతో కారులో ఉన్న మహారాష్ట్రానికి మిగతా11లో



# గీత దాటితే చర్యలు తప్పవు..!

**- వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు అనుమతి తప్పనిసరి**

**- నిబంధనలు జారీ చేసిన అనకాపల్లి ఎస్పీ గౌతమి శాలి**

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొనసాగే అన్ని కార్యక్రమాల నిర్వహణ, జాగ్రత్తలు, పోలీసుల ఆంక్షలను అమలు చేయాల్సిన పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి స్పష్టం చేశారు. వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు పోలీసులు అనుమతి తప్పనిసరి అని ఆమె స్పష్టం చేశారు. ఈనెల 31 నుంచి వచ్చే నెల 10 వరకు జరిగే వినాయక చవితి ఉత్సవాలను సక్రమంగా నిర్వహించుటకు నిర్వాహకులకు సూచనలు మిగతా11లో



# ఎంత దారుణం...!

**బ్రతికున్న శిశువును చనిపోయిందని ప్యాక్ చేసిన వైద్యులు**

**- పూడ్చడానికి శ్మశానానికి తెచ్చిన తల్లిదండ్రులు**

**- శిశువుకు ప్రాణం ఉన్నట్టు గుర్తించిన కాటికాపరి**

**- ఆసుపత్రికి తరలించిన గంట తర్వాత మరణించిన శిశువు - వైద్యుల నిర్లక్ష్యంపై ఆగ్రహాలు**

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖలో దారుణమైన హృదయ విధారకరమైన సంఘటన జ్ఞానాపురం శ్మశాన వాటికలో ఆదివారం వెలుగు చూసింది. బ్రతికున్న శిశువును చనిపోయిందని వైద్యులు నిర్ధారించి శిశువును ప్యాక్ చేసి తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో శోక సంద్రంలో మునిగిన తల్లిదండులు శిశువును శ్మశానవాటికకు తీసుకొచ్చారు. తీరా గొయ్యి తీసి శిశువును పాతి పెట్టే మిగతా11లో

# పచ్చదనంతోనే ప్రాణవాయువు



గోపాలపట్నం, ఆగస్టు 21, ప్రభాతవార్త

మొక్కలను నాటడంతో పాటు వాటిని సంరక్షిస్తూ చెట్లుగా ఎదిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అప్పుడే జీవనాడికి స్వచ్ఛమైన ప్రాణవాయువు లభిస్తుందని సేవ్ టెంపుల్స్ ప్రతినిధి పిన్నమనేని శ్రీనివాస్ అన్నారు. గోపాలపట్నం జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఎడి కొత్తరోడ్డు ఆనుకుని వున్న గ్రీన్‌బెల్టు ప్రాంతంలో ఆదివారం మొక్కలను నాటారు. ఈ సంధర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాలుష్యం పెచ్చరిల్లుతున్న ప్రస్తుత తరుణంలో పచ్చదనమొక్కటే మానవాళికి దిక్కని, ఈ అంశంపై అందరూ అవగాహన పెంచుకుని ఆ కోవలో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జెడి గ్రూప్ సభ్యులు జె.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు



పాయకరావుపేట, ఆగష్టు 21 ప్రభాతవార్త

అఖిలభారత చిరంజీవి యువత ఆధ్వ ర్యంలో చినదొడ్డిగల్లు గ్రామంలో మెగా స్టార్ జన్మదినవేడుకలు ఘనంగా జరిగా యి. కేక్‌కట్‌చేసి భర్తడేవేడుకలు ప్రారం భించారు. పండ్లు చాక్లెట్‌లు పంపిణీ చేసారు. ఈసందర్భంగా మీగడ సత్య నారాయణమూర్తి మాట్లాడుతూ చిరంజీవి సేవాతత్పరుడనిఆయన సేవలను ప్రజలకు ఉపయోగించేందుకు కృషిచేస్థామని అన్నారు. ఈకా ర్యక్రమంలోవెలగాసుధాకర్, తోటబాబ్జి, లక్ష్మణ్ అభిమానులు పాల్గొన్నారు.

# లేఅవుట్ల పరిశీలన



పాయకరావుపేట, ఆగష్టు 21 ప్రభాతవార్త

ప్రభాతవార్త మండలంలోని జగనన్న లేఔట్లను మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆదివారంపరిశీలించారు. నిర్మాణాలు జరుగుతున్న ఇళ్ళను పరిశీలించిన ఆయన లబ్ధిదారులతోమెటీరియల్ సకాలంలో వస్తుందా లేదా అనేది తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తనదృష్టికి తీసుకురావాలని లబ్ధిదారులకు సూచించారు. ఆయనతోపాటుమాజీ ఉపసర్పంచ్ గంగానాగేశ్వరరావు ఉన్నారు.

# అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలి



పాయకరావుపేట, ఆగష్టు 21 ప్రభాతవార్త

మండలంలోని పెదతీనార్ల గ్రామంలో జగనన్న లేఅవుట్లను మండలప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి పరిశీలించారు. ముందుగా సచివాలయంలో పొందుతున్న సేవలను తదితర విషయాలపైరికార్డులను పరిశీలిం చారు. ఎండీఓ దెందుకూరి సీతారామరాజు ఆధ్వ ర్యంలో పరిశీలిం చారు.సంతృప్తివ్యక్తం చేసారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సిబ్బందికి సూచించారు.లేఅవుట్లతో పాటు తడిపొడికేంద్రాలను సచివాలయ భవననిర్మాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి వెంకటనారాయణ ఉన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా మహాసభలో పాల్గొన్న ఆర్టీసి డిప్యూటీ సిఎంఈ




అగనంపూడి, ఆగస్టు 21, ప్రభాతవార్త

విశాఖపట్నం స్టీల్‌సిటి డిపోలో ఆర్టీసి విశ్రాంతి ఉద్యోగుల సమావేశం ఆదివారం నాడు నిర్వహించారు. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వం ఉద్యోగులగా పరిగణలోనికి తీసుకుంది. విశ్రాంతి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులగా ఎటువంటి ప్రకటన చేయలేదు. అయితే ఉన్నత అధికారిగా ఉన్న డిప్యూటి సీఎంఈ బి.అప్పలనాయుడు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రభుత్వం పట్ల వ్యతిరేఖంగా మాట్లాడటం సిగ్గుచేటు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వ పర ంచేసి అనేక సౌకార్యాలు కల్పిస్తే ఈఉన్నతాధికారి విశ్రాంతి ఉద్యోగులకోసం ప్రభుత్వంపై విమర్శనలు చేయడం తన అధికార అహాకారానికి దాసోహం. విజయనగరం జిల్లా ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సి.హెచ్ రవికుమార్, విశాఖ రీజనల్ మేనేజర్ అనుమతి లేకుండా ఈమహాసభలో పాల్గొన్నడం ఆయిన అధికార ఆహాంభావం ఇట్టే ఆర్ధమవుతుంది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కించపరిచే విధంగా వ్యవహారించడం ఈయనకే చెల్లుబాటు అవుతుంది. ఒకప్రక్క ఆర్టీసి అధికారులు ప్రభుత్వ ఉద్యోగులని మరచిపోయి గతంలో లాగే నియం త్రణ కలిగిన ఆర్టీసి అనుకొని విధులు నిర్వహించడం వారి విజ్ఞాతకు ఎరుక. ప్రజల ప్రభుత్వానికి వారదిలా ఉన్న ఉద్యోగస్తులు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి పూనుకుంటున్న ఇలాంటి అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ఆర్టీసి ప్రతిష్టను దిగజార్చేందుకు పలువురు కృషి చేస్తారని కార్మికనాయకులు వాపోతున్నారు.

**ఆర్ఎంఓ వివరణ :** విశ్రాంతి ఉద్యోగుల మహాసభలో బి.అప్పలనాయుడు పాల్గొనడం పట్ల ప్రభాతవార్త వివరణ కోరగా దానిపై పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నేడు మంపలో పేదమహిళలకు చీరల పంపిణీ

కొయ్యూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త

ఈనెల22న మండలంలోని మంప అల్లూరిస్మారకమందిరంవద్ద నిరుపేదమహిళలకు చీరలపంపిణీ చేయనున్నట్టు జాతీయ అల్లూరిసీతారామరాజు యువజనసంఘం జాయింట్‌సెక్రటరీ మాకాడబూర్గులయ్య, కార్యనిర్వాహకకార్యదర్శి శ్యామల వరలక్ష్మి ఒకప్రకటనలో తెలిపారు. అల్లూరి నడయాడిన ప్రాంతాల్లో సేవాకార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అల్లూరిని మరొక్కసారి స్మరించుకున్నట్టు అవుతుందన్నారు. అల్లూరి నడయాడిన ప్రాంతాన్ని పర్యాటకకేంద్రాలుగా తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, దీనికి ప్రభుత్వాలు చొరవతీసుకోవాలన్నారు. కాగా ఈ చీరల పంపిణీ కార్యక్రమానికి సంఘ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు హాజరుకానున్న ఈ కార్యక్రమంలో అంతాపాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# మహిళలకు ఆర్మీ, ఎస్ఎస్‌సీ సీడీ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ



చోడవరం, ఆగస్టు 21, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా చోడవరం మండలం స్థానిక గణేష్ డీఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో డీఫెన్స్ ఉద్యోగాలకు అర్హత వుండి శిక్షణకు ఆర్థికంగా వెసులుబాటు లోని మహిళందరికీ చోడవరం గణేష్ డీఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ప్రారంభమైందని అర్హత గల అభ ్యర్థులు సంప్రదించాలని డైరెక్టర్ పుల్లేటి గణేష్ తెలియజేశారు. ఇండియన్ ఆర్మీకి వెళ్లాలనుకునే మహిళలు పదో తరగతి 45శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి 162 సెంటీమీటర్ల ఎత్తు 45కేజీల బరువు వున్నవారు అర్హులని ఎస్ఎస్‌సీ జీడీ పారా మిలటరీ ఉద్యోగాలకు పదవ తరగతి ఉతీ్తర్ణత సాధించి 157 సెంటీమీటర్ల ఎత్తు 40 కేజీల బరువు వున్న వారు అర్హులని మహిళలుక మొదటి ఆర్మీ ఫిజికల్ పరీక్షలు నవంబరు నెలలో వుంటుందని ఎస్ఎస్‌సీ జీడీకి డిసెంబరులో రాత పరీక్ష వుంటుందని అర్హత కలిగిన వారు కింద నెంబర్లకు 9642081090, 9390143949 నెంబర్ల సంప్రదించాలని తెలియజేశారు.

# ఘనంగా కృష్ణాష్టమి ముగింపు ఉత్సవాలు



చోడవరం, ఆగస్టు 21, ప్రభాతవార్త

కృష్టాష్టమి ముగింపు ఉత్సవాలు సందర్భంగా ఆదివారం సుమారు 2వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముఖ్యఅతిథు లుగా ఎమ్మెల్యే ధర్మశ్రీ, జదదేవ, పినబోయిన అప్పారావు యాదవ్ సారధ్యలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బొర్ధాన అప్పారావు, జ్యోతుల రమేష్, బోడి ప్రసాద్, కోన అప్పారావు, దొడ్డి సత్తిబాబు, సానబోయిన గోవింద, ఉల్లంగి నాగేశ్వరరావు, జాగరపు దేముడు, యాదవ సోదరులు, భక్తులు పురప్రజలు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌కు ఘన స్వాగతం



భీమునిపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌బాబుకి విశాఖ విమానాశ్రయంలో భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజుబాబు స్వాగతం పలికారు.

# యువ నాయకుడు శిల్లా వంశీరెడ్డి జన్మదిన వేడుకలు



భీమునిపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త

అభిమాన నాయ కులు, మాజీ మంత్రి విశాఖ జిల్లా అధ్యక్షులు భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాస్‌రావు చేతుల మీదుగా యువ నాయకుడు శిల్లా వంశీరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శిల్లా వంశీరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వార్డు నాయకులతో కలిసి అవంతి శ్రీనివాస్ రావు గృహం వద్ద 2వ వార్డు నాయకుల సమక్షంలో అవంతి శ్రీనివాస్ చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి శాలువాతో సత్కరించి భవిష్యత్తులో మంచి నాయకుడిగా ప్రజలందరి దీవెనలు పొందాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్, 2వ వార్డు నాయకులు పాల్గొని ఆశీస్సులు అందించారు.

# సమస్యల వలయంలో రామలింగంపేటలో శ్మశానం

## ఇబ్బందులు పడుతున్న ప్రజలు



భీమునిపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డు రామలింగం పేటలో శ్మశానం ఉన్నా సమస్యల్లో ఇరుక్కోవడం వలన ఈ ప్రాంతీయులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విష యాన్ని తెలుసుకున్న వాస్తవ విషయాలు పరిశీలించడానికి బీజేపీ 1, 2 వార్డు అధ్యక్షులు శీరపు రామలక్ష్మి ఇతర నాయ కులు ఆదివారం ఉదయం రాజలింగంపేటను సందర్శించారు. గ్రామస్తులతో కలిసి స్మశానం ఉన్న ప్రాంతానికి వెళ్లి అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ఈ స్మశానం ప్రభుత్వ స్థలంలో ఉన్నప్పటికీ కనీస సదుపాయాలు లేవని నిలువ నీడ కూడా లేదని అన్నారు. సాధారంగా ప్రతీ శ్మశానంలో దహన వాటిక అంతిమ సంస్కారం చేయడానికి వీలుగా సదుపాయాలు నీటి కోసం గొట్టపు బావి వంటివి ఏర్పాటు చేయవలసి ఉందని కానీ జీవీఎంసీ అధికారులు ఎటువంటి సదుపాయాలను కలి ్పంచలేదని వాపోయాలరు. ఈ పరిసర ప్రాంతంలో ఉన్న దెక్కతిపాలెం, మామిడిపాలెం, తదితర శివారు గ్రామాలకి స్మశానం ఉన్నప్పటికీ ఈ గ్రామానికి ఉన్న శ్మశానం నిరుపయోగంగా మారిపోయిందని అధికారులు రాజలింగంపేటలో శ్మశానం ఉన్న స్థలాన్ని అధికారికంగా గుర్తించి కనీస సదుపాయాలు కల్పించాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని రామలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పాదురావుతో సంగి రాము కరుణ వెంకటరావు, వెంకటేష్, సురేష్ అక్కడి స్థానికులు శ్రీను ఈశ్వర్, శైలు వంశీ బుజ్జి సురేష్ సాయి, అశోక్ వెంకటప్పారావు, అప్పల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి వెళ్లే రోడ్డు నిత్యం ట్రాఫిక్‌మయం

భీమునిపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త




తగరపువలస నుంచి భీమిలి వెళ్లే రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అలా అని ఒక రోజు రెండు రోజులు నుంచి ఉన్న సమస్య కాదని కొన్ని సంవత్సరాలు తరబడి ఈ సమస్య అలాగే ఉందని కావున స్థానిక నాయకులు కలుగ జేసుకుని ఈ రోడ్డు వెడల్పుకు స్థానిక వ్యాపారస్తులతో మాట్లాడి పరి ష్కారం చేయవలసిందిగా తగరపువలస భీమిలీ పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# అనిట్స్ కాలేజీ స్టేజ్ వద్ద ఆర్టీసీ సిటీ బస్సులు ఆగక ప్రయాణీకుల అవస్థలు




భీమునిపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఏపీఎస్సార్‌టీసీ సిటి బస్సులు నంబర్స్ 111వి, 411, 211 బస్సులు విజయనగరం నుంచి విశాఖపట్నం వెళ్లే బస్సులు తగరపు వలస ఊర్లో నుంచి రాకుండా బైపాస్ పై నుంచి వెళ్లిపోతున్నాయి. ఆర్టీసీ డిపో డిఎం ఆదేశాలు తగరపువలస సర్వీస్ రోడ్లో వెళ్లమని ఉన్నప్పటికీ, బస్సులు బైపాస్‌పై నుంచి వెళ్లిపోతున్నాయి. ప్రయాణీకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అనిట్స్ కాలేజీ వద్ద ఆపటం లేదు. విశాఖపట్నం నుంచి విజయనగరం వెళ్లేటప్పుడు మాత్రం పెద్దిపాలెం నుంచి మూడు గుళ్లు, తగరపువలస మీదుగా వెళుతున్నాయి. విజయనగరం నుంచి విశాఖపట్నం వెళ్లేటప్పుడు మాత్రం అనిట్స్ కాలేజ్ వద్ద తాళ్ల వలస వరకు టికెట్ తీసుకొన్నా బస్సు ఆపడం లేదు. రోజూ ప్రయాణించే ఉద్యోగస్తులు, ప్రయాణీకులు, ఎఎన్‌హెచ్ ఆసుపత్రి రోగులు చాలా అవస్థలు పడుతున్నారు. కావున ఆర్టీసీ అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణీకులు కోరుతున్నారు. చెయ్యి ఎత్తితే ఆపమని విధానాన్ని ఆర్టీసీ వారు మరిచారా? ప్రయాణీకులతో మా దేవుళ్లు అనే సూక్తులు మరిచారా? అని ప్రయాణీకులు అనుకుంటున్నారు.

# చెత్త పన్నును రద్దు చేయాలి : సీపీఎం

భీమునిపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త

చెత్తపన్నుపై ప్రజల నుంచి వస్తున్న తీవ్ర ప్రతిఘటనను తట్టుకోలేక జీవీఎంసీలోని వైసీపీ పాలకవర్గం తప్పుడు పద్ధతులకు పాల్పడింది. చెత్తపన్నును ఇంటిపన్నుతో ముడిపెట్టి జీవీఎంసీ కౌన్సిల్‌లో ఏకపక్షంగా తీర్మానించిందని ఇది ప్రమాదకర నిర్ణయమని ప్రజలపై శాశ్వతంగా చెత్తపన్ను భారం మోపే ఈ నిర్ణయాన్ని సీపీఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తక్షణం ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని వైసీపీ పాలక వర్గాన్ని సీపీఎం డిమాండ్ చేస్తున్నది. ప్రజలు చెత్తపన్ను కట్టకుండా తమ ప్రతిఘటన కొనసాగించాలని ప్రభుత్వం సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు బెదిరింపులను ఎదిరించాలని సీపీఎం పార్టీ విజ్ఞప్తి చేస్తుందన్నారు.

# పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశ నిరాకరణ సర్క్యులర్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

## పాఠశాలల్లో విద్యార్థుల మరణాలపై తీవ్రంగా పరిగణిస్తున్నాం

## దండకారుణ్య విద్యార్థి సమితి, రాష్ట్ర ఇన్‌చార్జి జాన్ బాబు



అరకులోయ/ పాడేరు, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఇటీవల కాలంలో విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలల్లో మరణాలు చెందడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని దండకారుణ్య విద్యార్థి సమితి రాష్ట్ర ఇన్‌చార్జి ఎన్.జాన్‌బాబు అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల మరణాలపై డిఎస్ఓ తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. మొన్న కించుమండలో విద్యార్థి వాగులో పడి మృతి చెందారని అలాగే లంబసింగి విహారయాత్రను వచ్చే నాయకులను మెప్పించ డానికి అధికారులు చేసే ప్రయత్నంలో భాగంగా నేడు తాజంగి స్కూల్లో డాన్స్ రిహార్సల్ చేస్తూ ఒక బాలిక మరణించడం బాధాకరమైన సంఘటనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని నెలల క్రితం డుంబ్రిగుడ కేజీబీవీలో 10వ తరగతి అమ్మాయి గర్భం ధరించి పరీక్షలు రాయకుండానే ఇంటిదారి పట్టి డ్రాపవుట్‌గా మిగిలిన సంగతి తెలిసిందేనన్నారు. ఆదివాసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం ఐటిడిఏ ద్వారా కొట్లాది రూపాయలు ఖర్చుపెడుతున్నాయని, అయితే వందలాది మంది గల వ్యి సంస్థలో కనీస సదుపాయామైన వైద్య, ఇతర సదుపాయాలు పాఠశాలల్లో కల్పించడానికి ముందస్తు చర్యలు తీసుకోకుండా పాఠశాలల్లో ఏదైనా వివాదాస్పద సంఘటన జరిగినప్పుడు ఆదర బాధర మీద ఆ పాఠశాల నిర్వాహకులైన ఆదివాసీ ఉద్యోగులను బాధ్యులను చేసి శిక్షిస్తున్నారని విమరి ్శంచారు. ప్రసంగాల్లో నేటి బాలురే రేపటి పౌరులంటున్న అధికారులు, పాఠశాలల్లో కనీస సైకర్యాలు కల్పించకుండా, ఒక మంచి విద్యార్థిగా తయారు చేయడానికి ప్రభుత్వం విడుదల చేస్తున్న కోట్లాది నిధులేం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. విద్యార్థుల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న అధికారులు చేసే తప్పులను కప్పి పుచ్చుకోవడానికి పాఠశాలల్లో విద్యార్థి ప్రజా సంఘాలు ప్రవేశించకుండా సర్కులర్లు విడుదల చేస్తారా అని మండిపడ్డారు. ఇది సరైనది కాదని డిఎస్ఓ నాయకుడు జాన్ బాబు ఆగ్రహం వ్యకం చేశారు. ఈ దేశ స్వాతంత్ర్యం కూడ ఉద్యమాలు, విప్లవాల ద్వారానే సాధించుకున్నామనే సంగతి మర్చిపోయారా అని సర్కులర్ విడుదల చకేసినా అధికారిని డిఎస్ఓ నేత ప్రశ్నించారు. తక్షణమే అనాలోచితమైన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని అన్ని పాఠశాలల్లో వైద్య సిబ్బందిని నియమించి విద్యార్థులు ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి

మాధవధార, ఆగస్టు 21 ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ప్రముఖ సంఘ సేవకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర నాయకులు సనపల బంగారు రాజు, ప్రముఖ న్యాయవాది డివివి ఆర్ ప్రతాప్ అన్నారు. స్టార్ బాకి ్సంగ్ అసోసియేషన్, భయ్యా బాక్సింగ్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న బాక్సింగ్ క్రీడాకారులు ఇటీవల విశాఖ నగరంలో జరిగిన బాక్సింగ్ పోటీల్లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను ఆదివారం అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించి అసోసియేషన్స్‌కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. బాక్సింగ్ క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో వివిధ స్థాయిల్లో ఉద్యోగులుగా స్థిరపడొచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పప్పల వరాహ నరసింహం (పోలీస్), బాక్సింగ్ కోచ్ సాదా, పప్పల గౌరీ శంకరరావు, బాగా ది వరబాబు, పప్పల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# వయస్సులో చిన్న.. మనస్సులో మిన్న..!

## యు.చీడిపాలెంలో బదిలీ కార్యదర్శికి ఘనసన్మానం



కొయ్యూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త

వయస్సులో చిన్నవారు అయినప్పటికీ ఎంతో పెద్దమన స్సులో పంచాయితీకి నాలుగు సంవత్సరాలపాటు సే వలందించిన పంచాయి తీకార్యదర్శి వరప్రసాద్ సేవలు మరవలేనివని, అటువంటి అధికారి బదిలీపైవెళ్లిపోవడం విచారకరమని యు.చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్ విచారం వ్యక్తంచేసారు. ఆదివారం బదిలీకార్యదర్శి వరప్రసాద్‌ను సర్పంచ్ దడాలరమేష్ అధ్యక్షతన పంచాయితీఅధికారులు, ఉద్యోగులు, ప్రసాప్రతినిధులు దుశ్శాలువాలుకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా సర్పంచ్ రమేష్ ఇలా మాట్లాడుతూ–విధుల్లో నిబద్ధతగా, నిజాయితీగా ఉంటూ సేవలందించిన కార్యదర్శి వరప్రసాద్ పంచాయితీలో అభివృద్ధిపనులకు సహకరించాలన్నారు. వరప్రసాద్ ముమ్ముందు ఉన్నత ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. సన్మానగ్రహీత కార్యదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ–విధినిర్వహణలో తనకు సహకరించిన పంచాయితీ ప్రజాప్రతినిధులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అటుపై నూతనంగా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన రవీంద్రను స్వాగతించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి మాధవరావు, విఆర్వోపండయ్య, వెల్ఫేర్‌అసిస్టెంటు పద్మనాభం, డిఏ రమణ, వార్డుమెంబర్లు, వాలంటీర్లు, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీగణపతి నీలాంబ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాట కార్యక్రమం

**అల్లిపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త**



శ్రీ శ్రీ శ్రీ గణపతి నీలాంబ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 17వ వార్షికోత్సవ మహోత్సవ సందర్భంగా జీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పందిరి రాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆ గణనాథుడు ఆశీస్సులు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని జికె ఫౌండేషన్ సభ్యులు కోరారు.

## ఘనంగా శ్రీసిరి దంత వైద్యశాల ఆరో వార్షికోత్సవం

### నూతన వైద్య పరికరాలతో సిరి దంత వైద్యశాల పునఃప్రారంభం

**గాజువాక, ఆగస్టు 21, ప్రభాతవార్త**



విశాఖ జిల్లా గాజువాక నియోజకవర్గంలో శ్రీ సిరి దంత వైద్యశాల ఆరవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ శాసనసభ్యులు టిడిపి నగర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పాల్గొని నూతన వైద్య పరికరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాజువాక నియోజకవర్గం రోజురోజుకీ అభివృద్ధి చెందుతుందని, ప్రశాంతంగా ఉండే గాజువాక నియోజకవర్గంలో అన్ని రాష్ట్రాల ప్రజలు జీవనం సాగిస్తున్నారని ఇటువంటి నగరంలో నూతన వైద్య పరికరాలు కలిగిన దంత వైద్యశాల ప్రజలకు అందుబాటులోకి రావడం శుభపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కుమార్‌రాజాను అభినందించారు. గాజువాక నియోజకవర్గ వైఎస్సీపీ ఇన్‌ఛార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చిన్నతల్లి డాక్టర్ కుమార్‌రాజాను ప్రత్యేకంగా కొనియాడారు.



అనంతరం డా.కుమార్‌రాజా మాట్లాడుతూ దంతాలను ఎవరూ అశ్రద్ధ చేయ్యవద్దని వయసుతో సంబంధం లేకుండా ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యశాలకు వచ్చి దంతాలను పరీక్షించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ధర్మాల శ్రీనివాసరావు, వైసీపీ మైనార్టీ నాయకులు గౌస్, రాజాన వెంకట్రావు, పల్లా పెంటారావు, టీడీపీ నాయకులు వాసు, శ్రీను, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాగమాలిక 14వ వార్షికోత్సవం వేడుక

**అల్లిపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త**



రాగమాలిక 14వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం స్థానిక ద్వారకానగర్ పౌర గ్రంథాలయంలో 146వ మానవు గీత మాలిక కార్యక్రమం నిర్వహించారు. సంస్థ కార్యదర్శి కె వి సత్యనారాయణ నిర్వహణలో గాయకులు నాగు మహమ్మద్ ఖాన్, చింతపల్లి సత్యనారాయణ, భరద్వాజ్,జి సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి గాయనీమణులు అంజలి, మీనాకుమారి, శైలజ తదితరులు గీతాలు ఆలపించి ప్రేక్షకులను రంజింపచేశారు. ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ఆర్టిస్ట్ డైరెక్టర్ సన్ మూర్తి, గాయకులు వెంకటేష్, ఎడిటర్ దంత ప్రభాకర్, రిటైర్డ్ ఏడిసిపి మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ రాగమాలిక కార్యక్రమాలను ప్రశంసించారు.

## భక్తి శ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

**ఆరిలోవ, ఆగస్టు 21, ప్రభాతవార్త**



స్థానిక 12వ వార్డు పెదగదిలి ప్రాంతంలో శ్రీకృష్ణ యువజన సేవ సంఘం అధ్యక్షులు బొట్ల అప్పలరాజు ఆధ్వర్యంలో ఆదివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ సంఘం భవనం వద్ద శ్రీకృష్ణుని ప్రతిమను ఏర్పాటు చేసి ధూప దీప నైవేద్యములతో స్వామి వారి పూజలు ఎంతో భక్తిశ్రద్ధలతో చేశారు. చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలో సందడి చేయడంతో పాటు కృష్ణుని పాటలు మార్మోగాయి. ముఖ్యంగా ఒమ్మి వంశీ అనే యువకుడు కృష్ణుని వేషధారణలో అందరిని ఆకట్టుకున్నాడు. వీధివీధుల్లో చిన్నా, పెద్ద వయస్సుకు సంబంధం లేకుండా ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఉట్టి కొట్టే సన్నివేశం అద్భుతం ఆసక్తిని రేకెత్తించింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దూళి రము, గుణుపూరు శ్రీనివాసరావు, కోల బంగారయ్య, ఒమ్మి అప్పలరాజు, కంబాల సూరిబాబు, చల్లా రాజు, బొట్ల కనకరాజు, పంచదార్ల శ్రీనివాసరావు తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో టీడీపీ సభ్యత్వ నమోదు

**ఆరిలోవ, ఏప్రిల్ 21, ప్రభాతవార్త**



స్థానిక 11వ వార్డులో టీడీపీ వార్డు ఇంచార్జ్ రాగతి అమృతరావు ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. 80 మందికి సభ్యత్వం ఇచ్చారు. ఓటర్ నమోదు కార్యక్రమం కూడా నిర్వహించారు. 100 మంది ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. పార్టీ శ్రేణులందరూ తప్పనిసరిగా సభ్యత్వ నమోదు చేసుకోవాలని రాగతి అమృతరావు కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మగద రాజారావు, 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు, గాదె సత్యం, మూది అప్పారావు, బాదరు బాలరాజు, లింగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార్ సేవ సంస్థ కార్యాలయం ప్రారంభం

**ఆరిలోవ, ఆగస్టు 21, ప్రభాతవార్త**



జీవీఎంసీ 12వ వార్డు పరిధిలోగల ఆరిలోవ నెహ్రూనగర్ ప్రాంతంలో ఉపకార్ సేవ సంస్థ అధినేత కంచర్ల అమృతరావు ఆధ్వర్యంలో కుటుంబసభ్యులతో కలిసి ఆదివారం పెదగదిలి, బాలాజీ నగర్, ఆరిలోవ బీఆర్టీఎస్ పాయింట్, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాల్లో భారీ ర్యాలీతో ఉపకార్ సేవ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అమృతరావు మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా ఉపకార్ సేవ సంస్థ ద్వారా పది రూపాయలకు భోజనం, పేద ప్రజలకు ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరా, పేదలకు నెలవారి బియ్యం పంపిణీ, రక్తదాన శిబిరాలు, యువకులకు ప్రోత్సాహంగా క్రీడా కార్యక్రమాలు, నిరుద్యోగులకు ఉపాధి కల్పన వంటి అంశాల ద్వారా ప్రజలకు సేవ చేయడం నిమిత్తం ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వివిధ సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్సార్ సేవా పీఠం ప్రధాన పాలనాధికారి వరదారెడ్డి మృతి

**అల్లిపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త**



టీఎస్సార్ సేవా పీఠం ప్రధాన పాలనాధికారిగా సేవలందించిన దొడ్ల వరదారెడ్డి మృతి పట్ల కేంద్ర మాజీ మంత్రి టి.సుబ్బరామిరెడ్డి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆప్తుడు, స్నేహశీలి అయిన వరదారెడ్డి మృతి తనను దిగ్ర్భాంతికి గురిచేసిందన్నారు. వరదారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

## మానవతా శాంతి ర్యాలీ

**గాజువాక, ఆగస్టు 21, ప్రభాతవార్త**




మానవత స్వచ్ఛంద సాంఘిక సేవాసంస్థ వ్యవస్థాపకులు రామ చంద్రారెడ్డి శాంతి పరిరక్షణ పిలుపును అందుకొని గాజువాక యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. సమాజంలో శాంతి స్థాపనే ధ్యేయమని మానవతా సేవ సంస్థ గాజువాక చైర్మన్ డి కృష్ణంరాజు అన్నారు. మానవతా గాజువాక అధ్యక్షులు ఎస్ నారాయణప్రసాద్ ప్రసంగిస్తూ పర్యావరణ పరిరక్షణ కాపాడే దిశగా అడుగులు వేయాలని ప్రతి మానవతా సభ్యులు ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని కోరారు. ప్లాస్టిక్ నిషేధానికి తోడ్పాడాలని కోరారు. బలివాడ సత్యారావు సభ్యులను విస్తరించడంలో ప్రతి సభ్యుడు మరికొంత మందిని భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గాజువాక డిపో ఏరియా నుంచి మానవతా కన్వీనర్ పొలిమెర శ్రీనివాసరావు పాల్గొన్నారు. శాంతి ర్యాలీ ఎల్‌వి నగర్ మొదలుకొని పాతగాజువాక మీదుగా శ్రామికనగర్ మీదుగా వందమంది సభ్యులతో శాంతి ర్యాలీ విజయవంతమైనది తెలుగు రాష్ట్రాలలో ప్రతి మండలం కేంద్రాల్లో శాంతి ర్యాలీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి కృష్ణరాజు యస్ నారాయణప్రసాద్ బలివాడ సత్యారావు, జి పద్మావతి, డి పావని, రవికిషోర్ రమేష్, సంతోష్‌కుమార్‌రాజు, యు శ్రీనివాసరావు, డి వెంకటలక్ష్మి, యస్‌ఎన్ రాజు, డి రామచంద్రరాజు, కె సి నాయుడు, డి గౌతమి, సిహెచ్ గోపాలనాయుడు, సిహెచ్ సాయి బల్ల నరిసింగరావు, సివ్వాం రమేష్, లకనాపురం, వెంకటరమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ వ్యాలీ పాఠశాలలో అదనంగా మరో అంతర్జాతీయ స్థాయి భవనం

### జిల్లా కలెక్టర్, విశాఖ వ్యాలీ పాఠశాల చైర్మన్ డాక్టర్ ఏ.మల్లికార్జున

**అల్లిపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త**



నగరంలోని విశాఖ వ్యాలీ పాఠశాల కొత్త హంగులతో సరికొత్త ఆధునిక పాఠశాల భవనాన్ని ప్రారంభించబోతున్నట్టు జిల్లా కలెక్టర్ డా.ఏ మల్లికార్జున తెలిపారు. నగరంలోని విద్యావ్యవస్థలో అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా పేరున్న విశాఖ వ్యాలీ పాఠశాల పెరుగుతున్న విద్యార్థుల సంఖ్య అవసరాల కనుగుణంగా నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. ఆదివారం ఉదయం నూతన భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్, విశాఖ వ్యాలీ పాఠశాల చైర్మన్ డా.ఏ మల్లికార్జున్, విశాఖ నగరపాలక కమిషనర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ కెఎస్ విశ్వనాథన్‌తో కలిసి భూమి పూజ చేసి కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. అనంతరం నూతన భవన శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖ వ్యాలీ పాఠశాల సమాజంలోని ప్రతి అభివృద్ధి కార్యక్రమంలోనూ పాలు పంచుకుంటుందని తెలిపారు. గత కొద్ది కాలంలోనే గణనీయమైన అభివృద్ధి సాధించడం గమనించదగిన విషయమని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ విశాఖ వ్యాలీ స్కూల్ పర్యావరణ పరిరక్షణలో చేస్తున్న కృషిని ప్రశంసించడం అభినందనీయం అన్నారు. పాఠశాల అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఈశ్వరీ ప్రభాకర్, గవర్నింగ్ బాడీ మెంబర్ డిఎస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఉచిత పూజలు

**అల్లిపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జిల్లాల ఇలవేల్పు శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరుగు శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు ఆదివారం శ్రీ అమ్మవారికి విశేష పూజ నిర్వహించారు. వేదమంత్రముల మధ్య నాదస్వార సుస్వరాల మధ్య ఉదయం 8 గంటల నుంచి పూజలు నిర్వహించారు. ఈ పూజలో 42 మంది ఉభయదాతలు స్వయంగా పాల్గొన్నారు.

**శ్రావణ లక్ష్మి ఉచిత పూజలు**

ప్రతి సంవత్సరం శ్రీ అమ్మవారి దేవస్థానంలో ముత్తైదువులతో పవిత్ర శ్రావణమాసంలో నిర్వహించే ఉచిత సామూహిక శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు ఈనెల 26వ తేదీన ఉదయం 6.30 నుంచి నిర్వహించబడును. కావున ఆసక్తి గల భక్తులు దేవస్థాన కార్యాలయంలో లభ్యమగు దరఖాస్తులు పూర్తి చేసి తిరిగి కార్యాలయంలో అప్పగించి పూజకు హాజరు కావలసినదిగా కోరారు. భక్తులు వరలక్ష్మి వత్రం కలశ కొరకు చెంబు, గ్లాసు (ఆచమనం కొరకు) తెచ్చుకొవాలని దేవాలయం కార్యనిర్వహణాధికారిణి కె శిరీష ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీగీతా భవన్‌లో శ్రీరుక్మిణి కళ్యాణం

**అల్లిపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త**



శ్రీగీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలు ముగింపు సందర్భంగా శ్రీ రుక్మిణి కళ్యాణం సంప్రదాయ రీతిలో నిర్వహించారు. ముందుగా శ్రీకృష్ణార్జున సమేత విశ్వరూప భగవానునికి శ్రీ కృష్ణార్జున సమేత విశ్వరూప భగవానునికి శ్రీ కృష్ణ పరమాత్మునికి తులసిపూజ అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య సారభూమా వేదన సుబ్రమణ్యంశాస్త్రి హాజరయ్యారు. అనంతరం సమూహికంగా శ్రీ విష్ణుసహస్రనామం పారాయణ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షులు వై కృష్ణమూర్తి అధ్యక్షులు సిహెచ్ విశ్వేశ్వరరావు ప్రధాన కార్యదర్శి జివిఆర్ ప్రసాద్, కార్యదర్శి ఎం.వనజాదేవి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదం, అన్న ప్రసాదాల వితరణ చేశారు.

## కబ్జాలపై కానరాని తహశీల్దార్ మార్క్

### కిందస్థాయి సిబ్బంది చేతివాటంతో కొనసాగుతున్న కబ్జాలు

**గాజువాక, ఆగస్టు 21, ప్రభాతవార్త**



గాజువాక రెవిన్యూ పరిధిలో కబ్జా చేస్తే కేసులు నమోదు చేసి కబ్జాల దారులు భయపడేలా వ్యవహరించిన గత తహశీల్దార్ మార్క్ నేడు కనిపించడం లేదు. అదును చూసి ప్రభుత్వ స్థలం చదును చేసి కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి. వరుస సెలవులు రావడం కబ్జాదారులకు కలిసి వస్తుంది. గాజువాక తాహశీల్దార్ కార్యాలయం పరిధిలో మంగళంపాలెం దువ్వాడ శివారు ప్రాంతంలో ఈ మధ్య కాలంలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతమవుతున్నాయి. మంగళపాలెం సర్వే నెంబర్ 91లో నకిలీ పత్రాలతో సుమారు నాలుగు వందల గజాల ప్రభుత్వ స్థలం కబ్జాకి గురైంది, రెండు రోజులో హుటాహుటిన రేకుల షెడ్డు నిర్మించారు. కబ్జాదారులు కోట్లు విలువ, చేసే ప్రభుత్వ స్థలం కబ్జా జరుగుతుంటే తహశీల్దార్ కార్యాలయం ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది కబ్జాదారులకు వత్తసు పలకడం స్థానికంగా చర్చనీయంశం అయ్యింది. నూతన తహశీల్దార్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ పనుల నేపథ్యంలో భాగంగా కార్యాలయంకే పరిమితం అవ్వడంతో మంగళపాలెం, దువ్వాడ శివారులో ప్రభుత్వ స్థలాలు కిందస్థాయి సిబ్బంది చేతులో అమ్ముడుపోతున్నాయి అని గుసగుసలు వినిబడుతున్నాయి. మంగళపాలెం సర్వే నెంబర్ 91లో ప్రభుత్వ స్థలం కబ్జా విషయంలో కూడా లక్షల రూపాయలు చేతులు మారినట్టు సమాచారం ఇప్పటికైన ప్రభుత్వ స్థలంకు రక్షణ కల్పించి కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేసి గత తహశీల్దార్‌లకు లాండ్ గ్రాబింగ్ కేసు నుంచి విముక్తి వస్తుందా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో పనిచేసిన తహశీల్దార్ అధికార పార్టీ నాయకులకు గాని ఎవరికీ భయపడకుండా ముప్పైకి పైగా ల్యాండ్ గ్రాబింగ్ కేసులు కట్టి కబ్జాదారుల గుండెల్లో రైలు పరిగెత్తించారు. ప్రస్తుత తహశీల్దార్ కూడా మంగళపాలెం సర్వే నెంబర్ 91లో ప్రభుత్వ స్థలం కబ్జా విషయంలో అదే విధంగా చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాలి.

## ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగులోనే ఉండాలి

### ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

### ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్

**అల్లిపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త**



ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన ఉత్తర ప్రత్యుత్తరాలు, నామ ఫలకాలు, బోర్డులు ఫ్లెక్సీలు, ప్రారంభోత్సవ శిలాఫలకాలన్నీ తెలుగులోనే ఉండాలని ఏపీ అధికార భాషా సంఘం అధ్యక్షులు పద్మశ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సూచించారు. వాటిని ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆదివారం ఏయూలోని హిందీ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రాధమిక, ఉన్నత పాఠశాల స్థాయి నుంచి డిగ్రీ వరకు తెలుగు భాషను ఒక పాఠ్యాంశంగా చేర్చాలన్నారు. బోధన, భాషకు పాలన భాషకు తేడా ఉందని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కూడా కార్పొరేట్ స్థాయిలో ఇంగ్లీష్ మీడియంలో బోధన ఉండాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారి స్పష్టం చేశారు. ఏపీ తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో జరగనటువంటి ఎన్నో కార్యక్రమాలను వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హాయంలో ఈ మూడు సంవత్సరకాలంలో చేపట్టారు అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మూసివేసిన తెలుగు అకాడమీ ఆంధ్రప్రదేశ్ అధికారం భాషాసంఘానికి ఏర్పాటు చేసింది మైసూర్‌లో ఉన్న తెలుగు భాష ప్రాచీన అధ్యయన కేంద్రాన్ని మన రాష్ట్రంలోని నెల్లూరుకు తరలించడంలో సఫలీకృతం అయ్యిందన్నారు. తెలుగు అధికార భాషగా అమలు జరుగుతున్న తీరును డివిజనల్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రమం తప్పక అన్ని స్థాయిలోనూ సమీక్షలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. రంగాలలో ఇతర భాషలలో వస్తున్న పారిభాషిక పదాలను తెలుగులో ప్రత్యామ్నాయ పధానలను తయారు చేసుకోవటానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి దానిని అమలు చేసి పద బ్యాంకు ఏర్పాటు చేయడం వంటివి, యువత తెలుగు భాష పట్ల మక్కువ పెంచుకొని ఆ భాషను వినియోగించే విధంగా వారిని ప్రోత్సహించడానికి అవసరమైన చర్చాగోష్టులు, కార్యశాలలు, వివిధ రకాల పోటీలు నిర్వహించుట వివిధ శాఖలకు తెలుగు భ్రాష వినియోగంపై ఆదేశాలు ఇస్తూ వాటి అమలుపై కాలపరిమితిలో కూడిన పద్ధతిని సమీక్షించాలని అన్నారు. ఇంటర్మీడియట్ లేక తత్సమానమైన తరగతుల వరకు తెలుగు ను మొదటి భాషగా అమలుచేయాలని ఆదేశాలు జారీ చేయవలెను అని అన్నారు. డిగ్రీ స్థాయి వరకు అన్ని సెమిస్టర్లలో తెలుగు భాషను ఒక పాఠ్యాంశంగా బోధించేటట్లు చర్య తీసుకోవాలని అన్నారు. అన్ని సాంకేతిక కోర్సులలో తెలుగు భాషను ఒక పాఠ్యాంశంగా బోధించేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు లోబడి తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ అజమాయిషి మరియు పాలనా వినియోగం కొరకు 25కోట్ల రూపాయల మూలధనంతో ఏర్పాటు చేసిన నిధి తెలుగు భాషాభివృద్ధి నిధిగా వ్యవహరించబడుతుందన్నారు. ఏదైనా సంస్థ యాజమాని తమసంస్థ పేరును తెలిపే నామ ఫలకాన్ని తెలుగులో ప్రదర్శించకపోతే ఆ యాజమాని రూ. 50వేల రూపాయలు విధించే జరిమానాతో శిక్షార్హుడు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా శంకుస్థాపన లేదా ప్రారంభోత్సవ సమయాలలో బాధ్యులైన శాఖాధిపతి లేదా సంస్థాధిపతి శిలాఫలకాలు తయారిలో విఫలమైతే పదివేలు, ఇతర శాఖలతో గాని ప్రజలతో గాని తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపని శాఖాధిపతి లేదా సంస్థాధిపతికి 5వేలు, ప్రభుత్వ నిర్దేశించిన విధంగా అధికార భాషగా తెలుగు అమలును సమీక్షించని శాఖాధిపతికి 5వేలు వరకు జరిమానా విధించవచ్చును. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ప్రజలతో జరిపే కార్యాకాలపాలలో తెలుగు భాషను ఉపయోగించని యెడల రూ.10వేలు వరకు జరిమాన విధించవచ్చును అని అన్నారు. ప్రభుత్వ నిర్ధేశించిన విధంగా తెలుగును పాఠ్యాంశంగా గాని బోధనా మాధ్యమంగాని అమలుచేయని ఏదైనా విద్యాసంస్థాధిపతికి రూ. 50వేల లేదా 6నెలలకు మించకుండా జైలు శిక్షణు విధించవచ్చును. ఇంతవరకు అధికార భాషా సంఘానికి లేనటువంటి విశేషమైన అధికారాలను ఈ సంస్థ ద్వారా తీసుకోవడానికి నిర్ణయించడమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.బాబయ్య కూడా పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు స్వాగతం పలికిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు

**పాడేరు, ఆగస్టు 21,ప్రభాతవార్త**



శ్రీకాకుళం పర్యటనకు వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌కు విశాఖ విమానాశ్రయంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, తెలుగు యువ నాయకులు బొర్రా మణికంఠ లోకేష్‌కు పూలగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా స్వాతగం పలికారు. ఈ సందర్భంగా మన్యంలో నెలకొని ఉన్న సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువెళ్లినట్టు రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు పేర్కొన్నారు.

## పరవాడ మండలంలో మొదలైన భూ రీసర్వే పనులు

### తహశీల్దార్ ప్రకాశరావు

**పరవాడ, ఆగష్టు 21, ప్రభాతవార్త**


మండలంలో గత కొంతకాలంగా వెనుకబడిన భూ రీసర్వే పనులు తిరిగి ప్రారంభం అయ్యాయని తహశీల్దార్ ప్రకాశరావు తెలిపారు. ఆదివారం అయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ మండలంలో పెదముషిడివాడ నుండి డ్రోన్ సహాయంతో భూ సర్వే పనులు (పిఓఎల్‌ఆర్) ప్రారంభం అయ్యాయని తెలిపారు. మండలంలో అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూ సర్వే పనులు నిర్వహించనున్నామని అన్నారు. సర్వే సిబ్బంది డ్రోన్ సహాయంతోను అత్యాధునిక పరికరాలతోను సర్వే నిర్వహించి రికార్డులు తయారు చేయనున్నారని తెలిపారు. భూ సర్వే విషయంలో రెవెన్యు, సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరుతున్నారని అన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయి

**మాధవధార, ఆగస్టు 21 ప్రభాతవార్త**



క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని ప్రముఖ సంఘ సేవకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర నాయకులు సనపల బంగారు రాజు, ప్రముఖ న్యాయవాది డివివి ఆర్ ప్రతాప్ అన్నారు. స్టార్ బాక్సింగ్ అసోసియేషన్, భయ్యా బాక్సింగ్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న బాక్సింగ్ క్రీడాకారులు ఇటీవల విశాఖ నగరంలో జరిగిన బాక్సింగ్ పోటీల్లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను ఆదివారం అభినందించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించి అసోసియేషన్స్‌కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.



బాక్సింగ్ క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో వివిధ స్థాయిల్లో ఉద్యోగులుగా స్థిరపడొచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పప్పల వరాహ నరసింహం (పోలీస్), బాక్సింగ్ కోచ్ సాదా, పప్పల గౌరీ శంకరరావు, బాగా ది వరబాబు, పప్పల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

SME సెంటర్ బ్రాంచి, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం జిల్లా-530002

**ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం**

| వ. నెం. | రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ / ఫ్యూయల్ | మోడల్/కలర్ | కిలోమీటర్లు | కనీసపు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|---|
| 1 | AP39W4167 | TATA ZEST XE QJETBSIV/DIESEL | 2018/PRISTIN_WHITE | 45630 | Rs.2,60,000/- | Rs.26,000/- |
| 2 | AP31TV7121 | TATA MAGIC FACELIFT HT7SEATS BSIVDIESEL | 2015/ARCTIC_WHITE | 158924 | Rs.1,00,000/- | Rs.10,000/- |

ఇ-వేలం తేది మరియు సమయం : 01-09-2022 ఉ॥ 11.00 గం॥లకు
బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 29-08-2022 సా॥ 04.00 గం॥లకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.5,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) కారును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ " మరియు " అక్కడ ఏమున్నదో అదే " అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఐడెంటిఫికేషన్ రుజువు (కెవైసి) అనగా స్వయం ధృవీకతతో ఆధార్ కార్డు / ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/ పాస్‌పోర్ట్ వగైరా కాపీ జతపరచవలెను మరియు పాన్ కార్డు కూడా జతపరచవలెను. ఇవి లేనిచో బిడ్డు తిరస్కరణకు గురికాగలదు. 5) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 6) తేది.26-08-2022 నుండి 29-08-2022 వరకు వాహనమును తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబరు: 80194 16342. 7) ఇతర వివరములకు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్ బ్రాంచి, కలెక్టర్ ఆఫీస్ కాంపౌండ్, మహారాణిపేట, విశాఖపట్నం మరియు ఇ-వేలం విధానం మరియు నియమ నిబంధనల కొరకు మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ "https://www.bankeauctions.com", శ్రీ ధరణికృష్ణ, మొబైల్ నెం.9948182222 నందు సంప్రదించవచ్చును. 8) ధరావత్తు డ్రాఫ్ట్: "AGM, SBI, SME CENTRE, విశాఖపట్నం" పేరున తీయవలెను లేదా RTGS/NEFT/ Funds transfer ద్వారా బ్రాంచి పార్కింగ్ అకౌంట్ నెం.37608342476, లబ్ధిదారు పేరు : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME సెంటర్ బ్రాంచి, విశాఖపట్నం, IFSC code: SBIN0005016 నకు జమచేయవలెను.

తేది : 20-08-2022
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అసిస్టెంట్ జనరల్ మేనేజర్
SBI, SME CENTRE, విశాఖపట్నం

# రెండేళ్లలో 1391 కేసులు 8,665 లీటర్ల సారా స్వాధీనం

## నాటు సారాను ధ్వంసం చేసిన అనకాపల్లి జిల్లా పోలీసులు : జిల్లా ఏస్పీ గౌతమి శాలి

(విశాఖ క్రైమ్– ప్రభాతవార్త)



అనకాపల్లి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో గత రెండేళ్లలో నమోదైన 1391 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 8,665 లీటర్ల నాటు సారాను ప్రభుత్వ అనుమతితో ఆదివారం మాడుగుల, నర్సీపట్నం వద్ద అనకాపల్లి పోలీసులు ధ్వంసం చేసినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పీ గౌతమి శాలి ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏస్పీ గౌతమి శాలి మాట్లాడుతూ పరివర్తన 20 కార్య క్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీసులు ఎస్ఈబి గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి నాటు సారా వలన జరిగే దుష్పరిణామాలు గూర్చి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఎక్సైజ్ కేసులలో తయారీ రవాణా చేస్తూ పట్టుబడిన



నిందితులను కఠిన కారాగార శిక్షలు కోర్టులు విధిస్తున్నాయని భవిష్యత్ నాశనం చేసుకోవద్దు అన్నారు. నాటుసారా బట్టీలపై తరచూ దాడులు చేస్తూ గత నాలుగు నెలల్లో సుమారు లక్ష లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేశామని తెలిపారు. తరచూ ఈ కేసుల్లో పట్టుబడిన వారిపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు. అనకాపల్లి సబ్ డివిజన్లో 722లో కేసుల్లో 4,423 లీటర్లు పరవాడ సబ్ డివిజన్లో 99 కేసులో 754 లీటర్ల సారాను వి.మాడుగుల మండలం రాధకృష్ణ దేవస్థానం భూమి సమీపంలో ఎస్పీ ఎస్టీ సెల్ డిఎస్పీ, నోడల్ ఆఫీసర్ పి.శ్రీనివారావు అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పి బి.సునీల్ ఆధ్వరంలో ధ్వంసం చేశారు. నర్సీపట్నం సబ్ డివిజన్లో 570 కేసులలో 3,487 లీటర్ల నాటు సారాను నర్సీపట్నం మండలం. నెల్లిమట్ల కొండ ప్రాంతం గబ్బడ గ్రామం వద్ద నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ మణికంఠ చందోలు ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ గౌతమి కేసుల్లో 8,665 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. నాటుసారా డిస్ట్రక్షన్ కార్యక్రమంలో డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ లక్ష్మణమూర్తి, జిల్లా పోలీస్ సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షణకు ముందడుగు

## నడుం కట్టిన రేవుపోలవరం యువత - తీరంలో పారిశుధ్య చర్యలు - ప్లాస్టిక్ నియంత్రణకు పిలుపు

ఎస్.రాయవరం, ఆగస్టు 21 ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం రేవు పోలవరం తీరం... సుమనోహర పరిసరాలను అలవాలం... పర్యాటకులకు పట్టుకొమ్మ ఇంత సుందర ప్రాంతంలో పారిశుధ్యం కుంటుపడడంతో ఈ ఊరి యువత చేతులు కలిపారు. సామాజిక సేవా ధృక్పథం ప్రతీ ఒక్కరూ



అలవరుచుకునే దిశగా వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఈచ్ క్లీనింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. తీరంలో పరిసరాలను శుభ్రం చేసే ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. మంచి కార్యక్రమంలో యువకులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపమాక వెంకన్నను దర్శించిన పాలకొండ ఎమ్మెల్యే కళావతి



ఎస్.రాయవరం, ఆగస్టు 21 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉప్మాక గ్రామంలో వేంచేసి యున్న శ్రీకల్కి వెంకటేశ్వర స్వామి వారిని పాలకొండ ఎమ్మెల్యే ఎస్.కళావతి ఆదివారం సాయంత్రం సందర్శించారు. పాలకొండ నియోజకవర్గ శాసన సభ్యురాలు ఎస్.కళావతి తమ బంధువులతో ఆదివారం సాయంత్రం దేవాలయాన్ని సందర్శించిన సందర్భంలో ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు భాగవతం గోపాలాచార్యులు వీరికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదా దేవి అమ్మవారి సన్నిధిలో నీరాజనం మంత్రం ప్రసాదాలు అందజేసి వేదాసి రోజున చేసిన తర్వాత స్వామివారి చిత్రపటం శేషమాల శేష వస్త్రాన్ని బహూకరించారు. తర్వాత ఉప్మా విశిష్టతను తెలుసుకుని మంత్రముగ్ధురాలే ఆమె గరుడాద్రి ప్రభుత్వం గల మూలవిరాట్‌ను సందర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇన్‌స్పెక్టర్ గిరీష్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పార్థసారథి స్వామి వారి ఆలయంలో జన్మాష్టమి వేడుకలు

మాడుగుల, ఆగస్టు 21 ప్రభాతవార్త



శ్రావణ బహుళ ఏకాదశి పురస్కరించుకుని సోమవారం మాడుగుల పార్థసారథి స్వామి వారి ఆలయంలో జన్మాష్టమి వేడుకలు ఉట్ల సంబరాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు నున్న శ్రీనివాసచార్యులు ఆదివారం తెలిపారు. వైష్ణవ సాంప్రదాయం ప్రకారం ఏకాదశి రోజున ప్రతీ ఏడాది మాడుగుల జన్మష్టమి వేడుకలు నిర్వహించి పురవీధుల్లో ఉట్ల సంబరాలు ఏర్పాటు చేయడం జరుగు తుందని చెప్పారు. ఆ విధంగానే సోమవారం కూడా ఏకాదశి పురస్కరించుకుని స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి సాయంత్రం పురవీధుల్లో ఏర్పాటు చేసే ఉట్ల సంబరాలకు స్వామి వారు హాజరు అవుతారని కావున పురప్రజలు అందరూ ఉత్సవాలు జయప్రదం చేయాలని కోరుతున్నారు.

# ప్రారంభమైన దుర్గాల అమ్మవారి శిఖర ప్రతిష్ట మహోత్సవాలు



చోడవరం, ఆగస్టు 21 ప్రభాతవార్త

చోడవరం పాత బస్టాండ్‌లో వేంచేసియున్న శ్రీ దుర్గా అమ్మవారి ఆలయ శిఖ ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం ప్రారంభం అయ్యాయి. సోమవారం శిఖ ప్రతిష్ట నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో హోమాది కార్యక్రమాలు, కలశ స్థాపన వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం ఉదయం ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవాలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం మధ్యాహ్నం కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతున్నారు.

# కామాక్షి దేవి విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన

చోడవరం, ఆగస్టు 21 ప్రభాతవార్త



చోడవరం పెద్ద బజారు వీధిలో స్వర్ణకారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న కామాక్షి దేవి ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్వర్ణకారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రూపాదేవి, సంఘ అధ్యక్షులు పట్నాల జగదీష్, సభ్యులు కోనేటి రాజు దేవరాపల్లి వెంకటపప్పారవు, ముడును గోవిందు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాదిలో సభ్యత్వ నమోదు



పిఎం.పాలెం, ఆగస్టు 21 ప్రభాతవార్త

భీమిలీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజబాబు ఆదేశాల మేరకు ఆదివారం కొమ్మాది గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాలనకు విసిగి పోయిన చాలా మంది యువతీ, యువకులు టీడీపీతో కలిసి పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీడీపీ వార్డు అధ్యక్షులు గొలగాని సన్యాసిరావు, టీడీపీ నాయకులు లోడగల జయరామ్ పోలిశెట్టి నాగేశ్వరరావు పోతిన రామ నక్క రమణ, తదితరులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ క్లబ్ ప్రారంభం



నర్సీపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త


నర్సీపట్నం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎన్.రాజబాబు ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ క్లబ్ ప్రారంభించబడింది. ఈ కార్యక్రమంలో పుస్తక పఠనం, స్టోరి టెల్లింగ్ విద్యార్థులచే చెప్పించడం అయ్యిందని, బుక్ డిస్‌ప్లే, కార్నర్ కూడా ఏర్పాటు చేయడమైనది. ఈ కార్నర్ నందు దేశ నాయకుల పుస్తకాలు స్వాతంత్ర్యోద్యమం పుస్తకాలు ప్రదర్శించడమైనది.

# రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో జాగ్రత్త

మధురవాడ రూరల్, ప్రభాతవార్త

కీలెరిగి వాతపెట్టమన్నారు. ఎందుకంటే మన ప్రతికదలికకూ కీలే కీలకం. జాయింట్లు మృధువుగా, సజావుగా, సున్నితంగా కదులుతుంటేనే మనిషి జీవితం హాయిగా, సుఖంగా, సౌకర్యవంతంగా సాగుతుంటుంది. అవి చేతి వేళ్ళు జాయింట్లుకావచ్చు, మణికట్టు జాయింట్లు కావచ్చు, భుజం జాయింట్లుకవచ్చు, చివరికి పాదాల వేళ్ళ జాయింట్లు కవచ్చు.దేనికైనా, ఏకదలికకైనా ఈకీళ్ళే కీలకం. మరి మన శరీరంలో ఈకీళ్ళు ఉగ్రరూపందాల్చి సమస్యలను సృష్టించడం మొదలుపెడితే? కాలు, కదపాలన్నా కష్టం, చేయి మెదపాలన్నా కష్టం, సంకెళ్ళు వేసినట్లు, జీవితం అడుగడుగునా సమస్యల్లా తయారవుతుంది. అందుకే జాయింట్లకు అంతప్రాధాన్యం. అటువంటి ఈకీళ్ళకు వచ్చే అతిపెద్ద సమస్యే అర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతి వాచిపోయి, కదపాలంటే తీవ్రమైన నొప్పి, బాధతో, జాయింటులో ఓ విపత్తు తలెత్తటమన్నమాట. ఇది కీలు అరిగి పోయి రావచ్చు, దాన్ని అస్టియో అర్థ్రైటిస్ అంటారు. ఇపుడు ఎక్కువమంది అనుభవిస్తున్న మోకాళ్ళ నొప్పులబాధ ఇదే. ఇక ఒంట్లో ఏదైనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్ళనొప్పిరావచ్చు. దీనిని ఇన్ఫెక్టివ్‌అర్థ్రైటిస్ అంటారు. సొరియాసిస్ వంటి చర్మవ్యాధుల్లో కూడా కీళ్ళనొప్పి పలకరించవచ్చు. దానిని సొరియాటిక్ అర్థ్రైటిస్ అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్‌లు, నీళ్ళ విరేచనాలు వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కీళ్ళ వాపురావచ్చు. దానిని రియాక్టివ్ అర్థ్రైటిస్ అంటారు. చికెన్‌గున్యా వంటి వైరస్‌వ్యాధుల్లో కూడా కీళ్ళ వాపులు రావచ్చు. వీటిని వైరల్ రియాక్టివ్ అర్థ్రైటిస్ అంటారు. ఇలా కీళ్ళ వాపుల్లో ఎన్నోరకాలున్నాయి. అయితే ఇవన్నీకూడా ఏదోఒక ప్రత్యేమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ళ నొప్పులు. వీటికి భిన్నంగా స్పష్టమైన కారణమేదీ తెలియకుండానే అరంభమయ్యే అతి పెద్ద సమస్య రుమటాయిడ్ అర్థ్రైటిస్(కీళ్ళవాతం). ఇది ఎవరికి, ఎందుకు వస్తుందో స్పష్టమైన కారణం ఇప్పటి వరకూ ఎవరూ కనుగోలేకపోయారు. కాని ప్రతివందమందిలో ఒకరిని ఇది పట్టిపీడిస్తోంది. ఒకసారి దీనిబారిన పడ్డారంటే, కీళ్ళు ఎర్రగా వాచిపోతాయి. ఉదయం లేస్తూనే జాయింట్లు సహకరించవు. తీవ్రమైన నొప్పితో జీవితం నరకప్రాయమవుతుంది. పైగా వేళ్ళు, మణికట్టువంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టిపీడించే ఈకీళ్ళవాతం, దీర్ఘకాలం ఉండిపోయే సమస్యే. దీన్ని నిర్లక్ష్యంచేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ళ వంటి ఇతరత్రా అవయవాలు ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకునివచ్చి తారిగి హాయిగా జీవితం గడిపేలా తోడ్పాటునిచ్చే అత్యాధునిక చికిత్సా విధానాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయి. రోజురోజుకీ కీళ్ళనొప్పులతో ప్రభుత్వ, ప్రయివేటు అసుపత్రులను అశ్రయిస్తున్న వేళ ఈకీళ్ళవాతానికి సంబంధించిన సమగ్రవివరాలను ప్రభాతవార్త మీముందుకు తెస్తోంది. అద్భుతమైన రక్షణ వ్యవస్థ: మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణవ్యవస్థ ఉంది. దీని పేరు రోగనిరోధకవ్యవస్థ. మనం వ్యాధుల బారినపడకుండా ఎటువంటి సూక్ష్మక్రిములు మనపై దాడి చెయ్యకుండా నిరంతరం పహారాకాస్తుందీ వ్యవస్థ. రేయింబవళ్ళు ఈబాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వహిస్తుంది. కాని ఒక్కోసారి ఇది పొరబడుతుంది. ఎవరు శత్రువులో, ఎవరు మిత్రులో తెలుసుకోలేని సందిగ్ధంలో పడిపోతూ, ఏకంగా మనశరీర భాగాలమీదే దాడిచేస్తోంది. ఫలితమే రకరకాల ఆటో ఇమ్యూన్ సమస్యలు. కీళ్ళవాతం (రుమటాయిడ్ అర్థ్రైటిస్) కూడా ఇలా తలెత్తే సమస్యే.

# నాటుసారాను ధ్వంసం చేసిన పోలీసులు



నర్సీపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం, గబ్బాడ సమీపంలోని కొండపై నాటుసారాను పోలీసులు ధ్వంసం చేశారు. దీనిలో భాగంగా ఎఎస్పీ మణికంఠ చందోలు విలేకరులతో మాట్లాడారు. నర్సీపట్నం పోలీస్ డివిజన్లలోని పది స్టేషన్ల పరిధిలో రెండేళ్లుగా పట్టుబడ్డ నాటుసారాను ధ్వంసం చేసినట్టు ఆయన పేర్కొన్నారు. దీనిలో భాగంగా మొత్తం రెండు సం.లకు సంబంధించి 570 నాటుసారా తయారీ, అమ్మకందార్లపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసుల్లో 3,485 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు దీనిని ఆదివారం ధ్వంసం చేశామని ఆయన వివరించారు. ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఆపరేషన్ పరివర్తన్ 2.9లో భాగంగా డివిజన్లో అధికంగా కేసులు నమోదు చేశామన్నారు. వీటి తయారీకి అనుకూలమైన వాగుల సమీపాల్లో దాడులు చేసి, అధికంగా బెల్లం పులుపును ధ్వంసం చేయడమే కాకుండా అమ్మకానికి నిల్వ చేసిన సారాను అధిక స్థాయిలో స్వాధీనం చేసుకున్నామన్నారు.



# అలరించిన కుమారి శ్రీవర్ష నాట్యం

విశాఖపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త



ఆదివారం సాయంత్రం స్థానిక సిరిపురం చిల్డ్రన్ ఆరేనా నందు కూచిపూడి కళా కేంద్రం విశాఖపట్నం ఆధ్వర్యంలో పచ్చువ శ్రీనివాసులు, శ్రీమతి రత్నకుమారి దంపతుల పెద్ద కుమార్తె కుమారి పచ్చువ శ్రీవర్ష కూచిపూడి నాట్య సమర్పణ నిర్వహింపబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీద మస్తాన్‌రావు, రాజసబ సభ్యులు, గౌరవ అతిధులు కళాశ్రీ డా. లత సురేంద్ర, కళామండలం మోహనతులసి పాల్గొన్నారు. తొలుత ప్రదర్శించిన వినాయక నిను అంశం ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నాది. వరుసగా అటు తర్వాత శివాష్టకం, తరంగం, రుక్మిణీ ప్రవేశం, తిల్లన వంటి అంశాలను ప్రదర్శించి శ్రీవర్ష సభికుల అభినందలనలు అందుకున్నాది. సంగీత సామ్రాజ్య సంచరిని, జావళి అంశాల ప్రేక్షకులను ప్రత్యేకంగా ఆకట్టుకున్నవి. నృత్య కార్యక్రమానికి నట్టువాంగం కళారత్న బాలకొండలరావు, అనుకుల ఆదిత్య, మృదంగం విద్వాన్ ఆనంద్ శ్రీహరి, ఫ్రూట్ శ్రీమల్లేష్ వయోలిన్




కె.సుబ్రహ్మణ్యరాజు, శ్రీమతి గాయత్రి వీణ వాయిద్య సహకారమందించారు. శ్రీమతి పావని మట్నూరి గాత్రధారణ చేశారు. కుమారి శ్రీవర్ష అయిదు ఏళ్ల ప్రాయం నుంచి నాట్యం అభ్యసించడం ఆరంభించారు. ఆమెలోని ఆసక్తిని గుర్తించిన తల్లిదండ్రులు తమవంతు ప్రోత్సాహం అందించారు. కళారత్న బాలకొండలరావు దగ్గర కుమారి వర్ష నాట్యశిక్షణ పొందారు. కూచిపూడి నాట్యంలో సర్టిఫికెట్, డిప్లమాలను ఆమె వరుసగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, రేవ యూనివర్సిటీల నుంచి పొందారు. అటు తర్వాత ఆమె ఒక ప్రధాన నాట్యకారిణిగా అలరించారు. కూచిపూడి కళా కేంద్రం యొక్క ఆనేక ప్రముఖ నాట్యప్రదర్శనలతో ఆమె పాల్గొనడం జరిగింది. శ్రీ కృష్ణ లీలులో కృష్ణ గా, లలితా భండాసుర చరితంలో కామేశ్వరి, మన్మధుడిగా, విశాఖ వైభవంలో కనక మహాలక్ష్మిగా, కళ్యాణ రాఘవంలో సీతగా, కిరాతా విలాసంలో పార్వతీ పాత్రలు ఆమెకు వన్నె తెచ్చాయి. ఆమె అనేక ప్రశంసలు, పురస్కారాలు పొందారు. రెండు సార్లు గిన్సీస్ బుక్ ఆఫ్ రికార్డును అందుకున్నారు. కుమారి ప్రస్తుతం బి.ఆర్క్ నాలుగవ సం. చదువుతున్నారు. కవిత్వం, సంగీతం, పురాణ ఇతిహాసాలు పట్ల ఆమెకు మక్కువ ఎక్కువ. ఈ కూడిపూడి నాట్య సమర్పణ కార్యక్రమంలో కుమారి వర్ష సోదరుడైన పచ్చువ శ్రీహర్షవర్ధన్ మృదంగ లయ విన్యాసంతో ప్రేక్షకుల ప్రశంసలు పొందారు. చిరంజీవి హర్షవర్ధన్, కుమారి వర్షల మృదంగం నాట్యం జుగల్బంధీ ప్రేక్షకులను అలరించింది. మృదంగ విద్యాసాగర్ శ్రీ గుంటుకు వెంకటరావు దగ్గర 2017 నుంచి శ్రీహర్ష శిక్షణ పొందుతున్నాడు. హర్ష మృదంగం పట్ల ఆసక్తితో తల్లిదండ్రుల ప్రేరణతో వాయిద్యంలోని మెళకువలు అంకితభావంతో అభ్యసించారు. ప్రస్తుతం శ్రీహర్ష 10వ తరగతి చదువుతున్నాడు. చిరంజీవి హర్ష త్యాగరాజు ఆరాధనోత్సవాలు వంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాల్లో మృదంగ వాద్యకారునిగా పాలుపంచుకున్నారు.

# ర్యాబిస్ వ్యాధిపై అవగాహన అవసరం

## కుక్కలతో జర జాగ్రత్త.. జివిఎంసి పాత్ర కీలకం

మధురవాడ రూరల్, ప్రభాతవార్త

వర్షాలు ఊపు తగ్గింది. కాని గ్రామసింహాలు జోరు పెరిగింది. దీనితో పలు ప్రాంతాల ప్రజలు బెంబేలెత్తుతున్నారు. జివిఎంసి అధికారులు ఈ విషయమై దృష్టి సారించాలని కోరుతున్నారు. దీనికి సంబంధించాన వివరాలిలా ఉన్నాయి. ర్యాబిస్ వ్యాధి గురించి ప్రభాతవార్త పాఠకులకు అందజేస్తున్నాం.



**కుక్క విశ్వాసం చాలా గొప్పది:** మానవునికి కుక్క ఎంతో విశ్వాసమైన పెంపుడు జంతువు. తనకు ప్రేమతో వేసిన అహారానికి రెట్టింపు ప్రేమను, విశ్వాసాన్ని అది కుటుంబసభ్యులుపై చూపుతుంది. కొన్ని సమయాలలో తన ప్రాణాలను కూడా ఎదురొడ్డి కుటుంబయానికి, ఈతని కుటుంబసభ్యులకు ప్రాణదానం, ధననష్ట నివారణను చేస్తుంది. అయితే అటువంటి పెంపుడు జంతువు కూడా కొన్ని సమయాలలో తాను రోగాలబారిన పడడమేకాకుండా, కుటుంబ యజమానులకు, వారి బంధుమిత్రులకు ప్రాణాలమీదకు తెస్తుంది. అయితే దీనిలో ఎక్కువ భాగం కుటుంబ యజమానుల నిర్లక్ష్యం వలనే అని చెప్పవచ్చు. అదే ర్యాబిస్ వ్యాధికి పెంపుడు కుక్క గురైనపుడు ఈ పరిస్థితి ఏర్పడుతుంది.

**ర్యాబిస్ అంటే ఏమిటి:** కుక్క కాటువలన కలిగే వ్యాధినే ర్యాబిస్ అంటారు. ఇది చాలా భయంకరమైన లిస్సా వైరస్ వలన వస్తుంది.దీనినే పిచ్చికుక్కవ్యాధి లేక జలభీతివ్యాధి(హైడ్రోఫోబియా) అనికూడా అంటారు. ఇది క్షీరదాలకు చెందిన జంతువులనుండి తోటి జంతువులకు వ్యాపించే ఒక వైరల్‌వ్యాధి. ఉదాహరణకు కుక్కలు, నక్కలు, తేడేళ్ళ, పిల్లులు, ఎలుగుబంట్లు, కోతులు తదితర కార్నివేరస్ జంతువులకు వ్యాపిస్తుంది.ఈ జబ్బుతో ఉన్న జంతువు మనిషిని కరచిందంటే ఈవ్యాధి మనుషలలోకూడా వ్యాపిస్తుంది. జంతువులలోనైనా, మనుషుల్లోనయినా ఈ వ్యాధి ముదిరందంటే మరణంతప్ప మందేలేదు. అందుకే ఏదైనా జంతువు మనిషిని కాటువేస్తే ముందస్తుగా ర్యాబిస్ నివారణా టీకాలు వేయించుకోవాలి. అతర్వాత దానికి ర్యాబిస్ వ్యాధి ఉందా లేదా అన్న విషయాన్ని పరిశీలించాలి.

**వైరస్‌గురించి కొంత సమాచారం:** ర్యాబిస్ వైరస్ అర్.ఎన్.ఎ జాతికి చెందిన లిస్సావైరస్ సిలిండ్రికల్ అకారంలో ఉండి 180 నానోమీటర్ల పొడవు, 75నానోమీటర్ల వ్యాసము కలిగి ఒక చివర గుండ్రముగాను, రెండవ చివర కుంభాకారం కలిగి ఉంటుంది. దీనిని లైపోప్రోటీన్ లో గ్లైకోప్రోటీన్ స్పైక్స్ ఉంటాయి. వీటినే రైబో న్యూక్లియా ప్రోటీన్ అంటారు. అర్ఎన్ఎ చాలాముఖ్యమైనది.

**వ్యాధి వ్యాపించే విధానం:** ఏక్షీరదమైనా మానవులతో కలిపి ఈవ్యాధికి గురికావచ్చు. ఈ వైరస్ ఉన్న జంతువు ఇతర జంతువులను, మనుషలను కరవడంవలన ఒకరినుండి ఇంకొకరికి ఈవ్యాధి వ్యాప్తి చెందుతుంది. కొన్ని సమయాలలో గాలిలో (ఎయిరోసాల్) ఈవైరస్ ఎగిరి వ్యాప్తిచెందే అవకాశం ఉంది. ఉదాహరణకు గనులలో పనిచేసే కార్మికులు అక్కడ తిరిగే ఈవ్యాధి ఉన్న గబ్బిలాలు కరవడంద్వారా, మనుషలకు మ్యూకస్ పొరలద్వారా వైరస్ సోకే అవకాశం ఉంది. ర్యాబిస్ వైరస్‌కు గురైన మనుషులు తోటి మనుషలను కరవడంవల్ల,చర్మంలేదా కార్నియా ట్రాన్సుప్లాంటేషన్ , చుంబనం(ముద్దులు) వలనకూడా వ్యాపించే అవకాశాలు ఉన్నాయి.

**వ్యాపించే వరసక్రమం:** ర్యాబిస్ వ్యాధితో బాధపడుతున్న ఏజంతువైనా మనుషలను కరిస్తే, వారి కిలుద్వారా మనిషి శరీరంలోకి చేరిన రేబిస్ వైరస్ బాహ్య నాడీమండలం ద్వారా కేంద్రనాడీమండలంకు చేరి వ్యాధి లక్షణాలు కలుగజేస్తాయి. ఇలా జరగడానికి పట్టేకాలం 9 రోజులునుండి 90 రోజులు వరకు ఉండవచ్చు. దీనినే ఇంకుబేషన్ కాలం అంటాము. మన శరీరం పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశం ఉంది.

**మనుషలలో వ్యాధిని గుర్తించేవిధానం:** రేబిస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో ఎన్–కెఫలైటిస్ అనే ఇన్ఫ్లమేషన్ లక్షణాలను కలగజేయును.

**వ్యాధి లక్షణాలు:** ఈవ్యాధితో బాధపడుతున్న జంతువు లేదా మనుషలలోను ఒకేవిధమైన లక్షణాలు ఉంటాయి. తల తిరుగుతుందని చెపుతుండడం, గాబరాగా ఉండడం, తికమకపడడం(కన్ఫ్యూజన్), మితిమీరిన భయం, భయంకరమైన చూపు, తనదైన లోకంలో విహరించడం, నోటినుండి చొంగకారడం, గొంతునొప్పి, ఏమీ మింగలేకపోవడం, నీటిని, ద్రావకాలను(నీటితోకూడిన పదార్థాలను) చూస్తే భయపడడం, ఇతరులను చూసి భయపడి కరచివేయడం మొదలైనవి ప్రధానలక్షణాలు. ఈ లక్షణాలు ముదిరి గొంతు కండరాలు పక్షవాతానికి(పెరాలిసిస్) గురై మనిషి ఏమీ తినలేక తినకపోవడంతో కోమాలోకి వెళ్లిపోయి చనిపోయే ప్రమాదం ఉంటుంది. ఈ జబ్బు లక్షణాలు గమనించిన 2రోజులనుండి 10 రోజులలో ఎక్కువగా చనిపోయే అవకాశాలు ఉంటాయి. ఒకవేళ అరుదుగా బతికినా మెదడు దెబ్బతిని పిచ్చివిడుగా బ్రతుకుతారు.

**నివారణోపాయాలు:** రేబిస్ వ్యాధినుంచి బయటపడేందుకు ఈక్రింది నివారణోపాయాలను పాటించాలి. మనుషలలోను, జంతువులలోను ఈవ్యాధి రాకుండా ముందస్తుగా టీకా మందు వేసుకొని కాపాడుకోవచ్చు. 1885లో లూయిపాశ్చర్ మరియు ఇమిలెరోక్స్ ఈవ్యాక్సిన్‌ను కనుగొన్నారు. దీనికి ఎఅర్‌వి(ఏంటీ ర్యాబిస్ వ్యాక్సిన్) అనిపేరు. దీనిని మొదట 9సంవత్సరాల జోసఫ్ మైస్టల్ అనే బాలునిపై 1885లో ప్రయోగించారు. ఎక్కువగా పెంపుడు జంతువులతో గడిపేవారు, పశువైద్యులకు, పశువైద్యసిబ్బందికి, జంతుప్రదర్శనశాలలో పనిచేసేవారికి , రేబిస్ ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో తిరిగేవారికి ముంస్తుగా ఇవ్వాలి. వీరోసెల్ కల్చర్ వాక్సిన్ 1వ,7వ,14వ రోజులలో మూడు వ్యాక్సిన్లు తీసుకొని, ప్రతిసంవత్సరం 1డోస్ బూస్టర్ డోసుగా తీసుకోవాలి. ఇలా చేయడంవలన ఎటువంటి ప్రమాదం ఉండదు.

**చికిత్సా విధానం:** ఈకుక్కకాటు మైల్డ్, మోడరేట్, సివియర్ మూడు రకాలుగా విభజిస్తారు. ఏదైనా జంతువు లేక మనిషి కరిచిన చోట సబ్బుతో ముందుగా బాగా కడగాలి. యాంటీసెప్టిక్ లోషన్ రాయాలి. గాయము బాగా ఎక్కువైనా కుట్లు వేయకూడదు. ఇలా చేస్తే వైరస్ క్రిములు కుట్టులోపల ఉండిపోయి జబ్బు ఎక్కువఅవడానికి అస్కారముంటుంది. రోజూ పరిశుభ్రం చేసుకోవడం మంచిది. బాగా గాయం అయ్యేలా కాటువేసినట్లయితే గాయంచుట్టూ పాసివ్ వాక్సిన్ ఇంజక్షను చేయాలి. నొప్పి తగ్గడానికి డాక్టరు సలహామేరకు పెయిన్‌కిల్లర్ మాత్రలు వాడాలి.

# గడప గడపకు ప్రభుత్వ సంక్షేమం వివరించేందుకే.. ఎమ్మెల్యే గణేష్

గొలుగొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త



గడప గడపకు ప్రభుత్వం అంధిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించేందుకే నేడు మీందకు వచ్చానని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకరగణేష్ అన్నారు. మండలంలో గుండుపాల పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మందుగా హైస్కూలు అందనపు భవనాలు నిర్మాణంకు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలు అమలు,అబ్ధిదారుల వివరాలు తెలుసుకోంటూ మందుకు సాగారు. ప్రభుత్వం ద్వారా ఏంతమేర నగదు పథకాల రూపంలో పోందారో అచ్చువేయించిన పత్రంలో పరిశీలించి అందుకున్న ఇంటివద్ద అబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షమ పథకాలు అమ్మవడి,రైతు బరోసా, వాహనమిత్ర, అసరా, చేయూతతో పాటు నవరత్నాల్లో తొంభై హమీలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డి ఇచ్చిన మాటను నిలుపుకున్నారని అన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని, ప్రజల వద్దకు పంపించి ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని అంటూ తెలుసుకోని వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తునే నాడు-నేడుతో ప్రతీ ప్రభుత్వ పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు. పాలను ప్రజలకు చేరువ చేసేందుకే సచివాలయాలు,రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేశారని అన్నారు. ఇంతటి సుస్థిరమైన పాలనతో అన్నివర్గాల వారని అబివృద్ధి పథంలో నడిపించమే ప్రభుత్వ ద్యేయంగా చెప్పుకోచ్చారు. సర్పంచ్ జాగు రాజు రామకృష్ణ అధ్వర్యంలో ఎమ్మెల్యే గడప గడపకు పర్యటించి ప్రజలను కలిశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి సుర్ల వెంకటగిరిబాబు,ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, మండల మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత,పిఏసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఎంపిటీసి కోరుప్రోలు నూకరత్నం,వైసిపి సర్పంచ్‌లు,ఎంపిటీసిలు,ఎంపిడిఓ ఎస్ డేవిడ్‌రాజ్,ఇఓపిఆర్‌డి రఘురాం, కార్యదర్శి నాగేంద్రకుమార్,విఆర్‌ఓలు,స్థానిక నాయుకులు,సచివాలయం సిబ్బంది,గ్రామ వాలంటీర్లు,అభిమానులు పాల్గోన్నారు.

# కసిమిలో నిలిచిపోయిన నాడు-నేడు పనులు

గొలుగొండ అగస్టు 21, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులు కసిమి యూపిస్కూల్లో అర్థాతంరంగా నిలిచిపోయాయి. లక్షల రూపాయలు వెచ్చించి విద్యా సౌకర్యాలు అదునీకరించే పనులు చేపట్టిన గుత్తెందారుడు బిల్లురు మార్చుకోని చేతులు ఏత్తాసడి గ్రామస్తులు చెబుతున్నారు. గిరిజన గ్రామాల్లో ఇంటువంటివి సర్వసాదాణం అయిపోయాయని వారే చెప్పుకుంటున్నారు. లక్షల రూపాయలు వెచ్చిన పనులు ఇలా అర్ధారంగా నిలిచిపోవడంపై అధికారుల నిర్లక్ష్యం ఉందన్నారు. పిల్లల భవిష్యత్‌తో అటలు అడటం అధికారులకు సరామామూలూగా మారింది. సుమారు 3లక్షల 50వేలు నిదులు ఇప్పటి వరకు ఖర్చ జరిగినట్లు తెలిపారు. గుత్తెందారుడు పనులను మద్యలోనే వదిలేయడంలో గోడకు గేటు ఏర్పాటు చేయలేదు. ప్రహరి పనులు ఏక్కడకక్కడే నిలిచిపోవడంతో పశువులు స్కూల్లోకి వెల్లకుండా కంచెలు చేసామని అన్నారు. అధికారులు మా స్కూలు వైపే చూడలేదని నాడు-నేడు ఏందకు నిలిచిపోయిందో తెలియని పరిస్థితి. గిరిజన గ్రామాల్లో మౌలికవసతులుపై ప్రభుత్వాలు పట్టించుకోవు అలాగని వచ్చిన నిదులను సక్రమంగా ఖర్చచేయాల్సి అధికారులు ఇంటువైపు చూడరని ఆరోపించారు. ఇదే తీరు కోనసాగితే పాఠశాల పరిసరాలు పాడవుతాయని పిల్లలకు,పాఠశాలకు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎంత దారుణం...!

7వ పేజీ తరువాయి

క్రమంలో శిశువుకు ప్రాణం ఉన్నట్టు కాటికాపరి గుర్తించాడు. ఈ సంఘటన ఆదివారం జ్ఞానాపురం శ్మశానవాటికలో వెలుగు చూసింది. నగరంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో హార్ట్‌లో మూడు హోల్స్ ఇతర ఆరోగ్య సమస్యలతో ఓ శిశువును చేర్చారు. ఈమేరకు సంబంధిత ఆసుపత్రి వైద్యులు మరో 10 నిమిషాల్లో శిశువు చనిపోతుంది అని చెప్పి ఊపిరి ఉండగానే బేబీని ప్యాక్ చేసేశారు. శిశువు చనిపోయిందనుకొని తండ్రి, తాత జ్ఞానాపురం శ్మశాన వాటికకు తీసుకొచ్చారు. ఆ శిశువు కోసం గొయ్యి తవ్వి సిద్ధంగా ఉంచిన కాటికాపరి ప్యాక్ విప్పి చూడగా పసికందు ప్రాణాలతో ఉంది వెంటనే పాలు పట్టి శిశువును తాతయ్యకు అప్పగించారు. వెంటనే శిశువును మరో ప్రైవేట్ ఆసుప్రతికి తీసుకెళ్లి చికిత్స అనంతరం అక్కడి నుండి ఇంటికి తీసుకువెళ్లారు కానీ ఒక గంటలో శిశువు మృతి చెందింది. హాస్పిటల్ వైదు ్యల నిర్లక్ష్యం కారణంగానే ఆ పసికందు ప్రాణం ఉండగా నరకం చూసింది వైద్యుల నిర్లక్ష్యం కారణంగా తమ బిడ్డ చనిపోయిందని తల్లిదండ్రులు కన్నీరుపెట్టారు. వైద్యుల నిర్లక్ష్య ధోరణినిపై విశాఖ ప్రజల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతుంది.

# నల్లపసుపు పేరుతో

# విశాఖ ఏజెన్సీలో మాదకద్రవ్యం రవాణా

7వ పేజీ తరువాయి

మంచి ధర పలుకుతుండటంతో వ్యాపారులంతా దీని రవాణాకు ఎనలేని ప్రాధాన్యతను ఇస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఇప్పటివరకూ ఉమ్మడివిశాఖ జిల్లా ఏజెన్సీలో ఈతకల్లు, జీలుగుకల్లు, గుడుంబా తోపాటు భారీ ఎత్తున గంజాయి స్మగ్లింగ్ మాత్రమే జరుగుతందనేది జగమెరిగిన సత్యం. అయితే వీటి ముసుగులో మరో స్మగ్లింగ్ జరుగుతోందన్న ఆరోపణలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నాయి. నల్లపసుపు పేరుతో మరో మాదకద్రవ్యం జోరుగా స్మగ్లింగ్ అవుతోందన్న సమాచారం ఉంది. అక్షరాలా కేజీ నల్ల పసుపు విలువ కోటి రూపాయిల వరకూ పలుకుతోందనీ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన కొంతమంది ద్వారా తెలుస్తోంది. ఆంధ్రా, ఒడిషా సరిహద్దు ప్రాంతాల్లో దీన్ని ఎక్కువగా పండిస్తున్నట్లు తెలిసింది. పండించిన వారికీ, దీనిని రవాణా చేస్తున్నవారికీ దీని విలువ తెలియనప్పటికీ దాంతో వ్యాపారం చేసేవారు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నట్లు తెలిసింది. ఉమ్మడి విశాఖ జిల్లా ఏజెన్సీలో ప్రస్తుతం 'నల్ల పసుపు' పేరు వినిపిస్తోంది. గంజాయి కంటే ఎన్నో రెట్లు శక్తివంతమైన మాదకద్రవ్యంగా భావిస్తున్నారు. కేజీ రూ.కోటి రూపాయలుగా వ్యాపారం జరుగుతున్నట్లు సమాచారం. దీనిపై మాదకద్రవ్యాల నియంత్రణాధికారులు కూడా దృష్టి సారించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నల్ల పసుపు ఏంటనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎత్తైన గిరిజన ప్రాంతంగానూ, ఆంధ్రా ఊటీగానూ విశాఖ ఏజెన్సీకి ఎంతటి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయో.. మాదకద్రవ్యంగా పేరుగాయించిన గంజాయికి స్వర్ఘధామంగా ప్రసిద్ధిచెందింది. ఇక్కడ పండే గంజాయి దేశ విదేశాలకు తరలిపోతోంది. అలాంటి విశాఖ ఏజెన్సీలో ప్రస్తుతం నల్ల పసుపు పేరు వినిపించడం అన్ని వర్గాలను నిశ్చేష్టులను చేస్తోంది. దీని రేటు కూడా కళ్లు భైర్లు కమ్మేలా ఉన్నట్లు తెలిసింది. ఇంతటి ఖరీదైన నల్ల పసుపు ఏజెన్సీలోనే పండుతుందా.. లేక ఏజెన్సీకి అనుకొని ఉన్న రాష్ట్రాల నుంచి ఉమ్మడి విశాఖ ఏజెన్సీ మీదుగా రవాణా అవుతుందా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. వాస్తవానికి నల్ల పసుపు అనేది శరీరానికి మంచి చేసే ఒక మొక్క తాలూకా వేర్లు నుంచి తయారు అవుతుంది. దీని శాస్త్రీయ నామం కుర్కుమా కేసియా. జింజిబిరేసియా కుటుంబం నుంచి వచ్చింది. మనం రోజూ చూసే పసుపు స్వరూపానికి ఇది భిన్నంగా ఉంటుంది. ఒకవిధంగా చెప్పాలంటే మనం మార్కెట్లో కొనుక్కొనే అల్లంగా కనిపిస్తుంది. దానిని కోస్తే లోపల అంతా నీలం రంగులో ఉంటుంది. దీనిని చలికాలంలో పండిస్తారు. మన దేశంలోని ఉత్తర ఈశాన్య ప్రాంతాల్లోనూ, మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లోనూ దీనిని ఎక్కువగా పండిస్తారు. ఒడిషా రాష్ట్రంలో కూడా దీని సాగు ఉన్నట్లు సమాచారం. మన రాష్ట్రం విషయానికి వస్తే విశాఖ ఏజెన్సీ ఆంధ్రా ఒడిషా సరిహద్దు ప్రాంతాల్లో దీని సాగు ఉన్నట్లు తెలిసింది. ఘాటైన కర్పూరం వాసనతో ఘుమఘుమలాడే ఈ నల్ల పసుపులో ఔషధ గుణాలు మెండుగా ఉన్నాయి. శక్తివంతమైన ఏంటీ ఆక్సిడెంట్‌గానూ, ఏంటీ ఇన్‌ఫ్లమేటరీగానూ దీనిని ఉపయోగిస్తారు. ఒకవిధంగా చెప్పాలంటే దీనిలో శరీరానికి మత్తు కలిగించే గుణాలు ఏమీ లేనప్పటికీ దీని పేరుతో మాదకద్రవ్యం రవాణా అవుతున్నట్లు వార్తలు వినిపించడం గమనార్హం. దీని పేరు చెప్పి మరో రకం మొక్కలతో శక్తివంతమైన మాదకద్రవ్యాలు తయారు చేసి రవాణా చేస్తున్నారా అనే అనుమానాలు కూడా నెలకొంటున్నాయి. కాలిఫోర్నియా పాపీ, గోల్డెన్ పాపీ మొక్కల నుంచి నల్లమందును తయారు చేస్తారు. అలాగే గసగసాల చెట్ల నుంచి కూడా నల్లమందును తయారు చేస్తారు. ఆయా మొక్కల ఆకులు, కాండం, వేర్లు, పువ్వులు, విత్తనాల నుంచి ఈ నల్లమందును తయారు చేయడం జరుగుతుంది. అలాగే గసగసాల గింజల నుంచి కూడా నల్లమందును తయారు చేస్తారు. వెలేరియన్, పాసన్ ఫ్లవర్స్ నుంచి కూడా మత్తు పదార్థాలు తయారు చేస్తారు. విశాఖ ఏజెన్సీలోని 11 మండలాల్లోనూ వివిధ రకాల మొక్కలు పెరుగుతున్నాయి. వాటిల్లో మాదక ద్రవ్యాల తయారీకి ఉపయోగపడే మొక్కలు కూడా ఉండవచ్చని వృక్షశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. ఆయా మొక్కల నుంచి తయారు చేసిన మాదకద్రవ్యాలకు నల్ల పసుపు పేరు పెట్టి రవాణా చేస్తున్నారా అనే అనుమానాలు కూడా లేకపోలేదు. దీనికి కారణం కూడా లేకపోలేదు. ఆన్‌లైన్ మార్కెట్‌లో కేజీ నల్లపసుపు ఐదు వేల రూపాయల నుంచి ఆరు వేల రూపాయల వరకూ ఉంది. కానీ విశాఖ ఏజెన్సీ నుంచి రవాణా అవుతున్న నల్ల పసుపు కేజీ కోటి రూపాయలు. దీనిబట్టి నల్ల పసుపు పేరుతో వేరే ఏదో మాదక ద్రవ్యం రవాణాను చేస్తున్నారా అనే అనుమానాలు కలుగుతున్నాయి. దీనికి సంబంధించి ఎక్సైజ్ వర్గాల దగ్గర కూడా సమాచారం ఉందని తెలిసింది. వారూ కూడా దీనిపై దృష్టిసారించినట్లు సమాచారం. నల్ల పసుపుపై అమీ తుమీ తేల్చుకునే విషయంలో చాలా పట్టుదలగా ఉన్నట్లు తెలిసింది.

# 'గ్రేటర్'లో సంతకానికో రేటు..!

7వ పేజీ తరువాయి

పర్సంటేజీల' కోసం వత్తిడి అధికంగానే వుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జివిఎంసి ఉన్నతాధికారి స్పందించి.. జోనల్ కార్యాలయాల్లో జరిగే అవినీతిపై దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

# ప్రాణం పోతే... హు ఈజ్ రెస్పాన్సిబుల్

7వ పేజీ తరువాయి

గాల్లో వేలాడుతున్న సంధర్భాలు అనేకం. ఏదైనా ఒ మోస్తరు గాలి వీచినా, లేదా వాటిని ఆనుకుని ప్రయాణించే భారీ వాహనాల వేగం కారణంగానో ఫ్రేంలు తెగిపడి అటుగా ప్రయాణించే ద్విచక్రవాహనదారుల మీద పడితో పెద్ద ప్రమాదం చోటుచేసుకుని ప్రాణాలు పోయే పరిస్థితి వుంది. వీటిని ప్రదర్శించేందుకు ఆసక్తి కనబరుస్తున్న చోటా మోటా నాయకులు వాటి ఏర్పాటు విషయంలో శ్రద్ధ వహించడం లేదన్న వాదనలు వినవస్తున్నాయి. అదే విధంగా సదరు సంధర్భం పూర్తయిన వెంటనే ఫ్రేంలు తొలగించేందుకు ఏర్పాట్లు చేయకపోవడం కూడా ప్రమాదాలకు మూల కారణమవుతున్నాయి.

**అధికారులపై ఒత్తిడులు**

వీటిని నియంత్రించాల్సిన జివిఎంసి అధికారులు తీవ్ర ఒత్తిడులు ఎదుర్కొంటున్నారు. వాస్తవానికి చట్టబద్ధంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకూడదు. అయితే చిన్నా చితకా సందర్భాలలో చూసీ చూడనట్టు వ్యవహరించడం పరిపాటిగా మారిపోయింది. ఇదే ఇప్పుడు ప్రహసనంగా తయారయ్యింది. రాజకీయ పార్టీల కార్యకర్తలు తమ అధినాయకుల బొమ్మలతో అదిరిపోయే సంఖ్యలో ఫ్లెక్సీలను తయారు చేయించి తమ బలాన్ని చాటుకునేందుకు ప్రాకులాడుతుంటారు. వీరిని నియంత్రించేందుకు ప్రయత్నించడంతో పాటు ఫ్లెక్సీల తొలగింపునకు ఉపక్రమించే అధికారులకు బడా నేతల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చేస్తుంటాయి. ఈ తరహా సంఘటనలతో అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఫెక్సీలను ఏర్పాటు చేసుకోవడంలో కాసింత జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. సదరు సంధర్భం అయిన వెంటనే ఫెక్సీలను తొలగించడం, విద్యుత్ స్తంభాలకు ఫ్రేంలను పకడ్బంధీగా ఒరిగిపోకుండా ఏర్పాటు చేయించడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించేందుకు అవకాశముంటుంది. నిర్లక్ష్యం వహించి ప్రమాదాలను స్వాగతిస్తున్న ఫెక్సీ ఏర్పాటుదారులపై కఠిన చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఫెక్సీల కారణంగా ఎవరైనా ప్రమాదం బారిన పడితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు.

# ఆర్కే బీచ్‌లో వ్యాపారుల దందా !

7వ పేజీ తరువాయి

కలెక్షన్ అందించాలి. వీరి ఆగడాలపై పలువురు జీవీఎంసీ, పోలీసులకు ఫిర్యాదు చేసినా వీరి పలుకుబడితో రెండు శాఖల అధికారులు నోరుమెదపని పరిస్థితి. కోస్టల్ బ్యాటరీ నుంచి పార్క్ హోటల్ జంక్షన్ వరకూ చిన్నా పెద్దా సుమారు రెండు నుంచి రెండువందల యాభై వరకూ చిరు వ్యాపారులు వ్యాపారం నిర్వహిస్తున్నారు. వీరిపై రెండు కుటుంబాల వారు ఆధిపత్యం అనాధిగా సాగుతోంది. ఎవరైనా ఈ ప్రాంతంలో నూతనంగా వ్యాపారం చేసుకోవాలంటే ముందుగా ఈరెండు కుటుంబాల వారిని కలవాలి. వారు అనుమతి తీసుకోవాలి. ఇందుకుగాను కొంత సొమ్ము (లక్షల్లో) చెల్లించాలి. వారు చెప్పిన ప్రదేశంలో బండి ఏర్పాటు చేసుకోవాలి. ఇదీ బీచ్‌లో నడుస్తున్న నయా దందా. బీచ్ ప్రాంతంలో సుమారు ఐస్ క్రీమ్ బళ్ళు సుమారు యాభై వరకూ ఉన్నాయి. వీటిలో అధిక భాగం ఒకటి, రెండు కుటుంబాల వారికి చెందినవే. వీరు చెప్పిందే వేదం. ఎవరైనా వీరి ఆదేశాలను దిక్కస్తే మరుక్షణం వారిపై దాడులు జరిపి భయభ్రాంతులకు గురిచేస్తున్న సంఘటనలు అనేకం. వీరిపై ఇప్పటికే 3వ పట్టణ పోలీసులకు ఫిర్యాదులు అందినా చర్యలు శూన్యం.

**ధరలు అధికం ....**

బీచ్ రోడ్డులో వ్యాపారులు ధరలు వారి ఇష్టాను రీతిలో నిర్ణయిస్తారు. అడిగిన వారిపై దౌర్జన్యం సాగిస్తున్నారు. వారు చెప్పిన మొత్తాలను చెల్లించాల్సిన పరిస్థితి. ఎమ్మార్పీ రేట్లు మచ్చుకు కనిపించవు. జీవీఎంసీ, వుడా షాపుల్లో వ్యాపారం నిర్వహిస్తున్న వారిదీ ఇదే తీరు. అడిగే నాధుడు కరువయ్యారు. వీరిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన శూన్యం. ముఖ్యంగా సిగరెట్స్, డ్రింక్స్ వ్యాపారుల తీరు మరీ ఘోరం. వాటర్ బాటిల్స్ రేట్లు కూడా అధికంగా వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

# గీత దాటితే చర్యలు తప్పవు..!

7వ పేజీ తరువాయి

అందించారు. వినాయక చవితి సందర్భంగామండపాలు ఏర్పాటు చేయదలచిన నిర్వాహకులు తప్పనిసరిగా సంబందిత సబ్ డివిజన్ ఆఫీసు నందు అనుమతులు తీసుకోవాలి. సబ్‌డివిజన్ ఆఫీసు నందు అనుమతులకు దరఖాస్తు పెట్టేముందు దరఖాస్తుతో పాటుగా జివియంసి లేదా పంచాయితీ ఫైర్ డిపార్టుమెంట్, ఎలక్ట్రసిటీ డిపార్ట్మెంట్‌ల అనుమతులు జత చేయాలి. బలవంతపు చందాలు, వసూళ్లు గాని దర్శనాల టిక్కెట్లు గానీ పెట్టరాదు. ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితేవాటిపై ఫిర్యాదులు చేయుటకు 9505200100 నంబరుకు వాట్స్ ఆప్ చేయగలరు. ప్రతి మండపానికి వారి సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి ఒక పోలీసును కో-ఆర్డినేటర్‌గా నియమించడం జరుగును. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృతిమ రంగులు ఉపయోగించిన విగ్రహాలను పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ఉపయోగించరాదని మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించాలని సూచన. విగ్రహం సైజు, బరువు ఉత్సవం ఎన్ని రోజులు నిర్వహిస్తారు, నిమజ్జనం చేయు తేదీ, సమయం పోలీసులకు ముందుగా తెలియపరచాలి దీపారాధన సమయం నందు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదాలు జరగకుండా నిర్వాకులు జాగ్రత్తలు తీసుకోవాలి, అవసరమైన అగ్నిని అదుపు చేసి సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలి. శబ్ద కాలుష్యంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారి నియమాలైన పగటి పూట 55 డేసిబుల్స్ రాత్రిపూట 45 డేసిబుల్స్ ధాట రాదు. బాక్స్ టైపు స్పీకర్లను మాత్రమే వినియోగించాలి చట్టరీత్యా తగుచర్య తీసుకోబడునవి స్పష్టం చేశారు. కమిటీ సభ్యులు రాత్రి సమయంలో మండపం వద్ద కాపలాగా ఉండాలి, నిర్వాహకులు సిసిటివిలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి మండపాలు ఉండే ప్రదేశం కమిటీ సభ్యులు రాత్రి సమయంలో మండపం వద్ద కాపలాగా ఉండాలి నిర్వాహకులు సిపిటివిలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. మండపాలు ఉండే ప్రదేశం వద్ద ట్రాఫిక్ అంతరాయం కలిగించకూడదు. విగ్రహాల దగ్గర వాహనాలు పార్కింగ చేయరాదు. ఊరేగింపు సమయంలో అశ్లీల పాటలు, డ్యాన్సులు చేసిన ఎడల మందుగుండు సామానులు వెలిగించిన ఎడల వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకోబడును. నిమజ్జనం నిర్దేశించి సమయంలో ఊరేగింపు ప్రారంభించి నిర్ణీత సమయంలో నిర్దేశించి ప్రాంతంలో మాత్రమే నిమజ్జనం చేయవలెను. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. అనుమతి పొందిన ప్రదేశాల్లో తప్పా వేరే ఇతర ప్రదేశాల్లో నిమజ్జనాలు చేయరాదని స్పష్టం చేశారు.

# 23న స్కిల్ కనెక్ట్ డ్రైవ్

నర్సీపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, నర్సీపట్నం నందు ఈనెల 23న డెక్కన్ కెమికల్స్, అరబిందో ఫార్మ, అపోలో ఫార్మసీ, క్వస్ కార్స్ లిమిటెడ్, జాన్సన్ లిఫ్ట్ కంపెనీలతో స్కిల్ కనెక్ట్ డ్రైవ్ నిర్వహించబడును. ఈ డ్రైవ్‌లో 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు, ఐటిఐ డిప్లొమా, బి.టెక్ కెమికల్‌లో ఉత్తీర్ణత సాధించిన 18 నుంచి 30 సం.ల యువతీ యువకులు పాల్గొనవచ్చని నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి చాముండేశ్వర రావు తెలియజేశారు.

# మాడుగులలో ఐదు వేల లీటర్ల నాటుసారా ధ్వంసం

మాడుగుల, ఆగస్టు 21 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి పరవాడ పోలీస్ సబ్ డివిజన్లో ఇప్పటి వరకు పట్టుబడ్డ ఐదు లీటర్లకు పైగా నాటుసారాను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆదివారం మాడుగుల శివారులో గల అటవీ ప్రాంతంలో ఆదివారం చేశారు. జిల్లా ఎస్పీ గౌతంశాలి ఆదేశాలతో, ఎడిషనల్ ఎస్పీ విజయ్ భాస్కర్ సూచనలతో అనకాపల్లి పరవాడ సబ్ డివిజన్ల పరిధిలో గల 19 పోలీస్ స్టేషన్లులో 2021-22 సం.లో పోలీసులకు పట్టుబడిన ఈ నాటుసారాను ఉబ్బ లింగేశ్వర స్వామి ఆలయ సమీప అటవీ ప్రాంతంలో భారీ గోతులు తీసి సారాను గోతుల్లో మిళితం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ, ఎస్టీ డిఎస్పీ పి.శ్రీనివాసరావు, ఎస్ఈబిఏఈఎస్‌జె రవి కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ అనకాపల్లి సబ్ డివిజన్ పరిధిలో గల వివిధ పోలీస్ స్టేషన్లలో 722 నాటుసారా కేసులు నమోదు కాగా నాలుగువేల 420 లీటర్ల నాటుసారా పట్టుకోవడం జరిగిందని, అలాగే పరవాడ సబ్ డివిజన్ పరిధిలో 99 కేసుల్లో 753 లీటర్ల నాటుసారా పట్టుకోవడం జరిగిందని చెప్పారు. పట్టుబడిన ఈ సారాను తమ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నేడు ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎస్ఐపి దామోదర నాయుడు, చోడవరం ఎస్ఐ ఏ.విభీషన్‌రావు, ఎస్ఐ పి,.రామారావు, చీడికాడ ఎస్ఐ కె.సుధాకర్, కశింకోట ఎస్సై ఆదినారాయణరెడ్డి, సబ్బవరం ఎస్ః ఎల్.సురేష్ కుమార్, కొత్తకోట ఎస్ఐ బి. అప్పలనాయుడు, రావికమతం ఎస్ఐ బి.జోగారావు, ఏ.కోడూరు ఎస్ఐ బి.రామకృష్ణ, రోలుగుంట ఎస్సై ఐ.నాగకార్తిక్‌తో పాటు స్థానిక ఎఎస్ఐ ప్రసాదరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# 216 కేజీలు గంజాయి, అక్రమ రవాణా చేస్తున్న కారు సీజ్

7వ పేజీ తరువాయి

చెందిన లక్ష్మణజిటె, సుభానుల్లా, తన్వీర్‌గులామ్‌తో పాటు గంజాయి రవానా కారుకు పైలెట్‌గా ఉన్న ముంచంగిపుట్టుకు చెందిన కిరసాని మహేష్‌లను అరెస్టు చేసినట్టు సిఐ తెలిపారు.కారును సీజ్ చేసి 216 కేజీలు గల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకోగా పల్సర్ బైక్‌తో పాటు 4 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్టు ఆయన తెలిపారు.నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించి ఈ అక్రమ రవాణాపై ఎస్ఐ ధర్యాప్తు చేస్తున్నట్టు సిఐ సుధాకర్ తెలిపారు.

# వైఎస్సార్ సీపీ కార్యాలయం నిర్మాణానికి భూమి పూజ

పాడేరు, ఆగస్టు21, ప్రభాతవార్త

పాడేరు మండలం చింతలవీధి పంచాయితీ కేంద్రం మెట్టవీధిలో ఆదివారం ఉదయం 8 గం.లకు అల్లూరి జిల్లా వైఎస్ఆర్సీపీ కార్యాలయం భవన నిర్మాణానికి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి భూమి పూజ చేశారు. త్వరలోనే పార్టీ కార్యాలయం భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేస్తామని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా.తమర్భ నర్సింగరావు, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గాయత్రి, పాడేరు ఎంపీపీ రత్న కుమార్, చింతలవీధి సర్పంచ్ సీతమ్మ, ఎంపీటీసీ గిడ్డి విజయలక్ష్మి, ఎంపీటీసీలు చిటమ్మా, రామకృష్ణ పాత్రుడు, నర్సింగమూర్తి సర్పంచ్‌లు చిట్టిబాబు, రాంబాబు కించురు ఎస్.రాంబాబు, వి.బసవన్న దొర, పార్వతమ్మ, సత్యనారాయణ, వైస్ సర్పంచ్ సన్ని బాబు, సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, బోనంగి రమణ, కిముడు విశ్వ, రమణ సత్యవేణి, ఊర్వశి రాణి, సుశీల, నాగేంద్ర బాబు, కొండాజీ, అల్లాడ నాగేశ్వరావు, నాగేష్, రాధ కృష్ణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

# పాడేరు ఏజెన్సీ ప్రాంతాల్లో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

**-మాత, శిశు మరణాలు అరికట్టాలి -మలేరియా. టైఫాయిడ్ రోగులను గాలికి వదిలేసిన అధికార్లు -గిరిజనులు మృతి చెందిన గ్రామాలను సందర్శించని ఐ.టి.డి.ఏ అధికార్లు -గుర్రగరువులో శిశు మరణాల బాధిత కుటుంబాలకు సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి అప్పలనర్స పరామర్శ**

పాడేరు, ఆగస్టు21, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఏజెన్సీలో శిశు మరణాలు అరికట్టడానికి హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస డిమాండ్ చేశారు. పాడేరు మండలం గుర్ర గరువు గ్రామని సందర్శించి శిశు మరణాల కుటుంబాల్ని పరామర్శించారు. అనంతరం ప్రజలతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పి.అప్పలనరస మాట్లాడుతూ గిరిజన శిశు మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయో తెలియక మృతి చెందిన శిశు తల్లితండ్రులు తీవ్ర ఆందోళనకు గురి అవుతుంటే కనీసం మనో నిబ్బరం, భరోసా కల్పించవలసిన పాడేరు ఐ.టి.డి.ఏ ఏజెన్సీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గుర్ర గరువూ గ్రామంలో ఇటీవల కాలంలో మూడు శిశులు మృతి చెందారు. పాంగి ప్రణీత (2నెలల పాప), పాలికి నిత్య (మూడు నెలల పాప) మర్రి హర్షవర్ధన్ (మూడు నెలల బాబు) ఇటీవల కాలంలో మరణించారు. శిశు మరణాలు సంభవించిన తరువాత మెడికల్ క్యాంపుల హడావుడి చేస్తూ ప్రభుత్వ అధికారులు చేతులు దులుపు కుంటున్నారు. తరువాత కాలంలో రోగులు వైద్యం కోసం ఆర్.ఎం.పి, ప్రవేట్ వైద్యాలు లేదా గొరవ గల్లకు సంప్రదించిన వైద్యంలో ఎక్కవ మందికి మృతి సంభవిస్తుంది. గుర్ర గరువు గ్రామ గిరిజనులకు వంట్లమామిడి సచివాలయం కావడంతో ఈదులపాలెం ఆసు పత్రిలో వైద్య సేవలు పొందాలని మినుములు వైద్య సిబ్బంది గుర్ర గరువు గిరిజనులకు వైద్య సేవలు నిరాకరిస్తున్నారని గిరిజనులు పార్టీ నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. మృతి చెందిన పాంగి ప్రణీత తల్లి సింగారి టైఫాయిడ్ జ్వరంతో తీవ్ర ఇబ్బంది పడుతున్న సందర్భంలో కడుపునొప్పితో ప్రణీత చనిపోయిందని తెలిపారు. మృతి చెందిన శిశువుల తల్లులకు పరామర్శతో సరిపెట్టిన ప్రభుత్వ వైద్య అధికారులు వారి రక్తహీనత, వారి అనారోగ్యం నివారణ కోసం ప్రత్యక్ష పరీక్ష నిర్వహించలేదు. వైద్యం అందించలేదు. ఆహారం మందులు సరఫర చేయలేదు. కడుపునొప్పితో శిశు మరణిస్తున్నారని మర ణాలకు స్పష్టమైన కారణాలు తెలియడం లేదని తల్లితండ్రులు నాయకుల వద్ద తీవ్ర మనో వేదనతో బాధలను పంచుకోవడంతో వారికి మనోధైర్యం కల్పించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో భారీ వర్షం కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం పెరగడంలో దోమలు బెడత పెరిగిందని, పారిశుధ్యం శుభ్రం చేసే అధికార వ్యవస్థ లేదని, త్రాగునీరు కలుషితం కావడంతో టైఫాయిడ్ దోమలు ఈగలు గిరిజన గ్రామాల్లో తీవ్రంగా ఉందని అన్నారు. శిశు మరణాలతోపాటు టైఫాయిడ్, మలేరియా మరణాలు పెరుగుతుం దని వాటికి నివారించడానికి పటిష్టమైన చర్యలు ప్రభుత్వ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాం తాల్లో మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా అన్ని పంచాయితీ, వైద్య ఆరోగ్య, రవాణా శాఖ, ఐ.టి.డి. ఏ కోఆర్డినేషన్ చేసుకొని సమగ్రమైన ప్రణాళిక నిర్వహణతోనే గిరిజనుల ప్రాణాలకు రక్షణ ఉంటుందని, అందుకే ప్రభుత్వం హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని, ప్రభుత్వ సంప్రదిస్తే మా వంతు కృషి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం పార్టీ మండల కార్యదర్శి ఎల్.సుందర్‌రావు, నాయకులు సూరిబాబు, లింగేస్, కొండబాబు, బాలరాజు పాల్గొన్నారు.

# ఆదివాసి భూ వివాదాలకు రెవిన్యూ అధికారులే కారణం

**ఆదివాసి వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజు నాయుడు**

పాడేరు. ఆగస్టు21, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా, పాడేరు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్న గిరిజన ప్రాంత గ్రామాల్లో గిరిజనులకు, గిరిజ నేతరులకు మధ్య భూ వివాదాలు అధికమవుతున్నాయని అందుకు రెవెన్యూ శాఖ సిబ్బంది కారణం అని ప్రజలే వాపోతున్నారని ఆదివాసి వికాస్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అడపా బొంజునాయుడు పేర్కొన్నారు. అల్లూరి జిల్లా అధ్యక్షుడు బూడిదె చిట్టిబాబు ఆధ్వర్యంలో పాడేరు ఆదివాసి వికాస్ పరిషత్ కార్యాలయం వద్ద ఆదివారం నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా బొంజు నాయుడు హాజరయ్యారు. బొంజునాయుడు మాట్లాడుతూ గిరిజనుల భూము లను గిరిజనేత రులకు అక్రమంగా అన్యక్రాంతం చేస్తున్నది రెవెన్యూ శాఖ సిబ్బందే అని అనేందుకు నిదర్శనం పాడేరు మండలం చింతలవీధి పంచాయతీ భీమసింగి గ్రామంలో నెలకొన్న భూవివాదం, గత రెండు మూడు నెలల్లో గుత్తుల పుట్టు పంచాయతీ దబ్బపుట్టు గ్రామంలో చోటు చేసుకున్న సం ఘటనలే నిదర్శనం అని ఆరోపించారు. అక్రమంగా సంబంధంలేని వాళ్లకు ఆయా భూములు ధారా దత్తం చేయుటకు, అక్రమ మార్గాలుగా పోలీసులను ఉపయోగించి అమాయకులను భయభ్రాంతు లకు గురిచేస్తూ లేని హక్కులు వారికి కట్టబెట్టే ప్రయత్నంగా వ్యవహరించడమే కాకుండా, కేసులు పెట్టి అమాయకులను భయభ్రాంతులకు గురిచేస్తూ ఆర్థికముగా నష్టం కలిగించిన సందర్భాలు కూడా తమ దృష్టికి వచ్చాయని, అందుకు తగిన సాక్షాధారాలు ఉన్నాయని తెలపడం జరిగింది. అదేవిధంగా పాడేరు మండలం గుత్తులు పుట్టు పంచాయితీ దబ్బాపుట్టు గ్రామంలో చోటు చేసుకున్న భూ వివా దంపై గ్రామంలోని ప్రత్యక్ష సాక్షుల ద్వారా సేకరించిన నివేదికను పాడేరు సబ్ కలెక్టర్‌కి నివేదిక ఇచ్చి నాలుగు నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ ఆ విషయంపై సంబంధిత అధికారి స్పందించకపోవ డంపై ఆదివాసి వికాస్ పరిషత్ తీవ్రంగా పరిగణిస్తున్నదని, అది పెండింగ్లో ఉండగానే పాడేరు మండల తహశీల్దార్ తమ సర్వేరును జూలై 30న పోలీసుల సపోర్టుతో సర్వే చేయించినట్లు ఆ గ్రామానికి చెందిన భూ బాధితులు మాకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా అధ్యక్షులు బూడిదె చిట్టిబాబు, జిల్లా కార్యనిర్వాహక కార్యవర్గ సభ్యులు జె. శ్రీరామ్, ఎంపిటీసీ సభ్యులు లకే రామకృష్ణ పాల్గొన్నారు.

# లోకేష్ పర్యటన అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే : మాజీ మంత్రి కిడారి

పాడేరు, ఆగస్టు21, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అరాచకాలకు అంతులేకుండా పోతుందనీ శ్రీకాకుళం జిల్లా పలాసలో వైఎస్సార్సీపీ దౌర్జన్యానికి గురై బాధపడుతున్న టీడీపీ కార్యకర్తలను పరామర్శించడానికి వెళ్తుంటే మార్గమధ్యంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చన్నాయుడు ఇతరా పలాస వెళ్లి పరామర్శించడానికి అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. హుకుంపేటలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సమస్యలతో బాధపడుతున్న వారికి పరామర్శించడానికి ఒదార్చడానికి వెళ్తుంటే ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమేనని ఇటువంటి అరాచక పాలన మొహమ్మద్ బీన్ తుగ్లక్ పాలనలో కూడా లేదనీ ప్రజా సమస్యలపై తెలుసుకోడానికి వెళ్ళినప్పుడు ప్రతిపక్ష పార్టీలకు ప్రభుత్వం సెక్యూరిటీ ఇవ్వడం పోయి ప్రతిపక్షాలకు ఎక్కడ ప్రజాభిమానం పెరుగుతుందో అని భయం వైఎస్సార్సీపీ ప్రభుత్వంకు ఉందని దేశంలో ఏ రాష్ట్రంలో లేని సాంప్రదాయాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని ఉందని ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కడం అంటే ప్రజల గొంతు నొక్కడం అన్నారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షులు తులసీరావు పార్టీ ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం బాకురూ సర్పంచ్ వెంకట రమణ రాజు దారెలా సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి పార్లమెంట్ మహిళా కార్యదర్శి సత్యవతి వి.హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమా మాజీ సర్పంచ్ తెలుగు యువత అధ్యక్షుడు కామేశ్వరరావు వార్డు సభ్యులు వెంకటేష్ సమరెడ్డి కొండలరావు బాబురావు త్రినాధ్ శ్రీను దార రవి మోహన్ ప్రసాద్ బెసు తదతరులు పాల్గొన్నారు.

22-8Pg7exHMNWJQE :Layout 1 8/22/22 12:14 AM Page 1



# వైభవంగా స్వాతంత్య్ర వజ్రోత్సవాలు

## ● అట్టహాసంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం ● ఆహ్లాదపరచిన శుభోదయం మార్నింగ్-రాగాస్





**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త :** స్వాతంత్య్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నది. అందులో భాగంగా ఆదివారం ఉదయం 7 నుంచి 8 గంటల వరకు హైదరాబాద్‌లోని వివిధ వాయిద్య విద్వాంసులచే 75 పార్కులలో ఏర్పాటు చేసిన శుభోదయం మార్నింగ్ రాగాస్ ఆహ్లాదపరిచాయి. హైదరాబాద్ మున్సిపల్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి), తత్వ ఆర్ట్స్, హైదరాబాద్, స్వతంత్ర భారత వజ్రోత్సవాలులో భాగంగా హైదరాబాద్‌లో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు శుభోదయం సంగీత కచేరీలను నిర్వహించాయి. భారతదేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 75 ప్రాంతాల్లో ఈ కచేరీలు నిర్వహించాయి. హైదరాబాద్‌లోని 150 మంది సంగీత కళాకారులు ఒకే రోజు, అదే సమయంలో హైదరాబాద్‌లోని 75 వేర్వేరు పార్కులలో ప్రదర్శించిన హిందుస్తానీ, కర్నాటిక్ శాస్త్రీయ వాయిద్య సంగీత కచేరీలను హైదరాబాద్ పౌరులు ఆస్వాదించారు. అధిక సంఖ్యలో సంగీత అభిమానులు ఈ సంవత్సరం విన్న గొప్ప సంగీత కచేరీలలో ఇది ఒకటిగా నిలుస్తుంది. స్వాతంత్య్ర భారత వజ్రోత్సవాలు కమిటీ మార్గదర్శకత్వం, మద్దతుతో శ్రీయొక్క కచ్చితమైన ప్రణాళికతో హైదరాబాద్‌కు చెందిన తత్వ ఆర్ట్స్ సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. తెలంగాణ ప్రభుత్వ , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ ఐఏఎస్ పార్కులలో ఉదయం కచేరీలు నిర్వహించడం వెనుక ఉద్దేశ్యం సంప్రదాయ శాస్త్రీయ సంగీతాన్ని సామాన్యులకు తీసుకెళ్లడం, శాస్త్రీయ సంగీతకారులందరినీ ఒకే వేదికపైకి తీసుకురావడమని పేర్కొన్నారు. రాష్ట్ర అటవీ, పర్యావరణశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, అలాగే వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో మహేశ్ మురళీధర్ భగవత్, జీహెచ్ఎంసి జోనల్ కమిషనర్లు, కార్పొరేటర్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్య్ర వేడుకలను పురస్కరించుకుని తమ మాతృభూమికి నివాళులర్పించేందుకు కళాకారులందరూ అటువంటి ఆహ్లాదకరమైన సహజ వాతావరణంలో ఉదయం రాగాలను ప్రదర్శించడం ఆనందంగా ఉంది. హైదరాబాద్‌లోని ప్రఖ్యాత శాస్త్రీయ సంగీత విద్వాంసులు సారంగి, సితార్, షెహనాయ్, ఫ్లూట్, వీణ వంటి సంప్రదాయ వాయిద్యాలతో అన్ని వయసుల వారి విద్యార్థులతో కలసి ఈ వేడుకలలో ప్రదర్శన ఇచ్చారు. ప్రతిభావంతులైన వర్ధమాన కళాకారిని నయన నిమ్మగడ్డచే వయోలిన్ పఠనాన్ని పేర్కొనడానికి 6వ తరగతి (ఢిల్లీ పబ్లిక్ స్కూల్, నాచారం నుంచి) 10 సంవత్సరాల వయస్సు గల 75 సంవత్సరాల వయస్సు గల శ్రీ. ఈ వేడుకలలో ప్రముఖ వయోలిన్ కళాకారుడు బిఎస్ నారాయణన్ పాల్గొన్నారు. ప్రదర్శనలతో ప్రేక్షకులు ఆకర్షితులయ్యారు. పార్క్‌లో కనీసం నెలకు ఒకసారైనా మ్యూజికల్ థెరపి వంటి కార్యక్రమాలను నిర్వహించాలని నిర్వాహకులను అభ్యర్థించారు.

# మూడు 'డి'లు వద్దు.. మూడు 'ఐ'లు ముద్దు

## ట్విట్టర్ వేదికగా టిఎస్ మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా మంత్రి కెటిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ అభివృద్ధి చెందాలంటే మూడు ఐలు కావాలన్నారు. మూడ డీల వల్ల ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ విఫలమవుతుందని మండి పడ్డారు. కలిసికట్టుగా కృషి చేస్తే సరికొత్త ఆవిష్క రణలు (ఇన్నోవేషన్), మౌలిక సదుపాయాలు(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్), సమ్మిళిత వృద్ధి(ఇం క్లూసివ్ గ్రోత్)ని దేశం సాధిస్తుందన్నారు. విభజన వాదం(డివిజన్), ఎగతాళి (డెరిషన్), వాగ్దాటి (డెమెటగోగెరీ)పై అత్యున్నత నాయ కత్వం దృష్టి పెడితే దేశం విఫలమవుతుందన్నారు. ఈ కారణాల వల్లే మన దేశ జిడిపి విలువ పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1987 సంవత్సరం నాటికి చైనా, భారత్‌ల జిడిపి విలువ దాదాపు సరిసామన స్థాయిలో చెరో 470 బిలియన్ డాలర్లుగా ఉందన్నారు. 2022 సంవత్సరం వచ్చే సరికి లెక్కలు పూర్తిగా మారిపోయాయన్నారు. ఈయేడాది చైనా జిడిపి విలువ 16 ట్రిలియన్ డాలర్లు కాగా, భారత జిడిపి విలుల 3.1 ట్రిలియన్ డాలర్లు మాత్రమే అన్నారు. జిడిపి విలువలగల గణాంకాలతో నాయిని అనురాగ్‌రెడ్డి అనే వ్యక్తి షేర్‌చేసిన పోస్టును కెసిఆర్ తన ట్వీట్‌కు ట్యాగ్ చేశారు. కాగా మరో ట్విట్టర్‌లో అమిత్ షా పర్యటన దృష్ట్యా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పూర్తిగా మెరిట్ ఆధారంగా ర్యాంకులను సాధించి బిసిసిఐ సెక్రటరీగా ఎదిగిన ఓ కుమారుడు తండ్రి రాష్ట్రంలో పర్యటించనున్నారన్నారంటూ విమర్శించారు.ఇక ఆ తండ్రి, సౌమ్యుడికోసం ప్రచారం చేస్తున్నా రన్నారు. అన్న ఎంపిగా పదవిలో కొనసాగుతుండగా, భార్య ఎమ్మెల్సీగా పోటీ చేసిన వ్యక్తితరుపున ప్రచారంచేస్తూ కుటుంబపాలన రద్దుచేయాల్సిన అవసరంపై ఆ తండ్రి మనకి హితబోధ చేస్తారంటూ కెటిఆర్ హాస్యం జోడించారు.



ఆదివారం బిసి భవన్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య

# 25న కలెక్టరేట్, ఆర్డీఓ, ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి

## ఫీజులు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి, స్కాలర్‌షిప్‌ల రేట్లు పెంచాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 21, ప్రభావతార్త :** 15 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించాలని, స్కాలర్‌షిప్ రేట్లు పెంచాలని, బిసి, ఈబిసి విద్యార్థులకు పూర్తి ఫీజులను ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 25న ఛలో కలెక్టరేట్‌ను-ఆర్డీవో-ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి జరుగుతుందని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చెప్పారు. ఈ ముట్టడి కార్యక్రమంలో లక్షలాది మంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం బిసి భవన్‌లో జరిగిన రాష్ట్ర బిసి విద్యార్థి సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ముట్టడికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సమావేశానికి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా 15 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు రూ. 3,500 కోట్లు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యాయర్థులను ఫీజులు కట్టాలని వత్తిడి తెస్తున్నారని, తరగతుల నుంచి బయటకు పంపి అవమాన పరుస్తున్నారని మండిపడ్డారు. ఫీజులు చెల్లించకపోవడంతో ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంటెక్, ఎంబిఎ, ఎంసిఎ, పిజి డిగ్రీ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, ఫీజులు కట్టాలని వత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. దీంతో విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి గురుకుల సొసైటీకి ఐఎఎస్ అధికారిని నియమించాలని, అలాగే సరైన సిబ్బందిని కూడా నియమించాలని కోరారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెంచిన ధరలకు అనుగుణంగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగుల వేతనాలు రెండుసార్లు పెంచిన ప్రభుత్వం, 10సార్లు డిఎను పెంచిందని, కానీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రేట్లు పెంచ లేదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బిసి నాయకులు గుజ్జ కృష్ణ, కోలా జనార్ధన్, పగిళ్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.


# ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

## ● జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహిస్తాం ● మెడికల్ కాలేజీలో 15 శాతం రిజర్వేషన్లు అడిగాం: సింగరేణి డైరెక్టర్ ఎన్.బలరాం



ఏసి ఫంక్షన్ హాల్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్ బలరాం

**నస్పూర్, ప్రభాతవార్త:** సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని సింగరేణి డైరెక్టర్ ఎన్.బలరాం అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్‌సిఓఏ క్లబ్ ఆవరణలో 55 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఏసి ఫంక్షన్ హాలన్ను సింగరేణి డైరెక్టర్ ఎన్.బలరాం శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగరేణి డైరెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఇతర యూనివర్సిటీలు ఇస్తున్నట్లుగానే మెడికల్ కాలేజిలో సింగరేణి ఉద్యోగుల వారసులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగినట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం లాభాలు ఎంత అనేది ఇంకా పూర్తి స్పష్టత రాలేదని, గతంలో కంటే మెరుగైన లాభాలు వస్తాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేవని, వివిధ సంస్థల నుండి రావాల్సిన బకాయిలు వస్తున్నాయని అన్నారు. సింగరేణి సంస్థ సోలార్ విద్యుత్ ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను అత్యంత పారదర్శంగా, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నిర్వహిస్తామని, పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు దళారుల మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం ఫంక్షన్ హాల్ ఆవరణలో డైరెక్టర్ బలరాం, జియం, అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్, ఎస్వోటు డైరెక్టర్ రవి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్వోటు జియం గోపాల్ సింగ్, క్లబ్ సెక్రెటరీ సంతోష్‌కుమార్, డిజియం (సివిల్) శివరావు, డిజియం (పర్సనల్) పి.గోవిందరాజు,ఐకె ఓసిపి పిఓ రాజేశ్వర్ రెడ్డి, ఏజెంట్ సత్యానారాయణ, ఏజియం (ఫైనాన్స్) మరళీధర్, డిజియం (సిహెచ్‌పి) డివి రావు, క్వాలిటీ ఇంచార్జ్ కె.వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న పాల్గొన్నారు.



# గాంధీభవన్‌లో హుసాముద్దీన్‌కు రేవంత్‌రెడ్డి ఘనసన్మానం

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** నిజామాబాద్‌కు చెందిన మహమ్మద్ ముసాముద్దిన్ ఇటీవల జరిగిన కామన్‌వెల్త్ క్రీడలలో బాక్సింగ్ పోటీలలో కాంస్యం పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయనను గాంధీ భవన్‌లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, అనిల్ యాదవ్‌లు పాల్గొన్నారు.

# అన్ని పరిస్థితులను తట్టుకుని నిలబడుతున్న తెలంగాణ

## 'నేషనల్ హ్యాపీనెస్ యూనికార్న్' అవార్డు కార్యక్రమంలో ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్ ఆగస్టు 21 ప్రభాతవార్త :** అన్ని పరిస్థితులను తట్టుకుని నిలబడుతున్న రాష్ట్రం తెలంగాణ అని నిజామాబాద్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అన్నారు. హైదరాబాద్ సమీపంలోని హార్ట్‌ఫుల్‌నెస్ ప్రధాన కేంద్రమైన పచ్చని కాన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్ నెస్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ( హెచ్ఈటి), ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసిటిఈ) భాగస్వామ్యంతో " నేషనల్ హ్యాపీనెస్ యూనికార్న్" అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత మాటాడుతూ అన్నిరకాల పరిస్థితులను తట్టుకుని తెలంగాణ రాష్ట్రం నిలబడుతోంది. ఈ సమయంలో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తలసరి ఆదాయం అవసరాలను సమర్థించగల బలమైన వ్యవస్థను ఏర్పరచుకోవాలని గుర్తించడం జరిగింది. ఈ దిశగా హార్ట్‌ఫుల్ నెస్ మరియు హ్యాపీనెస్ యొక్క ప్రాముఖ్యతను అవి అందించగల బలమైన పునాదిని కూడా మేము గుర్తించాము. తెలంగాణ హృదయం ఆనంద నాదానికి నాట్యం చేయాలి" అని కల్వకుంట్ల కవిత అన్నారు. ఈ కార్యక్రమాన్ని తాము కేవలం తెలంగాణ వరకే సమర్థించడం లేదని, హెచ్ఈటి, ఏఐసిటీఈ , యువర్ న్ లైఫ్ లదితరాల సహకారంతో ఇది భారతదేశం మొత్తాన్ని ప్రభావితం చేయగలదని అని ఎంఎల్‌సి కవిత అన్నారు. అంతకు ముందు తెలంగాణకు చెందిన ముఫకమ్ జా కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, సెయింట్ మార్టిన్ అండ్ సెయింట్ మేరీ గ్రూప్ ఆఫ్ ఇన్స్‌ట్యూషన్‌కు హార్ట్‌ఫుల్‌నెస్ అవార్డులు లభించాయి. అవే కాకుండా లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (పంజాబ్ ), మనిపాల్ వర్సిటీ జైపూర్ రాజస్థాన్ , జైపూరియా ఇన్స్‌ట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ రాజస్థాన్, ఆర్యన్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చండీఘడ్ , మణిపూర్ యూనివర్సిటీ ఎస్‌జిటి యూనివర్సిటీ ( హర్యానా)కు హార్ట్‌ఫుల్ నెస్ అవార్డులు లభించాయి. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితతో పాటు శ్రీ రామచంద్ర మిషన్ అధ్యక్షులు హెచ్ఈటి వ్యవస్థాపకులు కమలేష్ పటేల్ (దాజీ ), ఏఐసిటిఈ ఛైర్మన్ అనిల్ సహస్రబుద్ధి, ఇంకో యువర్ వన్ లైఫ్ కు సృష్టికర్త యోగి కొచార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. వివిధ సంస్థల నుండి పలువురు వైస్ ఛాన్స్‌లర్లు, డైరెక్టర్లు భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్లు ఏమయ్యాయి.. టిఆర్ఎస్ సర్కారుపై బిజెపి నేత విజయశాంతి సెటైర్లు

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్త పెన్షన్ల ప్రకటనలపై బిజెపి నాయకురాలు విజయశాంతి సెటైర్లు వేశారు. కొత్త పెన్షన్‌దారులు మరో నెల రోజులు ఎదురుచూడక తప్పేలా లేదంటూ సోషల్ మీడియా వేదికగా టిఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆగస్టు 15 నుంచి కొత్త పెన్షన్లు పంపిణీ చేస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించినా అవి అక్టోబరు ఖాతాలో పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. ప్రస్తుతానికి ఊరికి ముగ్గురు, నలుగురు చొప్పున మండలానికి 48మందిని ఎంపిక చేసి వారికి మాత్రమే ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేశారన్నారు. కొత్త పెన్షన్‌దారులు మరో నెల రోజులు ఎదురు చూడక తప్పేలాలేదన్నారు. ఎంపిడిఓల లాగిన్‌లో అప్రూవల్ అయిన ఉన్న 3.30లక్షలమంది జాబితాను ఇప్పుడు మరోసారి వెరిఫై చేస్తున్నారన్నారు. 57సంవత్సరాలు నిండినోళ్లందరికి ఆసరా పెన్షన్ల కోసం గతయేడాది, అక్టోబరులో రెండుదరఖాస్తులను తీసుకుందన్నారు. ఆ సమయంలో దాదాపు 10లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. కానీ తీసుకున్న దరఖాస్తులను ఇప్పటి వరకు వాటిని వెరిఫై చేయలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సిటీ పోలీసు గస్తీ వ్యవస్థ మరింత పరిపుష్టి

## బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ పిఎస్‌లకు అదనపు పెట్రోలింగ్ వాహనాలు

### పరిధులు ఎక్కువగా ఉన్న పిఎస్‌ల గస్తీ వాహనాలకు అదనపు ఇంధనం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** సిటీ పోలీసు విభాగంలో గస్తీ పోలీసింగ్‌ను మరింత పటిష్టం చేసేందుకు కమిషనర్ ఆనంద్ నడుం బిగించారు. ఇప్పుడున్న వ్యవ స్థను పరిశీలించి దీనిని పటిష్టం చేసేందుకు ఏర్పాటు చేసిన ఉన్నతాధికారులతో కూడిన కమిటీ సిఫార్సు లకు ఆయన ఆమోదం తెలిపారు. గస్తీ పోలిసింగ్ ను పటిష్టం చే సే క్రమంలో పెద్ద సంఖ్యలో కాలనీలు, బస్తీలు వున్న బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లకు అదనంగా మరికొన్ని పెట్రోలింగ్ వాహనాలను కేటాయించారు. ఈ రెండు పోలీసు స్టేషన్లలో కేసుల సంఖ్య ఎక్కువగా వుంటుండడం, కంట్రోల్ రూంకు వస్తున్న 100 కాల్స్‌లో వీటి పరిధిలోనే అధికంగా వుంటుండడంతో ఈ నిర్ణ యం తీసుకున్నారు. దీంతో ఈ రెండు పోలీసు స్టేషన్లకు ఇప్పుడున్న గస్తీ వాహనాలతో పాటు కొత్తగా మరికొన్ని వాహనాలు చేరనున్నాయి. కొత్త గస్తీ వాహనాలతో పా టు అదనపు సిబ్బందిని కూడా మంజూరు చేయడంతో ఇక్కడ గస్తీ వ్యవస్థ మరింత పరిపుష్టి కానుంది. ఫిర్యాదులు అందిన వెంటనే నిమిషాల వ్యవధిలోనే గస్తీ పోలీసులు ఘటనా స్థలాలకు చేరుకునేందుకు ఈ వాహనాలు దోహదం చేయనున్నాయి.

కాగా దీంతో పాటు నగరంలోని మరికొన్ని పోలీసు స్టేషన్లకు పరిధులు ఎక్కువగా వు ండడం తెలిసిందే. ఈ పోలీసు స్టేషన్లలో గస్తీ వాహనాలు వున్నా గస్తీని పెంచేందుకు అదనంగా పెట్రోల్, డీజిల్ అవసరం కావాల్సి వుంది. అయితే ఇప్పటి వరకు అం దుతున్న ఇంధనంతో పరిమితంగానే గస్తీని నిర్వహిస్తూ వచ్చారు. తాజాగా పరిధులు ఎక్కువగా వున్న పోలీసు స్టేషన్ల గస్తీ వాహనాలకు అదనంగా మరింత ఇంధనం ఇ చ్చేందుకు కొత్వాల్ నిర్ణయించారు. సిటీ పోలీసు గస్తీ వ్యవస్థను ప్రక్షాళన చేసేందుకు ఏర్పాటైన కమిటీకి సాయుధ బలగం జాయింట్ సిపి కార్తికేయ నేతృత్వం వహించగా ఇందులో సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్, టెక్నికల్ విభాగం డిసిపి సతీష్, మోటారు వాహనాల విభాగం అదనపు డిసిపి బుర్హాన్ అలీలు సభ్యులుగా వు న్నారు. గడచిన ఏడాది కాలంగా సిటీ పోలీసు విభాగం గస్తీ వ్యవస్థ తీరు తెన్నులను ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు డయల్ 100కు వచ్చిన ఫోన్ కాల్స్, ఈ కాల్స్‌కు పోలీసుల స్పందన, ఎంత సమయంలో ఘటనా స్థలాలకు వెళ్లిందనే వివరాలను తెలుసుకుంది. ఇదే సమయంలో పరిధులు ఎక్కువగా వున్న పోలీసు స్టేషన్లు, ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్న పోలీసు స్టేషన్లకు అదనపు సౌకర్యాల ఏర్పాటుపై సిఫార్సు లు చేసింది.

# పంట మార్పిడితో 29 లక్షల ఎకరాల్లో వరి పంట నష్టం

## టిఎస్‌లో తగ్గిపోతున్న వరి సాగు విస్తీర్ణం

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** తెలంగాణలో పంటల సాగు విధానంలో గణనీయమైన మార్పు చోటు చేసుకోవడంతో ఒక్క డాదిలోన 29 లక్షల ఎకరాల్లో వరిపంట నష్టం వాటిల్ల నుందని అంచనా. గత వానాకాలం సీజనులో 62 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా, ప్రస్తుత వానాకాలం సీజనులో దాన్ని 12 లక్షల ఎకరాలకు కోతపెట్టి 50 లక్షల ఎకరాలకు వ్యవసాయ శాఖ పరిమితం చేసింది. అయితే అందులో కూడా 24 లక్షల ఎకరాలకు పైగా వరి సాగు కాలేదు. ఇప్పటి వరకూ కేవలం 26 లక్షల ఎకరాల్లోనే నాట్లు వేయడం జరిగిందని అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. ఇక యాసంగి సీజనులో 17 లక్షల ఎకారాల్లో వరి సాగు విస్తీర్ణం తగ్గింది. మరోపక్క వరి సేకరణ సమస్యలు, ఇతర రాష్ట్రాల్లో బియ్యానికి తక్కువ డిమాండ్ ఉన్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ ఇతర పంటల సాగుకు రైతులను మళ్లించే ప్రయత్నం చేస్తున్నా దాని ప్రభావం పెద్దగా కన్పించ లేదు. ఇందులో భాగంగా ఈ వానాకాలం సీజనులో కొత్త సాగు ప్రణాళిక ప్రకారం సింహభాగంగా పత్తి 70 నుండి 75 లక్షల ఎకరాల వరకూ సాగు చేయాలని రైతుల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించింది. అయితే ఇంత వరకూ 48లక్షల ఎకరాలకే పరిమితమై గత ఏడాది కన్నా 3 లక్షల ఎకరాలకు తగ్గడంవిశేషం. కాగా ముడి బియ్యం కొనుగోళ్లపై కేంద్రం, రాష్ట్రం మధ్య నెలకొన్న వివాదం కారణంగా గత యాసంగి సీజనులో వరి సాగు తగ్గింది. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రాష్ట్రంలో చాలా మంది రైతులు ఒత్తిడికి సైతం గురాయ్యరు. దీంతో వరిని పండించకూడదని పలువురు రైతులు నిర్ణయించుకున్నారు. దీనికి తగినట్లుగా ప్రత్యేకించి ఉడకబెట్టిన బియ్యం సేకరణపై స్పష్టత లేదు. అధికారిక లెక్కల ప్రకారం 2014-2015 మధ్య రాష్ట్రంలో వరి విస్తీర్ణం ఆరు రెట్లు పెరిగింది. ఆ సమయంలో దాదాపు 25 లక్షల టన్నుల వరి ఉత్పత్తి జరిగింది. అదే 2021-22 సీజనులో ఈ సంఖ్య 1.41 కోట్ల టన్నులకు పెరిగింది. ఈ నేపథ్యంలో అధిక వరిని ఉత్పత్తి చేసే రాష్ట్రంలో మొత్తం రెండు మిలియన్ టన్నుల వరి దిగుబడి వచ్చింది. అయితే ఇప్పుడా పరిస్థితులు లేవని, వరి సాగు విస్తీర్ణం రాను రాను తగ్గిపోతోందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.

# త్యాగరాయ గానసభ కొత్త పాలకవర్గం

## అధ్యక్షుడుగా కళా విఎస్.జనార్ధనమూర్తి ఏకగ్రీవం



ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రాన్ని అందుకుంటున్న త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 21 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవిదేశాల్లో ప్రసిద్దిగాంచిన నగరంలోని త్యాగరాయ గానసభ నూతన పాలక వర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా తిరిగి కళావిఎస్.జనార్ధనమూర్తి తిరిగి ఎన్నికయ్యారు. 2027 వరకు పాలకవర్గం కొనసాగుతుంది. పోటీలో ఎవరూ లేకపోవడంతో జనార్ధనమూర్తి ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించిన పేరివెంకటరమణ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదివారం గానసభలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళావిఎస్. జనార్ధనమూర్తి మాట్లాడుతూ త్యాగరాయ గానసభ కళలకు నిలయంగా పేరును సంపాదించి మరింత ఉన్నతంగా తీరి చ్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రస్తుతం కళాసంస్థలకు 4 హాల్స్ ఉచితంగా ఇవ్వడం, వివాహాలకు ఆర్థికంగా వెనుకబడిన కులాలకు కల్యాణవేదికను అందించడం, ఉచిత సంగీత, నృత్యశిక్షణలు కొనసాగుతాయని ప్రకటించారు. అన్ని కళా సాంస్కృతిక సంస్థలు, గానసభ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపార. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా కళావిఎస్.జనార్ధనమూర్తి, ప్రధాన కార్యదర్శులుగా కళా శారదా దీక్షితులు, కోశాధికారిగా కళావిఎస్ఆర్.మూర్తి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జి.విద్యాసాగర్, మేధా, కె.జంగంరావుగౌడ్, కళాశ్రీమహాలక్ష్మి, సంయుక్త కార్యదర్శులుగా కళా పద్మజనీలిమ, తాళ్ళపల్లి చక్రపాణి, ఎస్.వి.శ్రీనివాస్‌లు, కార్యవర్గసభ్యులుగా టి.శంకరనారాయణ, జి.గీతాదేవి, కళా కామేశ్వరి, బండి శ్రీనివాస్, కెఎస్ఆర్‌వి.మహేశ్వరి, సుజాతరాణి, కళా వెంకట సాయి పవన్, కళావిఎస్.దత్తాత్రేయ సుబ్బారావు, బండి నాగజ్యోతి, భమిడి ఉష ఎంపికైనవారిలో ఉన్నారు. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల పర్యవేక్షణాధికారి పేరి వెంకటరమణ అందించారు. ఇదే కార్యక్రమంలో త్యాగరాయ గానసభలో జరిగే అన్ని కార్యక్రమాలు వీక్షించేందుకు వీలుగా యూట్యూబ్ ఛానల్ ను జనార్ధనమూర్తి ప్రారంభించారు. జనార్ధనమూర్తి ప్యానల్ ఎన్నికకావడం పట్ల తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు హర్షం ప్రకటించారు. కరోనా సమయంలో గానసభ సిబ్బందికి జీతాలు చెల్లించి ఏ ఒక్కరిని తొలగించకపోవడ విశేషమన్నారు. పలు సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు డాక్టర్ వంశీ రామరాజు, కేంద్ర సాహిత్య అకాడమి సభ్యురాలు డాక్టర్ ఎస్‌పి.భారతి, కళాపోషకులు డాక్టర్ అరిగపూడి విజయ్‌కుమార్ అభినందనలు తెలిపారు.

# నేతల మధ్య మళ్లీ ఫ్లెక్సీవార్: బిజెపి వర్సెస్ టిఆర్ఎస్

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కేంద్రమంత్రి అమిత్ షా మునుగోడు పర్యటన నేపథ్యంలో మళ్లీ రెండు పార్టీల మధ్య ఫ్లెక్సీ వార్ మొదలైంది.మరోసారి ఆదివారం టిఆర్ఎస్ వర్సెస్ బిజెపి మరోసారి ఫ్లెక్సీలు రోడ్లపై కనిపించాయి. కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన సంద ర్భంగా నగరంలో పలుచోట్ల తడిపార్ కౌన్ హై అనే హ్యాష్ ట్యాగ్‌తో పోస్టర్లు కనిపిస్తున్నాయి. వెనక్కి తిరిగిపోతున్న వ్యక్తి ఎవరో గుర్తుపట్టారా? అంటూ వ్యంగ్యంగా పోస్టర్లు కనిపించాయి. మరోవైపు అన్ బ్రేకబుల్ తెలంగాణ పేరుతో సిఎం కెసిఆర్ పేరుతో రూపొందించిన వీడియోలు సైతం సోల్ మీడియాలో దర్శనంఇస్తున్నాయి. వైఎస్ఆర్ పేరుతో ఈ వీడియోలు ప్రద ర్శిస్తున్నారన్నారు. హైదరాబాద్‌కే గర్వకారణంగా చెబుతున్న తీగల వంతెన, టి హబ్, ఇటీవల సిఎం కెసిఆర్ ప్రారంభించిన కమాండ్ కంట్రోల్ కేం ద్రంతో సమాభారీగా నగరంలో సిఎం కెసిఆర్ ఫ్లెక్సీలు, కటౌలు కనిపి స్తున్నాయి. వీటి వద్ద ఓ వ్యక్తి నిల్చుని అన్‌బ్రేకబుల్ తెలంగాణ అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తున్న వీడియోలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

# నేడే పంటల ఎంఎస్పీపై కమిటీ భేటీ

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధరలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ ఈ నెల 22వ తేదీన తొలిసారిగా భేటీ అవుతోంది. వివిధ రాష్ట్రాల నుండి 29మంది కలిగిన ఈ కమిటీలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఆర్థిక వేత్తలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అధికారులు, రైతు సంఘాల నేతలు ఈ కమిటీలో ఉన్నారు. తొలిసారిగా భేటీ అవుతున్న ఈ కమిటీ వివిధ రాష్ట్రాల్లో పంటల సరళి, సాగు నిమిత్తం అయ్యే పెట్టుబడి వ్యయం వంటి అంశాలపై చర్చించనుంది.అంతేకాకుండా కనీస మద్దతు ధరలతోపాటు, జీరో బడ్జెట్ వ్యవసాయం, పంటల మార్పిడి వంటి అంశాలు గూర్చి ప్రస్తావనకు రానుంది. కమిషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్ అండ్ ప్రైసెస్‌కు మరింత స్వయం ప్రతిపత్తి కల్పించేందుకు సూచనలు చేయనుంది. అవసరాలకు అనుగుణంగా వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసే అంశాలపై కూడా ఈ కమిటీ సలహాలు ఇవ్వనుండి.అలాగే ప్రకృతివ్యవసాయం,పంటల మార్పిడికి కూడాసలహాలు,సూచనలను కేంద్రానికిఈకమిటీ సిఫార్సు లను చేయనుంది.

# స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలకు ముహూర్తం ఖరారు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :** గ్రామదేవత శ్రీస్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలకు ముహూర్తం నిర్ణయించారు. స్వేచ్ఛావతి ఆలయ అభివృద్ధి కమిటీ ప్రత్యేక సమావేశం ఆదివారం ఆలయ ఆవరణలో జరిగింది. ఒడిశా పురోహితులు అశోక్‌కుమార్ పాడి ముహూర్తాలను కమిటీకి సూచించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 17 నుంచి మే 15 వరకు నెల రోజుల పాటు సంబరాలు నిర్వహించుకోవచ్చునని తెలిపారు. 17 సోమవారం రాత్రి అమ్మవారిని గ్రామానికి తీసుకు వచ్చి తిరిగి 15 సోమవారం రాత్రి ఆలయంలోకి ప్రవేశించే విధంగా ముహూర్తాలు వెల్లడించారు. సంబరాలకు సంబంధించి మార్చి 27న శుభరాట వేసేందుకు మరో ముహూర్తాన్ని వెల్లడించారు. ఇందుకు గాను ఆలయ కమిటీ గ్రామస్తులతో మరో సమావేశం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చందాల వసూళ్ల కోసం వ్యాపారస్తులకు హుండీలను అందజేశారు. శుభరాట వేసిన తర్వాత ఎవరూ పెళ్లిళ్ల ముహూర్తాలు నిర్వహించకూడదని, ఇంటిదేవత సంబరాలు నిర్వహించకూడదని, శుభరాట నుంచి సంబరాల ముగింపు వరకు ఆ తేదీలు మినహాయించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని కమిటీ తెలిపింది.

# గెస్ట్ లెక్చరర్ల నియామకానికి ఇంటర్వ్యూలు

**పాలకొండ, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలతో గెస్ట్ లెక్చరర్ల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు పాలకొండ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ జి.జనార్ధననాయుడు శనివారం తెలిపారు. రాజనీతిశాస్త్రం-1, రసాయిన శాస్త్రం-1, లైబ్రేరియన్-1, ఫిజికల్ డైరెక్టర్-1 ఆంగ్ల మాద్యమములో బోధించేందుకు ఆహ్వానిస్తున్నామన్నారు. పిజిలో 55శాతం మార్కుల కంటే అధికంగా వుండేవారు అర్హులని, పిహెచ్‌డి/నెట్/స్లెట్, పరిశోధన వ్యాసాల ప్రచురణ, కంప్యూటర్ పరిజ్ఞానం, ఆన్‌లైన్ బోధనాసామర్థ్యం, అనుభవం కలిగినవారు ఈ పోస్టులకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు 14,400 రూపాయలు వేతనం వుంటుందని, అర్హత కలిగిన ఈనెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు బయోడేటా, పాస్‌పోర్ట్ ఫోటోను తమ వెంట తెచ్చుకుని హాజరు కావాల న్నారు. రసాయిన, రాజనీతిశాస్త్రాలకు ఉదయం 10 గంటలకు లైబ్రేరియన్, పిడి పోస్టులకు మధ్యాహ్నాం 2 గంటలకు ఇంటర్వ్యూలు వుంటాయని ప్రిన్సిపాల్ జనార్ధననాయుడు స్పష్టం చేశారు.

# మెట్టూరులో యువతి అదృశ్యం



**కొత్తూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలంలో యువతి అదృశ్య మైన ఘటన చోటు చేసుకుంది. వివరా ల్లోకి వెళితే కొత్తూరు మండలం మెట్టూరు సెంటర్‌లో గత ఆరు నెలలుగా నివాసముంటూ పాన్‌షాప్ నడుపు తున్న నెమలపురి గోవర్ధనరావు పద్దెనిమిదేళ్ల కుమార్తె నెమలపురి ప్రవల్లిక శనివారం మధ్యాహ్నాం 2 గంటల సమయంలో ఇంటి వద్ద నుంచి అదృశ్యమైనట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ప్రవల్లిక తండ్రి ఫిర్యాదు చేసినట్లు కొత్తూరు ఎస్సై మురపాక గోవింద స్థానిక విలేకర్లకు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గోవర్ధనరావు ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం ఇంటి వద్ద నుంచి బయలుదేరి షాపుకు వెళ్లారు. తన భార్య కళ్యాణి యధావిధిగా మధ్యాహ్నాం ఒంటిగంట సమయంలో భోజన క్యారేజ్ పట్టుకుని షాపు వద్దకు వచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. భర్తకు భోజనం ఇచ్చి తిరిగి మధ్యాహ్నాం 2 గంటలకు కళ్యాణి ఇంటికి చేరి చూడగా తన కూతురు ప్రవల్లి ఇంటి వద్ద లేకపోవడంతో వెంటనే షాపు వద్దకు వచ్చి విషయం తెల్పగా భార్యాభర్తలిద్దరూ కలిసి చుట్టుప్రక్కల వారికి, గ్రామంలో తెలిసిన వారికి కుమార్తె కోసం ఆరా తీసారు. అయినా కనిపించలేదని పలువురు చెప్పడంతో చుట్టాలకు బయట గ్రామాల్లో తెలిసిన వారికి కూడా వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో ప్రవల్లిక తండ్రి గోవర్ధనరావు ఏమిచేయాలో తోచక చివరకు పోలీసులను సంప్రదించి కూతురు ఆచూకీ కోసం స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు కొత్తూరు ఎస్సై మురపాక గోవింద స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ప్రవల్లిక తండ్రి గోవర్ధనరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇదిలా ఉండగా మెట్టూరుకు వలస వచ్చి నివాసముంటున్న నెమలపురి గోవర్ధనరావుది వీరఘట్టం మండలం పనసనందివాడ గ్రామంగా తెలిసింది. గోవర్ధనరావుకు ఇద్దరు సంతానం. కుమారుడు తో పాటు ప్రవల్లిక ఇంటర్మీడియెట్ చదివి ఇంటి వద్దనే ఖాళీగా ఉన్నట్లు తెలిసింది.

# జీడి చెట్టుకు ఊరేసుకుని వృద్ధుడు మృతి



**సంతబొమ్మాళి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** సంతబొమ్మాళి మండలం మలగాం పంచాయతీ ఉదయపురం గ్రామానికి చెందిన ఇప్పిలి మల్లేసు (74) ఆదివారం ఉదయం సురాడవనిపేట సముద్రం ఒడ్డున జీడితోటల్లో చెట్టుకు ఉరేసుకుని మృతి చెందాడు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు తన బావ కర్రి బారికయ్యతో కలిసి ఈ నెల 20న గొర్రెలు తోలుకుని మందతో వెళ్లాడు. స్నానానికి వెళ్లి వస్తానని తన బావ బారికయ్యకు చెప్పి తిరిగి రాలేదు. ఈ సమాచారం తెలుసుకున్న మృతుని చిన్న కొడుకు ఇప్పిలి గంగయ్య చుట్టు ప్రక్కల గ్రామాలు, తోటలు వెతుకుతుండగా ఎరుపల్లి తాతయ్య జీడితోటలో జీడిచెట్టుకు ఉరేసుకుని తండ్రి శవమై కనిపించాడు. వెంటనే మృతుని కుమారుడు సంతబొమ్మాళి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతునికి భార్య వీరమ్మ, నలుగురు పిల్లలున్నారు. పోలీసులు శవపంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం నిమిత్తం కోటబొమ్మాళి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై సంతబొమ్మాళి పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అర్క ప్లేవుడ్ హార్డ్‌వేర్ షాపును ప్రారంభించిన ధర్మాన



**శ్రీకాకుళం, ఆగస్టు 21 ప్రభాతవార్త :** శ్రీకాకుళం పట్టణంలోని పెద్దపాడు రోడ్డులో ఆర్క ప్లేవుడ్ మరియు హార్డ్‌వేర్ షాపును శ్రీకాకుళం శాసన సభ్యులు, రాష్ట్ర రెవెన్యూ శాఖామంత్రి, ధర్మాన ప్రసాదరావు నూతనంగా ప్రారంభించారు. ఆదివారం షాపు ప్రొప్రైటర్ వూణ్ణ కామేశ్వరరావు ఆహ్వానం మేరకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన మంత్రి ధర్మాన షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ వూణ్ణ కామేశ్వరరావు మాట్లాడుతూ తమ వద్ద మేకుల వద్ద నుండి అన్ని రకాల హార్డ్‌వేర్‌కు సంబంధించిన సామాన్లు లభిస్తాయని, తమ వ్యాపారాభివృద్ధికి సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ ప్రారంభోత్సవంలో మంత్రి ధర్మానతో పాటు రణస్తలం ఎన్ఇఆర్ వ్యవస్థాపకులు నడికుదుటి ఈశ్వరరావు, విశాఖపట్నం శ్రీజ అమిరేట్స్ డైరెక్టర్ రాజ్‌కుమార్ అగర్వాల్, షాపు యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంతబొమ్మాళి వాలంటీర్ మృతి



**సంతబొమ్మాళి, ఆగస్టు 21 ప్రభాతవార్త** మండల కేంద్రం సంతబొమ్మాళి గ్రామానికి చెందిన వాలంటీర్ తెలుగు రమేష్ (27) ఆదివారం మృతి చెందారు. గత కొన్ని రోజులు కిందట అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకుని వచ్చి విధులు నిర్వహిస్తుండే వారు. కాగా గత రాత్రి ఆరోగ్యం విషమించడంతో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు వాలంటీర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. సహచర వాలంటీర్ చనిపోయిన విషయం తెలుసుకున్న తోటి వాలంటీర్లు వెళ్లి అంతిమ సంస్కరణ దగ్గరుండి నిర్వహించారు.

# వృధాగా పోతున్న తాగునీరు..!

## - కారకులపై చర్యలేవి



**ఆమదాలవలస, ఆగస్టు 21 ప్రభాతవార్త :** ఎందరో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించి అందరికీ సక్రమంగా తాగునీరు అందేలా చర్యలు చేపడతుంది. కొందరు అక్రమార్కులు వాటిని దుర్వినియోగపరిచేలా వ్యవహరించడంతో తాగునీరు వృధాగా పోతుంది. సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు రాజకీయ ఒత్తిళ్లతో మిన్నకుండంపై విమర్శలు వినిపిస్తున్నాయి. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా కొందరు అక్రమార్కులు అక్కడి ప్రభుత్వ స్థలంలో నిర్మాణం చేపట్టేందుకు తవ్వకాలు చేపట్టారు. దీంతో అక్కడ ఉన్న తాగునీటి పైప్‌లైన్‌కు రంధ్రం పడింది. దిగువ ఉన్న ప్రాంతాలకు తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గునపం పోటుతో రంధ్రాలను పైపులైనుపై మట్టిని కప్పినప్పటికి తాగునీరు వృధాగా పోతుంది. స్థానికులకు తాగునీరు లేక ఇంత జరుగుతున్నా రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు సంబంధిత వ్యక్తులపై కనీస చర్యలు చేపట్టకపోవడంతో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై మున్సిపల్ అధికారులను వివరణ కోరగా సంబంధిత వ్యక్తుల ద్వారా కొత్తగా పైపులు వేసి మట్టి పూడ్చుమని వివరించారు. పాలకులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని సర్వత్రా కోరుతున్నారు.

# మహిళల భద్రతకే దిశా యాప్



**వీరఘట్టం, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మహిళల భద్రతకే రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని అందులో భాగమే దిశయాప్ ని ప్రారంభించడం జరిగిందని ఎస్సై ఎం.హరికృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించిన సందర్భంగా మాట్లాడారు. ఆపదలో ఉన్న మహిళలను ఆదుకునేందుకు దిశ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దిశ యాప్‌ను ఎలా ఉపయోగించాలి, ఏ విధంగా డౌన్‌లోడ్ చేసుకోవాలి అనే అంశాలపైన ప్రజలకు ప్రత్యేక తర్ఫీదునిచ్చారు. పోలీసు, మహిళా పోలీస్ యంత్రాంగమంతా పోటాపోటీగా దిశ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించే పనిలో నిమగ్నమయ్యారు. ప్రధాన కూడలిలో బృందాలుగా విడిపోయి ప్రజల వద్ద ఉన్న మొబైల్‌లో దిశ యాప్‌ను వారే స్వయంగా డౌన్‌లోడ్ చేసి ఎలా ఉపయోగించాలో అర్థమయ్యే రీతిలో వారికి వివరిస్తున్నారు. శనివారం వీరఘట్టం అంతా దిశ యాప్‌పై పెద్ద పండగ వాతావరణం కనిపించినట్లయ్యింది.

# లోకేష్‌బాబుకి ఘన స్వాగతం పలికిన ఎంజీఆర్



**పాతపట్నం, ఆగస్టు 21 ప్రభాతవార్త :** శ్రీకాకుళం జిల్లాలో పలు ప్రైవేటు కార్యక్రమాలకు హాజరవ్వడానికి వస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబుకి పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు విశాఖపట్నం విమానాశ్రయంలో కలిసి గజమాలతో సత్కరించి, ఘనస్వాగతం పలికారు. ఆయనతో పాటు 5 మండలాలకు చెందిన ఎంజీఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

**వీరఘట్టం, ఆగస్టు 21 ప్రభాతవార్త :** వీరఘట్టం మండలంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీలు తప్పనిసరిగా అనుమతులు పొందాలని స్థానిక ఎస్సై ఎం.హరికృష్ణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మీసేవ కేంద్రాల్లో, సచివాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. నిమజ్జన తేదీల్లో తప్పనిసరిగా స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. కేవలం మైక్‌సెట్‌లకు మాత్రమే పరిమితం ఉంటుందని, మైక్‌సెట్ ఉన్న వారు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. డీజేలకు ఎటువంటి అనుమతి లేదని, అలా చేస్తే సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ



**కోటబొమ్మాళి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలంలోని కురుడు పంచాయతీ మెండపేట ప్రాథమిక పాఠశాలలో పలు అభివృద్ధి పనులకు ఎంపిటిసి చుక్క లోకనాధం ఆదివారం భూమి పూజ చేశారు. ఈ మేరకు 11లక్షల 94వేల రూపాయల వ్యయంతో పాఠశాల అదనపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణాలకు ఆయన భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోతి చిన్నారావు, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ ప్రధానోపాధ్యాయులు, వార్డు సభ్యులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# బెజ్జి గ్రామ్ములో దివ్యజీవన సత్సంగ సమావేశం



**పాలకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త :** పాలకొండ మండలం బెజ్జి గ్రామంలో వావిలపల్లి సత్యంన్నాయుడు ఆధ్వర్యంలో దివ్యజీవన సత్సంగ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి పాలకొండ సత్యసాయి ప్రతినిధి ఎన్‌వి.రమణ పాల్గొని ప్రసంగించారు. భక్తులలో నాలుగురకాలుగా వుంటారని శారీరక, మానసిక సంతాపాలకు గురైన వారు, శుభకర్మలను కోరుకునేవారు, ఐహిక సుఖములపై ఆసక్తి వీడి పరమాత్మతత్వ జ్ఞానం పొందగలిగేవారు, పరమాత్మ ప్రాప్తి పొందిన జ్ఞానులని తెలిపారు. అయితే అందరికంటే జ్ఞాని గొప్పవాడని, జ్ఞాని వద్దే భగవంతుడు వుంటాడని ఉద్బోదించారు. అనంతరం నారాయణ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో జె.జగ్గారావు, సేవానంద్, కె.పాపినాయుడు, అబోతుల తవిటినాయుడు, సతివాడ త్రినాధస్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఖోఖో జిల్లాస్థాయి జట్లు ఎంపిక



**ఇచ్ఛాపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :** ఖోఖో సబ్‌జూనియర్ బాలబాలికల జిల్లాస్థాయి జట్లు ఎంపిక జరిగింది. జిల్లాలో వివిధ పాఠశాలల నుంచి 179 మంది విద్యార్థులు హాజరయ్యారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కెజిహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉలాల కోదండరాం, కౌన్సిలర్ పిలక ఈశ్వరి, ఆదిరెడ్డి, రోటరీ అసిస్టెంట్ గవర్నర్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, బాలికల కళాశాల హెచ్ఎం పద్మవల్లి, రోటరీ అధ్యక్షులు ఎం.నవీన్‌కుమార్, యువసూర్య అధ్యక్షులు ఎం.రాంబాబు, తిప్పన రమణారెడ్డి, బత్తిన నాగరాజు, రాష్ట్ర పిఇటి సంఘం కార్యదర్శి తవిటయ్య, ఎపి అథ్లెటిక్ అసోసియేషన్ కన్వీనర్ హరిబాబు, సాదు శ్రీను, పద్మనాభంరెడ్డి, కృష్ణయ్య, యాదవరావు, కురిమినాయుడు, ధర్మరాజు, వజీర్, లత, ఊర్మిళ, గణేష్, శ్రీనివాస్, సాజన్, శారద, రత్నం, మధు, నిరాకర్, రఘు, చిరంజీవి, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాకుళం వార్త 25

సోమవారం 22 ఆగస్టు 2022


# ఆంధ్రరాష్ట్రం మీ బాబు జాగీరా?




**పలాస, ఆగస్టు 21 ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రం మీ బాబు జాగీరా అని తెదేపా నాయకుడు నారా లోకేష్‌పై రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. పలాస నియోజకవర్గ కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నీవెవరు? నీది ఏ నియోజకవర్గమని ప్రశ్నించారు. నీ తండ్రి కూడా ఓ మత్స్యకారుని చేతిలో ఓడిపోబోతున్నారని జోస్యం చెప్పారు. పలాసలో భూ ఆక్రమణల అంశమై వారి పార్టీ నాయకుడ్ని ఓదార్చేందుకు వస్తున్న లోకేష్ ముందుగా ఒకటి తెలుసుకోవాలని ఇప్పుడు మాది మాది అని జబ్బలు చరిచి చెప్పుకుంటున్న తెలుగుదేశం పార్టీని ఆక్రమించుకోలేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు అక్రమంగా ముఖ్యమంత్రి అయ్యారని దెప్పిపొడిచారు. జగన్మోహన్‌రెడ్డికి ఛాలెంజ్ చేసే స్థాయి లోకేష్‌కు లేదని మండిపడ్డారు. అలాగే పలాసలో వైసిపి చేపట్టిన నిరసన ర్యాలీని ప్రస్తావిస్తూ తమ శ్రేణులు సమన్వయం పాటించారని, పోలీసులను అభినందించాలన్నారు. అలాగే ప్రతిసారి పశువు పశువు అని తనను ప్రతిపక్ష నాయకురాలు సంభోదించడం బాధ పడుతున్నట్లు వెల్లడించారు.

# గూనభద్రలో బాలిక అనుమానాస్పద మృతి



**కొత్తూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త :** కొత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని గూనభద్ర గ్రామంలో 12 ఏళ్ల బాలిక కొరికాన సుశ్మిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఈ బాలిక కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతోంది. మంచంపై అనుమానాస్పదస్థితిలో ఉండడం చూసిన యుద్దంశెట్టి సాయికిరణ్ అనే యువకుడు అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరిస్థితి చూడగా అప్పటికే బాలిక చనిపోయినట్లు గుర్తించి వారికి తెలియజేశారు. ఈ మేరకు ఆ యువకుడు మరియు అంబులెన్స్ సిబ్బంది పోలీసులకు రిపోర్టు చేశారు. ఎస్సై మురపాక గోవింద సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా పదేళ్ల క్రితం తల్లి జయలక్ష్మి చనిపోయింది. తండ్రి శ్యామలరావు కూలి పనులకు రాజమండ్రి వద్ద నల్లజర్ల వెళ్లి కూలీ పనులు చేసుకుంటున్నారు. బాలిక సుస్మిత నానమ్మ వద్ద చదువుకుంటుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తూ పోస్టుమార్టం కోసం తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి



**శ్రీకాకుళం క్రైం, ఆగస్టు 21 ప్రభాతవార్త :** శ్రీకాకుళం ఒకటోపట్టణ పోలీస్‌స్టేషన్ సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరి రక్షణకు పాటుపడతానని సిఐ ఎల్.సన్యాసి నాయుడు పేర్కొన్నారు. తొలుత అరసవల్లి శ్రీసూర్యనారాయణ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం వన్‌టౌన్ స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమ దందాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మహిళల రక్షణకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఎవరైనా ఊర్లకు వెళ్లేటప్పుడు సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందిస్తే.. ఆ ఇంటికి పోలీసుల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి తమ పోలీస్‌స్టేషన్ నుంచి నిఘా ఉంచుతామన్నారు. గుట్కా, పేకాట, ఖైనీ, ఇసుక వంటి అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేద న్నారు. ఈయన గతంలో విశాఖపట్నం ఇంటిలిజెన్స్ విభాగంలో రణస్థలం ఎస్ఐగా, సిసిఎస్ సిఐగా విధులు నిర్వహిం చారు. గతంలో ఇక్కడ పనిచేసిన సిఐ అంబేద్కర్ విశాఖ పట్నం విఆర్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో సన్యాసినాయుడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ ప్రవల్లిక, రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ విజయ్‌కుమార్, గార పోలీస్‌స్టేషన్ ఎస్ఐ మధుసూధన్‌రావులు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఆర్థిక వితరణ




**ఇచ్ఛాపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలం కేశుపురం గ్రామానికి చెందిన కాళీమాత సేవాసమితి ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సహకారం అందజేశారు. కాయ జగ్గమ్మకు పదివేల రూపాయలు, సూరు వెంకటమ్మకు 10వేల రూపాయలు, శివంగి గున్నమ్మకు 5వేల రూపాయలు మరియు బియ్యం బస్తా, నిత్యావసర వస్తువులు అందజేశారు. వ్యవస్థాపక అధ్యక్షులు సూరు గంగరాజు ఆధ్వర్యంలో 71 మంది సభ్యులు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గుజ్జు భీమరాజు,గుజ్జు వసంతరావు, మర్ల శ్రీనివాసరావు, శివంగి ప్రకాష్, గుజ్జు లింగరాజు, పిలక జగదీష్, గుప్పి కుమారస్వామి, కర్రి ఉమాశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు కూన రవికుమార్ అరెస్ట్ విడుదల



**ఆమదాలవలస, ఆగస్టు 21 ప్రభాతవార్త :** జిల్లా టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్‌ను పోలీసులు అరెస్ట్‌చేసి విడుదల చేశారు. ఆదివారం జాతీయ టీడీపీ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట మోహనరావు మనవడు, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ కుమారుడు సాగర్ వివాహ వేడుక సందర్భంగా జిల్లాకు వస్తున్న సందర్భంగా పోలీసులు రాజకీయ ఒత్తిడిలతో టీడీపీ నాయకులను అరెస్ట్‌లు చేశారు. దీంతోజిల్లా వ్యాప్తంగా టీడీపీ నాయకులు పోలీసులతో వాగ్వాదం చేశారు. అనంతరం టీడీపీ శ్రేణులను పోలీసు స్టేషన్లకు తరలించారు. ఇందులో భాగంగా జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్‌ను ఆమదాలవలస మండలం పరిధిలో ఉన్న కొత్తరోడ్డు వద్ద అరెస్ట్ చేసి జిల్లాలో గల గార పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి సాయంత్రానికి విడుదల చేశారు. దీనిపై కూన రవికుమార్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, పోలీసు రాజ్యం సాగుతుందని దుయ్యబట్టారు.




# 'వెయిట్ ఫర్ మై కమాండ్'

హి ఈజ్ ది బాస్ ఆఫ్ ది బాసస్...' అవర్ వన్ అండ్ ఓన్లీ గాడ్ ఫాదర్.' టీజర్ బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపించిన ఈ డైలాగులు తర్వాత గాడ్ ఫాదర్‌గా మెగాస్టార్ ఎంట్రీ ఇవ్వటం పవర్‌ప్యాక్డ్‌గా ఫ్యాన్స్‌ను థ్రిల్ చేసింది..తర్వాత బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ గాడ్‌ఫాదర్‌కు కుడి భుజంగా భారీ యాక్షన్‌తో ఎంట్రీ ఇవ్వటం మరింత క్యూరియాసిటీని పెంచేసింది.. ' లగ్ రహా హై ఐది లంబీ ప్లానింగ్ చల్ రహా హై... అప్నే బస్ చోటే భాయ్ కో భూల్ నా నహీ'.. కహాతో ఆజాతా హూ మై. అంటూ గాడ్ ఫాదర్‌కు మద్దతు తెలుపగా, 'వెయిట్ ఫర్ మై కమాండ్' అని చెప్పటం ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. టీజర్‌లోని ప్రతి సీక్వెన్స్ అద్భుతమైన ఎలివేషన్‌తో మెగా థ్రిల్ పంచాయి. మెగాస్టార్ చిరంజీవి గాడ్‌ఫాదర్‌గా అదరగొట్టారు.. మెగాస్టార్ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్ ఆకట్టుకుంది.. స్టైలిష్‌గా కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ బ్లాక్‌లు థ్రిల్లింగ్‌గా ఉన్నాయి.. టీజర్ చివరల్లో చిరంజీవి , సల్మాన్‌ఖాన్ జీపులో కలిసి రావటం మెయిన్ హైలెట్.. ముందుగా చెప్పినట్టుగా ఇది చిరంజీవి అభిమానులకు , సినీ అభిమానులకు, అడ్వాన్స్ మెగా బర్త్‌డే ట్రీట్‌మెంట్‌..సల్మాన్‌ఖాన్ ప్రజెన్స్ ఒక బిగ్గెస్ట్ క్రౌడ్ పుల్లింగ్ ఫ్యాక్టర్ అని అంటున్నారు. ఉన్నత నిర్మాణ విలువలు, నీరవ్‌షా అద్భుతమైన కెమెరా పనితనం, థమన్ బీజీఎం ఆపుటిస్టాండింగ్‌గా ఉన్నాయి.. దర్శకుడు మోహన్ రాజా అన్ని వనరులను సమర్ధవంతంగా ఉపయోగించుకున్నారని టీజర్‌లో స్పష్టంగా తెలుస్తోంది.. టీజర్ సినిమాపై భారీ అంచనాలను పెంచేసింది. ఆర్‌బి చౌదరి, ఎన్వీ ప్రసాద్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రాన్ని కొణిదెల సురేఖ సమర్పిస్తున్నారు. ఈ ఏడాది దసరా కానుకగా గ్రాండ్‌గా విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు ఒక రోజు ముందుగానే పుట్టినరోజు వేడుకలుప్రారంభమయ్యాయి.. ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న మెగాస్టార్ గాడ్‌ఫాదర్ టీజర్‌ను తెలుగు, హిందీలో విడుదల చేశారు.. టీజర్‌లో చిరంజీవి, సల్మాన్‌ఖాన్, నయనతార, సత్యదేవ్‌తో సహా ఇతర ప్రముఖ పాత్రలను పవర్‌ఫుల్‌గా పరిచయంచేశారు.. ' ఇరవై ఏళ్ళు ఎక్కడికి వెళ్లాడో ఎవరికీ తెలియదు.. సడన్‌గా 6ఒ గొర్రిన ఆరేళ్లలో జనంలో చాలా మంది పాపులారిటీ సంపాదించుకున్నాడు' ' ఇక్కడికి ఎవరొచ్చినా రాకపోయినా నేను పట్టించుకోను.. కానీ అతను మాత్రం రాకూడదు' ' దూ యూ నో హూ హి ఈజ్‌రు'




# 'భోళాశంకర్' రిలీజ్ డేట్




మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ క్రేజీ కాంబి నేషన్‌లో రాబోతున్న మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళా శంకర్.. రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈభారీ చిత్రం విడుదల తేదీని ఖరారు చేశారు.. ఈచిత్రం సమ్మర్ స్పెషల్‌గా వచ్చేఏడాది ఏప్రిల్ 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. రిలీజ్ డే శుక్రవారం అంబేద్కర్ జయంతి పబ్లిక్ హాలిడే, దాని తర్వాత వీకెండ్ సెల వులు వస్తాయి అంటే.. బాక్సాఫీసు వద్ద మూడు రోజులపాటు మెగా ర్యాంపేజ్ ఖాయం అం టున్నారు.కాగా ఆగస్టు 22న చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా భోళాశంకర్ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేస్తూ ప్రకటనచేశారు. పోస్టర్‌లో చిరంజీవి చాలా స్టైలిష్‌గా నడుస్తూ ట్రైడెంట్ కీచైన్ ను తిప్పుతూ మెగా స్టయిలిష్‌గా కన్పించారు.. హీరోలను స్టైలిష్‌గా ప్రజెంట్ చేయటంలో పేరు తెచ్చుకున్న మెహర్ రమేష్ ట్రెండీ కాస్ట్యూమ్స్, కళ్లద్దాలతో మెగాస్టార్ ఫ్యాన్స్ అంచనాలకు తగ్గట్టు మెగాస్టార్‌ను అద్భుతంగా ప్రెజెం ట్ చేశారు.. మెగాస్టార్ వింటేజ్ స్వాగ్, మెహర్ రమేష్ స్టైల్, రానున్న సమ్మర్‌లో అభిమానులకు పండగలా ఉంటుందని అంటున్నారు. భోళాశంకర్ ఇప్పటికే 40 శాతం షూటింగ్ పూర్తిచేసుకుంది.. అనిల్ సుంకర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై ఈ భారీ బడ్జెట్ చిత్రం ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది.. ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లోజాతీయ ఉత్తమ నటి కీర్తిసురేష్ చిరంజీవికి చెల్లెలు పాత్రలో నటిస్తోంది. దాజ్లింగ్ బ్యూటీ తమన్నా మరో ప్రధాన పాత్రలోకన్పించనుంది.. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు.



# హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్

కింగ్ నాగార్జున క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు క్రేజీ కాంబినేషన్‌లో వస్తున్న హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ది ఘోస్ట్'. మునుపెన్నడూ చూడని పాత్రలో పవర్‌ఫుల్ ఇంటర్‌పోల్ ఆఫీసర్‌గా నాగా ర్జున కన్పించనున్నారు.. ఇప్పటి వరకు విడుదలైన రెండు ప్రోమోలు , ది కిల్లింగ్ మెషిన్, తమహాగనే ప్రేక్షకులను అబ్బురపరిచాయి.. మునుపెన్నడూ చూడని యాక్షన్ కంటెంట్, నాగార్జున సూపర్ స్టైలిష్‌గా కన్పించటం సినిమాపై క్యూరియాసిటీని పెంచింది. ఇపుడు అందరి దృష్టి ది ఘోస్ట్ ట్రైలర్ పైనే ఉంది.. ఎట్టకేలకు డేట్ ప్రకటన వచ్చింది. ఆగస్టు 25న ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఈమేరకు విడుదల చేసిన పోస్టర్‌లో నాగార్జున, సోనాల్ చౌహాన్ శిథిలమైన ఓ పెద్ద భవంతిలో నిలబడి ఉండటం చిత్రంలో హై ఓల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌ను సూచిస్తోంది.. నాగార్జున ఒక చేతిలో తుపాకీ , మరోచేతితో హీరోయిన్ సోనాల్ చౌహాన్ పట్టు కుని డాషింగ్ అండ్ సూపర్ ఫిట్‌గా కన్పించారు. సోనాల్ చేతిలోకూడ గన్ ఉండటం విశేషం.. నాగార్జున కిల్లర్ లుక్స్, యాక్షన్ సెటప్ అద్భుతంగా ఉంది.. ఈ పోస్టర్ అభిమానులు, ప్రేక్షకుల అంచనాలను సినిమా ప్రమోషన్స్‌ను మరింత పెంచేసింది..భారీ అంచనాల మధ్య ఈచిత్రం దసరా కానుకగా అక్టోబర్ 5న థియేటర్లలోకి రాబోతోంది.

# బాపట్ల ఎంపి సురేష్ బయోపిక్

అతిసామాన్య దళిత కుటుంబంలో పుట్టిన వ్యక్తి తను నమ్మిన సిద్ధాంతాల కోసం నిజాయితీగా పోరాటం చేస్తూ ఒక బలమైన నాయకుడిగా ఎలా ఎదిగారు, అనేదే ఈచిత్రం కథ. సురేఖ ప్రొడక్షన్స్ పతాకంపై ఆగస్త్య , నక్షత్ర జంటగా సురేఖ ప్రొడక్షన్స్ బ్యానర్పుై నందిగం వెంకట్ నిర్మాతగా, నానాజీ మిరియాల దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం బాపట్ల ఎంపి సురేష్...



చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి బాపట్ల ఎంపి నందిగం సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. పూజాకార్యక్రమాల అనంతరం ఆగస్త్య, నక్షత్ర హీరో హీరోయిన్లపై తొలి సన్నివేశానికి ఎంపి నందిగం సురేష్ క్లాప్ ఇచ్చారు.. ఈ చిత్ర నిర్మాతల కుమారులు దేవన్, ప్రిన్స్ కెమెరా స్విచ్చాన్ చేశారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర నిర్మాత నందిగం వెంకట్ మాట్లాడుతూ, చిన్నప్పుడు నుంచి తమ్ముడు నాతో చేసి జర్నీ తర్వాత యూత్ ప్రెసిడెంట్‌గా ఎదిగిన వైనం ఆ తర్వాత కొన్ని దుష్టశక్తులు అణిచివేయటం చేయరాని, చేయలేని, చేయకూడని సంఘటనలో మా తమ్ముడిని ఇరికించాలని చూడటం, అక్కడ నుంచి జగన్‌మోహన్‌రెడ్డిగారు మంచి మనసుతో సపోర్ట్ ఇవ్వటం ఆ తర్వాత జగన్‌గారి సపోర్ట్‌తో ఎలా ఎంపి అయ్యారు అనేదే కథాంశమన్నారు. ఈ కథను చెప్పటం కంటే తెరపై చూస్తే బాగుంటుందని అన్నారు. కార్యక్రమంలోచిత్ర దర్శకుడు నానాజీ మిరియాల, చిత్ర హీరో ఆగస్త్య, హీరోయిన్ నక్షత్ర తదితరులు మాట్లాడారు.

# 'సామాన్యుడి ధైర్యం' ప్రారంభం



శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా సిహెచ్. నరేష్ హీరోగా రామ్ కొత్త దర్శక త్వంలో రూపొందనున్న చిత్రం సామా న్యుడి ధైర్యం.. రమణ కొరాడ ఓ కీలకపాత్రలో నటిస్తూ నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రారంభోత్సవం ఆదివారం ఫిలిం ఛాంబర్‌లోజరిగింది.. తెలుగు ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ పారిశ్రామికవేత్త వినయకరావు, నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ స్క్రిప్టును అందించారు. సీనియర్ దర్శకుడు సాగర్, వడ్లపట్ల మోహన్, లయన్ సాయి వెంకట్, భాస్కర్ సాగర్ యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. నిర్మాత రమణ కొరాడ, దర్శకుడ రామ్ కొత్త తదితరులు మాట్లాడారు.

# లైగర్ కుమ్మేస్తుంది. నేను గ్యారెంటీ

పాన్‌ఇండియా స్టార్ విజయ్ దేవరకొండ, సెన్సేషనల్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్టు లైగర్.. ఆగస్టు 25న విడుదల కాబోతోంది.. మైక్ టైసన్ ఈసినిమాతో ఇండియన్ స్క్రీన్‌పై కన్పించబోతున్నారు.. పూరి కనెక్ట్స్, ధర్మ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి.. తెలుగు, హిందీ, తమిళ,కన్నడ, మలయాళ భాషల్లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యం

## ప్రీరిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ





లో గుంటూరులో లైగర్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, నా కెరీర్‌లో బిగ్గెస్ట్ మూవీ లైగర్ అన్నారు.. చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. ఇలాంటి సినిమాను మీ వద్దకు తీసుకురావాలని ఎంతగానో ఎదురుచూశాను అని అన్నారు. ప్రమోషన్స్‌లో రోజుకో సిటీలో ఉంటున్నామన్నారు. ఇండియాలో ఎక్కడికి వెళ్లినా అమితంగా ప్రేమించారని, ఆ ప్రేమను మర్చిపోలేనని అన్నారు.. ఆరేళ్ల ఏళ్ల తర్వాత కూడ గత 20 రోజుల్లో జరిగిన ఈవెంట్స్ అందమైన జ్ఞాపకాలుగా గుర్తుండిపోతాయన్నారు.. అంత బలమైన జ్ఞాపకాలు తనకు ఇచ్చారన్నారు. ఇపుడు నేను మీకు మంచి జ్ఞాపకం ఇవ్వాలి. మీరు గుర్తు పెట్టుకునే సినిమా ఇస్తే నా పర్పస్ నెరవేరినట్లే అన్నారు. అందులో ఒక అడుగు లైగర్ అని బలంగా నమ్ముతున్నానని, పూరి, చార్మిగారు, ఈ కథ చెప్పినపుడు నా మనసులో వచ్చిన మాట మెంటల్.. ఈసినిమాను ప్రేక్షకులకు త్వరగా చూపించేయాలనే ఎక్సయిట్‌మెంట్ కానీ మూడేళ్లు పట్టిందన్నారు.. ఇపుడు కేవలం 5 రోజులే మిగిలిందన్నారు.. నేను గ్యారెంటీ ఇస్తున్నా, లైగర్ కుమ్మేస్తుంది.. మీరు నా కోసం కొంత చేయాలని ఆగస్టు 25న గుంటూరుని షేక్ చేయాలన్నారు.. ఈ వేదిక నుంచి ఇండియాకు ఒక సందేశం ఇవ్వాలని అనుకుంటున్నానని, 'ఆగస్టు 25 వాట్ లగా దేంగే' అన్నారు. కార్యక్రమంలో పూరి జగన్నాథ్, అనన్య పాండే, చార్మి,విష్ తదితరులు మాట్లాడారు.

# యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్



లేడీ లయన్ క్రియేషన్స్ పతాకంపై విశ్వ కార్తి కేయ, రిషికా కపూర్ జంటగా ఆనంద్ కొలగాని దర్శకత్వంలో రాజా గుడిగుంట్ల నిర్మిస్తున్న చిత్రం ఎస్ ఆర్.. చిత్రం పూజా కార్యక్రమా లు హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడి యోస్‌లో ఘనంగా ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి దర్శక, నిర్మాత ఎస్వీ కృష్ణారెడ్డి, నిర్మాతలు ఎం.ఎం రత్నం, అచ్చిరెడ్డి, దామోదర ప్రసాద్ వెక్కం వేణుగోపాల్, ప్రసన్నకుమార్, టిఎస్‌రావు తదితరులు ముఖ్యపాత్రల్లో నటిస్తు న్నారు.. హీరోహీరోయిన్ల మధ్య తొలి సన్నివేశానికి నిర్మాత దామోదర ప్రసాద్ క్లాప్ ఇవ్వగా, నిర్మాత వెక్కం వేణుగోపాల్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు ఎస్‌వి కృష్ణారెడ్డి గౌరవ దర్శకత్వం వహించారు.. ముఖ్యఅతిథిగా ఎం.ఎం రత్నం ఈచిత్రం పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఎం.ఎం రత్నం మాట్లాడుతూ, ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న చిత్రం టైటిల్ డిఫరెంట్‌గా ఉందన్నారు. మంచి అడ్వెంచర్ కథతో వస్తున్న ఈసినిమా గొప్ప విజయం సాధించాలన్నారు. చిత్ర నిర్మాత రాజా గుడిగుంట్ల మాట్లాడుతూ, దర్శకుడు నాకు చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమా చేస్తున్నానని అన్నారు.. కథ చాలా డిఫరెంట్‌గా ఉంటుందన్నారు.. అందరు ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులు బాగా పనిచేశారని అన్నారు.. నెక్స్ట్ మంత్‌లో ఈ మూవీషూటింగ్ ప్రారంభం అవుతుందని అన్నారు. మంచి అడ్వెంచర్ కథతో వస్తున్న ఈచిత్రం ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు ఆనంద్ కొలగాని, హీరో విశ్వకార్తికేయ, హీరోయిన్ రిషికా కపూర్, లంకదాసరి ప్రసాద్‌రావు తదితరులు మాట్లాడారు.




# ఫ్యాషన్ ఎంపికలో స్పెషల్ స్టైల్...

రకుల్‌ప్రీత్‌సింగ్.. తాజాగా బాలీ వుడ్ కెరీర్‌పై దృష్టిసారించింది.. అంతేకాదు గ్లామర్ గేట్లను మరింత ఓపెన్ చేస్తోం దని అంటున్నారు. ఇటీవల తన మాల్దీవుల్ ట్రిప్‌లో వెలిగి పోయింది..ఫ్యాషన్ ఎంపికలో తనదైన మార్క్‌తో ఫ్యాన్స్‌కు కునుకు రాకుండా ఆగ్రాజేస్తోంది.. రీసెంట్‌గా ఈ భామ పింక్ డిజైనర్‌లో కన్పిం చింది.. పింక్ స్కర్ట్, అదే రంగు స్లీవ్‌లెస్ టాప్‌లో అందాలు విందును అభిమానులకు పట్టించింది..తనదైన హాట్‌ఫోజులో దర్శనమిచ్చింది.. ఈ ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్ అయి పోతున్నాయి..ఆ అభిమానులు ఊరుకుంటూ అంతే వేడి కామెంట్లతో అంతర్జాలంలో మరింత హీట్ ను పెంచేస్తున్నారు. కెరీర్ పరంగా చూస్తే దాదాపు 6 సినిమాలతో బిజీగా ఉంది.. ఆమె నటించిన డాక్టర్ జీ రిలీజుకు రెడీ అయ్యింది.. కోలీవుడ్‌లో శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న ఇండియన్2లో నటిస్తోంది.

విజయనగరం వార్త 25
సోమవారం, 22 ఆగస్టు 2022 పార్వతీపురం మన్యం

## వేడుకగా శ్రీ కొత్తమ్మతల్లి గుడికి శంకుస్థాపన



**సాలూరు, ఆగస్టు 21 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ ప్రజల ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ కొత్తమ్మ తల్లి అమ్మవారి నూతన ఆలయం నిర్మిస్తుండగా భూమి పూజ ఆదివారం ఉదయం మెంటాడవీధి కమిటీ పెద్దలు ఆధ్వర్యంలో వేడుకగా నిర్వహించగా డిప్యుటీ సిఎం రాజన్న దొర ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆయనకు పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రాజన్నదొర చేతుల మీదుగా శాస్త్రోక్తంగా భూమిపూజ చేసి, కొబ్బరికాయ కొట్టి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కొత్తమ్మతల్లి గుడి నిర్మాణం మెంటాడవీధి కమిటీ పెద్దలు నిర్ణయించడం చాలా మంచి విషయమని కొనియాడారు. ఆ అమ్మవారి దీవెనలు పట్టణ ప్రజలకు ఎప్పుడూ ఉండాలని, వారందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్‌చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, రేగు మహేష్, గొర్లె వెంకటరమణ, పప్పల లక్ష్మణ, ఆల్తి మధు, ఆరంగి సీతారాం, వీధి పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం



**కొత్తవలస, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలంలోని గులివిందాడ సచివాలయ పరిధిలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హాజరై ప్రసంగించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పథకాల ప్రయోజనాలను వివరించి ప్రజల నుంచి అన్ని విషయాలు అడిగి తెలుసుకుని ఇంటింటికి తిరిగి పథకాల ద్వారా లబ్ధిని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో గడపగడపకు మన ప్రభుత్వం నియోజకవర్గ పరిశీలకులు కె.వి.సూర్యనారాయణ రాజు (పులిరాజు), పిఎసిఎస్ చైర్మన్ గొరపల్లి శివ, కొత్తవలస మండల పార్టీ అద్యక్షుడు ఒబ్బిన నాయుడు, పిఎస్ఎన్ పాత్రుడు, సంతపాలెం బి.ఎ.నాయుడు, రామకృష్ణ, చింతల పాలెం బీష్మ, వీరభద్రపురం మూర్తి, చినరావుపల్లి బుసాల దేవుడు, కంటకాపల్లి మదీన అప్పలరాము, గణేష్, దెందేరు సర్పంచ్ విరోతి వెంకరమణ, దెందేరు వైస సర్పంచ్ ముసలి నాయుడు, దెందేరు ప్రసాద్, గులివిందాడ సర్పంచ్ ద్వారపూడి ఇందిరా ప్రియదర్శిని, తదితరులు పాల్గొన్నారు.

## కేసలి లిఫ్ట్ ఇరిగేషన్ మోక్షమెప్పుడు!



**పాచిపెంట, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలంలో మంజూరైన లిఫ్ట్ ఇరిగేషన్‌కి మోక్షం మెప్పుడని రైతులు ఎదురు చూస్తున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభించి సుమారుగా ఏడు సంవత్సరాలుగా అయినప్పటికీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి కాకపోవడంతో రైతులు ఆశలు నిరాశగానే మిలిలా యని పలువురు రైతులు వాపోయారు. లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రారంభమైతే లిఫ్ట్ ఇరిగేషన్ ఉందా కింద సుమారుగా 300 ఎకరాలు సాగుకు నీరందిస్తుందని అందుతుందని ఉద్దేశ్యంతో అప్పట్లో లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు ప్రారంభించి మద్యలోనే నిలిపివేయడంతో లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అలంకారప్రాయంగా మిగిలింది. లక్షలాది రూపాయల వ్యయంతో పైపులు విద్యుత్‌స్తంభాలు సిద్దం చేసినప్పటికీ పనులు పూర్తి కాకపోవడంతో స్తంభాలు ప్లాస్టిక్ పైపులు దిష్టిబొమ్మల దర్శనమిస్తున్నాయి. సంబందిత అధికారులు స్పందించి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని కేసలి, కొటికిపెంట గ్రామస్తులు కోరుతున్నారు.

## సమావేశానికి గైర్హాజరైన వాలంటీర్లకు నోటీసులివ్వాలి




**వేపాడ, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలంలోని నీలకంఠరాజ పురం గ్రామ సచివాలయంలో ఇటీవల నిర్వహించిన సమావేశానికి సగం మంది వలంటీర్లు హాజరై మిగతా వారు హాజరు కాకపోవడంపై పంచాయతీ ఉప సర్పంచ్ కుడిపల్లి పెద్ద నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వలంటీర్లు సక్రమంగా పని చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యదర్శులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సమావేశానికి హాజరు కాని వలంటీర్లుకు తక్షణమే నోటీసులు పంపించాలని సూచించారు. వలంటీర్లు రోజుకు ఒక గంట సమయం వెచ్చిస్తే ప్రజలకు అన్ని సేవలు అందుతాయని ఆ దిశగా వలంటీర్లు ఆలోచించాలని ఆయన కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సకాలంలో అందేలా వలంటీర్లు చూపిస్తున్నప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రెవెన్యూ కార్యదర్శి ఎం.గౌరీశంకరరావు సూచించారు. ముఖ్యంగా 11 గంటలకు అని నిర్ణయించినప్పుడు 12 గంటలవకు రావడం అందులో పూర్తిస్థాయిలో వలంటీరు హాజరు కాకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ గొటివాడ దేవి, పంచాయతీ కార్యదర్శి బి.వి.జి అప్పారావు, రెవెన్యూ కార్యదర్శి ఎం.గౌరి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లతో ఇద్దరు వ్యక్తులు అరెస్టు



**రామభద్రపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బొబ్బిలి జంక్షన్ వద్ద 52 మద్యం బాటిళ్లు ఇద్దరు వ్యక్తులు తరలిస్తుండగా రామభద్రపురం పోలీసులు పట్టుకున్నారు. మద్యం బాటిళ్లను సీజ్ చేసి ఆ ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్.ఐ కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు ఎస్.ఐ మాట్లాడుతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులు పారాది గ్రామానికి చెందిన పెంద్రేటి అప్పారావు వద్ద 41 బాటిళ్లు, రొంపిల్లి గ్రామానికి చెందిన గుసిరి సన్యాసిరావు వద్ద 11 బాటిళ్లను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నామని అరెస్టు చేశామని సోమవారం రిమాండ్‌కు తరలిస్తామన్నారు.

## లోకేష్ అరెస్టుకు టిడిపి నిరసన



**కురుపాం, ఆగస్టు 21 ప్రభాతవార్త :** టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను అక్రమంగా అరెస్టు చేసినందుకు కురుపాంలో టిటిపి నాయకులు ఆదివారం దర్నా చేశారు. శ్రీకాకుళం కార్యకర్తకు పరమర్శించడానికి వెళ్ళిన లోకేష్‌కు అరెస్టు చేయడం అన్యాయమని నినాదాలు చేశారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కోలా రంజిత్‌కుమార్, మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన జడ్పీ చైర్మన్



**గరివిడి, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలంలోని అర్తమూరు గ్రామంలో రామాలయం నిర్మాణానికి ఆదివారం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణ, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి రామాలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దేవాదాయశాఖ మంజూరు చేసిన 40 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్న రాములోరి గుడికి ఆదివారం భూమి పూజ నిర్వహించారు. ఆలయాలు ప్రజల్లో భక్తి ప్రపత్తులు పెంచేందుకు దోహదికారిగా నిలుస్తాయని, భక్తుల్లో ఆద్యాత్మిక చింతన అలవడేందుకు కేంద్రబిందువుగా ఉంటాయని మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రదాన కార్యదర్శి కె.వి. సూర్యనారాయణరాజు, వైకాపా నాయకులు మాజీ ఎ.ఎం.సి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, మాజీ ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, మాజీ రెస్కో చైర్మన్ పొన్నాడ వెంకటరమణ, మాజీ రెస్కో డైరెక్టర్ వలిరెడ్డి లక్ష్మణ, జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ వైకాపా నాయకులు పొన్నాడ కుమార్, యడ్ల అప్పారావు, లెంక శ్రీరాములునాయుడు, గణపతి రాజు, రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న వినాయక విగ్రహాల తయారీ



**శృంగవరపుకోట, ఆగస్టు 21 ప్రభాతవార్త :** దేవతల ప్రధమ పూజ్యుడు, విఘ్నేశ్వరుడు, లంబోదరుడు, వినాయకుని చవితి వేడుకలు దగ్గర పడుతున్నాయి. మరో వారం రోజుల్లో రానున్న వినాయకచవితి పండగ మహోత్సవ వేడుకలు సందర్భంగా వినాయకుని విగ్రహాల తయారీ ఊపందుకున్నాయి. ఎస్.కోటలోని ఆకుల డిపో వద్ద వినాయక విగ్రహాల తయారీలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ ఏడాది దాదాపు 200 విగ్రహాలు తయారు చేస్తున్నట్లు పలువురు తయారీదారులు తెలిపారు. ఇప్పటికే 90 శాతం వరకు విగ్రహాలు తయారు చేసినట్లు వారు తెలిపారు. మరో నాలుగు రోజులలో పూర్తి స్థాయిలో విగ్రహాలను అందుబాటులో తీసుకొస్తామన్నారు. సుమారు మూడు వేల నుంచి 15 వేల రూపాయల వరకు వినాయక విగ్రహాలు ధర ఉంటుందని తెలిపారు. గత రెండేళ్ళుగా కరోనా కారణంగా ఆర్థికంగా నానా ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. ఈ ఏడాదైనా వినాయకుడు కరుణిస్తాడనే నమ్మకంతో ఉన్నామన్నారు. విజయనగరం, విశాఖజిల్లాలో పలు ప్రాంతాలకు అలాగే ముఖ్యంగా అరుకు, అనంతగిరి, పాడేరు ఏజెన్సీ గిరిజన ప్రాంతాల వారు ఈ వినాయకుని విగ్రహాలను కొనుగోలు చేస్తారని పలువురు తయారీ దారులు తెలిపారు.

## బ్రిటిష్ పాలనను గుర్తుకు తెస్తున్న వైసిపి అక్రమ అరెస్టులు

### - లోకేష్ అరెస్టుపై భగ్గుమన్న టిడిపి నాయకులు



**నెల్లిమర్ల, ఆగస్టు 21 ప్రభాతవార్త :** వైసిపి పాలనలో అక్రమ అరెస్టులు బ్రిటిషు పాలనను గుర్తు చేస్తున్నాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా పలాస పర్యటనకు వెళ్తున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను పోలీసులు అడ్డుకోవడంతో పాటు విశాఖపట్నం తరలించడం దారుణమని అన్నారు. పోలీసుల తీరుపై టిడిపి సీనియర్ నాయకులు,పతివాడ తమ్మినాయుడు, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు,మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, కార్యదర్శి లెంక అప్పలనాయుడు తదితరులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడారు.కక్ష సాధింపునకు గురైన టిడిపి నాయకుడ్ని పరామర్శ చేసే స్వేచ్ఛ కూడా తమకు లేదా వారు ప్రశ్నించారు. నారా లోకేష్ పరామర్శకు వస్తే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కి పడుతున్నదని వారు ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వ దౌర్జన్యాలను, అక్రమ అరెస్టులను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని తమ్మినాయుడు, చంద్రశేఖర్,రాజారావు, ఆనంద్‌కుమార్, అప్పలనాయుడు అన్నారు. ప్రభుత్వ పెద్దలకు బుద్ధి చెప్పేందుకు సమయం ఆసన్నమయిందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అట్టాడ శ్రీధర్ (బుజ్జి),పార్టీ ఎస్సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, దన్నాన రామ్మూర్తి,ఆల్తి నల్లిబాబు, మంగం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం జరిగిన కుటుంబాలకు పరామర్శ



**మెంటాడ, ఆగస్టు 21 ప్రభాతవార్త :** మండలంలోని పిట్టాడ సమీపంలో ఆటోపై తాటి చెట్టు పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని విషయం తెలుసుకుని పిట్టాడ గ్రామ నివాసి రొంగలి మహేష్ కుటుంబ సభ్యులను, లోతుగెడ్డ పంచాయతీ కొండపర్తి గ్రామవాసి జొన్నపాలు సింహాచలం కుటుంబ సభ్యులను టిడిపి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి పరామర్శించారు. గత ప్రభుత్వంలో ఎవరైనా చనిపోతే పెద్ద కొడుకుగా చంద్రబాబు నాయుడు సాదారణ మరణానికి రెండు లక్షలు రూపాయులు, ప్రమాదవశాత్తూ మరణిస్తే ఐదు లక్షల రూపాయలు ఇచ్చేవారని, ఈ ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి కూడా జగన్ ఇవ్వడం లేదని, అసలు ఎస్.టిస ,ఎస్.సిలకు ఎటువంటి పథకాలు రాయితీలుగాని ఇవ్వడం లేదని ప్రజలే విమర్శిస్తున్నారన్నారు. జొన్నపాలు సింహాచలంకి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. అలాగే రొంగలి మహేష్ కుటుంబం ఆయనపైనే ఆధారపడి ఉన్నారు. చనిపోయిన వారికి తెలుగుదేశంపార్టీ సభ్యత్వం ఉన్నట్లయితే వారికి ఆర్థిక సాయం అందేలా చేస్తానని హామీ ఇచ్చినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నియోజక వర్గ పరిశీలకులుగా డాక్టర్ డివిజి



**నెల్లిమర్ల, ఆగస్టు 21 ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ పరిశీలకుడుగా మాజీ ఎంపీ, పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ డివిజి శంకరరావును అధిష్టానం నియమించింది. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) నియామక పత్రాన్ని జారీ చేశారు. ఈ ఉత్తర్వులను పురస్కరించుకుని నియోజక వర్గ పరిశీలకుడుగా బాధ్యతలను స్వీకరించినట్లు డాక్టర్ శంకరరావు చెప్పారు. నెల్లిమర్ల ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. నియోజక వర్గంలో పార్టీ పటిష్టతకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబుల సమన్వయంతో ముందుకు వెళ్తానని ఆయన పేర్కొన్నారు. త్వరలో వారితో కలిసి గ్రామాల్లో పర్యటించి పార్టీని గ్రామ స్థాయి నుంచి పటిష్టం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తనను నియోజక వర్గ పరిశీలకుడుగా నియమించిన సిఎం. జగన్మోహనరెడ్డికి, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## కళలకు కాణాచి విజయనగరం : ఎమ్మెల్యే కోలగట్ల




**విజయనగరం (ప్రభాత వార్త) :** అర్ధాకలితో అలమటిస్తున్నా, జానపద కళలను సజీవంగా నిలుపుతున్న కళాకారులు ఎంతో గొప్ప వారిని శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి కొనియాడారు. ఆదివారం అంతర్జాతీయ జానపద కళాకారుల దినోత్సవాన్ని పురష్కరించుకొని కోట వద్ద చేపట్టిన ర్యాలీని ఆయన జెండా ఊపి లాంచనంగా ప్రారంభించారు. జానపద కళాకారులు మహార్యాలీగా కోట, దాసన్నపేట రైతు బజారు, బాబామెట్ట జంక్షన్ మీదుగా శిల్పారామం వద్దకు చేరారు. అక్కడ ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ జానపద కళారూపాలను ప్రదర్శించారు. ర్యాలీని ప్రారంభించిన సందర్భంగా శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ కళలకు కాణాచి అయిన మన నగరంలో అంతర్జాతీయ కళాకారుల దినోత్సవం ఘనంగా జరగడం సంతోషదాయకమన్నారు. పల్లెలకు జానపద కళలు పట్టుకొమ్మలన్నారు. తరాలు మారుతున్నా, జానపద కళకు ఆదరణ తగ్గుతున్నా కళాకారులు ఆ రంగాన్ని వీడకపోవడం హర్షదాయకమన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. జానపద కళలు అంతరించిపోకుండా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తప్పెగుళ్ళు, కోలాటం, జముకులు, పులి వేషాలు, సాము గారడి వంటి అనేక కళారూపాలు ప్రదర్శించారు. ఈ ర్యాలీలో జిల్లా జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు పి.షణ్ముఖరావు, రేకాన సుధాకర్, గంధ్రెడ్డి శ్రీనివాసరావు, పీవీ నరసింహరాజు, దవళ సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కళావైభవన్ క్లాత్ షోరూం



**విజయనగరం (ప్రభాత వార్త) :** పట్టణంలోని వైఎస్ఆర్ జంక్షన్ వద్ద కళావైభవ్ క్లాత్ షోరూంను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి షోరూంను ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామితో కలిసి జెడ్పీ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిసిసి చైర్మన్ శోభ స్వాతిరాణి, విజయనగరం మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానమే ప్రాణదానం

### వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-102 ఎలక్ట్ గవర్నర్ కర్రోతు సత్యం



**విజయనగరం (ప్రభాత వార్త) :** మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వారోత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్, జిల్లా చిరంజీవి యువత సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యులు,మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు వారోత్సవాల్లో భాగంగా అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్, జిల్లా చిరంజీవి యువత సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఇడియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్‌లో జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ అధ్యక్షులు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-102 ఎలక్ట్ గవర్నర్ కర్రోతు సత్యం హాజరై మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా రక్తదానం మహా గొప్పదన్నారు. సాటి మనిషి ప్రణాన్ని నిలబెట్టే ఈ రక్తదానం ప్రాణదానమన్నారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ ప్రేమే లక్ష్యం, సేవా మార్గం అనే సిద్ధాంతాన్ని అలవర్చుకున్న సేవకు ప్రతిరూపం, సినీ పరిశ్రమకు పెద్ద దిక్కయిన మెగాస్టార్ చిరంజీవి బాటలోనే మెగాభిమానులు ఇటువంటి రక్తదాన, నేత్రదానం వంటి పలు సేవలు చేయడం సమాజానికి ఎంతో మందికి ఆదర్శమని కొనియాడారు. ఈ రక్తదాన కార్యక్రమంలో జనసేన పార్టీగ యువ నాయకులు, అంజనీపుత్ర చిరంజీవి ప్రజా సేవా సంఘం కార్యదర్శి లోపింటి కళ్యాణ్, జనసేన నాయకులు డాక్టర్ ఎస్.మురళీమోహన్, వంక నరసింగరావు, దంతులూరి రామచంద్రరాజు, యాతపేట రవి, సివికి సాయి, పావాడ వెంకి, బంకపల్లి జశ్వంత్ కుమార్, సివికి చంటి, నల్లపాటి సాయి ప్రకాష్, ఎస్.కుమార్ పాల్గొన్నారు.

## లోకేష్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం



**పూసపాటిరేగ (ప్రభాత వార్త) :** టిడిపి కార్యకర్తలను పరామర్శించడానికి వెళుతున్న టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌ను అరెస్టు చేసి కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పతివాడ నారాయణస్వామినాయుడు అన్నారు. ఆదివారం చల్లవానితోటలో ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశానుకానీ ఇటువంటి దుర్మార్గంగా ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయించడమే పనిగా పెట్టుకున్న ముఖ్యమంత్రిని ఈయన్నే చూస్తున్నామన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు. పరామర్శలకు వెళుతున్న వారిని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, విజయనగరం పార్లమెంటగరీ ఉపాధ్యక్షులు ఆకిరి ప్రసాదరావు, టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పతివాడ తారక రామనాయుడు, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, పతివాడ తమ్మునాయుడు, పిన్నింటి సన్యాసినాయుడు, దంగా భూలోకా, ఇజ్జురోతు ఈశ్వరరావు, లంకలపల్లి శ్రీనువాసరావు, మొంగం మోహన్‌రావు, గేదెల రాజారావు, తెలుగు యువత అధికార ప్రతినిధి చందక ఆనందరావు, తెలుగు యువత మండల అధ్యక్షులు పిన్నింటి కిషోర్, పిన్నింటి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**అక్రమ అరెస్టులు అన్యాయం :**

టిడిపి నేతల అక్రమ అరెస్టులు అన్యాయమని డెంకాడ మండల టిడిపి నాయకులు ఖండించారు. మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో హిట్లర్ పరిపాలన సాగుతోందన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. కక్ష సాధింపునకు గురైన టిడిపి నేతను పరామర్శించే స్వేచ్ఛ కూడా రాష్ట్రంలో లేదా అని ప్రశ్నించారు. పరామర్శకు నారా లోకేష్ వెళితే వైసీపీ ప్రభుత్వం ఎందుకు ఉలక్కిపడుతోందన్నారు. అధికార పార్టీ నేతల భూ కబ్జాలు, ఇసుక దోపిడీలు ఎక్కడ బట్టబయలవుతాయోనని లోకేష్ పర్యటనను అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో నెల్లిమర్ల మండల పార్టీ అధ్యక్షులు కడగల ఆనంద్, అధికార ప్రతినిధి గేదెల రాజారావు, నాయకులు పతివాడ తమ్మునాయుడు, పోతల రాజప్పన్న, లెంక అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



## సుడిగాడు దీపక్‌హుడా!

**ముంబై:** అంతర్జాతీయ క్రికెట్‌లోకి ప్రవేశించి ఆరునెలలు మాత్రమే గడిచినా దీపక్ హుడా తన పేరిట అరుదైన రికార్డుసాధించాడు. ఇప్పటివరకూ 16 మ్యాచ్‌లు ఆడాడు. అందులో ఏడు వన్డేలు, తొమ్మిది టి20లున్నాయి. దీపక్ హుడా ఆడిన అన్ని మ్యాచ్‌లోను టీమిండియా విజయం సాధించింది. హుడా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసినప్పటినుంచి ఒక్కమ్యాచ్‌లోను భారత్ ఓటమి చవిచూడలేదు. తాను ఆడిన 16 మ్యాచ్‌ల్లోను జట్టు గెలవడంతో అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో దీపక్ హుడా అరుదైన రికార్డు సృష్టించాడు. ఇంతకుముందు రొమేనియా క్రికెటర్ సాత్విక్ నదిగొట్ల అరంగేట్రంచేసిన తర్వాత వరుసగా 15మ్యాచ్‌ల్లో ఆ జట్టు విజయం సాధించింది. దక్షిణాఫ్రికా స్టార్ ఆటగాడు డేవిడ్ మిల్లర్ 13, రొమేనియా క్రికెటర్‌శంతను వశిష్ట్ 13కూడా ఈ జాబితాలో ఉన్నారు. ప్రస్తుతం దీపక్ హుడా జింబాబ్వేలోపర్యటిస్తున్న భారత జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. ఆగస్టు 27నుంచి ప్రారంభం అయ్యే ఆసియాకప్ టీమ్‌లోనూ చోటుసంపాదించాడు.

# రెండుమార్పులతో
# 3వ వన్డేకు టీమిండియా

## నేడు భారత్ వర్సెస్ జింబాబ్వే చివరి వన్డే




**హరారే:** జింబాబ్వేతో మూడు వన్డేలసిరీస్‌లో రెండుమ్యాచ్‌లు గెలిచి సిరీస్ కైవసంచేసుకున్న భారత్ మూడో వన్డేలో స్వల్పమార్పులుచేస్తున్నట్లు అంచనా. సోమవారం హరారేలోనే మూడోమ్యాచ్‌కూడా జరుగనున్నది. కెఎల్‌రాహుల్ నాయకత్వంలోని టీమిండియా రెండుమార్పులతో బరిలోకి దిగే అవకాశం ఉంది. సిరీస్ భారత్ ఖాతాలోచేరడంతో ఈ మ్యాచ్‌లో సీనియర్‌ప్లేయర్ శిఖర్‌ధావన్‌తోపాటు యంగ్‌గన్ శుభమన్ గిల్‌కు రెస్ట్ ఇచ్చే అవకాశం ఉంది. వీరి స్థానాల్లో రుతురాజ్ గైక్వాడ్, సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ రాహుల్‌త్రిపాఠిలకు తుదిజట్టులో అవకాశం కల్పించవచ్చని అంచనా. స్పోర్ట్స్ హెర్నియా, కరోనా ఇబ్బందులను అధిగమించిన కెఎల్‌రాహుల్ ఈ ఏడాది ఐపిఎల్ తర్వాత మళ్లీ మైదానంలోకి రాలేదు. జింబాబ్వేతో జరిగిన తొలి వన్డేలో బ్యాటింగ్ ఛాన్స్ రాలేదు. రెండో వన్డేలో ఒకే ఒక్కపరుగుచేసి పెవిలియన్‌కు చేరాడు. ఈ క్రమంలో ఆతడు ఫామ్‌లోకి వచ్చేందుకు మూడో వన్డే ఉపయోగించుకుంటాడని క్రికెట్ పండితులు చెపుతున్నారు.

ఆసియా కప్‌కోసం ప్రకటించిన టీమ్‌లోకూడా పాండ్యా ఉన్నాడు. తన తొలిమ్యాచ్‌లో భారత చిరకాలప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఆసియాకప్‌లో రోహిత్‌కు జోడీగా కెఎల్‌రాహుల్ ఓపెనింగ్‌చేస్తాడని చెపుతున్నారు. ఈనేపథ్యంలో సోమవారం జరిగే మూడో వన్డేలో రాహుల్‌రాణిస్తే పాక్‌తోజరిగే మ్యాచ్‌లో ఆత్మవిశ్వాసంతో టీమ్ బరిలోకి దిగుతుంది. తొలివన్డేలో పది వికెట్లతో నెగ్గిన భారత్‌కు రెండో వన్డేలో మాత్రం జింబాబ్వేనుంచి గట్టి పోటీ ఎదురయింది. రెండో వన్డేలో తక్కువ స్కోరుకే ఆలౌట్ అయిన జింబాబ్వే బౌలింగ్‌లో మాత్రం టీమిండియాను వణికించింది. సంజూ శాంసన్ రాణించడంతో భారత్ ఆమ్యాచ్‌లో కష్టపడి నెగ్గింది. ఇషాన్‌కిషన్‌కూడా మూడోమ్యాచ్ కీలకం అవుతున్నది.

అంచనాలపరంగా టీమిండియా జట్టులో కెఎల్‌రాహుల్, శిఖర్‌ధావన్, శుభమన్‌గిల్; ఇషాన్‌కిషన్, దీపక్‌హుడా, సంజుశాంసన్, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, కుల్దీప్‌యాదవ్, ప్రసిద్,మహ్మద్ సిరాజ్‌లుంటారని చెపుతున్నారు. అయితే ధావన్, గిల్‌లకు రెస్ట్ ఇస్తేనే రుతురాజ్ గైక్వాడ్, రాహుల్‌త్రిపాఠిలకు ఛాన్స్ ఉంటుంది.

## ఆసియా కప్ టోర్నీకి శ్రీలంక జట్టు ఎంపిక



**కొలంబో:** యుఎఇ వేదికగా ఈనెల 27నుంచి ప్రారంభం కానున్న ఆసియా కప్‌కోసం 20 మందితో కూడినజట్టుని శ్రీలంక ఈరోజు ప్రకటించింది. ఈటీమ్‌కి కెప్టెన్‌గా దసున్ శనక ఎంపికయ్యాడు. సెప్టెంబరు 11 వరకూ జరగనున్న ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంకతోపాటు ఒక క్వాలిఫయర్‌టీమ్‌కూడా పోటీపడుతుంది. శ్రీలంక టీమ్‌లో కెప్టెన్‌గా దసున్‌శనక, దనుష్క గుణతిలక, నిశాంక, కుశాల్‌మెండిస్, చిరత అసలంక, భానుక రాజపక్సె, బండార, దనంజయ డిసిల్వా, వనిందు హసరంగ, మహీష్ తీక్షణ, జెఫ్రీ వాండర్‌సే, ప్రవీణ్ జయవిక్రమ, చమిక కరుణరత్నే, దిల్షన్ మధుశంక, మథీష్ పతీరణ, ఫెర్నాండో, దుష్మంత్ చమీరా, దినేశ్ చండీమాల్‌లు సభ్యులుగా ఎంపికయ్యారు. ఆసియాకప్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. కానీ అక్కడ నెలకొన్న ఆర్థిక రాజకీయ సంక్షోభం కారణంగా టోర్నీనియుఎఇకి ఆసియా క్రికెట్‌కౌన్సిల్ తరలించింది. ఆసియా కప్‌లో ఇప్పటివరకూ ఐదుసార్లు శ్రీలంక విజేతగా నిలిచింది. భారత్‌కూడా ఏడుసార్లు ఆసియా కప్ టైటిల్ గెలుపొందగా ఆ తర్వాతస్థానంలో శ్రీలంక ఉంది.

## నాకూతుళ్ల ఒత్తిడివల్లే బిబిఎల్ లీగ్‌లోకి ఎంట్రీ

### ఆసీస్ ఓపెనర్ డేవిడ్ వార్నర్



**కాన్‌బెర్రా:** ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ బిగ్‌బాష్ లీగ్‌లోకి మళ్లీప్రవేశిస్తున్నాడు. తన కూతుళ్లు అడిగారని బిగ్‌బాష్ లీగ్‌లోకి వస్తున్నట్లుప్రకటించాడు. ఇందుకోసం సిడ్నీథండర్‌జట్టుతో మళ్లీ రెండేళ్ల ఒప్పందం చేసుకున్నాడు. ఆస్ట్రేలియా క్రికెట్‌బోర్డు ఆతడిని సంప్రదించి చర్చలుజరపడంతో మళ్లీ డేవిడ్ వార్నర్ బిగ్‌బాష్ లీగ్ ఆడేందుకు సిద్ధం అయ్యాడు. ఆతడు ఐదు మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడు. వార్నర్ థండర్‌జట్టుకు ప్రాతినిధ్యం ఇది మూడోసారి కావడం గమనార్హం. కెప్టెన్‌గా 2011:12లో ఒక్కమ్యాచ్, 2013:14లో ఒక్కమాచ్ మాత్రమే ఆడాడు. తొలిసారి మెల్‌బోర్న్‌స్టార్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 102 నాటౌట్‌గా నిలిచి సతానఆచూపించాడు. రెండోసారి సిడ్నీ సిక్సర్‌లపై 31 బంతుల్లో అర్ధసెంచరీతో అలరించాడు. బిబిఎల్‌లీగ్‌లోకి రావాలన్న తన తపన వెనుక కుటుంబం ఒత్తిడి ఎక్కువ ఉందని, నా బిడ్డలిద్దరూ నేను బిబిఎల్‌లో ఆడితే చూసేందుకు ఇష్టపడతామని చెప్పారని, కుటుంబంతోకలిసి బిబిఎల్‌లో భాగం కావడం నాకు చాలా అనందం కలిగిస్తోందని వార్నర్ చెప్పాడు. బిబిఎల్‌కి తిరిగిరావాలనే తన నిర్ణయం ప్రభావితంచేసింది కూడా తన కుమార్తెలేనని చెప్పాడు.

### అతడి బౌన్సర్ ఎలా వస్తుందో

# అంతుచిక్కదు!

### హార్థిక్‌పై స్పిన్‌స్టార్ చాహల్ అంచనాలు



**ముంబయి:** భారత టి20 లీగ్‌సీజన్‌నుంచి బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రాణిస్తూ పేస్ ఆల్‌రౌండర్‌గా కీలకంగా మారిన టీమిండియా పేసర్ హార్థిక్ పాండ్య ఎదుగుదల అద్భుతంగా ఉందని స్పిన్నర్‌యుజ్వేంద్ర చాహల్ అన్నాడు. దాదాపు రెండేళ్లపాటు హార్థిక్ గాయం కారణంగా బౌలింగ్‌చేయడానికి ఇబ్బందిపడ్డాడని, అయితే అవరోధాలను దాటుకుని మరీ టీమిండియా తురుపుముక్కగా నిలిచాడన్నాడు. హార్థిక్ పూర్తిస్థాయి ఆటగాడిగా మారిపోయాడని, కెరీర్‌ప్రారంభంలో ఏడోస్థానంలో బ్యాటింగ్ రావడమే చూశామని, ఎప్పుడైతే ముంబయినుంచి గుజరాత్‌ఫ్రాంచైజీకి మారిపోయాడో తనలోని బ్యాటర్‌ను బయటకు తీసాడని ప్రశంసించాడు. టాపార్డర్‌లోనూ బ్యాటింగ్‌చేస్తానని నిరూపించాడని, క్రీజులో నిలదొక్కుకుని ఆడే బ్యాటర్‌ను అడ్డుకోవడం బౌలర్లకు చాలాకష్టమని, హార్థిక్ పాండ్య పూర్తిస్థాయి బ్యాటింగ్‌చేస్తే మాకు మరింత బలం చేకూరుతుందని అన్నాడు. టి20ల్లో ఆతడు పూర్తి కోటాను వేస్తున్నాడని, జట్టుకు ఎంతోప్రయోజనకరమని, చాలా వేగంగా బౌన్సర్ వేస్తాడని, స్క్వేర్‌పాయింట్‌నుంచి చూస్తే హార్థిక్ బౌన్సర్ బ్యాటర్‌ను మోసంచేసేలా ఉంటుందని, ఇలాంటివి చూసినప్పుడే గాయంనుంచి కోలుకున్నాక హార్థిక్ జట్టులోకి వచ్చేందుకు ఎంతకష్టపడ్డాడో తెలుస్తుందని చాహల్ అన్నాడు.

### యూనిఫైడ్ హెవీవెయిట్ బాక్సింగ్ ఛాంపియన్‌గా ఉక్రెయిన్ బాక్సర్


# ఉసిక్



**జెడ్డా:** ఉక్రెయిన్‌కు చెందిన హెవీవెయిట్ బాక్సర్ ఒలెక్జాండర్ ఉసిక్ మరోసారి యూనిఫైడ్ హెవీవెయిట్ టైటిల్ సాధించాడు. ఆదివారం జెడ్డాలోజరిగిన హోరాహోరీ మ్యాచ్‌లోబ్రిటన్‌కు చెందిన బాక్సర్ ఆంటోని జాషువాపై పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. మ్యాచ్ న్యాయనిర్ణేతల అభిప్రాయం ప్రకారం విజేతగా నిలిచాడు. ఇద్దరు జడ్జిలు ఉసిక్‌పక్షాన నిర్ణయం ప్రకటించగా మరో జడ్జిమాత్రం జాషువా పక్షాన తీర్పు వెల్లడించారు. 12 రౌండ్లపాటుజరిగిన ఈప్రొఫెషనల్ బాక్సింగ్ ఫైట్‌లో విజయంతో ఉసిక్ డబ్ల్యుబిఎ, డబ్ల్యుబిఒ, ఐబిఎఫ్ వరల్డ్ హెవీ వెయిట్ టైటిల్స్ నిలబెట్టుకున్నాడు. మ్యాచ్ అనంతరం జాషువా ఆగ్రమం పట్టలేక ఉసిక్‌కు చెందిన రెండు టైటిల్ బెల్ట్‌లను రింగ్ బయటపడేయడం సంచలనం కలిగించింది. అనంతరం జాషువా రింగ్‌లో మాట్లాడుతూ ఉసిక్‌ను పొగడ్తలతో ముంచేసాడు. పరిస్థితులకు అనుగుణంగా ఉసిక్ మంచి పోరు చేసాడని అన్నాడు. తర్వాత ఉసిక్‌ను బాక్సింగ్‌పైనా, ఉక్రెయిన్ సంక్షోభం, కెరీర్‌పైనా అడిగి తెలుసుకున్నాడు. మరోవైపు ఛాంపియన్ ఉసిక్‌కూడా జాషువాను అభినందించాడు. ఈపోరాటం చరిత్రాత్మకమైనదని నన్ను ఓడించేందుకు ఎంతో తీవ్రంగాపోరాడాడని అన్నాడు. ఈ విజయం నా దేశానికి నా బృందానికి, ఉక్రెయిన్ సైన్యానికి అంకితం చేస్తున్నట్లు ఉసిక్ వెల్లడించాడు. ఉసిక్ ఇప్పటికే ఉక్రెయిన్ సైన్యంలో పనిచేసాడు. అప్పట్లో ఆటోమేటిక్ రైఫిల్ తీసకుని కీవ్ వీధుల్లో పెట్రోలింగ్‌కూడా నిర్వహించాడు.

# ఉత్పత్తి రంగానికి నిరంతర సవాళ్లే !


**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** ఎగుమతి వృద్ధి కారణంగా గడచిన ఆర్థిక సంవత్సరం మంచి ఫలితాలను సాధించిన భారతీయ తయారీ రంగం ఈ ఆర్థిక సంవత్సరంలో మాత్రం కొంత వెనక్కి తగ్గే అవకాశాలున్నాయని ఇండియా రేటింగ్స్ అండ్ రిసెర్చ్ తన తాజా నివేదికలో పేర్కొంది. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో విదేశీ వాణిజ్య కార్యకలాపాల మందగమనం తమ తాజా అంచనాలకు కారణంగా పేర్కొంది. పారిశ్రామిక ఉత్పత్తి, వస్తువుల ఎగుమతులపై రూపొందిన ఈ నివేదికలోని కొన్ని అంశాలు పరిశీలిస్తే, 2021-22లో సరుకుల ఎగుమతుల్లో కనిపించిన అత్యుత్సాహం తయారీ విభాగాలకు తోడ్పాటును అందించింది. అయితే 2022-23లో ఇలాంటి పరిస్థితి కనిపించడం లేదు. ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రతికూల ప్రభావం 2022-23 ఎగుమతుల ధోరణిపై ప్రతికూల ప్రభావం చూపే వీలుంది. యుద్ధం, ద్రవ్యోల్బణం వంటి ప్రతికూలతలతో మాంద్యం పరిస్థితులను ఎదుర్కొంటున్న అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల నుంచి డిమాండ్ తగ్గే వీలుంది. ఇది



భారత్ ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. దీనికి తోడు చైనాలో కఠిన కొవిడ్-19 నియంత్రణ చర్యలు భారతదేశంలోని వివిధ ఉపరంగాలలో ఉత్పత్తిని ప్రభావితం చేస్తాయి. ఆయా అంశాలు, ప్రపంచ సరఫరాల వ్యవస్థపై నిరంతరం ప్రతికూలతలు సృష్టించే వీలుంది. 2015-16 నుంచి 2017-2020 ఆర్థిక సంవత్సరాల మధ్య భారతదేశ సగటు వార్షిక సరకుల ఎగుమతులు 297.02 బిలియన్ డాలర్లు. 2018-19లో 330.08 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు జరగ్గా, 2021-22లో ఈ విలువ 421.89 బిలియన్ డాలర్లకు చేరింది. భారత్ ఎగుమతుల పెరుగుదల్లో తయారీ రంగం కీలక భాగస్వామిగా నిలిచింది. 2021-22లో ఎగుమతుల రంగం ఎంతో పటిష్టంగా కనిపించింది. ప్రాథమిక లోహాలు, వస్త్రాలు, ఫార్మాస్యూటికల్స్, ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో ఎంతో మెరుగదల కనిపించింది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అనిశ్చితి నెలకొంది. ఎగుమతులు జులైలో స్వల్ప స్థాయిలో 2.14 శాతం పెరిగి 36.27 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఎగుమతులు 0.76 శాతం పడిపోయి 35.24 బిలియన్ డాలర్లుగా నమోదయినట్లు ఆగస్టు మొదట్లో వెలువడిన తొలి గణాంకాలు పేర్కొన్నాఇయ. అయితే తర్వాత వెలువడిన సవరిత గణాంకాలు కొంత ఊరట నిచ్చాయి.

# స్మాల్ క్యాప్ స్టాక్స్‌లో జోష్

**ముంబై, ఆగస్టు 21:** స్టాక్ మార్కెట్లు ఏప్రిల్ నుంచి నష్టాలను చవిచూసి ఆగస్టులో గాడినపడ్డాయి. ఆగస్టులో ఇప్పటి వరకు రెండు సూచీలు 3.5 శాతం చొప్పున లాభపడ్డాయి. ఈవారం మార్కెట్లు సానుకూలంగా ముగిసాయి. అయితే శుక్రవారం జరిగిన కరెక్షన్ లాభాలను తగ్గించింది. బిఎస్ఇ మిడ్ క్యాప్, బిఎస్ఇ స్మాల్‌క్యాప్ ఇండెక్స్‌లు, బిఎస్ఇ-30, నిఫ్టీ 50 ఇండెక్స్‌లను అధిగమించాయని మార్కెట్ నిపుణులు తెలిపారు. చమురు ధరలు తగ్గడం, మొదటి త్రైమాసిక ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం, విదేశీ ఫండ్ ఫ్లోలు కూడా అనుకూలంగా మారడంతో మార్కెట్ సెంటిమెంట్ పెరిగిందని అన్నారు. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వారంలో రూ.3,128.96 కోట్ల ఈక్విటీలను కొను గోలు చేశారు. దేశీయ సంస్థాగత పెట్టుబడిదారులు 1,808.89 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఒకశాతం, మిడ్‌క్యాప్ 0.81, లార్జ్‌క్యాప్ ఇండెక్స్ 0.65శాతం లాభపడ్డాయి. సెక్టోరల్‌లో బిఎస్ఇ పవర్ 3శాతం, టెలికం 2శాతం, బిఎస్ఇ కేపిటల్ గూడ్స్ ఇండెక్స్ 1.8శాతం చొప్పున పెరిగాయి. కమోడిటీలు ఒత్తిడిలో కొనసాగుతున్నందున బిఎస్ఇ మెటల్ ఇండెక్స్ దాదాపు రెండు శాతం పడిపోయింది. ఆగస్టులో ఇప్పటి వరకు ఎఫ్ఐఐలు రూ.17,970.62 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. డిఐఐలు రూ.6,052.67 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. ఫోర్బ్స్ గోకాక్, రెప్కో హోమ్ ఫైనాన్స్, డిఎఫ్ఎం ఫుడ్స్, సంఘీ ఇండస్ట్రీస్, రానే హోల్డింగ్స్, వావా బిల్డింగ్స్, సహా 50 కంటే ఎక్కువ స్మాల్‌క్యాప్ స్టాక్‌లు మంచి వృద్ధిని నమోదు చేశాయి. యారీ డిజిటల్ ఇంటిగ్రేటెడ్ సర్వీసెస్, బ్రైట్‌కామ్ గ్రూప్, జులిలెంట్ ఇండస్ట్రీస్ అండ్ బ్యాంకో ప్రొడక్ట్స్ 10-61శాతం పెరిగాయి. మరోవైపు నవ్‌కర్ కార్పొరేషన్, వోల్టాంప్ ట్రాన్స్‌ఫార్మర్స్, హిమత్ సింకా సెయిడ్, గాయత్రీ ప్రాజెక్ట్స్, జాగ్రన్ ప్రకాశన్, టిసిఎన్ఎస్ క్లోతింగ్ కో, డిబి రియాల్టీ, ఐనాక్స్ లీజర్, పివిఆర్ 10-20 శాతం మధ్య నష్టపోయాయి. బ్రైట్‌కామ్ గ్రూప్ మద్దతుతో బిఎస్ఇ 500 ఇండెక్స్ 0.7శాతం పెరిగింది. హికాల్, అదానీ పవర్, ఇండియా బుల్స్ రియల్ ఎస్టేట్, గుజరాత్ ఆల్కలీస్ అండ్ కెమికల్స్, హ్యాపీయెస్ట్ మైండ్స్ టెక్నాలజీస్, హ్యాట్సన్ ఆగ్రో ప్రొడక్ట్స్, వోకార్ట్, మిశ్రా ధాతు నిగమ్ వృద్ధి నమోదు చేసింది.



## వాణిజ్యం

# మహిళల కోసం ఎల్ఐసి నయా ప్లాన్


**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) దేశంలోని తన కస్టమర్ల కోసం ఎప్పటికప్పుడు అద్భుతమైన ప్లాన్‌లను అందిస్తూనే ఉంటుంది. మహిళలను స్వావలం బనగా తీర్చిదిద్దేందుకు ఎల్ఐసిమరో పథకాన్ని ప్రవేశపెట్టింది. అదే ఎల్ఐసి ఆధార్ శిలాప్లాన్. ఎల్ఐసి ఈ పథకం కింద 8 నుంచి 55 యేళ్ల వయసు గల మహిళలు పెట్టుబడి పెట్టవచ్చు. ఇది ఎల్ఐసిఆధార్ శిలా ప్లాన్ తన కస్టమర్లకు భద్రత, పొదుపు రెండింటినీ అందిస్తుంది. ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే ఆధార్ కార్డు తప్పనిసరి. మెచ్యూరిటీ సమయంలో పాలసీదారు డబ్బును పొందుతారు. ఈప్లాన్‌లో పాలసీదారు ఆమె మరణం తర్వాత కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తుంది ఎల్ఐసి. ఎల్ఐసి ఆధార్ శిలా ప్లాన్ కింద రూ.7500, గరిష్టంగా రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పాలసీ మెచ్యూరిటీ వ్యవధికనిష్టంగా 10సంవత్సరాలు. గరిష్టంగా 20 సంవత్సరాలు. 8 నుంచి 55 సంవత్సరాల వయస్సుగల స్త్రీ ఎల్ఐసి ప్లాన్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్ట మెచ్యూరిటీ వయసు 70 సంవత్సరాలు. అదే సమయంలో ఈ ప్లాన్ ప్రీమియం చెల్లింపు నెలవారీ, త్రైమాసికం, అర్థ సంవత్సరం లేదా వార్షిక ప్రాతిపదికన ఎంచుకోవచ్చు.

## పోస్టాఫీస్‌కు వెళ్లకుండానే సేవింగ్స్ అకౌంట్ ఓపెన్..

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారత ప్రభుత్వ రంగ సంస్థ ఇండియన్ పోస్టాఫీస్ బ్యాంకింగ్ సేవల ను అందిస్తోన్న విషయం విదితమే. ఖాతాదారుల కోసం రకరకాల ఆఫర్లను, ఇన్వెస్టిమెంట్ ప్లాన్స్ తీసుకొస్తోంది ఇండియా పోస్ట్ పేమెంట్స్‌బ్యాంకు. ఈ క్రమంలోనే వినియోగదారులను పెంచుకునే క్రమంలో టెక్నాలజీని కూడా వినియోగించుకుంటోంది. ఇంట్లోనే కూర్చొని పోస్ట్ పేమెంట్స్ బ్యాంకులో డిజిటల్ ఖాతా ఓపెన్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. స్మార్ట్‌ఫోన్‌లో ఒక్క యాప్‌తోనే బ్యాంకింగ్ సేవలను పొందే అవకాశం కనిపించింది. పోస్టాఫీస్‌లో ఎంతో ప్రాముఖ్యత దక్కించుకున్న సుకన్య సమృద్ధి ఖాతా, పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ వంటి పథకాలకు యాప్ ద్వారానే నగదు చెల్లించుకోవచ్చు. ముందుగా స్మార్ట్‌ఫక్షన్‌లో ఐపిపిబి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అనంతరం యాప్ ఓపెన్ చేసిన తర్వాత 'ఓపెన్ అకౌంట్' పై క్లిక్ చేయాలి. తర్వాత పాన్‌కార్డ్, ఆధార్ కార్డ్ వివరాలను ఎంటర్ చేయాలి. ఆధార్ కార్డ్‌తో లింక్ అయిన మొబైల్‌కు ఒటిపి వస్తుంది. దానిని ఎంటర్ చేయాలి.

# 37 లక్షల సేల్స్‌తో పిసి మార్కెట్ జోరు

**న్యూఢిల్లీ, ఆగస్టు 21:** భారత్‌లో పర్సల్ కంప్యూటర్స్ (పిసి) విపణి జోరు మీద ఉంది. ఏప్రిల్-జూన్‌లో 37 లక్షల యూనిట్ల డెస్క్‌టాప్స్, నోట్‌బుక్స్, వర్క్ స్టేషన్స్ అమ్ముడయ్యాయి. 2021తో పోలిస్తే ఇది 17.8శాతం అధికమని ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడిసి) వెల్లడించింది. ఐడిసి ప్రకారం, మొత్తం విక్రయాల్లో 26లక్షల యూనిట్లతో నోట్‌బుక్స్ విభాగం తన హవాను కొనసాగిస్తోంది. అయితే గడచిన మూడు త్రైమాసికాల్లో నోట్‌బుక్స్ సగటున 30శాతం వృద్ధి చెందితే 2022 ఏప్రిల్-జూన్‌లో ఇది 7.3శాతానికే పరిమితం అయింది. 10 లక్షలకుపైగా డెస్క్‌టాప్స్ కస్టమర్ల చేతుల్లోకి వెళ్లాయి. ఒక మిలియన్ యూనిట్లు దాటడం వరుసగా ఇది రెండవ త్రైమాసికం. ప్రభుత్వ విభాగాల నుంచి ఆర్డర్లు రావడం ఈ స్థాయి అమ్మకాలకు కారణంగా చెప్పవచ్చు. డెస్క్‌టాప్ విక్రయాల విషయంలో గడచిన మూడు త్రైమాసికాలతో పోలిస్తే ఎంటర్‌ప్రైస్ విభాగం తక్కువగా 14.9 శాతం వృద్ధి చెందింది. చిన్న, మధ్యతరహా వ్యాపార సంస్థల నుంచి ఆర్డర్లు రెండు త్రైమాసికాల కంటే తక్కువగా నమోదైంది.



అధిక ద్రవ్యోల్బణం, మాంద్యం భయం, డాలర్ ధర హెచ్చుతగ్గులు ముఖ్యంగా స్టార్టప్‌లలో పిసిల సేకరణను నెమ్మదించాయి. పెద్ద సంస్థలు ఆలస్యంగా కొనుగోలు చేస్తున్నాయి. రాబోయే ఆన్‌లైన్ బిగ్ సేల్స్ వినియోగదారుల విభాగంలో ఆశాకిరణంగా ఉండవచ్చు. అయితే వాణిజ్య విభాగంలో ప్రభుత్వ సంస్థల నుంచి బలమైన ఊపు, ఎంటర్‌ప్రైజెస్ నుంచి ఇప్పటికే ఉన్న ఆర్డర్లు సానుకూల అంశం. కొన్ని త్రైమాసికాలుగా ఆన్‌లైన్ అమ్మకాలు క్రమంగా తగ్గుతున్నాయి. ఆఫ్‌లైన్ స్టోర్లకు కస్టమర్ల రాక గణనీయంగా పెరుగుతోంది. పాఠశాలలు తెరవడం ప్రారంభించడంతో పిసి మార్కెట్ వృద్ధి తగ్గింది. తద్వారా రిమోట్ లెర్నింగ్ డిమాండ్ తగ్గిందని ఐడిసి ఇండియా పిసి డివైసెస్ సీనియర్ మార్కెట్ అనలిస్ట్ భరత్ షెనాయ్ తెలిపారు. పిసిల అమ్మకాల్లో హెచ్‌పి ముందంజలో ఉంది. ఏప్రిల్-జూన్ కాలంలో 30.8 శాతం మార్కెట్ వాటాతో 11.53 లక్షల యూనిట్లను ఈ సంస్థ విక్రయించింది. రెండవ స్థానంలో ఉన్న డెల్ వాటా 21.6శాతంగా ఉంది. ఈ కంపెనీ 8.07 లక్షల యూనిట్ల అమ్మకాలను సాధించింది. లెనోవో 19.6 శాతం వాటాతో 7.34 లక్షల యూనిట్లను విక్రయించింది. ఏసర్ గ్రూప్ 8.9శాతం వాటాతో 3.32 లక్షలు, ఆసస్ 6.1శాతం వాటాతో 4.86 లక్షల యూనిట్ల అమ్మకాలను సాధించాయి.

# ఎన్‌బిఎఫ్‌సిలతో బహుపరాక్

**ముంబై, ఆగస్టు 21:** కఠిన ద్రవ్యపరపతి విధానం బాటలో ఎకానమీ నడుస్తున్న నేపథ్యంలో బ్యాంకింగ్ యేతర ఫైనాన్స్ కంపెనీలు (ఎన్‌బిఎఫ్‌సి) తమ రుణ వ్యయం పెరగకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని ఆర్‌బిఐ బులిటెన్‌లో జారీఅయిన ఆర్టికల్ అభిప్రాయపడింది. ఆర్‌బిఐ అభిప్రాయాలుగా భావించాల్సిన పనిలేని ఈ ఆర్టికల్‌ను ఎన్‌బిఎఫ్‌సిలకు సంబంధించి పరిశోధనా విభాగంలో పనిచేస్తున్న వారు రూపొందించారు. వీరి అభి ప్రాయాల ప్రకారం, నాన్-బ్యాంకింగ్ రుణదాతలు బలమైన మూలధన బఫర్‌లు, మొండి బకాయిలకు తగిన కేటాయింపులతో విస్తరణకు సిద్ధంగా ఉన్నారు. ఎకానమీ రికవరీ దారిలో ఉన్నప్పటికీ, ప్రస్తుత ఆర్థిక అనిశ్చితి ధోరణుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. బకా ఎన్‌బిఎఫ్‌సిలు తమ విస్తరణకు వ్యాపార నమూనాలను మార్చుకుంటూ, డిజిటల్ మార్గాలను వినియోగించుకుంటున్నప్పటికీ చిన్నస్థాయి ఎన్‌బిఎఫ్‌సిలకు ఇది కొంత సవాలుగామారవచ్చు. ఆయాసంస్థలు సాంకేతిక సామర్థ్యాన్ని పెంచుకోవాల్సి ఉంటుంది.




## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 87 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 109 |
| విత్ స్కిన్ | (with skin) | 158 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 180 |

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.